
ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ



తెలుగు జాతీయ దినపత్రిక

# వార్త

epaper.vaartha.com WWW.VAARTHA.COM

రాజమహేంద్రవరం fb.com/vaartha

PUBLISHED FROM RAJAHMUNDRY, TADEPALLIGUDEM, VIJAYAWADA, HYDERABAD, VISAKHAPATNAM, KADAPA, NIZAMABAD, ONGOLE, WARANGAL, TIRUPATHI, ANANTAPUR, KURNOOL, KARIMNAGAR, MAHABUBNAGAR, KHAMMAM, NELLORE, NALGONDA, GUNTUR, SRIKAKULAM

11-7-2023 మంగళవారం సంపుటి : 29 సంచిక : 161, పేజీలు : 12 వెల : 6.50



ఢిల్లీ ఆర్డినెన్స్: కేంద్రానికి సుప్రీం నోటీసులు 5లో

అక్టోబర్‌లో వారంపాటు నంది నాటకోత్సవాలు 6లో




జబల్‌పూర్‌లో ఓ ఆలయాన్ని చుట్టుముట్టిన నర్మద వరద




# ముంపు

## ఢిల్లీ, పంజాబ్, హర్యానా, మరికొన్ని చోట్ల కుండపోత

- 28కి పెరిగిన మృతులు
- ప్రమాదకర స్థాయిలో యమున, బియాస్, మరికొన్ని నదులు
- పలుచోట్ల స్కూళ్లకు సెలవులు
- కూలుతున్న ఇళ్లు, కొట్టుకుపోతున్న వంతెనలు
- మంత్రులతో అత్యవసర సమావేశం జరిపిన ప్రధాని, ఢిల్లీ సిఎం కేజ్రీవాల్

**న్యూఢిల్లీ, జులై 10:** ఉత్తరాది రాష్ట్రాలను భారీ వర్షాలు ముంచెత్తాయి. ఢిల్లీ, పంజాబ్, హర్యానా, హిమాచల్ ప్రదేశ్, జమ్మూ-కాశ్మీర్ వంటిరాష్ట్రాల్లో ఎడతెరపి లేకుండా కురుస్తున్న వర్షాలకు జనజీవనం అస్తవ్యస్తమైంది. యమున సహా పలు నదులు ఉప్పొంగి ప్రవహిస్తున్నాయి. దీంతో దేశ రాజధాని ఢిల్లీకి వరద హెచ్చరికలు జారీ చేశారు. మూడు రోజులుగా పడుతోన్న భారీ వర్షాల కారణంగా ఇప్పటి వరకు 28 మంది ప్రాణాలు కోల్పోయారు. మరో రెండు రోజుల్లో ఆయా రాష్ట్రాలకు భారీ వరద ముప్పు ఉందని భారత వాతావరణశాఖ అంచనావేసింది. సోమవారం ఉదయం ఢిల్లీలోని పాత రైల్వేబ్రిడ్జివద్ద యమునా నదిలో నీటి మట్టం 203.33 మీటర్లను తాకింది. హర్యానాలోని హాతినీకుండ్ బ్యారేజ్ నుంచి సోమవారం ఉదయం యమునా నదిలోకి 2.79 లక్షల క్యూసెక్కుల నీటిని విడుదల చేయడంతో నీటిమట్టం పెరిగింది. ఈ నది నీటిమట్టం ప్రమాదకర స్థాయి 204.50 మీటర్లు. దీంతో ఏ క్షణానైనా యమునా నది ఉప్పొంగి ఢిల్లీకి వరదలు సంభవించే ముప్పు పొంచి ఉంది. దీంతో యంత్రాంగం అప్రమత్తమైంది. ఇప్పటికే 16 కంట్రోల్ రూంలను ఏర్పాటుచేశారు. ఢిల్లీ, నోయిడా, గురుగావ్‌లలో విద్యాసంస్థలకు సోమవారం సెలవు ప్రకటించారు. ఢిల్లీలో పలు చోట్ల లోతట్టు ప్రాంతాలు జలమయమయ్యాయి. దీంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు ≫2

# కొప్పర్తిలో భారీ పరిశ్రమలు

## పలు యూనిట్లకు శంకుస్థాపన చేసిన సిఎం జగన్

## అల్డిక్సన్, మరికొన్ని సంస్థలను ప్రారంభించిన ముఖ్యమంత్రి

**కడప కార్పొరేషన్, జులై 10 ప్రభాతవార్త :** వైఎస్ఆర్ కడప జిల్లాలోని కొప్పర్తి మెగా ఇండ స్ట్రియల్ పార్కు కేంద్రంగా పారిశ్రామిక రంగం పరుగులు పెడుతోంది. సోమవారం ముఖ్యమంత్రి వై.ఎస్. జగన్‌మోహన్ రెడ్డి కొప్పర్తి మెగా ఇండస్ట్రియల్ పార్కు నందు అల్డిక్సన్ యూనిట్‌ను ప్రారంభించారు. అలాగే టక్నోడోమ్, పర్చువల్ మేజ్ సంస్థలకు శంఖుస్థాన చేశారు. 2007 నుంచి పర్చువల్ మ్యాప్ ఆధారిత సాఫ్ట్‌వేర్ సొల్యూషన్స్‌ను అభివృద్ధి చేస్తున్న పర్చువల్ మేజ్ సాఫ్టిన్ ప్రైవేట్ లిమిటెడ్ కొప్పర్తిలో వైఎస్ఆర్ ఈఎంసిలో తమ ఉత్పత్తులను ప్రారంభించేందుకు ముందుకు వచ్చిందని అందులో భాగంగా ఎలక్ట్రిక్ వాహనాలకు వాడే బ్యాటరీలు, జిపిఎస్‌ట్రాకర్, స్మార్ట్ పిసిబీ వంటి అధునాతన డివైస్ పరికరాలను ≫2




సోమవారం కొప్పర్తిలో ప్రారంభించిన పరిశ్రమకు సిఎం జగన్ సమక్షంలో ఒప్పందం దృశ్యం

## ఎపిఐఐసి ఎండి ప్రవీణ్ కుమార్‌కు జైలుశిక్ష, జరిమానా

**విజయవాడ,జులై10,ప్రభాతవార్తప్రతినిధి:** కోర్టు ధిక్కరణ కేసులో ఐఎఎస్ అధికారి,ఎపిఐఐసి ఎండీ ప్రవీణ్‌కుమార్‌కు హైకోర్టు జైలు శిక్ష, జరిమానా విధిస్తూ సోమవారం తీర్పు వెల్లడించింది. గతంలో విశాఖపట్టణం కలెక్టర్‌గా ఉన్న సమయంలో కోర్టు ఉత్తర్వులను ఉల్లంఘించారని కోర్టుధిక్కకరణ కేసు నమోదైంది. భీమునిపట్టణం మండలంలోని కాపులప్పాడ గ్రామం పరిధిలో ఏడుఎకరాల భూమి రిజిస్ట్రేషన్ నిలిపివేసి, నిషేధిత భూముల జాబితాలో చేర్చారని అభియోగాలు వచ్చాయి.ఈ భూములను నిషేదిత జాబితా నుంచి తొలిగించాలని 2017లో హైకోర్టు ఆదేశాలు జారీ చేసింది. హైకోర్టు ఉత్తర్వులను అమలు చేయకపోవడంతో కోర్టు దిక్కరణ పిటిషన్ దాఖలైంది.పిటిషన్‌పై నేడు ఉన్నత న్యాయస్థానం విచారణ చేపట్టింది. ఉద్దేశపూర్వకంగానే కోర్టు ఉత్తర్వులను ప్రవీణ్ కుమార్ ఉల్లంఘించారని పిటిషనర్ తరపు న్యాయవాది కోర్టు తెలిపారు. వాదనలు విన్న హైకోర్టు ధర్మాసనం ప్రవీణ్‌కుమార్‌కు రెండు వారాల జైలు శిక్ష, రూ.25వేల ≫2

## పవన్‌ను ప్రజలు నమ్మడం లేదు..

### - మంత్రి అమర్నాథ్

**విశాఖపట్నం, జులై 10, ప్రభాతవార్త:** జనసేన అధినేత పవన్ కల్యాణ్ ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి మీద, ప్రభుత్వం మీద చేసిన వ్యాఖ్యలపై రాష్ట్ర పరిశ్రమల శాఖ మంత్రి గుడివాడ అమర్నాథ్ తీవ్రంగా స్పందించారు. సోమవారం స్థానిక సర్క్యూట్ హౌస్‌లో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఏలూరు బహిరంగసభలో పవన్ కల్యాణ్ ≫2

# పవన్‌కు మహిళా కమిషన్ నోటీసులు

## మహిళలను అవమానించడం తగదు: వాసిరెడ్డి పద్మ

**విజయవాడ,జులై10,ప్రభాతవార్తప్రతినిధి:** జనసేన అధినేత పవన్ కల్యాణ్ మహిళలను కించపరిచే రీతిలో మాట్లాడటమే కాకుండా, వ్యవస్థలను అవమాన పరిచే దిశలో మాట్లాడటం సరికాదని మహిళా కమీషన్ చైర్మన్ వాసిరెడ్డి పద్మ హెచ్చరించారు. ఆయన వాలంటీర్లను ఉద్దేశించి చేసిన వ్యాఖ్యలపై వివరాలు కోరుతూ మహిళా కమీషన్ ద్వారా నోటీసులు ఇచ్చినట్లు తెలిపారు.రాష్ట్రంలో ప్రజలకు ప్రభుత్వ సేవలను ఇంటి ముంగిటకు తీసుకుని వస్తున్న గ్రామ/వార్డు సచివాలయ వాలంటీర్లను అవమాన పరిచేరీతిలో మాట్లాడాన్ని బట్టి చూస్తే ఆయన ఎంతటి నీచస్థితిలో ఆలోచిస్తున్నారో అర్థమవుతుందన్నారు.ఏలూరు వారాహియాత్రలో భాగంగా పవన్‌కల్యాణ్ రాష్ట్రంలో ఒంటరి మహిళల అదృశ్యానికి వాలంటీర్లు కారణమని వ్యాఖ్యానించారు.ఇందుకు కేంద్ర ఇంటిలిజెన్స్ వ్యవస్థ ఇచ్చిన లెక్కలు తన దగ్గరున్నాయని వెల్లడించారు.
పవన్ వ్యాఖ్యలు రాష్ట్ర వ్యాప్తంగా వివాదస్పదంగా మారాయి,దాదాపు రాష్ట్రమంతటా పవన్‌కు వ్యతిరేకంగా ఆందోళనలు, ఉద్యమాలు సాగుతున్నాయి. ఆయన దిష్టిబొమ్మలు తగులబెట్టారు. ఈ నేపథ్యంలో ఇందుకు స్పందన ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో మహిళా కమీషన్ చైర్మన్ వాసిరెడ్డి పద్మ పవన్‌పై విరుచుకుపడ్డారు.ఇష్టంవచ్చినట్లు వ్యాఖ్యలు చేసి పవన్ తప్పించుకోలేరని విమర్శించారు. వాలంటీర్లకు వ్యతిరేకంగా కుట్ర జరుగుతుందనే అనుమానం కలుగుతోందన్నారు.పవన్ చెప్పుతున్న 30వేల ≫2






సోమవారం ఢిల్లీలో వరదిన భారీవర్షానికి నీటమునిగిన వాహనాలు

# ముంపు

≫ పడుతున్నారు. ప్రగతి మైదాన్ టన్నెల్‌ను తాత్కాలికంగా మూసివేశారు. అదేవిధంగా అటు హిమాచల్ ప్రదేశ్‌లో బియాస్ నది ఉగ్రరూపం దాల్చింది. ఈ నది ఉద్ధృతికి ఇప్పటికే పలు చోట్ల వంతెనలు కొట్టుకుపోగా, రహదారులు బీటలు వారాయి. రానున్న గంటల్లో హిమాచల్ వ్యాప్తంగా భారీ నుంచి అతిభారీ వర్షాలకు కురిసే అవకాశముందని వాతావరణ శాఖ అధికారులు అంచనా వేస్తున్నారు. దీంతో 10 జిల్లాలకు రెడ్ అలర్ట్ జారీ చేశారు. అత్యవసరమైతే తప్ప ఇళ్ల నుంచి బయటకు రావొద్దని రాష్ట్రముఖ్యమంత్రి ప్రజలకు సూచించారు. హిమాచల్‌లో పలు నదులు ప్రమాదకరంగా ప్రవహిస్తున్నాయి. దీంతో అనేక ప్రాంతాల్లో ఇళ్లు కొట్టుకుపోయాయి. భారీ వృక్షాలు నేలకూలాయి. అటు ఉత్తరాఖండ్, ఉత్తరప్రదేశ్‌లోనూ భారీ వర్షాలకు ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. లోతట్టు ప్రాంతాలు జలమయమయ్యాయి. పలు చోట్ల ఎన్డీఆర్ఎఫ్ సిబ్బంది, స్థానిక యంత్రాంగం రంగంలోకి దిగి వరదల్లో చిక్కుకున్న వారిని సాహసోపేతమైనమ ఆపరేషన్ చేపట్టి బియాస్ నదిలో చిక్కుకున్న ఆరుగురిని కాపాడారు.

**ఢిల్లీ వరద ముప్పుపై ముఖ్యమంత్రి కేజ్రీవాల్**

దేశ రాజధాని ఢిల్లీని భారీ వర్షాలు ముంచెత్తుతున్నాయి. ఎడతెరిపిలేకుండా కురుస్తున్న వానలకు యమునానది ఉధృతంగా ప్రవహిస్తోంది. ఇప్పటికే వార్నింగ్ మార్క్‌ను దాటిన నది నీటి మట్టం ప్రమాదకరస్థాయికి చేరువైంది. ఈ నేపథ్యంలోనే ఢిల్లీ ముఖ్యమంత్రి అరవింద్ కేజ్రీవాల్ అత్యవసర సమావేశం నిర్వహించారు. అనంతరం మీడియాతో మాట్లాడిన ఆయన వర్షాలపై అప్రమత్తంగా ఉన్నట్లు తెలిపారు. అయితే ప్రస్తుతానికి ఢిల్లీకి వరద పరిస్థితి రాకపోవచ్చని పేర్కొన్నారు. ఇది ఒకర్నొకరు నిందించుకునే సమయంకాదు. ప్రజలకు సహాయం అందించేందుకు మనమంతా కలిసి పనిచేయాలి. యమునా నదిలో నీటిమట్టం పెరుగుతుండటంతో కేంద్ర జల కమిషన్‌ను సంప్రదించాం. అయితే ఢిల్లీలో వరదలు సంభవించే పరిస్థితులు ప్రస్తుతానికి లేవని నిపుణులు అంచనావేస్తున్నారు. అయితే పరిస్థితులకు అనుగుణంగా మేం సిద్ధంగా ఉన్నాం. ఒకవేళ నీటి మట్టం 206 మీటర్ల దాటితే యమునా నది పరిసరాల్లో లోతట్టు ప్రాంతాల్లో ప్రజలను ఖాళీ చేయిస్తాం అని వెల్లడించారు. అవాంఛనీయ ఘటనలు జరగకుండా రోడ్లపై గుంతలను ఎప్పటికప్పుడు పూడుస్తున్నట్లు తెలిపారు. ఐటీవల ఢిల్లీలో రోడ్డు కుంగిన ఘటనపై విచారణకు ఆదేశించినట్లు చెప్పారు. భారీ వర్షాల కారణంగా హతనికుండ్ బ్యారేజ్ నుంచి హర్యానా మరింతగా ఈనటిని విడుదల చేసింది. దీంతో యమునా నది నీటిమట్టం అంతకంతకూ పెరుగుతోంది. ప్రస్తుతం ఉన్న అధికారిక సమాచారం ప్రకారం సోమవారం మధ్యాహ్నం ఢిల్లీలోని పాత రైల్వే బ్రిడ్జివద్ద యమునా నది నీటిమట్టం వార్నింగ్ మార్క్ దాటి 204.63 మీటర్లకు చేరింది. రేపు మధ్యాహ్నానానికి నీటిమట్టం ప్రమాదకర స్థాయిని దాటి 205.5 మీటర్లకు చేరే అవకాశముందని అధికారులు అంచనావేస్తున్నారు. ఢిల్లీ మంత్రి అతిషి యమునా నది పరిస్థితిని పర్యవేక్షించారు.

**వర్షాలపై పిఎం మోడీ సమీక్ష**

భారీ వర్షాలకు ఉత్తరాది రాష్ట్రాలు వణికిపోతున్నాయి. ముఖ్యంగా దేశ రాజధాని ఢిల్లీతోపాటు హిమాచల్‌ప్రదేశ్, జమ్ముకశ్మీర్, పంజాబ్, హర్యానా, ఉత్తరాఖండ్ రాష్ట్రాల్లో నదులు, వాగులు పొంగి పొర్లుతున్నాయి. రోడ్లు, భవనాలు నీటిలో కొట్టుకు పోతున్నాయి. ఎగువ ప్రాంతాల్లో కురుస్తున్న వర్షాలతో హిమాచల్ ప్రదేశ్, ఉత్తరాఖండ్, పంజాబ్, హర్యానా, జమ్ముకాశ్మీర్, రాజస్థాన్, ఢిల్లీతోపాటు సమీప ప్రాంతాలకు వరద ముప్పు ఉందని హెచ్చరించింది. ఇప్పటికే యమునా నది వార్నింగ్‌మార్క్‌ను దాటి ప్రమాదకరస్థాయికి చేరువైంది. మరోవైపు దేశ వ్యాప్తంగా రిజర్వాయర్లలో నీటిమట్టాలు క్రమంగా పెరుగుతున్నాయని సెంట్రల్ వాటర్ కమిషన్ కూడా తెలిపింది.

## లంకభూములు సాగు చేసుకుంటున్న

# రైతులకు పట్టాలు

### 54వేల ఎకరాల భూములు 19,176మంది రైతులకు పంపిణీ: సిఎం జగన్

**విజయవాడ, జులై10, ప్రభాతవార్త ప్రతినిధి:** రైతులు తాము సాగు చేసుకుంటున్న లంకభూములపై హక్కు కల్పించే దిశలో ప్రభుత్వం హక్కులు కల్పించనున్నది.ఆ దిశలో సిఎం వైఎస్ జగన్మోహనరెడ్డి ప్రజా సంకల్పయాత్రలో ఇచ్చిన వాగ్దానాన్ని అమలు చేసే దిశలో కార్యాచరణను చేపట్టింది.కృష్ణా,గోదావరి నదీ తీరంలో ఉన్న లంక భూముల్లో పంటలు సాగు చేసుకుంటున్న 19వేలమంది రైతులకు పట్టాలను అందించేందుకు ప్రభుత్వం కార్యాచరణ చేపట్టింది.మొత్తం 54 వేల ఎకరాల లంకభూములను రైతులకు డి.పట్టాలు ఇవ్వడం ద్వారా వారికి హక్కు కల్పించే దిశలో తక్షణ కార్యాచరణ చేపట్టాలని సిఎం జగన్ ఆదేశాలు జారీ చేశారు. సమాచార పౌర సంబంధాల శాఖ ద్వారా లభించిన వివరాలను అనుసరించి కృష్ణా,గోదావరి నది పరీవాహక ప్రాంతాల్లో ఒండ్రు మట్టి ఒక దగ్గర చేరి కాలక్రమేణా సాధారణ భూములుగా మారి సారవంతంగా ఉండటంతో రైతులు వాటిని సాగు చేసుకుంటారు. ఈ భూములను మూడు కేటగిరీలుగా విభజించారు. గట్టుకు దగ్గరగా ఉండి వరద వచ్చినా కొట్టుకుపోని భూమిని ఏ- కేటగిరీగా,వీటికి అనుకుని కొంత నదిలోకి ఉన్న భూమిని బి.కేటగిరీగా,ఏ,బి కేటగిరీకి అనుకుని వరదలొస్తే పూర్తిగా మునిగిపోయే భూమిని సీ- కేటగిరీగా విభజించారు.నిబంధనలకు అనుగుణంగా లంక భూములను కేటగిరి చేసే దిశలో అధికారులు చర్యలు చేపట్టారు.సి- క్లాస్ నుంచి బి- క్లాస్‌కు భూముల కేటగిరిని మార్చాలనే అంశాలకు సంబంధించి 2,628 ఎకరాలకు సంబంధించి అర్జీలు అధికారుల పరిశీలనలో ఉన్నాయి.జాయింట్ కలెక్టర్, ఆర్డీఓ, రివర్ కన్జర్వేటర్(ఇరిగేషన్ ఈఈ)లతో ఏర్పాటైన కమిటీలు వాటిలో నిబంధనల ప్రకారం సుమారు 1,370 ఎకరాలు కేటగిరి మార్చేందుకు అనుమతిచ్చాయి.కృష్ణా, ఎన్టీఆర్, బాపట్ల, పల్నాడు,గుంటూరు, తూర్పుగోదావరి, పశ్చిమ గోదావరి,డాక్టర్ బీఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లాల్లోని ఈ మూడు కేటగిరీల్లో లంక భూములను సాగుచేసుకుంటున్న అనేక మంది రైతులు పట్టాలులేవు.తమకు పట్టాలివ్వాలని అక్కడి రైతులు అనేక ఏళ్లుగా ప్రభుత్వాలను కోరుతున్నారు.గత ప్రభుత్వాలు వారి అభ్యర్థనలపై తగిన స్పందన రాలేదు. వైఎస్సార్సీ ప్రభుత్వం వచ్చిన తరువాత వారి సమస్యను సానుకూల రీతిలో పరిష్కరించేందుకు సిద్ధమైంది. వివాదాల్లేకుండా సాగు చేసుకుంటున్న అర్హులకు పట్టాలిచ్చేందుకు వీలుగా లంక భూముల అసైన్డ్ నిబంధనలను సవరించింది.ఈ నిబంధనల ప్రకారం దరఖాస్తులు తీసుకోగా ఎనిమిది జిల్లాల నుంచి 19,282 దరఖాస్తులు వచ్చాయి.వాటిని పరిశీలించిన రెవెన్యూ యంత్రాంగం 9,062.39 ఎకరాలకు సంబంధించిన 19,176 దరఖాస్తులను అర్హమైనవిగా గుర్తించింది.ఏ- కేటగిరిలో 475.93 ఎకరాలను, 1,178 మందికి, బి.-కేటగిరిలో 848.22 ఎకరాలను 2,333 మందికి,సీ- కేటగిరిలో 7,73,25 ఎకరాలు 15,665 మందికి ఇవ్వాలని నిర్ణయించారు.ఇందుకు అసైన్‌మెంట్ కమిటీలు ఆమోదం కూడా తెలిపాయి.ఈ భూములకు జిల్లా కలెక్టర్ సంతకంతో పట్టాలు ఇస్తారు. సాధారణ వ్యవసాయ భూముల పంపిణీలో ఇచ్చే ప్రతి పట్టాపై తహసీల్దార్ సంతకం ఉంటుంది.అత్యధికంగా కృష్ణాజిల్లాలో 3,570 ఎకరాలకు సంబంధించిన 6,257 మందికిపట్టాలు ఇవ్వనున్నారు.రైతుల ప్రయోజనాలను దృష్టిలో ఉంచుకుని ప్రభుత్వం లంకభూములకు పట్టాలను అందజేస్తోందని సిఎం జగన్ గతంలోనే స్పష్టం చేశారు.ఈ వారంలో ఏపీ మంత్రి మండలి సమావేశం సిఎం జగన్ అధ్యక్షతన జరుగుతుంది.ఈ సమావేశంలో లంకభూములను సాగు చేసుకుంటున్న రైతులకు పట్టాలు ఇచ్చే దిశలో ప్రతిపాదన ప్రవేశపెట్టి తీర్మానం చేస్తారు.తర్వాత లంకభూములకు సంబంధించిన రైతులకు పట్టాలను ఇచ్చే కార్యక్రమాన్ని సీఎం జగన్ చేపడతారు.ఈ రైతులు డీ-పట్టాలు ఇస్తున్నప్పటికీ,వీరికి పట్టాదారు పాస్ పుస్తకాలు ఇచ్చే వీలును కల్పించే దిశలోనే ప్రభుత్వం చర్యలు చేపట్టింది.ఇదే సందర్భంలో సీఎం జగన్ రైతులకు రైతు భరోసా- పీఎంకిసాన్ సదుపాయాన్ని కల్పించేందుకు చర్యలు తీసుకుంటున్నారు. వైఎస్సార్ రైతు భరోసా - వ్యవసాయానికి ఊతంగా అమలు చేస్తున్నారు.ఏటా రు.13,500 చొప్పున 5 సంవత్సరాలకు రు.67,500 పెట్టుబడి సాయం. పంట వేసేటప్పుడు, పంట కోసేటప్పుడు, సంక్రాంతి పండగ నాటికి మూడు విడతలుగా, 49లక్షలమంది రైతులకు దాదాపు రు.6,500 కోట్ల ఆర్థిక సహాయం అందిస్తున్నారు. అదే విధంగా రాష్ట్రంలో 10,641 రైతుభరోసా కేంద్రాలు ఏర్పాటు చేసింది. రైతులకు రైతుభరోసా కేంద్రాలద్వారా నాణ్యమైన విత్తనాలు, ఎరువులు, పురుగుమందులు ఎప్పటి కప్పుడు సలహాలు, సూచనలు, ఈ-క్రాపింగ్ ద్వారా రుణాలు ఇప్పించడం దగ్గర నుండి ఇన్సూరెన్స్ వరకు, పండించిన పంటకు కనీస గిట్టుబాటు ధర రు.3వేల కోట్లతో ధరల స్థిరీకరణ నిధి ఏర్పాటు చేసారు.అంతే కాకుండా రైతులకు యంత్రసేవ పరిధిలో సహకారం అందిస్తారు.వ్యవసాయ ఉత్పత్తులకు గిట్టుబాటు ధరలు కలిస్తారు.లంక భూముల రైతులకు పూర్తి స్థాయిలో ప్రభుత్వ సహకారం ఉంటుందని ప్రభుత్వం తెలిపింది.



సమస్యలు పరిష్కరించాలంటూ మహాధర్నా చేస్తున్న అంగన్‌వాడీ కార్యకర్తలు

## అంగన్‌వాడీ కార్యకర్తల 36గంటల మహాధర్నా

**విజయవాడ,జులై10,ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్ర వ్యాప్తంగా అంగన్‌వాడీ కార్యకర్తలు సిఐటియు ఆధ్వర్యంలో సోమవారం ఆందోళన చేపట్టారు. పాదయాత్రలో ఇచ్చిన వాగ్దానాలను సిఎం జగన్ అమలు చేయాలని రాష్ట్ర వ్యాప్తంగా జిల్లా కలెక్టరేట్ల వద్ద దీక్షలను చేపట్టారు. 36గంటల పాటు మహా ధర్నాలు కొనసాగాయి.ఈ ఆందోళనకు మద్దతుగా రాష్ట్ర వ్యాప్తంగా ప్రతి నియోజకవర్గ కేంద్రంలోను అంగన్‌వాడీ కార్యకర్తలు నిరసన ప్రదర్శనలు జరిపారు.ఈ ఉద్యమంలో భాగంగా విజయవాడ ధర్నాచౌక్ వద్ద అంగన్‌వాడీ కార్యకర్తలు 36గంటల మహాధర్నా చేపట్టారు.ఈ నిరసనను వందలది మంది కార్యకర్తలు తరలివచ్చారు. తెలంగాణా కంటే అదనంగా వేతనాలు అమలు చేయాలని డిమాండ్ చేశారు.ప్రభుత్వం స్పందించకపోతే సిఎం ఇంటిని ముట్టడిస్తామని హెచ్చరించారు. చాలీచాలని జీతాలతో నెట్టుకొస్తున్నామని ఆవేదన వ్యక్తం చేశారు.సమస్యలు పరిష్కరించడం మానేసి, దీక్షలో పాల్గొంటే ఉద్యోగాల నుంచి తొలగిస్తామంటూ బెదిరిస్తున్నారని ఆందోళన చేస్తున్న అంగన్‌వాడీ కార్యకర్తలు వెల్లడించారు.తమకు ఇప్పటి వరకు పెండింగ్‌లో ఉన్న జీతాలను, బిల్లులను విడుదల చేయాలని డిమాండ్ చేశారు. గ్రాట్యుటీ, ఉద్యోగ విరమణ ప్రయోజనాలను కల్పించాలని కోరారు. ప్రభుత్వం స్పందించకపోతే నిరవధిక దీక్షలు చేస్తామని హెచ్చరించారు. మంత్రిమండలి సమావేశంలో అంగన్‌వాడీ కార్యకర్తల సమస్యలను చర్చించి పరిష్కరించాలని డిమాండ్ చేశారు. అంగన్‌వాడీ కార్యకర్తలు అనంతపురం, విశాఖపట్టణం అనకాపల్లి, గుంటూరు, శ్రీకాకుళం, విజయనగరం, కడప తదితర జిల్లాల కలెక్టరేట్ కార్యాలయాల వద్ద అంగన్‌వాడీ కార్యకర్తల దీక్షలు కొనసాగుతున్నాయి.

## పవన్‌కు మహిళా కమిషన్ నోటీసులు

≫ మిస్సింగ్ కేసులకు లెక్క చెప్పాలని డిమాండ్ చేశారు.యువతి చెడిపోవడానికి వలంటీర్ కారణమని చెప్పారు.పవన్ మహిళలను ఉద్దేశించి చేసిన పవన్ వ్యాఖ్యలపై భారీగానే ఫిర్యాదులు వస్తున్నాయని వాసిరెడ్డి పద్మ తెలిపారు. ఈ మెయిల్స్ ద్వారా మహిళా సంఘాలు, వాలంటీర్ల ఫిర్యాదులు చేస్తున్నారన్నారు.ఈ క్రమంలో పవన్‌కు నోటీసులు జారీ చేస్తున్నట్లు వాసిరెడ్డి పద్మ తెలిపారు. వాలంటీర్లపై పవన్ విషయం కక్షుతున్నారు. ఆయనకు ఏఇంటిలిజెన్స్ అధికారి చెప్పారో సమాధానం చెప్పాలన్నారు.ఇష్టానుసారం వ్యాఖ్యలు చేసి పవన్ తప్పించుకోలేరని విమర్శించారు. పవన్ చెప్పిన్న 30వేల మిస్సింగ్ కేసులకు లెక్క చెప్పాలని డిమాండ్‌చేశారు."రాష్ట్రంలో ముప్పయి వేలమంది మహిళలు మాయమయ్యారని,దీనికి వాలంటీర్లు కారణమని కేంద్ర ఇంటలిజెన్స్ మీకు చెప్పినట్లు వ్యాఖ్యానించారు.సమాజంలో మహిళ భద్రతపై భీతిగొలిపే మీ కామెంట్లకు ఆధారాలు ఏంటీ? మీ వ్యాఖ్యలే ఒంటరి మహిళ గౌరవానికి భంగం కలిగించే విధంగా ఉన్నాయి. ఎంత మంది ఒంటరి మహిళలను వాలంటీర్లు సంఘ విద్రోహులకు అప్పగించారని కేంద్రం మీకు చెప్పింది? దీనికి ఆధారాలు మీకు చూపారా? నిరాధార ఆరోపణలతో మహిళలను భయభ్రాంతులకు గురిచేసే మాటలను రాజకీయం కోసం మాట్లాడుతున్నారా? మీరుచెప్పిన మహిళల అదృశ్య లెక్కలు, ఆధారాలను 10రోజులుగా మహిళా కమీషన్‌కు మీరు తెలియపరచాలని మహిళా కమీషన్ తన నోటీసులో పేర్కొంది.

## కొప్పర్తిలో భారీ పరిశ్రమలు



కొప్పర్తిలో ప్రారంభమైన ఒక యూనిట్‌ను పరిశీలిస్తున్న సిఎం జగన్

≫ ఉత్పత్తి చేసే యూనిట్ స్థాపన రూ. 7,110 కోట్ల పెట్టుబడితో 7,210 ఎకరాల్లో యూనిట్‌కు ముఖ్యమంత్రి శంకుస్థాపన చేశారు. ఈ పరిశ్రమ ఏర్పాటుతో సుమారు 1,350 మందికిపైగా ఉద్యోగ అవకాశాలు అందనున్నాయి. అనంతరం అరబ్ దేశాల్లో అత్యంత ప్రాచుర్యం పొందిన ఎలిస్టా కంపెనీకి అనుబంధంగా అభివృద్ధి చెందుతున్న టెక్నోడోమ్ ఇండియా ప్రైవేట్ లిమిటెడ్ కన్సుమర్ ఎలక్ట్రానిక్ కంపెనీ వైఎస్ఆర్ ఈఎంసిలో రూ. 52 కోట్ల పెట్టుబడితో ఉత్పత్తుల యూనిట్‌ను ఏర్పాటు చేసేందుకు శంకుస్థాపన చేశారు. ఆల్ డిక్సన్ టెక్నాలజీస్ ప్రైవేట్ లిమిటెడ్ కంపెనీ 286.11 ఎకరాల విస్తీర్ణంతో ఎపిఐఐసి వైఎస్ఆర్ ఇఎంసిఇ ఫేస్-1లో భాగంగా ఎలక్ట్రానిక్ పరికరాలను ఉత్పిత్తి చేసే ఉద్దేశ్యంతో రూ. 127 కోట్ల పెట్టుబడితో సీసి కెమెరాలు, డిజిటల్ వీడియో రికార్డర్లు మెదలైన ఎలక్ట్రానిక్ ఉత్పత్తులను తయారు చేస్తుందని ఇందులో 1800 మందికి ఉద్యోగ ఉపాధి అవకాశాలు కల్పించే లక్ష్యంతో ముందుకు సాగుతోందన్నారు. అనంతనం ఛాన్‌ల్ప్లే ప్రైవేటు లిమిటెడ్ సంస్థ 100 కోట్ల పెట్టుబడితో ప్రారంభించనున్న సంస్థకు ముఖ్యమంత్రి వై.ఎస్.జగన్‌మోహన్ రెడ్డి శంకుస్థాన చేశారు. ఇవే కాక మరిన్ని సంస్థలను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఇన్‌చార్జి మంత్రి ఆదిమూలపు సురేష్, మైనార్టీ శాఖామంత్రి అంజాద్ బాష, ఎం.పి. అవినాష్ రెడ్డి, చీఫ్ సెక్రటరీ జవహర్ రెడ్డి, జిల్లా కలెక్టర్ విజయ్ రామరాజు, జాయింట్ కలెక్టర్ గణేష్ కుమార్, ఎస్పీ అన్బురాజన్, ట్రైనీ కలెక్టర్ రాహుల్ మీనా, జడ్పిటిసి నరేన్ రామాంజనేయు రెడ్డి వివిధ కంపెనీల ప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

## పవన్‌ను ప్రజలు నమ్మడం లేదు..

≫ ప్రసంగం వింటుంటే తిరుగుబోతు సంసారం గురించి మాట్లాడినట్టుందని అన్నారు. రాజకీయంగా నైరాస్యం ఆవహించి పవన్ ఉన్మాదిగా మాట్లాడుతున్నాడని అమర్నాథ్ వ్యాఖ్యానించారు. ఎన్నికల సమయం దగ్గర పడుతున్న వేళ తను అధికారంలోకి వస్తే ఆయన ప్రజలకు ఏం చేస్తాడో చెప్పాలి కానీ, నిత్యం జగన్మోహన్‌రెడ్డిని జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వాన్ని నిందించడం వల్ల ఆయనకి ఏం ప్రయోజనం చేకూరుతుందని ప్రశ్నించారు. పవన్ వ్యాఖ్యలు ఆయన కిరాయి కార్యకర్తలకు, సైకో ఫ్యాన్స్‌కు నచ్చొచ్చు కానీ, పచ్చి అబద్దాలు మాట్లాడుతున్న పవన్ కల్యాణ్‌ను జనం నమ్మడం లేదని అమర్నాథ్ అన్నారు. పవన్ కల్యాణ్ తరచూ తన సమావేశాలలో చెప్పులు చూపిస్తున్నాడని, ఆయన మాటలకు విసిగిపోయిన జనం ఆయనకే చెప్పులు చూపించే పరిస్థితి దగ్గర పడిందని అమర్నాథ్ చెప్పారు. ఎన్సిఆర్బి నివేదిక ఆధారంగా పవన్ కల్యాణ్ మాట్లాడిన మాటల్లో నిజం లేదని, అవికాకి లెక్కలా? చంద్రబాబు ఇచ్చిన కాగితం లెక్కలా? అని అమర్నాథ్ ప్రశ్నించారు. జగన్మోహన్ రెడ్డిని ఎప్పుడైనా గౌరవించారా? అని అయిన ప్రశ్నించారు. చంద్రబాబును తప్పవేరే ఎవరిని గౌరవించని సంప్రదాయం పవన్ కళ్యాణ్‌ది అని అమర్నాథ్ వ్యాఖ్యానించారు. సినిమా రంగానికి చెందిన కమెడియన్లు, క్యారెక్టర్ ఆర్టిస్టులు ఎన్నికల్లో గెలిచి ఎమ్మెల్యేలు, ఎంపీలు అవుతున్నారని పవర్ స్టార్‌గా చెప్పుకుంటున్న పవన్ కల్యాణ్ ఎందుకు గెలవలేక పోతున్నరని అమర్నాథ్ ప్రశ్నించారు. ఆయన నిలకడ లేనితనం, అనాలోచిత నిర్ణయాలే దీనికి కారణం అని అన్నారు. పవన్ కల్యాణ్‌కి అవసరం వచ్చినప్పుడు తల్లిని, సెంటిమెంట్ కోసం భార్యని తెరమీదకు తీసుకొస్తూ ఉంటారని, వీరిని వైఎస్సార్సీ నాయకులు పల్లెత్తు మాటైనా అన్నారా? అని అమర్నాథ్ ప్రశ్నించారు. పవన్ కళ్యాణ్ భార్యని తల్లిని తెలుగుదేశం పార్టీ నాయకులు అవమానిస్తే, ఆయన అనుకూలమైన పత్రికలలో వార్తలు రాయిస్తే వాళ్లని ఏమీ అనలేని ఆయన జగన్మోహన్ రెడ్డి, వైసీపీ ప్రభుత్వం వైసెస్ఆర్సిపి రార్యకర్తల మీద ఒంటికాలుపై లేవడం దేనికని ఆయన ప్రశ్నించారు. వాలంటీర్ల వ్యవస్థపై పవన్ కళ్యాణ్ చేసిన వ్యాఖ్యలను మంత్రి అమర్నాథ్ తీవ్రంగా ఖండించారు. వాలంటీర్ల వ్యవస్థ గురించి ముస్సోరిలోని ఐఏఎస్ ట్రైనింగ్ సెంటర్లో చెపుతున్నారు అంటే ఆ వ్యవస్థ ఎంత బలమైనతో పవన్ కళ్యాణ్‌కి అర్థం కావట్లేదని మంత్రి ఆన్నారు. వాలంటీర్ల వ్యవస్థను పవన్ కళ్యాణ్ అవమానపరచడానికి తాను తీవ్రంగా ఖండిస్తున్నానని అమర్నాథ్ చెప్పారు. పవన్ కళ్యాణ్‌కు ధైర్యం ఉంటే వాళ్లు అధికారంలోకి వస్తే వాలంటీర్ వ్యవస్థ రద్దు చేస్తామని, ఉన్న పథకాలన్నీ రద్దు చేస్తామని చెప్పగలరా? అని ఆయన ప్రశ్నించారు. పవన్ కళ్యాణ్ ఇప్పటికైనా అవాస్తవాలు పక్కన పెట్టి వాస్తవాలు తెలుసుకొని ఒళ్ళు దగ్గర పెట్టుకుని మాట్లాడాలని అమర్నాథ్ హితవు పలికారు.

## జరిమానా

≫ జరిమానా విధిస్తూ తీర్పు వెలువరించింది. ఆ వెంటనే తీర్పు అమలును ప్రవీణ్‌కుమార్ న్యాయవాది ద్వారా చేసిన అభ్యర్థన మేరకు నాలుగువారాలకు వాయిదా వేసింది.

### వారం - వర్జ్యం

11-7-2023 మంగళవారం

శ్రీ శోభకృత్ నామ సంవత్సరం, ఉత్తరాయనం

ఆషాఢ మాసం, కృష్ణ పక్షం, కార్తె పునర్వసు

నవమి రా.09-44; అశ్వని రా.11-12

వర్జ్యం రా.07-19 ల 08-52

రా.కా. మ.3-00 ల 4-30 వ

యమగండం ఉ.9-00 ల 10-30 వ

దుర్ముహూర్తం ఉ.8-24 ల 9-12 వ

రా.10-48 - 11-36

### వార్తాఫలం

**మేషం:** శక్తి సామర్థ్యాలకు గుర్తింపు లభిస్తుంది. ఉద్యోగులకు పదోన్నతి.

**వృషభం:** ఉద్యోగాభివృద్ధి సంతృప్తినిస్తుంది. ముఖ్యమైన పనులు పూర్తి.

**మిథునం:** సామాన్య ధన లాభం. భాగస్వామ్య వ్యాపారులకు యథాతథం.

**కర్కాటకం:** ఉత్సాహంగా గడుస్తుంది. ఆరోగ్య సమస్యలుంటాయి.

**సింహం:** ఉద్యోగంలో ఒడుదుడుకులుంటాయి. వృత్తి ఉద్యోగులకు బాగుంటుంది.

**కన్య:** ఆలోచనల్లో స్థిరత్వం లోపిస్తుంది. అన్ని వ్యవహారాల్లో మీదే విజయం.

**తుల:** రుణాలు తీరుస్తారు. సామాజిక న్యాయం కోసం కృషి చేస్తారు.

**వృశ్చికం:** ఆరోగ్య సమస్యలుంటాయి. స్వల్ప ధన నష్ట సూచనలున్నాయి.

**ధనుస్సు:** రుణాలు లభిస్తాయి. సంతానాభివృద్ధి సంతోషం కలిగిస్తుంది.

**మకరం:** వ్యాపారులకు బాగుంటుంది. ఆకస్మిక ధన యోగ సూచనలున్నాయి.

**కుంభం:** విద్యార్థులకు పరీక్షల్లో విజయం. కుటుంబ గౌరవం పెరుగుతుంది.

**మీనం:** ఆర్థికంగా అంతంత మాత్రంగా ఉంటుంది. క్రయ-విక్రయాలు యథాతథం.

- పాలకుర్తి సంతోష్ శర్మ, విజయపురి కాలనీ, హైదరాబాద్

### SINGAM KUIL YELLOW MONDAY

DrawDate on:10/07/23

| DAY - SINGAM SERIES Dr No:195 | DAY - KUIL SERIES Dr No:195 |
|---|---|
| 1st Prize Rs.100000/- 842573 | 1st Prize Rs.100000/- 485837 |
| 2nd Prize Rs.7000/- 57400 | 2nd Prize Rs.7000/- 52687 |
| 3rd Prize Rs.3500/- | 3rd Prize Rs.3500/- |
| 02998 04802 14882 25988 38035 | 17138 32198 57943 58648 62439 |
| 38881 41014 50576 62877 77912 | 72284 72646 73176 78667 96884 |
| 4th Prize Rs.200/- | 4th Prize Rs.200/- |
| 0427 0649 2569 4677 5317 6390 6561 | 1735 2227 2595 6077 6633 7858 8068 |
| 8351 8576 9952 | 8257 8395 8728 |
| 5th Prize Rs.100/- | 5th Prize Rs.100/- |
| 0088 0628 1053 2370 3793 3995 7595 | 0476 0839 2673 3653 4400 6927 8246 |
| 8515 9155 9164 | 8642 9048 9200 |
| 6th Prize Rs.50/- | 6th Prize Rs.50/- |
| 0145 1164 2981 4232 5246 6738 8652 | 0286 1397 2596 4427 6283 7947 9230 |
| 0186 1192 3016 4245 5305 6773 8776 | 0374 1400 2929 4428 6500 8021 9331 |
| 0188 1230 3034 4246 5518 6970 8873 | 0475 1660 2935 4457 6574 8022 9441 |
| 0297 1247 3102 4342 5532 7027 8955 | 0518 1777 2952 4743 6748 8039 9503 |
| 0376 1289 3363 4366 5555 7097 9081 | 0576 1779 3032 4785 6757 8226 9581 |
| 0399 1373 3402 4394 5720 7165 9486 | 0630 1820 3134 4798 6842 8255 9609 |
| 0474 1411 3438 4493 5876 7262 9617 | 0729 1823 3164 4933 6843 8556 9615 |
| 0601 1454 3477 4570 5961 7367 9619 | 0744 2021 3501 5237 6940 8578 9634 |
| 0794 1645 3623 4624 5979 7459 9838 | 0871 2125 3557 5602 6976 8586 9740 |
| 0917 1768 3677 4783 6322 7537 9996 | 0931 2208 3629 5856 7083 8619 9779 |
| 0938 1884 3721 4928 6389 7549 | 1010 2245 3916 6006 7222 8809 |
| 0971 1953 3809 4980 6475 7787 | 1082 2264 3929 6052 7263 8850 |
| 1027 2188 3862 4995 6589 7853 | 1113 2340 3997 6068 7374 9046 |
| 1089 2892 3893 5047 6624 8039 | 1346 2512 4069 6126 7414 9127 |
| 1096 2961 4073 5078 6712 8343 | 1359 2546 4245 6149 7849 9185 |

### ROSA DEAR ROYAL MONDAY

DrawDate on:10/07/23

| DAY - ROSA SERIES Dr No:195 | DAY - DEAR SERIES Dr No:195 |
|---|---|
| 1st Prize Rs.100000/- 167995 | 1st Prize Rs.100000/- 526749 |
| 2nd Prize Rs.7000/- 77816 | 2nd Prize Rs.7000/- 14096 |
| 3rd Prize Rs.3500/- | 3rd Prize Rs.3500/- |
| 00620 00787 04748 14122 18304 | 00910 02254 27965 34651 35074 |
| 39658 45430 51923 62721 80428 | 37345 42883 42903 52931 57728 |
| 4th Prize Rs.200/- | 4th Prize Rs.200/- |
| 1723 1739 1922 3672 3702 5444 5724 | 1111 1840 2548 5408 5514 6968 8432 |
| 6149 7894 8453 | 9214 9449 9568 |
| 5th Prize Rs.100/- | 5th Prize Rs.100/- |
| 1002 1039 1421 3198 4057 6575 7135 | 2484 4780 4884 5302 6427 6877 7693 |
| 7722 9338 9435 | 9533 9583 9859 |
| 6th Prize Rs.50/- | 6th Prize Rs.50/- |
| 0044 1220 2349 3894 5206 7093 8420 | 0137 1451 2978 3960 5512 7377 8993 |
| 0098 1239 2432 3989 5348 7213 8549 | 0180 1465 3079 4115 5540 7686 9117 |
| 0173 1276 2495 4040 5599 7331 8821 | 0257 1568 3113 4401 5714 7786 9138 |
| 0191 1290 2548 4046 5887 7499 8930 | 0383 1721 3133 4404 5787 8044 9378 |
| 0269 1305 2696 4068 5995 7536 9050 | 0422 1870 3273 4406 6009 8103 9513 |
| 0456 1535 2903 4110 5996 7635 9304 | 0489 1901 3322 4720 6304 8373 9549 |
| 0799 1607 2910 4368 6111 7646 9567 | 0691 1945 3393 4776 6444 8487 9582 |
| 0825 1650 2917 4391 6151 7698 9688 | 0703 2022 3435 4778 6593 8706 9589 |
| 0921 1810 2971 4414 6278 7782 9922 | 0833 2026 3575 4913 6625 8731 9700 |
| 0946 1854 3039 4453 6344 7809 9986 | 0875 2264 3657 5119 6692 8765 9968 |
| 0973 1962 3043 4495 6438 7813 | 0991 2367 3768 5135 7034 8849 |
| 1049 2150 3479 4588 6517 7828 | 1061 2487 3788 5207 7228 8890 |
| 1063 2194 3484 4608 6955 7862 | 1128 2589 3866 5276 7297 8917 |
| 1140 2202 3848 4801 6968 7973 | 1144 2714 3870 5293 7332 8923 |
| 1144 2283 3878 4977 7092 8346 | 1287 2974 3933 5454 7346 8971 |

### THANGAM VAIRAM LUCK MONDAY

DrawDate on:10/07/23

| DAY - THANGAM SERIES Dr No:195 | DAY - VAIRAM SERIES Dr No:54 |
|---|---|
| 1st Prize Rs.100000/- 364772 | 1st Prize Rs.50000/- 275384 |
| 2nd Prize Rs.7000/- 24128 | 2nd Prize Rs.7000/- 81302 |
| 3rd Prize Rs.3500/- | 3rd Prize Rs.3500/- |
| 01763 01906 05874 16158 26230 | 00850 21155 26530 36757 40806 |
| 44957 62408 66436 67149 82535 | 55113 56677 82936 85444 98789 |
| 4th Prize Rs.200/- | 4th Prize Rs.200/- |
| 1103 1887 2395 3254 3542 4119 4670 | 0621 1486 2191 2925 3399 3833 4367 |
| 9438 9473 9927 | 6830 8386 9492 |
| 5th Prize Rs.100/- | 5th Prize Rs.100/- |
| 0924 1150 1281 1506 1865 2214 3709 | 1334 1872 2809 5158 5843 6348 7145 |
| 4912 5093 5532 | 8248 8811 9895 |
| 6th Prize Rs.50/- | 6th Prize Rs.50/- |
| 0095 1032 2357 3703 5170 6694 8790 | 0029 1259 3062 5041 6347 7565 8662 |
| 0101 1056 2370 3744 5211 6730 8844 | 0197 1328 3107 5088 6415 7637 8728 |
| 0129 1194 2386 3888 5229 6763 9035 | 0264 1356 3161 5124 6485 7654 8876 |
| 0159 1228 2448 3946 5239 7182 9040 | 0300 1377 3347 5209 6513 7660 8877 |
| 0236 1367 2481 3984 5330 7446 9133 | 0679 1983 3365 5248 6690 7754 8920 |
| 0258 1424 2541 4040 5438 7651 9192 | 0733 1987 3524 5254 6715 7856 9020 |
| 0397 1553 2647 4078 5446 8030 9346 | 0734 2014 3757 5495 6873 7938 9251 |
| 0537 1598 2676 4143 5480 8041 9919 | 0856 2032 3829 5529 6941 7952 9650 |
| 0648 1628 2835 4171 5528 8294 9924 | 0962 2163 3838 5551 7046 8147 9742 |
| 0724 1640 2959 4203 5659 8335 9974 | 0994 2174 4542 5624 7054 8261 9935 |
| 0770 1777 3031 4600 5917 8426 | 1031 2289 4640 5855 7083 8398 |
| 0863 1966 3048 4663 6119 8440 | 1074 2391 4747 5887 7125 8460 |
| 0909 2126 3210 4954 6164 8471 | 1108 2623 4903 5933 7213 8467 |
| 0972 2202 3252 5035 6467 8509 | 1142 2740 4943 5986 7450 8521 |
| 0976 2351 3481 5085 6561 8529 | 1209 2987 5022 6220 7454 8649 |

### NALLANERAM MANI LUCK MONDAY

DrawDate on:10/07/23

| DAY - NALLANERAM SERIES Dr No:195 | DAY - MANI SERIES Dr No:54 |
|---|---|
| 1st Prize Rs.50000/- 422952 | 1st Prize Rs.50000/- 781784 |
| 2nd Prize Rs.7000/- 47677 | 2nd Prize Rs.7000/- 26958 |
| 3rd Prize Rs.3500/- | 3rd Prize Rs.3500/- |
| 12961 15427 45112 49753 58189 | 16849 17190 33084 34905 39880 |
| 73398 90487 92686 98839 99688 | 46434 88567 92516 96338 96844 |
| 4th Prize Rs.200/- | 4th Prize Rs.200/- |
| 0676 1894 2607 5778 5783 7006 7846 | 0059 0228 0687 3011 3694 4015 4033 |
| 9176 9273 9891 | 6236 6761 8415 |
| 5th Prize Rs.100/- | 5th Prize Rs.100/- |
| 1298 1707 2609 4212 6396 6687 7387 | 0362 0442 1026 1648 2272 3630 4529 |
| 7689 9577 9993 | 6259 9832 9901 |
| 6th Prize Rs.50/- | 6th Prize Rs.50/- |
| 0023 2074 3502 5892 6885 7857 9133 | 0046 0933 2517 4316 5900 6949 9224 |
| 0080 2113 3565 5978 6932 7923 9168 | 0051 0934 2600 4366 5974 7037 9236 |
| 0152 2173 3679 5985 6958 8003 9239 | 0062 1211 2734 4386 6002 7323 9433 |
| 0195 2224 3719 6001 7034 8029 9390 | 0188 1371 3043 4415 6018 7498 9466 |
| 0217 2226 3891 6016 7043 8367 9441 | 0251 1491 3076 4499 6170 7555 9565 |
| 0371 2306 4340 6039 7166 8379 9561 | 0282 1495 3081 4558 6185 7911 9607 |
| 0541 2319 5173 6086 7228 8481 9615 | 0342 1674 3109 4588 6220 7972 9677 |
| 0613 2429 5178 6228 7274 8563 9661 | 0427 1708 3315 4644 6251 8090 9820 |
| 1065 2562 5204 6268 7287 8669 9893 | 0506 1821 3365 4699 6256 8192 9834 |
| 1187 2715 5409 6295 7311 8671 9940 | 0762 1906 3573 4700 6317 8381 9940 |
| 1190 2732 5444 6386 7395 8677 | 0806 2301 3657 4866 6340 8421 |
| 1254 2937 5479 6520 7406 8742 | 0851 2317 3736 4956 6383 8546 |
| 1683 3284 5601 6728 7643 8924 | 0870 2352 3829 4990 6605 8551 |
| 1980 3306 5753 6755 7651 9006 | 0897 2415 3952 5115 6606 8956 |
| 2013 3318 5891 6861 7810 9107 | 0905 2512 4309 5729 6817 9051 |

### KUMARAN VISHNU SUN MONDAY

DrawDate on:10/07/23

| DAY - KUMARAN SERIES Dr No:195 | DAY - VISHNU SERIES Dr No:195 |
|---|---|
| 1st Prize Rs.50000/- 353628 | 1st Prize Rs.50000/- 432477 |
| 2nd Prize Rs.7000/- 32332 | 2nd Prize Rs.7000/- 54188 |
| 3rd Prize Rs.3500/- | 3rd Prize Rs.3500/- |
| 04376 09502 17009 19435 22693 | 03429 13833 15374 27814 32512 |
| 26046 46121 65602 79942 83680 | 34862 46113 53668 77522 93334 |
| 4th Prize Rs.200/- | 4th Prize Rs.200/- |
| 1134 1386 3721 4115 5246 5739 6504 | 0605 2633 2851 3494 3848 4172 7687 |
| 9587 9628 9900 | 8590 8642 8647 |
| 5th Prize Rs.100/- | 5th Prize Rs.100/- |
| 2486 3327 3429 5025 5452 6983 8766 | 1153 1443 1668 2377 2897 4351 4655 |
| 9649 9692 9840 | 4849 7635 8133 |
| 6th Prize Rs.50/- | 6th Prize Rs.50/- |
| 0073 1600 2428 4444 5611 7257 9311 | 0182 1691 3315 5086 6481 7944 9546 |
| 0385 1644 2589 4676 5616 7262 9351 | 0381 1720 3438 5106 6562 8234 9594 |
| 0594 1654 2686 4751 5645 7561 9355 | 0482 1871 3532 5369 6595 8299 9612 |
| 0730 1693 2777 4858 5689 7746 9470 | 0601 1906 3565 5459 6645 8303 9705 |
| 0800 1728 3222 4926 5840 7811 9528 | 0614 1928 3569 5506 6969 8305 9749 |
| 0801 1774 3534 4937 5976 7852 9535 | 0732 2014 3605 5751 7107 8452 9774 |
| 0873 1863 3578 5043 6051 7914 9536 | 0804 2025 3704 5826 7227 8620 9922 |
| 0879 1896 3730 5045 6088 7939 9580 | 0914 2052 4008 5966 7314 8720 9938 |
| 0966 1934 3788 5053 6123 8038 9619 | 1137 2335 4196 6046 7360 8891 9979 |
| 1071 2058 3842 5129 6159 8311 9660 | 1295 2467 4203 6133 7397 9010 9988 |
| 1102 2068 3915 5130 6234 8499 | 1458 2508 4214 6151 7572 9019 |
| 1209 2126 4094 5419 6251 8604 | 1494 2670 4300 6253 7580 9166 |
| 1320 2152 4250 5425 6363 8909 | 1517 2882 4473 6378 7651 9173 |
| 1326 2178 4349 5431 6967 8941 | 1608 3069 4912 6385 7748 9486 |
| 1337 2364 4366 5600 7082 9064 | 1674 3081 4932 6423 7848 9526 |

### SWARNALAXMI LION PEARL MONDAY

DrawDate on:10/07/23

| DAY - SWARNALAXMI SERIES Dr No:195 | DAY - LION SERIES Dr No:54 |
|---|---|
| 1st Prize Rs.50000/- 816657 | 1st Prize Rs.50000/- 237899 |
| 2nd Prize Rs.7000/- 62932 | 2nd Prize Rs.7000/- 61435 |
| 3rd Prize Rs.3500/- | 3rd Prize Rs.3500/- |
| 16307 27644 38447 49274 49946 | 15266 26232 37417 48643 59383 |
| 51184 62643 73714 84930 95623 | 61977 72614 83911 94100 94758 |
| 4th Prize Rs.200/- | 4th Prize Rs.200/- |
| 0989 2498 2980 3227 3839 5265 5692 | 0621 2091 3782 4603 5360 5692 6000 |
| 7504 8345 9159 | 6379 6984 9684 |
| 5th Prize Rs.100/- | 5th Prize Rs.100/- |
| 1852 1936 3391 4723 5372 6589 7542 | 0732 1753 4990 5626 7636 8454 8936 |
| 8264 8684 8876 | 9147 9792 9832 |
| 6th Prize Rs.50/- | 6th Prize Rs.50/- |
| 0122 1748 3135 4884 6345 7497 8967 | 0186 1856 3862 5462 6463 7689 9068 |
| 0263 1782 3191 4934 6406 7581 9256 | 0204 1954 4137 5561 6480 7767 9101 |
| 0370 1792 3314 5231 6467 7637 9275 | 0445 2114 4218 5628 6553 7820 9213 |
| 0452 1835 3369 5363 6760 7691 9298 | 0450 2318 4294 5659 6594 8055 9483 |
| 0466 1875 3497 5402 6772 7832 9353 | 0552 2337 4407 5888 6602 8132 9517 |
| 0622 1904 3501 5509 6799 7839 9377 | 0558 2522 4650 5892 6616 8200 9564 |
| 0701 1979 3773 5618 6925 7914 9523 | 0643 2548 4788 5899 6662 8372 9628 |
| 0750 2080 3978 5869 6984 8152 9538 | 0661 2585 4798 5992 6728 8407 9685 |
| 1303 2171 4293 5946 7347 8309 9600 | 0699 3119 4814 6140 6781 8429 9686 |
| 1342 2357 4480 5987 7382 8344 9694 | 1050 3166 4984 6243 6988 8443 9971 |
| 1356 2438 4514 5995 7415 8431 | 1139 3448 5055 6321 7143 8458 |
| 1414 2751 4549 6120 7455 8493 | 1246 3530 5089 6404 7176 8502 |
| 1550 2857 4565 6209 7465 8572 | 1449 3635 5116 6428 7461 8710 |
| 1655 2935 4732 6231 7468 8671 | 1733 3661 5244 6435 7586 8838 |
| 1706 3042 4758 6239 7485 8818 | 1777 3713 5316 6446 7629 8910 |

# షార్‌లో తుది ఏర్పాట్లు, వివిధ పరీక్షలు



రాకెట్ శీర్షభాగంలో భద్రంగా ఉన్న చంద్రయాన్-3 ఉపగ్రహం

## చంద్రయాన్-3 ప్రయోగ ముహూర్తం దగ్గరవుతోంది

## అందరి చూపు ఎల్‌విఎం3-ఎం4 రాకెట్‌పైనే

**శ్రీహరికోట (తడ), జూలై 10 ప్రభాతవార్త:** జాబిల్లి రాక కోసం, వెన్నెల వెలుగుల కోసం పక్షం రోజులకోసారి ఆకాశం ఏ విధంగా ఎదురు చూస్తుందో, చంద్రయాన్-3 ప్రయోగం కోసం దేశ ప్రజలు ఆసక్తిగా ఎదురు చూస్తున్నారు. తిరుపతి జిల్లా శ్రీహరికోటలోని సతీష్‌ధవన్ అంతరిక్ష కేంద్రం (షార్) నుంచి ఈ నెల 14న మధ్యాహ్నం 2.35 గంటలకు చంద్రయాన్-3ని ప్రయోగిస్తున్నారు. ఇప్పటికే 3900 కిలోల బరువైన చంద్రయాన్ భద్రంగా ఎల్‌విఎం3 రాకెట్‌లో గువ్వలా ఒదిగి ఉంది. ఈ శాటిలైట్‌ను ఎల్‌విఎం3-ఎం4 రాకెట్ నిర్ణీత కక్ష్యలోకి చేర్చవలసి ఉంది. ప్రస్తుతం రాకెట్‌కు సంబంధించిన తుది పరీక్షలు నిర్వహిస్తున్నారు. ఇక లాంచ్ రిహార్సల్స్ ముగించుకొని ఎల్‌ఎబి సమావేశంలో సీనియర్ శాస్త్రవేత్తలు పాల్గొనాల్సి ఉంది. మిషన్ సంసిద్ధత సమావేశం కూడా ముగిసిన తర్వాత రాకెట్‌ను ప్రయోగానికి సిద్ధం చేస్తారు. ఈ కార్యక్రమాలన్నీ ఇస్రో ఛైర్మన్ ఎస్.సోమనాథ్ ఆధ్వర్యంలో జరగనున్నాయి. రాకెట్ ప్రయోగం కోసం దేశ ప్రజలతో పాటు ప్రపంచ వ్యాప్తంగా అంతరిక్ష శాస్త్రవేత్తలు కూడా ఎదురు చూస్తున్నారు.

**ఇది అత్యాధునిక ఉపగ్రహం**

ప్రపంచంలోని అంతరిక్ష శాస్త్రవేత్తలు ఎప్పటికప్పుడు గ్రహాల పరిశోధనలకోసం అద్భుతాలే సృష్టిస్తున్నారు. చంద్రయాన్-3 కూడా అలాం టిదే. చంద్రునిపై పరిశోధనలు శాస్త్రవేత్తలకు కొత్తకాదు. అయితే ప్రస్తుతం ప్రయోగిస్తున్న చంద్రయాన్-3లో కూడా విశ్వవ్యాప్తంగా అవసరమైన పరిశోధనల కోసం అత్యంత ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని జోడించారు. ఈ పరిశోధనలతో చంద్రునిపై ఉన్న అద్భుత రహస్యాలను కనుక్కొని ప్రపంచ మేధావులు అటువైపు దృష్టి సారించి భారత్‌కు జేజేలు పలికే విధంగా తమ సామర్థ్య ఉంటుందని ఇస్రో పెద్దలుకూడా నమ్ముతున్నారు. గతంలో మంగళ్ యాన్ ప్రయోగం మొదటిసారి విజయవంతమైంది. చంద్రయాన్-1, చంద్రయాన్-2 కూడా పాక్షిక విజయాలు సాధించినప్పటికీ మన సాంకేతిక సామర్థ్యం ప్రపంచానికి తెలిసివచ్చింది. ఇప్పుడు చంద్ర యాన్-3 ఆ దిశలో దిగ్విజయం సాధిస్తే త్వరలోనే సూర్యగ్రహంపై పరిశోధనల కోసం ఆదిత్య ఎల్-1 ఉపగ్రహాన్ని పంపించడానికి ఇస్రో శాస్త్రవేత్తలు సిద్ధమవుతున్నారు.



పవన్ కల్యాణ్‌కు వ్యతిరేకంగా ఆందోళన చేస్తున్న వలంటీర్లు

# సచివాలయాల వలంటీర్ల ఆందోళన

## పవన్ కల్యాణ్ క్షమాపణ చెప్పాలని డిమాండ్

**విజయవాడ,జూలై10,ప్రభాతవార్తప్రతినిధి:** పవన్ కల్యాణ్‌ను తమకు క్షమాపణ చెప్పాలని కోరుతూ సోమవారం రాష్ట్రవ్యాప్తంగా గ్రామ/వార్డు సచివాలయాల వాలంటీర్లు ఆందోళన చేపట్టారు.ఒంటరి మహిళల అదృశ్యానికి గ్రామ/వార్డు సచివాలయా వాలెంటీర్లు కారణమవుతున్నారంటూ పవన్ కల్యాణ్ ఏలూరులో వారాహియాత్రలో వ్యాఖ్యానించారు. ఈ అంశం తీవ్ర వివాదానికి దారితీసింది. రాష్ట్ర వ్యాప్తంగా వాలంటీర్లు ఆందోళన చేపట్టారు. ప్రజలకు సేవ చేస్తున్న తమ పట్ల,తమ వ్యవస్థ పట్ల జనసేన అధినేత అనుచితంగా వ్యాఖ్యానించారిని అభియోగించారు.పవన్ కల్యాణ్‌కు మీ ఇంట్లోనేవారే మహిళలే కన్పిస్తున్నారా? అని ప్రశ్నించారు. వాలంటరీల్లో 60శాతం వరకు మహిళలున్నారనే ఇంగితం లేని స్థితి పవన్ మాట్లాడారని వారు మండిపడ్డారు.నోటికి ఏదీ వస్తే వాగే విధానం మాట్లాడుకోవాలన్నారు.ఇంత నీచంగా వ్యవహరించే పవన్‌కు మహిళలు గట్టిగానే బుద్ధి చెబుతారన్నారు. విజయవాడ నగరంలోని పలు ప్రాంతంలో వాలెంటీర్లు రోడ్లపైకి వచ్చిన పవన్ కల్యాణ్‌కు వ్యతిరేకంగా నినాదాలు చేసారు.ఆయన దిష్టిబొమ్మలను, చిత్రపటాలను దగ్ధంచేసారు. ఎన్టీఆర్,కృష్ణా, గుంటూరు, ఏలూరు. పశ్చిమగోదావరి, తూర్పుగోదావరి, విశాఖ, శ్రీకాకుళం అనకాపల్లి తదితర జిల్లాల్లో పవన్ కల్యాణ్ చిత్రపటానికి చీరలు కట్టి,బొట్టుపెట్టి వాలెంటీర్లు ఆందోళన చేపట్టారు. కొన్ని చోట్ల పవన్ చిత్రపటాలను చింపిపారవేసారు. వాలెంటీర్లు పవన్ రాజకీయ ప్రయోజనాలకు వ్యతిరేకంగా వ్యవహరిస్తున్నారని ఆందోళనకారులు ఆరోపించారు.ఈ వ్యవస్థను నిర్వీర్యం చేయాలని చూస్తున్నారని ఆయన తమకు క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేసారు.విజయనగరం,బాపట్ల ప్రాంతాల్లో పవన్‌కు వ్యతిరేకంగా గ్రామ వాలంటీర్లు ఆందోళన చేసారు.



## భక్తులు దైవనామస్మరణ చేయాలి

### విశ్వప్రియతీర్థస్వామి

**తిరుమల,జులై 10ప్రభాతవార్తప్రతినిధి:** కలియుగంలో భక్తులు దైవనామస్మరణతోనే ముక్తి పొందుతారని ఉడిపి అడ్మార్ మఠం మఠాధిపతి విశ్వప్రియతీర్థస్వామి ఉద్ఘాటించారు. సోమవారం ఉదయం శిష్యులతో కలసి శ్రీవేంకటేశ్వరస్వామిని దర్శించుకున్నారు. స్వామికి ఆలయ డిప్యూటీ ఇఒ లోకనాథం, వసతికల్పన విభాగం డిప్యూటీ ఇఒ పి.హరీంధ్రనాథ్, పారుపత్తేదార్ ఉమామహేశ్వర రెడ్డి ఆలయ సాంప్రదాయంతో స్వాగతం పలికారు. ఆలయంలోపల కొలువైన శ్రీవేంకటేశ్వరస్వామి దర్శనం చేయించి,స్వామివారి తీర్థప్రసాదాలు అందజేశారు.

## ఆధ్యాత్మికనగరంలో భజనకళాకారుల శోభాయాత్ర

### గోవిందనామస్మరణలతో పులకింత



**తిరుమల,జులై 10ప్రభాతవార్తప్రతినిధి:** తిరుమల తిరుపతి దేవస్థానం, దాస సాహిత్య ప్రాజెక్టు ఆధ్వర్యంలో సోమవారం సాయంత్రం తిరుపతిలో భజనమండళ్ల కళాకారుల శోభాయాత్ర జరిగింది. మూడురోజులు త్రైమాసిక మెట్లోత్సవంలో భాగంగా సాయంత్రం 4గంటలకు గోవిందరాజస్వామి ఆలయం నుండి మూడోసత్రం ప్రాంగణం వరకు శోభాయాత్ర నిర్వహించారు. ప్రతిరోజూ ఉదయం సుప్రభాతం, సాముహిక భజన కార్యక్రమాలు చేపడతారు. చివరిరోజు 12వతేదీ బుధవారం ఉదయం 4గంటలకు అలిపిరి పాదాలమండపం వద్ద భజనమండళ్ల కళాకారులు భారీగా మెట్లపూజ నిర్వహిస్తారు. అనంతరం వేలసంఖ్యలో వచ్చే భజన మండళ్ళ సభ్యులతో సాంప్రదాయ భజనలు చేస్తూ ఏడుకొండల వేంకటేశ్వరస్వామిని దర్శించుకుంటారు.

# ఘాట్‌లో ప్రమాదాల నివారణకు వందశాతం చర్యలు



## నిరంతరం నిఘా ఏర్పాటు

### క్షతగాత్రులకు తక్షణచికిత్సఅందించేలా యాక్షన్‌టీమ్

**తిరుమల,జులై 10ప్రభాతవార్తప్రతినిధి:** కలియుగవైకుంఠం తిరుమలక్షేత్రానికి ఏడుకొండల వేంకటేశ్వరస్వామి దర్శనార్థం వస్తున్న భక్తుల వాహనాలు ప్రమాదాలకు గురికాకుండా వందశాతం చర్యలు తీసుకునేందుకు తిరుమల తిరుపతి దేవస్థానం ప్రత్యేక కార్యాచరణ రూపొందించింది. తిరుమల నుంచి తిరుపతికి దిగే మొదటిఘాట్‌లో నిరంతరం నిఘా ఉంచి కట్టుదిట్టమైన భద్రతా ఏర్పాట్లు చేపట్టే దిశగా ప్రణాళికలు సిద్ధం చేశారు. ఘాట్‌రోడ్లపై పూర్తిగా ప్రమాదాల నివారణేగాక అదుపుతప్పి యాత్రికుల వాహనాలు ప్రమాదానికి గురైనా క్షతగాత్రులను వెంటనే చికిత్స నిమిత్తం తిరుపతి స్విమ్స్,బర్డ్‌ఆస్పత్రులకు తరలించేందుకు వీలుగా యాక్షన్‌టీమ్‌ను ఏర్పాటుచేయాలని టిటిడి ఇఒ ఏవి ధర్మారెడ్డి అధికారులను ఆదేశించారు. సోమవారం టిటిడిపరిపాలన భవనంలోని ఇఒ ఛాంబర్‌లో తిరుమల ఘాట్‌రోడ్లలో ప్రమాదాల నివారణకు వందశాతం చర్యలు తీసుకునేందుకు అనుసరించాల్సిన వ్యూహంపై తిరుపతి జిల్లా పోలీసు యంత్రాంగం, టిటిడి విజిలెన్స్‌సెక్యూరిటీ విభాగం, వైద్య,ఆర్టీసి, రవాణా, బర్డ్,పద్మావతిచిన్నపిల్లల ఆస్పత్రి అధికారులతో ఇఒ ఏవి ధర్మారెడ్డి సమావేశం నిర్వహించారు. టిటిడి సివిఎస్ఒ నరసింహకిశోర్, తిరుమల అదనపు ఎస్‌పి మునిరామయ్య, ట్రాఫిక్ డిఎస్‌పి కొండయ్య, టిటిడి సిఇ నాగేశ్వరరావు, రవాణా విభాగం జిఎం శేషారెడ్డి, డిఎఫ్ఒ శ్రీనివాసులు, ఎస్టేట్ స్పెషల్ ఆఫీసర్ మల్లికార్జున, పద్మావతి చిన్నపిల్లల ఆస్పత్రి డైరెక్టర్ డాక్టర్ శ్రీనాథరెడ్డి, బర్డ్ ఆర్ఎంఒ డాక్టర్ కిశోర్, స్విమ్స్ డాక్టర్ రామ్, డిఎంహెచ్ఒ డాక్టర్ శ్రీహరి, డిటిసి సీతారామిరెడ్డి, జిల్లా ప్రజారవాణా అధికారి జితేంద్రనాథరెడ్డి తదితరులు పాల్గొన్నారు. ఈసందర్భంగా ఇఒ ధర్మారెడ్డి మాట్లాడుతూ ఘాట్‌రోడ్లలో ఎక్కువ ప్రమాదాలు జరిగే ప్రాంతాలను గుర్తించి,అక్కడ వందశాతం నిఘా పెంచాలన్నారు.

కట్టుదిట్టమైన భద్రత ఏర్పాట్లు చేయాలని, ప్రమాదాలనివారణకు కార్యాచరణ ప్రణాళికలు సిద్ధం చేయాలని ఆదేశించారు. ఘాట్‌రోడ్లలో ప్రమాదాలు జరిగినా క్షతగాత్రులను వెంటనే ఆస్పత్రులకు తరలించేలా అంబులెన్స్‌లు, వాహనాలను సమకూర్చుకోవాలన్నారు. స్విమ్స్ ఆస్పత్రి వద్ద ఔట్‌పోస్టు ఏర్పాటు చేయాలన్నారు మొదటిఘాట్‌రోడ్లో ప్రమాదకరమైన అవ్వాచారికోన, కపిలతీర్థం పైభాగంలో, మాల్వాడిగుండం వద్ద రోలర్ పోస్టర్ బ్యారియర్ ఏర్పాటుచేయాలని ఆదేశించారు. తిరుమలలో ప్రీపెయిట్ ట్యాక్సీ సేవలను అందించేందుకు సాధ్యాసాధ్యాలను పరిశీలించాలన్నారు. ఘాట్‌రోడ్లలో ప్రమాదాలకు కారణమయ్యే వాహనాలను గుర్తించి పూర్తిగా నిషేధించాలన్నారు. టిటిడి సెక్యూరిటీ పోస్టులను ఏర్పాటుచేయాలని ఇఒ ఆదేశించారు. తిరుమలలో ఉచితబస్సు ధర్మరథాలను భక్తుల రద్దీ ఎక్కువగా ఉండే ప్రాంతాల్లో అదనంగా నడిపేలా,మరిన్ని బస్సులు తీసుకురావాలన్నారు. తిరుమల ఘాట్‌రోడ్డులో ప్రమాదాల నివారణకు,భక్తులు చేపట్టాల్సినవి, చేపట్టకూడనివి రికార్డుచేసి ఆర్టీసి బస్సుల్లో ఆడియోసిస్టమ్‌ద్వారా వినిపించాలన్నారు.

# రోడ్డు ప్రమాదంలో మరణించిన వారి మృతదేహాలను స్వస్థలానికి చేర్చిన పోలీసులు




## పలు రాజకీయ పార్టీల సహకారం

## అతివేగమే ప్రాణాలు తీసింది

## జిల్లా ఎస్‌పి పరమేశ్వరరెడ్డి

**శ్రీకాళహస్తి,జులై 10 ప్రభాతవార్త:** శ్రీకాళహస్తి పొలిమేరల్లో ఆదివారం మధ్యాహ్నం జరిగిన రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన రెండు కుటుంబాలకు సంబంధించిన మృత దేహాలను సోమవారం పోస్టుమార్టం జరిపి కుటుంబసభ్యులకు అప్పగించారు. హృదయవిదారకమైన ఈ సంఘటనలు దురదృష్టకరమని జిల్లా ఎస్‌సి పరమేశ్వరరెడ్డి అభిప్రాయపడ్డారు. ప్రభుత్వ ఆదేశాల మేరకు సోమవారం ఉదయం ఎస్‌పి పరమేశ్వరరెడ్డి శ్రీకాళహస్తి చేరుకున్నారు.మృతుల కుటుంబసభ్యులు బెంగుళూరు, విజయవాడ నుంచి శ్రీకాళహస్తి చేరుకున్నారు. ప్రభుత్వ ఆసుపత్రి ఆవరణ బంధువుల రోదనలు, ఆర్తనాదాలు, హాహాకారాలతో నిండింది.పోస్టు మార్టంకు డాక్టర్లు సహకరించగా రాజకీయ పార్టీలు పార్టీలతో సంబంధం లేకుండా వైఎస్సార్సీ, తెలుగుదేశం నాయకులు సహకరించారు. అయితే అతివేగమే ప్రాణాలు తీసిందని జిల్లా అధికారులు అభిప్రాయపడ్డారు. తిరుపతి,శ్రీకాళహస్తి పుణ్యక్షేత్రాలకు వస్తున్న భక్తులు కొన్ని నిబంధనలు ఖచ్చితంగా పాటించాలని ఎస్‌సి సూచించారు.

**డ్రైవర్ల నిర్లక్ష్యం: ప్రాణ సంకటం:**

దూర ప్రాంతాల నుంచి పుణ్యక్షేత్రాలైన తిరుపతి, శ్రీకాళహస్తికి వస్తున్న యాత్రికులు నేడు వాహనాల సంఖ్య పెరగటంతో సొంత వాహనాల్లో వారే డ్రైవింగ్ చేసుకుంటూ వస్తున్నారని ఎస్‌సి పరమేశ్వరరెడ్డి వివరించారు. అతివేగం ఎంత పులకరింపజేస్తుందో అంతే ప్రాణ హాని కల్గిస్తుందని వివరించారు.ఈ వాస్తవాన్ని వాహనం నడిపే వారు గుర్తుపెట్టుకోవాలని సూచించారు.అతివేగాన్ని జాతీయ రహదారిలో నియంత్రించుటకు స్టాప్ అండ్ వాష్ కార్యక్రమాలను జిల్లాలో అత్యంత ఖచ్చితంగా అమలు చేస్తున్నారన్నారు.

**అతివేగమే ప్రమాదానికి కారణం:**

మిట్టకండ్రిగ వద్ద ఆదివారం జరిగిన రోడ్డు ప్రమాదంలో ఆరుగురుమృతి చెందిన సంఘటనకు కారణం అతివేగమే అని జిల్లా ఎస్‌పి పరమేశ్వరరెడ్డి అన్నారు. తిరుమలేశుని దర్శించుకొని స్వయంగా కుటుంబసభ్యులతో తానే డ్రైవింగ్‌చేసు కుంటూ రమేష్ వచ్చారని వివరించారు.సుదీర్ఘ,సుదూర ప్రయాణం రెస్ట్ లేకపోవటంతో డ్రైవింగ్ చేయటంతో ప్రమాదం జరిగి ఉంటుందని జిల్లా ఎస్‌పి పరమేశ్వరరెడ్డి అభిప్రాయపడ్డారు.డ్రైవర్లను నియమించుకోకపోవటం వాహన యజమానులే నడపటం నిద్రలేమి,విశ్రాంతి లేక పోవటంతో క్షణిక కునుకు పాటుతో కుటుంబాలకు కుటుంబాల్లోని అందరి ప్రాణాలు గాలిలో కలసి పోతున్నాయని ఎస్‌పి అభిప్రాయపడ్డారు.ఆదివారం తిరుపతి నుంచి శ్రీకాళహస్తి వైపు వస్తున్న విజయవాడ వాసుల కారు ఎదురుగా వస్తున్న లారీని ఢీకొనటంతో ఆరు ప్రాణాలు గాలిలో కనురెప్పపాటులో కలసి పోయాయన్నారు.

**పోలీసులే అంబులెన్స్‌లను ఏర్పాటు చేసారు**

విజయవాడ నుంచి తిరుమలేశుని దర్శనానికి వచ్చి తిరుగుపయనంలో శ్రీకాళహస్తివద్ద జరిగిన సంఘటనలో మృతి చెందిన వారి మృతదేహాలను స్వస్థలాలకు చేర్చటానికి పోలీసులే అంబులెన్స్‌లను ఏర్పాటు చేసినట్లు ఎస్‌పి పరమేశ్వరరెడ్డి వివరించారు.ఈ పరిశీలనల్లో అదనపు ఎస్‌పి కులశేఖర్, రేణిగుంట డివైయస్‌పి భవ్యకిషోర్, సిఐలు అంజూ యాదవ్, మల్లికార్జున్, ఆర్‌డిఓ కెయస్ రామారావు, మున్సిపల్ కమిషనర్ బాలాజినాయక్ తదితరులు పాల్గొన్నారు.

# సుస్థిర జీవనోపాధి, ఆర్థిక పతిపత్తే ప్రభుత్వ లక్ష్యం

## మహిళల ఆర్థికాభివృద్ధికే 'శ్రీనిధి' ఏర్పాటు: ఎండి నాంచారయ్య



ఎగువవీధి గ్రామంలో స్త్రీనిధి క్లస్టర్‌ను పరిశీలిస్తున్న ఎండి నాంచారయ్య

**శ్రీకాళహస్తిరూరల్, జూలై 10 ప్రభాతవార్త:** సమాజంలో కీలకమైన మహిళల ఆర్థికాభివృద్ధికే యువ ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి 'శ్రీనిధి'ని ఏర్పాటు చేసారని శ్రీనిధి ఎండి నాంచారయ్య అన్నారు. ఆదివారం శ్రీకాళహస్తి నియోజకవర్గంలోని శ్రీకాళహస్తి మండలం ఎగువ వీధిలో ఏర్పాటు చేసిన కలంకారి యూనిట్‌లను ఆయన సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం, ముఖ్యమంత్రి మహిళల ఆర్థికాభివృద్ధికి చేపట్టిన పథకాలను వివరించారు. మహిళల అభ్యున్నతితోనే సంక్షేమం సాధ్యమని భావించి మహిళలకు 'సుస్థిన జీవనోపాధి-ఆర్థిక పతిపత్తి'కల్పించుటకు నిర్ణయించిందన్నారు.

**నెలకు మహిళల అదాయం రూ.20వేలు కావాలన్నదే సిఎం లక్ష్యం:**

ఆంధ్ర రాష్ట్రంలోని ప్రతి మహిళకు నెలకు కనీసం రూ.15 నుంచి 20వేలు ఆదాయాలు రావటానికి ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి శ్రీనిధి పథకాన్ని రూపొందించి అమలు చేస్తున్నారని నాంచారయ్య తెలిపారు.ఈ అవకాశాలను ప్రతి మహిళ సద్వినియోగం చేసుకోవాలని పిలుపు నిచ్చారు. మహిళలను 'మహారాణులు చేయాలనే మహోన్నత' లక్ష్యంతోనే ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి వైయస్ఆర్ చేయూత, వైయస్ఆర్ ఆసరా, వైయస్ఆర్ సున్నావడ్డీ,జగనన్న తోడు పథకాలను రూపొందించి అమలు చేస్తున్నారన్నారు.దీనితో పాటు మహిళలు జీవనోపాధి కోసం నాలుగేళ్లలో స్త్రీనిధి ద్వారా రూ.3500కోట్లు రుణాలు 11శాతం వడ్డీకే అందించటం జరిగిందన్నారు. వారి జీవనోపాధులు పెంపుదలకు ఈ ఆర్థిక సంవత్సరంలో ఒక్కొక్క సభ్యురాలికి స్త్రీ నిధి ద్వారా రూ.50వేలు నుంచి లక్ష వరకు అందించటం జరుగుతుందన్నారు. దీని ద్వారా రాష్ట్రంలో వివిధ ప్రాంతాలలో మహిళలు వారికి అనుబశం ఉన్న వివిధ రకాల వ్యాపారులు,వ్యవసాయం అనుబంధ రంగాల్లో పెట్టుబడులు పెట్టడం ద్వారా వారి జీవనోపాధి పెంపొందించే లక్ష్యం కోసం స్త్రీనిధి పని చేస్తుందని అందులో భాగంగా కలంకారి లాంటి యూనిట్లలో పని చేస్తున్న వారికి ఎంతో నైపుణ్యం కలిగిన వారు సొంతంగా మార్కెటింగ్ చేసుకునే సామర్థ్యం లేకపోవుట వలనే వారు నెల జీతంతో పనిచేస్తున్నారన్నారు. దీనికి సెర్ప్‌లో అసక్తి కల్గిన మహిళలకు అన్‌లైన్ మార్కెటింగ్‌లో శిక్షణ ఇవ్వటం జరుగుతుందన్నారు.సొంతంగా క్లస్టర్ యాక్టివిటీ చేసుకునే వారికి ప్రతిపాదనలు సిబ్బంది ద్వారా అందించాలని సూచించారు. జిల్లా అధికారులు సిఇఓ ఇంతియాజ్ చర్యలు చేపడతారన్నారు. దీనికి డిఆర్‌డిఏ ప్రాజెక్టు డైరెక్టర్ జ్యోతి కృషి చేస్తున్నారన్నారు.ఈ సందర్శనలో జిల్లా శ్రీనిధి ఎజిఎం హేమంత్‌కుమార్, ఏరియా కోఆర్డినేటర్ దినేష్‌బాబు,ఎపిఎం సిమునెయ్య, సప్తగిరి బ్యాంకుమేనేజర్ హరిప్రసాద్, శ్రీనిధి మేనేజర్లు వనజ,మురళి,కమ్యూనిటి కోఆర్డినేటర్లు మరియు సంఘ సభ్యులు పాల్గొన్నారు.

# సంక్షేమ పథకాలను తట్టుకోలేక టిడిపి నిస్ప్రహలోకి జారిపోతుంది

## ఎంపి విజయసాయిరెడ్డి

**విశాఖపట్నం, జూలై 10, ప్రభాతవార్త:** ప్రజా సంక్షేమమే ధ్యేయంగా, బడుగు, బలహీనవర్గాల అభివృద్ధికి, పేదప్రజల ఉన్నతికి అహర్నిశలు శ్రమిస్తున్న ముఖ్యమంత్రి జగన్మోహనరెడ్డి ప్రభుత్వం పైనా, ఆయన చేస్తున్న అభవృద్ధి సంక్షేమ పథకాలను తట్టుకోలేక ప్రతిపక్షాలకు గెలుపు ఆశలు సన్నగిల్లుతుంటే టిడిపి నిస్ప్రహాలోకి జారిపోతుందని ఎంపి విజయసాయిరెడ్డి పేర్కొన్నారు. అంతేకాకుండా వ్యాపారుల మధ్య గొడవలను కూడా వైఎస్సార్ కాంగ్రెస్‌కు అంటగట్టే నీచపు ప్రయత్నాలు చేస్తున్నాయన్నారు. ఎవరైనా కళ్లు తిరిగి కిందపడినా, జ్వరం వచ్చి పడుకున్నా దానికి వైసిపిదే బాధ్యత అనే స్థాయికి ప్రతిపక్షాలు చేరుకున్నారు నేతలు. మీడియాలో ప్రచారంకోసం రోజుకో ఎత్తుగడ వేస్తున్నారని ఎంపి విజయసాయిరెడ్డి ట్వీట్ చేశారు.

# శ్రీవాణి బ్రేక్ టిక్కెట్లకు పెరిగిన ఆదరణ!

## ఆఫ్‌లైన్‌లో తిరుమలలో రోజుకు 400 టిక్కెట్లు జారీ

## టిక్కెట్లు పెంచాలని భక్తుల విజ్ఞప్తి

**ప్రభాతవార్తప్రతినిధి-తిరుమల:** కలియుగప్రత్యక్ష దైవమ్ తిరుమల శ్రీవేంకటేశ్వరస్వామిని డబ్బున్న భక్తులు కొంత దగ్గరగా స్వామివారిని సంతృప్తికరంగా దర్శించుకునేందుకు ప్రవేశపెట్టిన శ్రీవాణి ట్రస్ట్ బ్రేక్‌దర్శన టిక్కెట్లకు భక్తుల నుంచి అనూహ్య స్పందన లభిస్తోంది. రోజువారీగా శ్రీవాణి బ్రేక్ దర్శనాల టిక్కెట్ల కోసం భక్తులు తిరుమలలోని అదనపు ఇఒ క్యాంపు కార్యాలయం గోకులం విశ్రాంతి భవనం వద్ద బారులుతీరి నిలబడుతున్నారు. ఈ టిక్కెట్లు జారీ ప్రతిరోజూ ఉదయం 10గంటలకు మొదలవుతున్నా వారాంతం, రద్దీ రోజుల్లో భక్తులు ఉదయం 7-8గంటల సమయానికే గోకులం విశ్రాంతి భవనం వద్ద అదనపు ఇఒ కార్యాలయం వద్ద బారులుతీరి నిలబడుతున్నారు. ప్రతిరోజూ శ్రీవాణి బ్రేక్ దర్శన టిక్కెట్లు వెయ్యి మాత్రమే జారీచేస్తున్నారు. ఇందులో ముందుగానే ఆన్‌లైన్‌లో 500 టిక్కెట్లు, ఆఫ్‌లైన్‌లో తిరుమలలో 400 బ్రేక్ టిక్కెట్లు, రేణిగుంట విమానాశ్రయంలో వందటిక్కెట్లు స్వామివారి దర్శనాలకు ముందురోజు కేటాయిస్తున్నారు. ఇందుకు ప్రతి భక్తుడు తమతమ ఆధార్‌కార్డు ఆధారంగా ఈ టిక్కెట్లను పొందుతున్నారు. శ్రీవాణిట్రస్ట్ క్రింద విఐపి బ్రేక్ దర్శనాలకు భక్తులు 10,500 రూపాయలు చెల్లించాలి. ఇందులో 10వేల రూపాయలు ట్రస్ట్ విరాళాలకు, 500 రూపాయలు బ్రేక్ దర్శన టిక్కెట్‌కు చెల్లిస్తున్నారు. ఇలా ప్రతిరోజూ శ్రీవాణి బ్రేక్ దర్శనాల టిక్కెట్ల కోసం భక్తుల నుంచి విశేష స్పందన కనిపిస్తోంది. భక్తుల నుంచి వస్తున్న డిమాండ్‌తో రోజువారీగా ఆఫ్‌లైన్‌లో మరో 200వరకు టిక్కెట్లు జారీచేయాలని పలువురు భక్తులు తమ అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు. సాధారణ రోజుల్లో ఈ శ్రీవాణి బ్రేక్ టిక్కెట్లు గంటసమయంలోనే పూర్తిగా జారీ అయిపోతున్నాయి. వారాంతం, రద్దీరోజుల్లో ఈదర్శన టిక్కెట్లకు మరింత డిమాండ్ ఏర్పడుతోంది. 2019లో శ్రీవాణి ట్రస్ట్ ఏర్పాటును ప్రస్తుతం టిటిడి ఇఒ,అప్పటి అదనపు ఇఒ ఏవి ధర్మారెడ్డి మానసపుత్రికగా అభివర్ణించారు. దళారీ వ్యవస్థను నియంత్రించాలనే ప్రధాన ఉద్దేశ్యంతో తిరుమల తిరుపతి దేవస్థానం శ్రీవాణి ట్రస్ట్ చేపట్టింది. ఈ ట్రస్ట్‌ద్వారా ఇప్పటివరకు 870కోట్ల రూపాయల వరకు విరాళాలు అందాయి. ఈ విరాళాలతో టిటిడి మారుమూల వెనుకబడిన ప్రాంతాల్లో ఆలయాల నిర్మాణం,పాడుబడిన ఆలయాల పునరుద్ధరణ, మరమ్మతులు, ధూపదీప నైవేద్యాలకు నిధులను వ్యయం చేస్తున్నారు.

**దుమారంరేపినా పెరిగిన డిమాండ్:**

తిరుమల తిరుపతి దేవస్థానం ఏడుకొండల వేంకటేశ్వరస్వామి దర్శనంలో దళారీవ్యవస్థను పూర్తిగా కట్టడిచేయడానికి ఒక్కో భక్తునికి 10,500 రూపాయలు లెక్కన విఐపి బ్రేక్ దర్శన టిక్కెట్లు జారీచేస్తోంది. ఈ టిక్కెట్లు కలిగిన భక్తులు ప్రతిరోజూ ఉదయం 10గంటలకు ఆలయంలోనికి చేరుకుని తమ ఇష్టదైవమ్ శ్రీవేంకటేశ్వరుని ఆనంద నిలయంలో కులశేఖరపడి వరకు వెళ్లి మరీ దగ్గరగా కనులారా వీక్షించి ఆనందం చెందుతున్నారు. ఇంతటి ప్రాధాన్యత శ్రీవాణి బ్రేక్ దర్శనానికి ఉండటంతో రోజురోజుకూ భక్తుల నుంచి డిమాండ్ కూడా పెరుగుతోంది. ఈ నేపథ్యంలో ఇటీవల కొద్దిరోజులుగా శ్రీవాణి విరాళాలపై రాజకీయ దుమారం చెలరేగింది. అయితే భక్తులు మాత్రం తమ విశ్వాసాలను ఏమాత్రం కోల్పోలేదు. పైగా శ్రీవాణిట్రస్ట్ బ్రేక్ దర్శన టిక్కెట్ల కోసం మరింతగా రెట్టింపవుతున్నారు. ఈ నేపథ్యంలో రోజువారీగా జారీచేస్తున్న 400 టిక్కెట్లను మరో 200వరకు పెంచాలని అత్యధికశాతం మంది భక్తులు తమ అభిప్రాయం వెలిబుస్తున్నారు. ప్రస్తుతం ఆఫ్‌లైన్‌లో జారీచేస్తున్న తక్కువ టిక్కెట్లతో భక్తులు కొందరు వెనుదిరిగి వెళ్ళిపోతున్నారు. తిరుమలకు వచ్చిన భక్తులు తమకు ఒక్కరోజుల్లో గోవిందుని దర్శనం చేసుకోవాలనే సుముఖత చూపుతున్న వారంతా శ్రీవాణి బ్రేక్ దర్శనాలపై మొగ్గుచూపుతున్నారు. మరీ టిటిడి ఉన్నతాధికారులు దీనిపై సానుకూలంగానే స్పందిస్తారని భక్తులు ఆశిస్తున్నారు.

# నేటి నుంచి తెలుగురాష్ట్రాల మీదుగా ప్రత్యేక రైళ్లు

**గుంతకల్లు రైల్వే, జులై 10 ప్రభాతవార్త :** ప్రయాణికుల రద్దీని దృష్టిలో ఉంచుకుని రైల్వే శాఖ, తెలుగు రాష్ట్రాల మీదుగా వివిధ ప్రాంతాల మధ్య ప్రత్యేక ఎక్స్‌ప్రెస్ రైలు సర్వీసులను నడుపుతున్నట్లు రైల్వే వర్గాలు తెలిపాయి.

**నర్సాపూర్-యవ్వంతపూర్-నర్సాపూర్ ప్రత్యేక రైళ్లు :**

నర్సాపూర్ నుంచి యశ్వంతపూర్ వెళ్లే నెంబర్ 07151 వీక్లీ ప్రత్యేక ఎక్స్‌ప్రెస్ రైలు ఈ నెల 11 నుంచి సెప్టెంబర్ 26 వరకు ప్రతి మంగళవారాల్లో సాయంత్రం 6:00 గంటలకు నర్సాపూర్ నుంచి బయల్దేరి బుధవారం మధ్యాహ్నం 1:30 గంటలకు యశ్వంతపూర్ చేరుకుంటుంది. తిరుగు ప్రయాణంలో యశ్వంతపూర్ నుంచి నర్సాపూర్ వెళ్లే నెంబర్ 07152 ప్రత్యేక వీక్లీ ఎక్స్‌ప్రెస్ ఈ నెల 12 నుంచి సెప్టెంబర్ 27 వరకు ప్రతి బుధవారం మధ్యాహ్నం 3:50గంటలకు యశ్వంతపూర్ నుంచి బయల్దేరి, గురువారం ఉదయం 8:30 గంటలకు నర్సాపూర్ చేరుకుంటుంది. మార్గ మధ్యంలో ఈ రైళ్లు పాలకొల్లు, భీమవరం టౌన్, ఆకివీడు, కైకలూరు, గుడివాడ, విజయవాడ, గుంటూరు, నర్సారావుపేట, దొనకొండ, మార్కాపురం, గిద్దలూరు, నంద్యాల, డోన్ (ద్రోణాచలం), అనంతపురం, ధర్మవరం, హిందూపురం, యలహంక రైల్వే స్టేషన్లలో నిలుస్తాయి.

**రాజ్‌కోట్-మహబూబ్‌నగర్-రాజ్‌కోట్ ప్రత్యేక రైళ్లు :**

ప్రతిసోమవారం రాజ్‌కోట్ నుంచి మహబూబ్ నగర్‌కు బయల్దేరే నెంబర్ 09575 ప్రత్యేక వీక్లీ ఎక్స్‌ప్రెస్‌ను ఆగస్టు 28 వరకు, తిరుగు ప్రయాణంలో మహబూబ్ నగర్ నుంచి రాజ్‌కోట్ వెళ్లే నెంబర్ 07576 ప్రత్యేక వీక్లీ ఎక్స్‌ప్రెస్‌ను ఆగస్టు 29 వరకు పొడిగించారు. ఈ నెల 15న శనివారం గోరఖ్‌పూర్ నుంచి మహబూబ్‌నగర్‌కు బయల్దేరే నెంబర్05303 ప్రత్యేక వీక్లీ ఎక్స్ ప్రెస్ గోరఖ్‌పూర్ నుంచి శనివారం ఉదయం 8:30 గంటలకు బయల్దేరి ఆదివారం రాత్రి 7:30 గంటలకు మహబూబ్‌నగర్ చేరుకుటుంది.

తిరుగు ప్రయాణంలో మహబూబ్ నగర్ నుంచి గోరఖ్‌పూర్ వెళ్లే నెంబర్ 05304 వీక్లీ ప్రత్యేక ఎక్స్‌ప్రెస్ ఈ నెల 17న సోమవారం సాయంత్రం 6:00 గంటలకు మహబూబ్ నగర్ నుంచి బయల్దేరి బుధవారం ఉదయం 9:00 గంటలకు గోరఖ్‌పూర్ చేరుకుంటుంది. ఈ రైళ్లు మార్గ మధ్యంలో ఖలీయాబాద్, బస్తీ, గోండా, ఐష్‌బాగ్, కాన్పూర్ సెంట్రల్, ఒరయ్, ఝాన్సీ, భోపాల్, ఇటార్సి, నాగ్‌పూర్, బల్హార్షా, సిర్పూర్ కాగజ్‌నగర్, బెల్లంపల్లి, రామగుండం, ఖాజీపేట, మల్కాజిగిరి, కాచిగూడ, షాద్‌నగర్, జడ్చర్ల రైల్వే స్టేషన్లలో నిలుస్తాయి.

వార్త

మానవత్వం విజయం పొందాలంటే సాత్విక శక్తి అవసరం.

- బాబా ఆమ్టే

# ఇటు మబ్బులు.. అటు వరదలు!

మబ్బులు చూసి ముంతలో నీళ్లు పారబోసుకున్నట్లుగా ఉంది రైతుల పరిస్థితి. ఖరీఫ్ సీజన్ ఆరంభంనుండే వాన దేవుడు అదిగో ఇదిగో అంటూ రైతుల్లో ఆశలు కల్పిస్తున్నాడు. దట్టమైన మబ్బులు వస్తున్నాయి. మరోకపక్క ఈసారి అవసరం మేరకు వర్షాలు కురుస్తాయని ఎంతో ముందుగానే ఉగాది నాడే పంచాగశ్రవణకర్తలు జోస్యం చెప్పారు. వాతావరణ శాస్త్రజ్ఞులు కూడా వర్షాలకు ఇబ్బంది ఉండకపోవచ్చునని నైరుతి రుతుపవనాలు సకాలంలోనే దేశంలోకి ప్రవేశిస్తాయని అంచనా వేశారు. అక్కడక్కడ వర్షపు జల్లులు పడుతూనే ఉన్నాయి. ఈ మబ్బులు అప్పుడప్పుడు కురుస్తున్న చిన్నచిన్న వర్షాలతో రైతులు ఆనందంతో సాగుకు శ్రీకారం చుట్టారు. పత్తి, మిర్చి లాంటి వాణిజ్యపంటలతోపాటు వరిసాగుకు నార్లుపోశారు. దాచుకున్న డబ్బుతో కొందరు, అప్పులు చేసి మరికొందరు పెట్టుబడిపెట్టారు. కానీ వర్షాలు ముఖంచాటడంతో సాగు చేసిన అన్నదాతల పరిస్థితి ఆందోళనకరంగా మారింది. చేతిలో ఉన్న డబ్బుతోసహా అప్పుతెచ్చిందంతా నేలలో పోశారు. మొలకెత్తిన మొక్కలు వాడుముఖంపట్టాయి. కానీ ఇప్పటికీ మబ్బులు మురిపిస్తూనే ఉన్నాయి. ఇంకొకపక్క భారీ వర్షాలంటూ శాస్త్రవేత్తలు అంచనాలు వేస్తూనే ఉన్నారు. కానీ దక్షిణభారతదేశంలో మబ్బులు రైతులతో దోబూచులాడుతుంటే ఉత్తరభారతంలో కొన్ని రాష్ట్రాల్లో వర్షాలు విరుచుకుపడుతున్నాయి. ఇక్కడ వర్షాభావంతో రైతులు అల్లాడుతుంటే అక్కడ అతివృష్టితో వరదలు చేస్తున్న బీభత్సం కల్లోలం సృష్టిస్తున్నది. ఇప్పటికే వరదల వల్ల పదిహేనుమంది వరకు మరణించినట్లు వార్తలు అందుతున్నాయి. రానున్న రెండురోజుల్లో ఢిల్లీ, హర్యానా, హిమాచల్‌ప్రదేశ్, ఉత్తరాఖండ్, రాజస్థాన్, పంజాబ్, జమ్మూకాశ్మీర్ రాష్ట్రాల్లో భారీవర్షాలు కురిసే అవకాశాలున్నట్లు వాతావరణ శాస్త్రజ్ఞులు హెచ్చరించారు. గత నాలుగు రోజులుగా ఢిల్లీలో కురుస్తున్న వర్షాలతో జనజీవనం అతలాకుతలం అవుతున్నది. అనేక ప్రాంతాల్లో రోడ్లపైకి నీళ్లువచ్చి చేరడంతో ట్రాఫిక్‌జామ్‌తో ప్రయాణికులు పడుతున్న ఇబ్బందులు అన్నీఇన్నీకావు. ఢిల్లీలో 153 మిల్లీమీటర్లు రికార్డుస్థాయిలో 1982 తర్వాత అత్యధిక వర్షపాతం నమోదైంది. హిమాచల్‌ప్రదేశ్‌లోని సిమ్లాలో వరదలు బీభత్సం సృష్టిస్తున్నాయి. కుండపోత వర్షాల కారణంగా అమర్‌నాథ్ యాత్రను మూడోరోజు కూడా నిలిపివేశారు. అనేకచోట్ల కొండచరియలు విరిగి పడుతుండడంతో ట్రాఫిక్ స్తంభించిపోయింది. దక్షిణ భారత్‌లో కేరళ, కర్ణాటకలో కూడా వర్షాలు పడుతున్నాయి. హిమాచల్‌ప్రదేశ్‌లోని ఏడు జిల్లాల్లో వాతావరణశాఖ రెడ్‌అలర్ట్ జారీ చేసింది. మొత్తంమీద అతివృష్టికి గురవుతున్న కొన్ని రాష్ట్రాలుతప్ప మిగిలిన భారతదేశవ్యాప్తంగా ఖరీఫ్‌పంటల సాగు ఇరవైఆరుశాతం మేరకు తగ్గుదల నమోదైంది. నైరుతి రుతుపవనాల ప్రతికూల ప్రభావం ప్రధానంగా మహారాష్ట్ర, కర్ణాటక, ఛత్తీస్‌గఢ్, బీహార్, జార్ఖండ్, తదితర రాష్ట్రాలపై తీవ్రప్రభావం చూపుతున్నది. కేంద్ర, వ్యవసాయ రైతు సంక్షేమ మంత్రిత్వశాఖ తాజాగా విడుదల చేసిన వివరాల ప్రకారం 20.32 మిలియన్‌ల హెక్టార్ల ఖరీఫ్ పంటలు సాగుఅయ్యాయి. ప్రస్తుతం ఖరీఫ్ సీజన్‌లో ప్రధానపంట అయిన వరిసాగు విస్తీర్ణం ఇరవైశాతం తగ్గినట్లు ప్రభుత్వ గణాంకాలే చెబుతున్నాయి. తెలుగురాష్ట్రాల్లో పరిస్థితి మరింత ఇబ్బందిగా కన్పిస్తున్నది. సాధారణంగా రోహిణికార్తెలో ఖరీఫ్‌సాగు మొదలవుతుంది. ఆ కార్తెలో వర్షాలుపడితే దుక్కులు దున్నడం, నార్లు తయారు చేసుకోవడంతో వ్యవసాయ కార్యక్రమాలు ఆరంభమవుతాయి. పంటలకు కార్తె బలం కూడా ఉండాలనేది రైతుల ప్రగాఢ నమ్మకం. కానీ ఈసారి తీవ్రఆలస్యం కావడంతో పరిస్థితి తలకిందులవుతుందేమోననే ఆందోళనలో రైతులు ఉన్నారు. మరొకపక్క 'ఎల్‌నినో' ముప్పు పొంచి ఉన్నదనే వార్తలు వెలువడుతున్నాయి. పసిఫిక్ మహా సముద్ర ఉపరితల ఉష్ణోగ్రత బాగాపెరిగితే ప్రపంచవ్యాప్తంగా వాతావరణ పరిస్థితుల్లో మార్పులుసంభవిస్తాయి. దీని ప్రభావంతో అనేకదేశాల్లో రుతుపవనాలు గతితప్పి వర్షపాతం ఊహించనివిధంగా తగ్గిపోతుంది. చివరకి అది తీవ్ర దుర్భిక్షానికి దారితీసే అవకాశాలున్నాయి. దాన్ని ఎల్‌నినో ప్రభావం అంటారు. ప్రతి నాలుగునుంచి పన్నెండేళ్లకు ఒకసారి ఎల్‌నినో ప్రపంచం మీద పరుగెడుతూ ప్రజాజీవనాన్ని అతలాకుతలం చేస్తున్నది. ఆస్ట్రేలియా, ఆగ్నేయాసియా, ఆఫ్రికా, బ్రెజిల్‌తో పాటు అమెరికాలోని కొన్నిప్రాంతాలు గతంలో ఎల్‌నినో ప్రభావానికి గురయ్యాయి. భారత్‌లో కూడా దాని ప్రభావం తీవ్రంగాఉంటుంది. ఇండియాలో గడచిన నూటనలభైఏళ్లలో సంభవించిన కరవుల్లో అరవై శాతానికి పైగా ఎల్‌నినోవల్ల వచ్చినవేనని శాస్త్రజ్ఞులు అంటున్నారు. భూతాపంవల్ల రానున్నరోజుల్లో ఎల్‌నినోతరహా వాతావరణ వైపరీత్యాలు మరింతపెరిగే ప్రమాదంఉందని అంచనా వేస్తున్నారు. సాధారణంగా పసిఫిక్‌మహాసముద్రం చల్లగానే ఉంటుంది. పొడివాతా వరణంలోఉండే ప్రశాంత మహాసాగరమే అంటారు. భూతాపం దుష్ఫలితంగా దాని ఉపరితలాల మీద ఉష్ణోగ్రత ఉన్నట్టు ఉండి 28 డిగ్రీలు మించిపోవడంతో ఉత్పాదకం ఉప్పటిల్లుతున్నది. 1982-83, 1997-98ప్రపంచానికి ఈ కారణంవల్లనే చేదు అనుభవాలు మిగిల్చాయి. ఆ సంవత్సరాల్లో వాతావరణ వైపరీత్యాలవల్ల దాదాపు అన్ని ఖండాల్లోనూ భారీవరదలు ముంచెత్తాయి. మరొకపక్క తీవ్రకరవు కాటకాలు తాండవించాయి. అదేసంకేతాలు ఈ యేడాది కూడా వెలువడుతున్నాయేమోననిపిస్తున్నది. ఖరీఫ్‌కువాతావరణం అంతగా అనుకూలిస్తున్నట్లు కన్పించడంలేదు. పాలకులు ముందస్తు ప్రణాళిక వ్యూహంతో రైతులకు సాంకేతిక సలహాలు అందిస్తూ అవసరమైన చేయూతనివ్వాల్సిన తరుణమిది.

ఇతరుల మాటల్ని శ్రద్ధగా వినేవారు ప్రతిచోటా తమ పలుకుబడిని పెంచుకుంటారు.



విల్సన్ మైజ్నర్

ప్రపంచం మొత్తం మన నుండి తొలగినప్పుడు, మన ప్రపంచంలోకి అడుగు పెట్టినవాడే నిజమైన మిత్రుడు.



నేతాజి

## ప్రజావాక్కు



### హాస్యాస్పదం కాదా?

**తన సొంత** పార్టీ ఎమ్మెల్యేల పనితీరుపై బీహార్ రాష్ట్రానికి చెందిన ఓ ప్రైవేట్ ఏజెన్సీవారి నుంచి రాష్ట్ర ముఖ్యమంత్రి వివరాలు కోరడం హాస్యాస్పదంగా విడ్డూరంగా ఉంది. పార్టీకి చెందిన కొన్ని వేలమంది సర్పంచ్‌లు, జెడ్‌పిటిసిలు, వార్డు కార్పొరేటర్లు ఎన్నికైనవారు ఉన్నారు. వారినెవరినీ విశ్వాసంలోకి తీసుకోకుండా ఇలా సొంత ఎమ్మెల్యేలపై వేరే వారి చేత విచారణ జరిపించడం దారుణం. అసలు ఎమ్మెల్యేలు చేయడానికి ఏముంది? మీరు కోట్లు ఖర్చు పెట్టండి, మీకు అయిదు రెట్లుసంపాదించుకోవడానికి అవకాశం ఇస్తానని చెప్పి ఎన్నికల్లో ఖర్చు పెట్టించారు. వారు ఆ విధంగానే ఆ పనిలోనే ఉన్నారు. ఇంకా వారి పనితీరు అడగడం సిగ్గుచేటు. మీ బటన్ నొక్కుడు డబ్బులురాకపోతే వారు గడపగడపకు వెళ్లి శాపనార్థాలు భరించాల్సి వస్తున్నది. ఇంకా చెప్పాలంటే సర్పంచ్‌లనే నిర్బంధించి ఊళ్లలోకివెళ్లే దుస్థితికల్పించారు. ఇందుకు మీరుబాధ్యులుకాదా?

-ఉప్పలపాటి రాజా, గంగన్నగూడెం, ఏలూరుజిల్లా

### ఎవరికివారే యమునాతీరే!

**కొన్ని** అపార్ట్‌మెంట్లలో మనుషులమనస్తత్వాలు చాలా విచిత్రంగాఉంటాయి. అక్కడ మనుషులమధ్య ఆత్మీయత, అప్యాయత, అనురాగాలు మచ్చుకైనా కనిపించవు. ఒకరికొకరికి సంబంధం లేని వింత జీవితాలు. కోపతాపాలు, అసూయద్వేషాలు, పంతాలు, పట్టింపులు, పైకి కనిపించని కులమత బేధాలు. స్వార్థం, స్వలాభం లేకుండా ప్రవర్తించే మనుషులు. అక్కడ మనసు విప్పి మాట్లాడుకునేందుకు మంచి మనసున్న మనిషి దొరకడం కష్టం. ఎవరైనా మంచి సలహాలిస్తే అవి పాటించడానికి ఇగో అడ్డువస్తుంది. సమస్యలను ప్రశ్నించేవారిని చెడ్డవారుగా ముద్ర వేస్తారు. స్వార్థమనే అనారోగ్యం సోకి, సంకుచిత మనస్తత్వాలతోఎవరికివారే యమునాతీరేలాగా మారిపోతున్నారు.

-కాయల నాగేంద్ర, హైదరాబాద్

### భ్రష్టుపట్టిపోయిన పోలీసు వ్యవస్థ!

**గత నాలుగు** సంవత్సరాలుగా రాష్ట్రంలో పోలీసుల అక్రమాలు, దుర్వినియోగం, మోసాలు, న్యాయస్థానం ఆదేశాలు బేఖాతరు చేయడం పెరిగిపోతున్నాయి. తాజాగా విశాఖలో ఓ పోలీసు అధికారిణి నోట్ల మార్పిడి మోసం కేసుల్లో పట్టుబడడం వాస్తవపరిస్థితికి అద్దంపడుతున్నది. రాజకీయనాయకుల పైరవీలతో ఈ అక్రమాలకు అంతులేకుండాపోతున్నది. ఏ అధికారి కూడా నిజాయితీగా విధులు నిర్వహించే పరిస్థితి లేదు. గంజాయి అక్రమరవాణాలో భూకుంభకోణాల్లో హత్యల్లో అత్యాచారాల్లో పోలీసుల పాత్ర శృతి మించిపోయింది.

-కంభంపాటి కోటేశ్వరరావు, విశాఖపట్నం

### ప్రత్యామ్నాయ కార్యాచరణ ప్రణాళిక ఏది?

**జులై** మాసంలో పదిరోజులు గడిచినా, రాష్ట్రంలో వర్షాల జాడ లేకుండాపోయింది. రాష్ట్రవ్యాప్తంగా వర్షాభావ పరిస్థితులు నెలకొన్నాయి. కొద్దిపాటి వర్షాలకు రైతులు అదును దాటిపోతుందని ఆందోళనతో విత్తనాలు నాటితే మొలకలు బెట్టకు వచ్చి అవిసిపోతున్నాయి. పోసిన నారుమళ్లు విలవిల్లాడుతున్నాయి. రాష్ట్ర వ్యవసాయశాఖ ప్రస్తుత వర్షాభావపరిస్థితుల్లో రైతులకు ప్రత్యామ్నాయ పంటలను సూచించాలి. దురదృష్టవశాత్తు పాలకుల్లో, అధికారుల్లో రైతులు నష్టపోకుండా చూడాలన్న స్పృహ లోపించింది. రైతులు పెట్టుబడి పెట్టి నష్టపోయే కంటే పంట విరామం మేలు అన్న భావనకు మానసికంగా సిద్ధం అవ్వాలి.

-జి.రామకృష్ణ, ముస్తాబాద, కృష్ణాజిల్లా

### సబ్సిడీ తగ్గింపు

**పోషక** విలువలు గల ఎరువులపై ఇస్తున్న సబ్సిడీని తగ్గించాలని కేంద్రం నిర్ణయించడం రైతుల పాలిట అశనిపాతం. రుతుపవనాల రాక ఆలస్యమవుతుందన్న వార్తలు రైతుల్లో గుబులు పుట్టిస్తున్న తరుణంలో ఇటువంటి నిర్ణయం వెంటనే ఉపసంహరించుకోవాలి. ప్రభుత్వ నిర్ణయంవలన ఎరువుల ధరలు పెరుగుతాయి రైతులుప్రకృతి వైపరీత్యాలవల్ల విపరీతంగా నష్టపోతున్నారు. ముఖ్యంగా అకాల వర్షాలు, వర్షాభావ పరిస్థితులు వలన రైతులకు పెట్టుబడి వ్యయం కూడా లభించడం లేదు. ఎరువుల వాడకం అధికం కావడం వల్ల రైతుల పెట్టుబడి వ్యయం బాగా పెరిగిపోయింది. నీటి సౌకర్యాలు పెరిగినా ఆ మేరకు ఎరువులు, క్రిమిసంహారక మందుల వ్యయం తడిసి మోపెడు కావడం వల్ల రైతులకు వ్యవసాయం గిట్టుబాటుకావడం లేదు. సంప్రదాయక పద్ధతులను పాటించాలని రైతులకు వ్యవసాయ నిపుణులు ఎంత నచ్చచెప్తున్నా వారు ఆధునిక పద్ధతుల పేరిట ఎరువుల వాడకానికే ప్రాధాన్యం ఇస్తున్నారు.

-సి.హెచ్.ప్రతాప్, శ్రీకాకుళం

### కోర్టు ధిక్కారం

**ఇటీవల** కాలంలో ప్రభుత్వ అధికారులు న్యాయస్థానం ఆదేశాలను పాటించకుండా కోర్టు ధిక్కారానికి పాల్పడటం మరల కోర్టుచివాట్లు పెట్టడం నిత్యంపత్రికల్లో వస్తున్నాయి. ఇది అధికారుల బాధ్యతారాహిత్యానికి పరాకాష్ట. ఇందువలన కోర్టుల సమయం వృథా అవ్వడమే కాకుండా ప్రజలకు న్యాయం దక్కడం లేదు. మరోవైపు ప్రభుత్వానికి తలవంపులు కూడా! ఇలా వ్యవస్థనుభ్రష్టుపట్టించడం దుర్మార్గం, ఆయా అధికారులు ఉద్యోగాల్లో కొనసాగడానికి అనర్హులు.

-గరిమెళ్లరామకృష్ణ, ఏలూరు, ఏలూరుజిల్లా

**ఎడిట్ పేజీకి..** ఆర్థిక, సాంఘిక, రాజకీయ పరిణామాలకు సంబంధించిన విశ్లేషణాత్మక వ్యాసాలు పంపగోరేవారు ఈ కింది ఈ మెయిల్ చిరునామాకు పంపగలరు. e-mail : editpage@vaartha.com

# జనాభా నియంత్రణపై అవగాహన అవసరం

*పర్యావరణ నిపుణుల ప్రకారం జనాభా పెరుగుదలను తగ్గించకుంటే ప్రకృతే ఆ పనిని సమూలంగా చేపడుతుంది. భూకంపాలు, సునామీలు, వరదలు లాంటి బీభత్సాలతో అధిక భారాన్ని భూమాతే తక్కువ చేసుకుంటుంది. కనుక జనాభా నియంత్రణ మన అందరికర్తవ్యం. జనాభా పెరుగుదల వల్ల కలిగే నష్టాలు ఆర్థికంగా కుంగిపోవడం, నిరక్షరాస్యత, అవసరాలు తీరకపోవడం, భూమిపై స్థలం సరిపోకపోవడం లాంటి సమస్యలను ఆయా ప్రభుత్వాలు ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్లాలి. ఈవిషయాలపై వారికి క్షుణ్ణంగా అవగాహన కల్పించి, వాళ్లే వలంటరీగా కుటుంబనియంత్రణ ఆపరేషన్లు చేయించుకునేలా ప్రోత్సహించాలి. ఈరకంగా ఎవరికివారు జనాభా నియంత్రణకు పూనుకున్నట్లయితే భూమాత భారాన్నికాస్తయినా తగ్గించిన వారవుతాము. అభివృద్ధిలో పాలు పంచుకున్న వారమవుతాము.*



ఎస్.రామకిష్టయ్య

నిర్ణీత ప్రాంతంలో నివసించే ఒకే జాతికి చెందిన జీవుల సమూహమే జనాభా. ఒక నిర్ణీత కాలవ్యవధిలో జనాభాలో వచ్చే జననాల సంఖ్యను జనన రేటు అంటారు. ఇందులో సమగ్ర జనన రేటు, విశిష్ట జనన రేటు, జీవావరణ జననరేటు అనే వివిధలెక్కింపు విధానాలున్నాయి. అలాగే మరణాల రేటులో సమగ్ర, విశిష్ట జీవావరణ మరణ రేట్లు ఉంటాయి. మరణాల రేటుకంటే జననాల రేటు ఎక్కువ ఉన్నప్పుడే ఆ జనాభా పరిమాణం పెరుగుతుంది. రోజురోజుకు పెరిగిపోతున్న జనాభా తద్వారా తలెత్తే దుష్పరిణామాలను వివరించేందుకు సమస్యపై అవగాహన కలిగించేందుకు యేటా జులై 11న ప్రపంచ జనాభా దినోత్సవాన్ని నిర్వహిస్తున్నారు. ప్రపంచవ్యాప్తంగా జనాభా పెరుగుదల, తగ్గుదలకు సంబంధించిన విషయాలపై ప్రజల్లో చైతన్యం కలిగించడానికి ఐక్యరాజ్యసమితి 1989లో దీనిని ప్రారంభించింది. 11.07.1987న జన్మించిన ఒక శిశువుతో ప్రపంచ జనాభా 500 కోట్లకు చేరింది. ఆరోజునే ప్రపంచ జనాభా దినంగా ఐక్యరాజ్య సమితి ప్రకటించింది. 1989 నుండి జులై 11వ తేదీన ప్రపంచ జనాభా దినోత్సవంగా పాటిస్తున్నారు. ప్రపంచ జనాభాలో 40 శాతం మూడవ ప్రపంచ దేశాలైన ఇండియా, చైనాల్లోనే ఉన్నారు. ప్రపంచ జనాభా ప్రతి సంవత్సరం 9కోట్ల 20 లక్షలు అదనంగా పెరుగుతోంది. క్రీస్తు శకం 1000వ శతాబ్దంలో ప్రపంచ జనాభా కేవలం 40కోట్లు మాత్రమే. 1850లలో మొదటిసారి జనాభా వంద కోట్లను దాటింది. అక్కడి నుంచి కేవలం 150యేళ్ల కాలంలోనే 650 కోట్లను దాటింది. వచ్చే యాభైయేళ్లలో 900 కోట్లకు చేరుకుంటుందని అంచనా. ఐక్యరాజ్యసమితి నివేదిక ప్రకారం 2024కల్లా భారత్, చైనాల జనాభా 1.44 బిలియన్లుగా ఉంటుంది. అప్పటికే చైనా జనాభాను మించుతుంది. భారతదేశంలో 1872 నుంచి 2011 వరకు మొత్తం 15 పర్యాయాలు జనగణన చేశారు. 2011లో 15వసారి 28 రాష్ట్రాలు, 7 కేంద్రపాలిత ప్రాంతాల్లో జనగణన నిర్వహించారు. అప్పటికి తెలంగాణ ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో భాగంగా ఉంది. భారతదేశంలో తెలంగాణ 29వ రాష్ట్రంగాఆవిర్భవించిన తర్వాత జనగణన ఒక్కసారి కూడా చేపట్టలేదు. 2011 గణాంకాల ప్రకారం భారతదేశ జనాభా 1,21,05,69,573. తెలంగాణ రాష్ట్ర జనాభా 3,51,93,978, తెలంగాణ ప్రస్తుత జనాభా 3,50,03,674. ఖమ్మం జిల్లాలో 327 గ్రామాలను (7 మండలాలు) ఆంధ్రప్రదేశ్‌లో కలిపారు. 2001-11లో భారతదేశ జనాభా వృద్ధిరేటు 17.7 శాతం. రాష్ట్రంలో 2001-11 మధ్యకాలంలో జనాభా వృద్ధిరేటు 13.58 శాతం. 2011 లెక్కల ప్రకారం భారత్‌లో సగటు పట్టణ జనాభా శాతం 31.2 ఉండగా రాష్ట్రంలో పట్టణ జనాభాశాతం 38.67గా ఉంది. అంటే రాష్ట్రపట్టణ జనాభా జాతీయ సగటు కంటే ఎక్కువగా ఉన్నట్లు గమనించవచ్చు. రాష్ట్రంలో గ్రామీణ జనాభా ప్రస్తుతం 213.95 లక్షల మంది. రాష్ట్రం మొత్తం జనాభాలో గ్రామీణ జనాభా వాటా ప్రస్తుతం 61.12 శాతం. 2020 మార్చి నాటికి ప్రపంచ జనాభా 7.8 బిలియన్లకు చేరినట్లు అంచనా. 2023 వరకు 8 బిలియన్లకు 2037 వరకు 9,2055 వరకు10 బిలియన్లకు చేరనున్నట్లు అంచనా. యునైటెడ్ నేషన్స్ డాటా ప్రకారం 2020 జులై 9 నాటికి భారత జనాభా 1,380,270,828 ఉన్నట్టు అంచనా. అంటే ప్రపంచ జనాభాలో ఇది 17.7శాతం. పెరుగుతున్న జనాభాలో అభివృద్ధి చెందుతున్న దేశాలు కీలకపాత్ర పోషిస్తున్నట్లు ఈ సందర్భంగా ఐక్యరాజ్యసమితి అభిప్రాయపడింది. భారత్, అమెరికా, చైనా, బంగ్లాదేశ్, పాకిస్థాన్ తదితర తొమ్మిది దేశాలు వచ్చే 2050 నాటికి ప్రపంచజనాభాలో సగం శాతాన్ని



ఆక్రమిస్తాయని సమితి తెలిపింది. ప్రపంచ జనాభా మొత్తంగా అడ్డూఅదుపు లేకుండా పెరిగిపోతోంది. అవసరాలు తీర్చే వనరులు ఆ స్థాయిని అందుకోలేకపోతున్నాయి. ఆశలు, ఆకాంక్షలు అపరిమితం అయిపోతున్నాయి. తీర్చగలిగే సంపద, సేవలు, సరుకులు అంతరించిపోతున్నాయి. పర్యవసానం జన విస్ఫోటనం . ప్రజలు భూమికి భారమై, శాపమైపోతున్నారు. కనుకనే దేశాల మధ్య జల, జన యుద్ధాలు, ఆధిపత్య పోరాటాలు, భూమి, సహజ సంపదలను దోచుకోవడాలు, దాచుకోవడాలు జరుగుతున్నాయి. జనాభా పెరుగుదల ఆహార పదార్థాల ఉత్పత్తి పెరుగుదలకంటే చాలా ఎక్కువగా ఉంటోంది. అందువల్ల డిమాండ్ అధికంగా పెరిగి సప్లయ్ తగ్గుముఖం పట్టడంతో ధరలు పెరిగిపోతున్నాయి. డిమాండ్, సప్లయ్‌ల మధ్య అగాధం పెరిగిపోతోంది. పర్యవసానంగా ఉన్నవాడు కనుక్కోగలుగుతున్నాడు. లేనివాడు ఆకలికి గురి అవుతున్నాడు. కనుక ప్రపంచంలో అనేక చోట్ల ఆకలిచావులు సంభవిస్తున్నాయి. ఆఫ్రికా దేశాలలో సంభవించే లక్షల ఆకలిచావులే దీనికి సాక్షి భూతాలు. ప్రకృతి వనరులకు సహజ సంపదలకు, జల భూవనరులకు ఒక పరిమితి ఉంది. అవి ఒక పరిమితికి మించిన జనాభా అవసరాలకు మాత్రమే ఉపకరించబడతాయి. ఆ పరిమితికి మించి జనాభా ఉంటే నిరుపయోగస్థాయికి చేరుకుంటాయి. పైగా మితిమీరిన సేద్యం, వినియోగం, దుర్వినియోగం వలన భూసారం తగ్గి తరుగుదల కాలుష్యం చోటు చేసుకుంటాయి. సంపదలు సరిపోవు. పనికిరావు. ఆపైన దారిద్ర్యం, ప్రకృతి వైపరీత్యాలతోపాటు ఒకరినొకరు దోచుకోవడాలు, మోసాలు, దౌర్జన్యాలు దొంగతనాలు, చోటు చేసుకుంటాయి. సమాజం అదుపు తప్పుతుంది. మనదేశం జనాభా పెరుగుదల ఇదేరీతిలో కొనసాగితే 2025నాటికల్లా భారత్ చైనాను అధిగమించిప్రపంచంలో అత్యధిక జనాభాగల దేశంగా ఆవిర్భవించడం తథ్యం అని అమెరికా గణన సంస్థ వెల్లడించింది. సత్వరమే భారత్ దిద్దుబాటు చర్యలు జనస్థిరీకరణ, నియంత్రణకు పూనుకోకుంటే ఆఫ్రికా దేశాల మాదిరి ఆకలి, దారిద్ర్యం కరవు రక్కసులు పడగలు విప్పడం అనివార్యం అనడంలో సందేహం అక్కరలేదు. ప్రపంచంలోనే కుటుంబ నియంత్రణ పథకాలను అధికారికంగా ప్రవేశపెట్టిన దేశం మనదేశమే. 1950 లోనే కుటుంబ నియంత్రణ కొరకై నూతన సూత్రీకరణాలను చేసి లక్షలు, కోట్లు ఖర్చుచేసింది. కారణాలు ఏవైనా ఆశించిన ఫలితాలు సాధించలేకపోయాయి. ప్రజలు స్వచ్ఛందంగా ముందుకు రాకపోవడం, ప్రభుత్వపథకాలలో అవకతవకలు, పారదర్శకత లోపించడం, మూఢనమ్మకాలు, అవిద్య, స్త్రీ సాధికారిత లేకపోవడం లాంటివి అవరోధాలైనాయి. అయినా భారత్‌లో జనాభా నియంత్రణ పథక అమలు వల్ల మన ఆర్థిక రంగానికి అనుగుణంగా అన్ని కోణాల్లో తీర్చిదిద్దడం, ఆర్థిక పరిస్థితిని మెరుగుపర్చడం, జనజీవన శైలిని, ప్రమాణాలను వృద్ధిపరచడం జరిగింది. ఈ భూమిమీద వందకోట్ల మందికి పౌష్టికాహారం దొరకడం లేదు. 40కోట్ల మందికి ఆహారం దొరకడం లేదు. ఈవిషయాలను దృష్టిలో ఉంచుకొని అధిక జనాభాగల దేశాలు తక్షణమే జాగ్రత్తలు తీసుకోవాలి. ప్రజలు మూఢ నమ్మకాలను వీడి, కులాలకు, మతాలకు అతీతంగా కుటుంబ నియంత్రణ పథకాలను ఆచరించాలి. స్త్రీ విద్యావంతురాలైతే సమాజం ఉన్నతస్థాయికి చేరడం ఖాయమని గ్రహించాలి. జనాభాను అదుపుచేసి విద్యావ్యాప్తిచేసి ప్రతిఒక్కరు మానవ వనరుగా మారిన రోజున దేశభ్యుదయానికి ఎన్నో మార్గాలున్నాయి అనడంలో అతిశయోక్తి ఏ మాత్రమూ లేదు. జనస్థిరీకరణ, నియంత్రణ, ప్రస్తుత ఆర్థిక రంగానికి అనుసంధానం చేస్తే జన జీవనజ్యోతి దేదీప్యమానంగా వెలుగుతుంది. భూమాత భారం తగ్గుతుంది. పర్యావరణ నిపుణుల ప్రకారం జనాభా పెరుగుదలను తగ్గించకుంటే ప్రకృతే ఆ పనిని సమూలంగా చేపడుతుంది. భూకంపాలు, సునామీలు, వరదలు లాంటి బీభత్సాలతో అధిక భారాన్ని భూమాతే తక్కువ చేసుకుంటుంది. కనుక జనాభా నియంత్రణ మన అందరి కర్తవ్యం. జనాభా పెరుగుదల వల్ల కలిగే నష్టాలు ఆర్థికంగా కుంగిపోవడం, నిరక్షరాస్యత, అవసరాలు తీరకపోవడం, భూమిపై స్థలం సరిపోకపోవడం లాంటి సమస్యలను ఆయా ప్రభుత్వాలు ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్లాలి. ఈ విషయాలపై వారికి క్షుణ్ణంగా అవగాహన కల్పించి, వాళ్లే వలంటరీగా కుటుంబనియంత్రణ ఆపరేషన్లు చేయించుకునేలా ప్రోత్సహించాలి. ఈరకంగా ఎవరికివారు జనాభా నియంత్రణకు పూనుకున్నట్లయితే భూమాత భారాన్నికాస్తయినా తగ్గించిన వారవుతాము. అభివృద్ధిలో పాలుపంచుకున్న వారమవుతాము.●

# మణిపూర్ వ్యవహారంలో అమెరికా జోక్యమెందుకు?

కనుమ ఎల్లారెడ్డి

భారత్‌లోని మణిపూర్‌లో రెండువర్గాల మధ్య జరుగుతున్న దాడిలో ఇంకా ప్రజల ప్రాణాలు పోతున్నాయి. ఆస్తులు ధ్వంసం అయ్యాయి. పరిస్థితులు అనుకూలించడం లేదు. ఇప్పటికి ఆరని కుంపటిగా మణిపూర్ మండుతూనే ఉంది. రాష్ట్రంలో ఎక్కడో ఒకచోట అల్లర్లు జరుగుతూనే ఉన్నాయి. అల్లర్లు జరుగుతున్న ప్రాంతాల్లో వాటిని సరిదిద్దక ఇంకా జరుగుతున్న నష్టాన్ని చూసి కూడా కేంద్ర పెద్దలు ఆ రాష్ట్రంలో ఎందుకు రాష్ట్రపతి పాలన పెట్టడం లేదు. ఇది అర్థంకాని విషయం. ఇక్కడ రాజకీయ కారణాలు కనిపిస్తున్నాయి. రాష్ట్రపతి పాలన ప్రవేశపెడితే మణిపూర్ రాష్ట్ర ప్రభుత్వానికి చెడ్డ పేరు వస్తుందని తాత్సర్యం కేంద్రం చేస్తోంది. ఎందుకంటే మణిపూర్‌లో ఉండేది కాషాయ ప్రభుత్వం. అందుకనే కేంద్రం వెనుకంజ వేస్తోంది. ఇదిలా ఉండగా మణిపూర్‌లో పరిస్థితి చక్కదిద్దుతానంటూ అమెరికా ముందుకొచ్చింది. ఏం ఆశించి అమెరికా ముందుకు వచ్చిందో అర్థంకాని ప్రశ్న. విశ్వంలో ఇప్పటికే ఎన్నో సమస్యలు ఉన్నాయి. ప్రస్తుతం రష్యా, ఉక్రెయిన్ యుద్ధం జరుగుతోంది. యుద్ధంలో రెండు దేశాలు భారీగా నష్టపోయాయి. అనేక ప్రాంతాలు ఉనికి లేకుండాపోయాయి. యుద్ధ నివారణకు అమెరికా నడుం బిగించాల్సిందిపోయి యుద్ధాన్ని ఇంకా ఎగదోస్తోంది. ఇప్పుడేమో తగుదునమ్మా అంటూ భారత్‌లో తలదూర్చడం, భారత్ అంతరంగిక వ్యవహారాలలో జోక్యం చేసుకోవడం అవివేకం. ముందు రష్యా, ఉక్రెయిన్ యుద్ధం నిలుపు చేసి శాంతిదూతగా అమెరికా పేరు తెచ్చుకుంటే విశ్వం మొత్తం సంతోషిస్తుంది. విశ్వంలో శాంతిని నెలకొల్పి దేశాల మధ్య సఖ్యత ఏర్పాటు చేయడంలో అమెరికా కృషి చేయాలి. అప్పుడే అందరూ అమెరికాను ప్రశంసిస్తారు. అంతేకాని ఒక దేశ వ్యవహారాలలో తలదూర్చి ఆ దేశంపై పెత్తనం చేయడం అమెరికాకు తగదు. ఇప్పటికే వెనిజుల దేశంపై పలు ఆంక్షలు చేసిన అమెరికా అపప్రధ మూటగట్టుకుంది. వెనిజులలో నిత్యావసరాలు, మందులు, ఆహారం అందకుండా ఆ దేశాన్ని ఎన్నో ఇబ్బందులకు గురి చేసింది. ఇటువంటి కఠోర నిర్ణయాలు, విధానాలు అమలు చేసేవారు ఎవరైనా ఉపేక్షించేది లేదని వెనిజుల అధ్యక్షుడు జార్జి రోడ్రీగజ్ అసహనం వ్యక్తం చేశాడు. అతను అమెరికాపై ఈతీవ్రస్థాయిలో మండిపడ్డాడు. ఇవన్ని భారత్ గమనించింది. ఇటువంటి తరుణంలో ఆసియాలో అది దక్షిణ ఆసియాలో ఉన్న భారత్, భారత్‌లో ఉన్న ఒక ఈశాన్య రాష్ట్రం అయినా మణిపూర్‌లో అమెరికా జోక్యం చేసుకుంటానని చెప్పడం హాస్యాస్పదం. భారత్‌కు ఏ సమస్య అయినా సొంతంగా పరిష్కరించుకునే శక్తి ఉంది. మా దేశ వ్యవహారాలలో అమెరికా జోక్యం సహించమని భారత్ దీటుగా చెప్పింది. అమెరికా వాదన చూసేవారికి, వినేవారికి ఎబ్బెట్టుగా ఉంటుంది. నీకుచేతనైతే విశ్వంలో శాంతిని పూయించు, రష్యా, ఉక్రెయిన్ యుద్ధాని ఆపివేసేలా చేయాలి, ఐక్యరాజ్య సమితి, భద్రతా మండలిలో 6వ దేశం ఏది ఉండాలో లేక 10 శాశ్వత సభ్యదేశాలుగా చేసి తన పెత్తనం నిరూపించు కోవాలి. అంతేకాని మణిపూర్‌లో జోక్యం చేసుకోవడం, అక్కడ పరిస్థితి చక్కదిద్దుతా అనడం అనవసరం. ఇది సరైనది కాదు. ఒకవేళ అమెరికా జోక్యం చేసుకొని మణి పూర్‌లో శాంతిని నెలకొల్పితే భార్‌త్‌పై ముప్పెటదాడి మొదలవు తుంది. భారత్ చేతకానితనం బయటపడుతుంది. ఇదే అదనుగా భావించి దాయాది దేశం పాకిస్థాన్‌పరిహాసం చేస్తుంది. కనుక భారత్‌లో అమెరికా జోక్యం తగదు. మణిపూర్‌లో త్వరలోనే సాధారణ వాతావరణం నెలకొంటుంది. పరిస్థితి కుదుటపడుతుందని ఆశిద్దాం.●

# సామాన్యులకు సత్వర న్యాయం అందని ద్రాక్షేనా?



యేచన్ చంద్రశేఖర్

ప్రపంచంలోనే అతిపెద్ద లిఖిత రాజ్యాంగం గల మనదేశ ప్రజాస్వామ్యవ్యవస్థ ప్రధానంగా నాలుగు స్తంభాల ఆధారంగా మనుగడ కొనసాగిస్తుంది. అందులో మూడవ స్తంభం న్యాయవ్యవస్థ. ప్రభుత్వాలు రూపొందించిన చట్టాలు, నిర్ణయాలు, వాటి అమలు రాజ్యాంగ నిబంధనల పరిధిలో ఉన్నాయో లేదో రాజ్యాంగం ప్రాథమిక సూత్రాలకు లోబడి ఉన్నాయో లేదో సమీక్షించడానికి ఏర్పాటు చేసినవ్యవస్థ. న్యాయవ్యవస్థ. భారతదేశ న్యాయవ్యవస్థలో భాగంగా 26జనవరి 1950న స్థాపించబడిన సుప్రీంకోర్టుతోసహా హైకోర్టులు, జిల్లా, మునిసిపల్, గ్రామ స్థాయిల్లో సబార్డినేట్ కోర్టులు పనిచేస్తాయి. వందమంది నేరస్తులు తప్పించుకున్నా పర్వాలేదు కానీ ఒక్క నిర్దోషి కూడా శిక్షింపబడకూడదు అన్న మౌలికసూత్రం ఆధారంగా పనిచేసే మన న్యాయవ్యవస్థ 'ఆలస్యంగా అందించే న్యాయం, న్యాయనిరాకరణతో సమానం' అనే విషయాన్ని కూడా స్ఫూర్తిగా తీసుకుని పనిచేస్తే బాగుంటుంది. భారత న్యాయవ్యవస్థలో ఒక వ్యక్తిజాతి, లింగం, ఆర్థిక స్థితిగతులు, అధికారం తదితర అంశాలు న్యాయదేవతను ప్రభావితం చేయజాలవని, ఆమెదృష్టిలో అందరూ సమానమేనని, నిష్పక్షపాతంగా సాక్ష్యాధారాలను పరిగణనలోకి తీసుకున్న తరువాతనే న్యాయం వెలువరిస్తుందని అంటారు. అయితే సమాజంలో పలుకుబడి గలవారు, సంపన్నులకోసం న్యాయస్థానాలు సెలవు దినాల్లో సైతం పనిచేసిన దృష్టాంతాలు చరిత్రలో ఉన్నాయి. 2002 నాటి గుజరాత్, గోద్రా అల్లర్లకు సంబంధించి తప్పుడు సాక్ష్యాధారాలను సృష్టించి ఉన్నతాధికారులను ఇరికించడానికి ప్రయత్నించినట్లు ఆరోపణలు ఎదుర్కొంటున్న సామాజిక కార్యకర్త తీస్తా సెతల్వాద్ కేసు కోసం సెలవు దినం అయినప్పటికీ శనివారం 1, జులై 2023న సుప్రీంకోర్టు త్రిసభ్య ధర్మాసనం ప్రత్యేకంగా సమావేశమవడం అలాంటిదే. తొలుత సుప్రీంకోర్టులో ఆమె దాఖలు చేసిన పిటిషన్‌ను ద్విసభ్య ధర్మాసనం విచారణ చేపట్టింది. జస్టిస్ అభయ్ ఎస్‌ఓకా, జస్టిస్ ప్రశాంత్‌కుమార్ మిశ్రాలతో కూడిన ద్విసభ్య ధర్మాసనం సాయంత్రం 6.30 గంటలకు తీస్తా పిటిషన్‌ను విచారించింది. ఇద్దరు న్యాయమూర్తుల మధ్య ఏకాభిప్రాయం కుదరకపోవడంతో త్రిసభ్య ధర్మాసనానికి కేసు బదలీఅయింది. శనివారం రాత్రి 9.15 గంటలకు దీనిపై జస్టిస్ బిఆర్ గవాయ్, జస్టిస్ ఎఎస్ బోపన్న, జస్టిస్ దీపాంకర్ దత్తాతో కూడిన త్రిసభ్య ధర్మాసనం విచారణచేపట్టింది. ఇరుపక్షాల వాదనలు విన్న తర్వాత సుప్రీంకోర్టు బెంచ్ వెంటనే లొంగిపోవాలన్న గుజరాత్ హైకోర్టు ఇచ్చిన ఉత్తర్వులపై స్టే విధించింది. తీస్తా సెతల్వాద్‌కు ఏడు రోజుల మధ్యంతర రక్షణ కల్పిస్తూ ధర్మాసనం ఆదేశాలు జారీ చేసింది. చట్టప్రకారం మహిళగా ప్రత్యేక రక్షణ పొందేందుకు తీస్తా సెతల్వాద్ అర్హురాలని సుప్రీంకోర్టు విచారణ సందర్భంగా వ్యాఖ్యానించింది. హైకోర్టు ఉత్తర్వులపై అప్పీలు చేసుకునేందుకు ఆమెకు సమయం ఇవ్వకపోవడం నిర్హేతుకమని న్యాయమూర్తులు అభిప్రాయపడ్డారు. తీస్తా సెతల్వాద్ కేసులో సుప్రీంకోర్టు చూపిన ప్రత్యేక చొరవ, సాధారణ విచారణ ఖైదీల కేసులలో కూడా చూపగలిగిన నాడు మన న్యాయవ్యవస్థ తప్పకుండా ప్రజల మన్ననలు చూరగొంటుంది. దేశంలోని వివిధ జైళ్లలో ఉన్నమొత్తం ఖైదీలో దాదాపునాలుగు లక్షల మందికిపైగా విచారణ ఖైదీలుండడం మన న్యాయవ్యవస్థ నత్తనడకకు దర్పణంపడుతుంది. ఎందుకు సమాజంలో కేవలం పలుకుబడి గల నిందితులు మాత్రమే సత్వరన్యాయం పొందగలుగుతున్నారు. కోర్టుల దృష్టిని అంతగా ప్రభావితం చేయగల అంశాలు ఏమిటి? అని ప్రశ్నించుకుంటే భారీఫీజులు వసూలు చేసే, పలుకుబడి గల న్యాయవాదుల ద్వారా మాత్రమే సత్వర న్యాయం సాధ్యమవుతుందన్న విషయం మనకు బోధపడుతుంది. అయితే మధ్యాదాయ, స్వల్పాదాయ విచారణ ఖైదీలకు ఇంత భారీ మొత్తంలో ఫీజులు చెల్లించి ఖరీదైన న్యాయవాదులను నియమించుకోవడం సాధ్యమయ్యేపనేనా? దేశంలోని మొత్తం విచారణ ఖైదీలలో దాదాపు 60శాతం మంది అట్టడుగు వర్గాలకు చెందినవారు కావడంగమనార్హం. అంటే వారి ఆర్థిక పరిస్థితి కారణంగా వారు విచక్షణకు గురవుతూ జైళ్లలో పడి మగ్గాల్సిందేనా? ఆరోపణలు ఎదుర్కొంటున్న వ్యక్తి ఏ రాజకీయవేత్తో, సెలబ్రిటీనో లేదా ధనవంతుడో అయితే ఫాస్ట్‌ట్రాక్ కోర్టుల ద్వారా త్వరితగతిన విచారణ పూర్తవుతుంది. దేశంలో కొందరు ప్రముఖ న్యాయవాదులు రూ.15 నుండి రూ.20 లక్షలు ఫీజులు వసూలు చేస్తూ సత్వరమే న్యాయప్రక్రియ పూర్తయ్యేందుకు దోహదపడుతున్నారు. అలా అని న్యాయవాదులందరూ అలాగే ఉంటారనుకుంటే పొరబాటే. మనదేశంలో కక్షిదారు ఆర్థిక స్థితిగతులను బట్టి పూర్తి ఉచితంగా లేదా నామమాత్రపు ఫీజుతీసుకుని నిబద్ధతతో వ్యాజ్యాలు నడిపే న్యాయవాదులు లేకపోలేదు. దేశంలోని వివిధ జైళ్లలో ఉన్న ఖైదీలలో 77 శాతం మంది విచారణ ఖైదీలు అని తెలిస్తే ఆశ్చర్యం కలుగకమానదు. నేరం మోపబడి విచారణప్రక్రియ పూర్తి కానందున జైలులో ఉండే నిందితులను విచారణ ఖైదీలుఅంటారు. వీరిలో దాదాపు 60 శాతం మంది దళితులు, బలహీనవర్గాలకు చెందినవారు. ఆందోళన కలిగించే మరోఅంశం ఏమిటంటే దేశవ్యాప్తంగా దాదాపు 50లక్షల కేసులు పెండింగ్‌లో ఉండడం. ఒక పక్క సాధారణ విచారణ ఖైదీలు దశాబ్దాలతరబడి న్యాయం కోసం పడిగాపులు పడుతుండగా మరోపక్కరాజకీయవేత్తలు, సెలబ్రిటీలు, సంపన్నులు తమ అర్థబలం పరపతి, పలుకుబడులతో సత్వరం న్యాయ ప్రక్రియను పూర్తి చేయించుకోగలుగుతున్నారు. ఈ నేపథ్యంలో బలం, పలుకుబడి లేక జైళ్లల్లో మగ్గుతున్న సాధారణ విచారణ ఖైదీల వెతలను గుర్తించిన సుప్రీంకోర్టు ఈ సమస్య పరిష్కారానికి కోర్టులలో పెండింగ్ కేసులను తగ్గించేందుకు దిగువ కోర్టులకు జైలుకు బదులుగా బెయిలులాంటి మార్గదర్శకాలను సూచించినప్పటికీ క్షేత్రస్థాయిలో ఆశించినప్రగతి కనిపించడం లేదు. సమాజంలో పలుకుబడిగల రాజకీయవేత్తలు, సెలబ్రిటీలు, సంపన్నుల కోసం సెలవు రోజున కూడా పనిచేసే కోర్టులు సాధారణ విచారణ ఖైదీల కోసం కూడా అదేప్రక్రియను అవలంభించడానికి వారికి ఉన్న ప్రతిబంధకాలు ఏమిటో మరి. సుప్రీంకోర్టు, హైకోర్టులు జిల్లా కోర్టులు కేసులభారంతో సతమతమవుతుండడంతో న్యాయప్రక్రియలో అపారమైన జాప్యం ఏర్పడి వ్యాజ్యాలు దశాబ్దాలపాటు కొనసాగడానికి కారణమవుతున్నాయి. భారతదేశంలో న్యాయవ్యవస్థప్రస్తుతం అనేక సవాళ్లను ఎదుర్కొంటోంది. వ్యాజ్యం అనేది ఖర్చుతో కూడుకున్న వ్యవహారంకావడంతో అనేకసందర్భాల్లో సామాన్య ప్రజలు న్యాయపరమైనచర్యలను భరించలేక తమ హక్కులు, దావాలను వదులుకోవాల్సిన దుస్థితి ఏర్పడుతోంది. ఈ సమస్యను అధిగమించడానికి ఆర్థికస్తోమత లేనివారికి ప్రభుత్వ న్యాయవాదిద్వారా ఉచితన్యాయ సహాయం అందించే సౌలభ్యం అందుబాటులో ఉన్న విషయం గురించి విస్తృత అవగాహనకల్పించాలి. కుప్పతెప్పలుగా పేరుకుపోతున్నకేసుల సత్వరపరిష్కారానికి న్యాయవ్యవస్థలో సరిపడామానవ వనరులు, మౌలిక సదుపాయాలు లేకపోవడం కూడా ఒక ప్రధాన సమస్య. న్యాయస్థానాలు ఆధునిక సాంకేతికపరిజ్ఞానాన్ని వినియోగించుకుని విచారణ ప్రక్రియ వేగవంతానికి కృషి చేయాలి. ●

# ఉత్తరకొరియాలో ఆహార కొరత..

## మరోవైపు రూ.5 లక్షల మద్యంతో కిమ్ విందు!



**ప్యాంగాంగ్, జులై 10:** ఉత్తరకొరియా తీవ్రమైన ఆహార సంక్షోభంలో కొట్టుమిట్టాడుతున్నా, ఈ దేశ నియంత కిమ్ జోంగ్ ఉన్ విలాసాలు ఏ మాత్రం తగ్గడంలేదు. ఉత్తరకొరియా నియంత విలాసవంతమైన జీవితం గడుపుతున్నట్లు యుకే రక్షణ రంగ నిపుణులు వెల్లడించారు. అతడు అత్యధికంగా 7వేల డాలర్ల విలువ చేసే హెన్నెస్సీ మద్యాన్ని తాగుతాడని పేర్కొన్నారు. అతడికి అవసరమైన విలాసవంతమైన మద్యం బ్రాండ్ల దిగుమతికే యేటా 30మిలియన్ డాలర్లు వెచ్చిస్తారని పేర్కొన్నారు. ఈ విషయాన్ని కొన్నేళ్ల క్రితం చైనా జనరల్ అడ్మినిస్ట్రేషన్ ఆఫ్ కస్టమ్స్ బహిర్గతం చేసినట్లు వెల్లడించారు. ఇక కిమ్‌కు ఇష్టమైన బ్రెజిలియన్ కాఫీ కోసం యేటా 9.6లక్షల డాలర్లను యేటా వెచ్చిస్తున్నారు. అతడు తాగే సిగరెట్లు ప్రత్యేకమైన బంగారపు రేకుతో చుట్టి ఉంటాయని పేర్కొన్నారు. ఇంతేకాకుండా కిమ్ మద్యంతోపాటు తినేందుకు ఇటలీలో ప్రత్యేకంగా తయారు చేసే పర్మాహామ్, స్విస్ చీజ్‌ను ఉత్తరకొరియా దిగుమతి చేసుకొంటోంది. ఈ విషయాన్ని ఒకప్పటి కిమ్ వంటవాడు వెల్లడించాడు. గతంలో కూడా కిమ్, అతడి తండ్రి కలిసి కొబె స్టీక్స్, క్రిస్టల్ షాంపైన్‌తో ఆహారం తీసుకొనేవాడని అతడి వద్ద పనిచేసిన వారు వెల్లడించారు.1997లో కిమ్ కోసం పిజ్జాలు చేసేందుకు ఇటలీ నుంచి ప్రత్యేకంగా ఓ చెఫ్‌ను రప్పించారు. 2014లో కిమ్ లైంగిక సామర్థ్యం పెరిగేందుకు ఖరీదైన స్నేక్ వైన్ తాగేవాడని తెలిసింది. గతంలో కిమ్ 136 కిలోల బరువు దాటిపోయిన విషయం విదితమే. అప్పట్లో దక్షిణ కొరియా ఇంటెలిజెన్స్ సంస్థ పరిశోధనల్లో కిమ్ ఆహారపు అలవాట్లు తదితర అంశాలపై సమర్పించిన నివేదికలో వెల్లడించింది. అమెరికా నుంచి మార్ల్‌బోరో సిగరెట్లు, నిద్రలేమికి చికిత్స చేసే జల్పిడెమ్ వంటి వాటిని దిగుమతి చేసుకొనేవారు. కరోనా అనంతరం ఉత్తరకొరియాలో తీవ్ర ఆహార సంక్షోభం నెలకొన్నట్లు అంతర్జాతీయ సంస్థలు ఆందోళన వ్యక్తంచేస్తున్న విషయం విదితమే. పొరుగు దేశమైన చైనా నుంచి ఎరువులు, ఆహారోత్పత్తికి అవసరమైన పరికరాలతోపాటు ధాన్యాల దిగుమతి కూడా నిలిపేసింది. దీంతో 2.6 కోట్ల జనాభా ఉన్న ఉత్తర కొరియాలో పంట దిగుబడి లేక ఆహార సంక్షోభం మొదలయింది.

# ప్రియురాలికి రూ.900 కోట్ల ఆస్తి రాసిచ్చిన ఇటలీ మాజీ ప్రధాని బెర్లుస్కోని



**రోమ్, జులై 10:** ఇటలీని సుదీర్ఘకాలం పాలించి తిరుగులేని నేతగా గుర్తింపు పొందిన మాజీ ప్రధానమంత్రి సిల్వియో బెర్లుస్కోని ఇటీవల కన్నుమూశారు. అయితే వేల కోట్లకు అధిపతి అయిన సిల్వియో ఆస్తి పంపకాలకు సంబంధించిన వీలునామాను ఇటీవల మీడియా సమక్షంలో వారసులకు చదివి వినిపించారు. ఇందులో ఓ ఆసక్తికర విషయం వెలుగులోకి వచ్చింది. సిల్వియో తన 33 యేళ్ల ప్రేయసి కోసం ఏకంగా రూ.900 కోట్లను రాసిచ్చారు. 33 యేళ్ల మార్తా ఫాసినా అనే మహిళతో సిల్వియో బెర్లుస్కోని (86) ప్రేమాయణం నడిపారు. 2020 మార్చిలో వీరి బంధం మొదలైంది. ఇద్దరి మధ్య వయసులో దాదాపు 53 యేళ్ల వ్యత్యాసం ఉంది. ఫాసినాను సిల్వియో చట్ట ప్రకారం వివాహం చేసుకోనప్పటికీ, ఆమెను భార్యగా చెప్పేవారు. అందుకే తన వీలునామాలో ఆమె కోసం 100 మిలియన్ యూరోల అంటే దాదాపు రూ.905 కోట్ల ఆస్తిని రాసిచ్చారు.ఫాసినా కూడా రాజకీయ నాయకురాలే. ఇటలీ పార్లమెంట్ దిగువ ఛాంబర్‌లో 2018 నుంచి సభ్యురాలిగా కొనసాగుతున్నారు. సిల్వియో స్థాపించిన ఫోర్జా ఇటాలియా పార్టీలోనూ ఆమె సభ్యురాలిగా ఉన్నారు. మీడియా టైకూన్‌గా, వ్యాపారవేత్తగా, రాజకీయ నేతగా పేరొందిన సిల్వియో సామ్రాజ్యం విలువ దాదాపు 6 బిలియన్ యూరోలకు పైనే. అంటే భారత కరెన్సీలో దాదాపు రూ.54వేల కోట్లకుపైమాటే. చట్టపరంగా ఈయనకు ఇద్దర్ని వివాహం చేసుకోగా, మరో ఇద్దరితో డేటింగ్ చేశారు. సిల్వియోకు మొత్తం ఐదురుగు సంతానం. ప్రస్తుతం ఆయన వ్యాపార సామ్రాజ్యాన్ని తన పెద్ద కుమార్తె మారినా, పెద్ద కుమారుడు పీర్ సిల్వియో చూసుకుంటున్నారు. వ్యాపారంలో ఎగ్జిక్యూటివ్ పదవుల్లో ఉన్న వీరికి, ఫిన్‌ఇన్వెస్ట్ ఫ్యామిలీ హోల్డింగ్‌లో 53శాతం వాటాలున్నాయి. సిల్వియో వీలునామాను ఇటీవల తన ఐదుగురు పిల్లలు, ఇతర సాక్ష్యుల సమక్షంలో చదివి వినిపించారు. ఆస్తుల్లో చాలా వరకు పిల్లలకే పంచిన సిల్వియో మాజీ ప్రధాని, 100 మిలియన్ యూరోలను తన సోదరుడు పాలోకు రాసిచ్చారు. తన ఫోర్జా ఇటాలియా పార్టీ తరఫున మాజీ సెనెటర్‌గా వ్యవహరించిన తన అప్పుడు మార్చెల్లో డెల్యుట్రికి మరో 30 యూరోలు రాసిచ్చారు. కొన్నేళ్లుగా లుకేమియాతో బాధపడుతున్న 86యేళ్ల సిల్వియో జూన్ 12న ఆసుపత్రిలో చికిత్స పొందుతూ తుదిశ్వాస విడిచారు. ఇటలీకి మూడుసార్లు ప్రధానిగా బాధ్యతలు నిర్వర్తించిన ఆయన, దేశాన్ని ఎక్కువకాలం పాలించిన నేతగా గుర్తింపు పొందారు. స్థానికంగా తిరుగులేని మీడియా అధినేతగా ఎదిగిన ఆయన, ప్రస్తుత దేశంలో మూడోసంపన్న వ్యక్తిగా ఉన్నారు. ఆయన జీవితం అనేక వివాదాస్పద అంశాలతో ముడిపడి ఉంది. విలాసాలతో పాటు అనేక లైంగిక ఆరోపణలు, అవినీతి కేసులు ఎదుర్కొన్నారు.

# అసెంబ్లీకి కత్తితో వచ్చిన మహిళ..

## కర్ణాటకలో కలకలం



**బెంగళూరు, జులై 10:** కర్ణాటక అసెంబ్లీలో ఇటీవల ఓ సామాన్య వ్యక్తి ఎమ్మెల్యే స్థానంలో కూర్చున్న ఘటన మరువకముందే మరో ఘటన చోటు చేసుకుంది. విధాన సౌధలోని ఓ మహిళ కత్తితో ప్రవేశించేందుకు ప్రయత్నించింది. భద్రతా సిబ్బంది ఆమెను గుర్తించి వెంటనే అదుపులోకి తీసుకున్నారు. విధాన సౌధ వద్ద ఇటీవల చోటు చేసుకున్న భద్రతా వైఫల్యాన్ని దృష్టిలో ఉంచుకుని భద్రతను కట్టుదిట్టం చేశారు.ప్రతి ఒక్కరినీ క్షుణ్ణంగా తనిఖీ చేసిన తర్వాతే లోపలికి అనుమతిస్తున్నారు. ఈ క్రమంలోనే సోమవారం ఓ మహిళను తనిఖీ చేస్తుండగా, ఆమె వద్ద కత్తి లభించడం కలకలం రేపింది. తూర్పు ద్వారం గుండా ఆ మహిళ లోపలికి వస్తుండగా, అక్కడున్న సిబ్బంది ఆమెను తనిఖీ చేశారు. ఆమె బ్యాగ్‌ను స్కానింగ్ మెషిన్‌లోకి పంపగా అందులో ప్రమాదకర వస్తువులు ఉన్నట్లు సిగ్నల్ వచ్చింది. దీంతో అప్రమత్తమైన సిబ్బంది వెంటనే బ్యాగ్‌ను తనిఖీ చేయగా, కత్తి బయటపడింది. దీంతో పోలీసులు ఆ కత్తిని స్వాధీనం చేసుకుని సదరు మహిళను అదుపులోకి తీసుకున్నారు. ప్రస్తుతం ఆమెను పోలీసులు విచారిస్తున్నారు. అయితే ఆమె ఎవరనే వివరాలు ఇంకా తెలియరాలేదు. కాగా ఆమె అసెంబ్లీ ప్రాంగణంలోనే ఉన్న ఓ విభాగంలో పని చేసే సిబ్బంది అని పేర్కొన్నాయి. ఘటన నేపథ్యంలో విధానసౌధ స్పీకర్ అసెంబ్లీ పరిసరాలను పరిశీలిస్తున్నారు. గతవారం బడ్జెట్ సమావేశాల సమయంలో ఓ వ్యక్తి దర్జాగా సభలో ప్రవేశించి ఎమ్మెల్యే స్థానంలో కూర్చున్న విషయం విదితమే. జెడిఎస్‌కు చెందిన ఎమ్మెల్యే కరియమ్మ కూర్చోవాల్సిన స్థానంలో గుర్తుతెలియని వ్యక్తి కూర్చున్నట్లు అదే పార్టీకి చెందిన మరో ఎమ్మెల్యే గుర్తించడంతో విషయం వెలుగులోకి వచ్చింది. ఈ విషయాన్ని స్పీకర్ దృష్టికి తీసుకెళ్లడంతో మార్షల్స్ అతడిని బయటకు తీసుకెళ్లారు. సదరు వ్యక్తిని 70యేళ్ల తిప్పే రుద్రప్పగా గుర్తించారు. విజిటర్స్ పాస్ సంపాదించిన రుద్రప్ప, తాను ఎమ్మెల్యేనని చెప్పి లోపలకు ప్రవేశించాడని పోలీసులు తెలిపారు. కొత్తగా ఎన్నికైన ఎమ్మెల్యే అనుకుని మార్షల్స్ కూడా అడ్డుచెప్పకపోవడంతో సభలోకి సులువుగా ప్రవేశించి ఎమ్మెల్యే స్థానంలో కూర్చున్నాడని వివరించారు. రుద్రప్పపై కేసు నమోదు చేసిన పోలీసులు విచారణ జరుపుతున్నారు.

# చైనాలో పిల్లలస్కూల్‌లో కత్తిపోట్లు..ఆరుగురు మృతి

**చైనా, జులై 10:** చైనాలోని ఆగ్నేయ గ్వాంగ్‌డాంగ్ ప్రావిన్స్‌లో ఓ కిండర్‌గార్టెన్‌లో కత్తిపోట్ల ఘటన చోటు చేసుకొంది. ఈ దాడిలో ఆరుగురు వ్యక్తులు మరణించినట్లు స్థానిక పోలీసులు తెలిపారు. ఈ దాడికి పాల్పడిన 25యేళ్ల వ్యక్తిని అరెస్టు చేశారు. మృతుల్లో ముగ్గురు చిన్నారులు, ఓ టీచర్, ఇద్దరు పేరెంట్స్ ఉన్నట్లు స్థానిక ప్రభుత్వం వెల్లడించింది. ఈ దాడి సోమవారం ఉదయం స్థానిక కాలమానం ప్రకారం 7.40 సమయంలో చోటు చేసుకొంది. దాడి జరిగిన 20 నిమిషాల్లోనే దాడులు కూడా అధికంగానే ఉంటున్నాయి. గతేడాది ఆగస్టులో కూడా జియాగ్సీ ప్రావిన్స్‌లోని ఓ కిండర్‌గార్టెన్‌లో కత్తిపోట్ల ఘటన చోటు చేసుకొంది. దీనిలో ముగ్గురు మరణించగా, ఆరుగురు గాయపడ్డారు. ఇక ఏప్రిల్ 2021లో గువాగ్సీ ఝువాంగ్ అటానమస్ ప్రాంతంలో చోటు చేసుకున్న కత్తిపోట్ల ఘటనలో ఇద్దరు చనిపోగా, 16 మంది గాయపడ్డారు. ఈ ఘటన తర్వాత నుంచి దాడుల సమయంలో విద్యార్థులు ఎలా తప్పించుకోవాలనే అంశంపై పాఠశాలల్లో




నిందితుడిని అదుపులోకి తీసుకున్నారు. ఇది ఉద్దేశపూర్వకంగా జరిగిన దాడి అని పోలీసులు వెల్లడించారు. చైనాలో ఇటువంటి దాడులు చాలా తక్కువగా చోటు చేసుకొంటాయి. కానీ ఇటీవల కాలంలో కత్తిపోటు ఘటనలు పెరుగుతున్నట్లు తెలుస్తోంది. వీటిల్లో పాఠశాలల వద్ద జరిగే శిక్షణ ఇవ్వడం కూడా మొదలుపెట్టారు. చైనా ప్రభుత్వం 2010 నుంచే పాఠశాలల వద్ద భద్రతను పెంచినా ఇటువంటి ఘటనలు చోటు చేసుకొంటున్నాయి. విద్యార్థులు, టీచ్ల భద్రతను పెంచాలని అదే యేడాది పబ్లిక్ సెక్యూరిటీ మంత్రిత్వ శాఖ ఆదేశాలు జారీచేసింది.

# ఢిల్లీ ఆర్డినెన్స్: కేంద్రానికి సుప్రీంకోర్టు నోటీసులు

**న్యూఢిల్లీ, జులై10:** దేశ రాజధాని ఢిల్లీలో ప్రభుత్వ అధికారులకు సంబంధించి కేంద్ర తెచ్చిన ఆర్డినెన్స్‌ను కేజ్రీవాల్ సర్కార్ సుప్రీంకోర్టులో సవాల్ చేసిన విషయం తెలిసిందే. కేంద్రం తీసుకువచ్చిన ఆర్డినెన్స్‌కు వ్యతిరేకంగా రాజకీయంగా తీవ్ర పోరాటం చేసిన ఆమ్ ఆద్మీపార్టీ జాతీయ కన్వీనర్, ఢిల్లీ ముఖ్యమంత్రి అరవింద్ కేజ్రీవాల్ చివరకు సుప్రీంకోర్టు తలుపుతట్టారు. ఈ సందర్భంగా విచారణ జరిపిన అత్యున్నత న్యాయస్థానం ఢిల్లీ ఆర్డినెన్స్ విషయంలో కేంద్ర ప్రభుత్వానికి నోటీసులు జారీచేసింది. దీనిపై వైఖరి ఏంటో తెలపాలని అందులో ప్రశ్నించింది. ఈ మేరకు భారత ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ డివై చంద్రచూడ్, జస్టిస్ పిఎస్ నరసింహాలతో కూడిన ద్విసభ్య ధర్మాసనం విచారణ జరిపింది. దేశ రాజధాని ఢిల్లీలో ప్రభుత్వ అధికారులకు సంబంధించి కేంద్ర ప్రభుత్వంఈ ఆర్డినెన్స్‌ను తీసుకువచ్చింది. ఢిల్లీలో ప్రభుత్వ అధికారులు బదలీలు, నియామకాల విషయంలో తమ అధికారాలను కేంద్ర ప్రభుత్వం లాగేసుకుందని, ఢిల్లీ ప్రభుత్వం ఆరోపిస్తోంది. ఎన్నికైన ప్రభుత్వం నుంచి విచక్షణ అధికారాల విషయంలో కేజ్రీవాల్ ప్రభుత్వానికి కేంద్ర ప్రభుత్వానికి మధ్య వివాదం సాగుతోంది. ఇందులో భాగంగానే ఢిల్లీలోని ప్రభుత్వ అధికారుల మీద అధికారాల నియంత్రణ విషయంలో కేంద్ర ఆర్డినెన్స్ రాజ్యాంగబద్ధతను సవాల్ చేస్తూ ఢిల్లీ ప్రభుత్వం ఇటీవల సుప్రీం కోర్టును ఆశ్రయించింది. ఈ పిటిషన్‌పై సోమవారం విచారణ



చేపట్టిన సిజెఐ జస్టిస్ డివై చంద్రచూడ్, జస్టిస్ పిఎస్ నరసింహా, ఢిల్లీ ఆర్డినెన్స్ విషయంలో తమ వైఖరిని తెలపాలని కేంద్ర ప్రభుత్వానికి నోటీసులు జారీచేశారు. దీనితోపాటు ఈ పిటిషన్‌ను సవరించి లెఫ్టినెంట్ గవర్నర్‌ను ప్రతివాదిగా చేర్చాలని ఢిల్లీ ప్రభుత్వానికి ఆదేశాలు ఇచ్చింది. ఈ ఢిల్లీ ఆర్డినెన్స్ అంశంలో తదుపరి విచారణను సుప్రీంకోర్టు జులై 17కు వాయిదా వేసింది. ఢిల్లీలోని ప్రభుత్వ అధికారులు, ఐఎఎస్‌ల ట్రాన్స్‌ఫర్లు, నియామకాలపై స్థానికంగా ఎన్నికైన ఆమ్ ఆద్మీపార్టీకే అధికారాలు ఉంటాయని సుప్రీంకోర్టు గతంలో ఢిల్లీ ప్రభుత్వానికి అనుకూలంగా తీర్పు ఇచ్చింది. దీంతో సుప్రీంకోర్టు తీర్పుకు విరుద్ధంగా మే19వ తేదీన కేంద్ర ప్రభుత్వం ఈ ప్రత్యేక ఆర్డినెన్స్‌ను తీసుకువచ్చింది. దీని ప్రకారం లెఫ్టినెంట్ గవర్నర్,ముఖ్యమంత్రి, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శితో కమిటీని నియమించింది. ఈ కమిటీలో తుదినిర్ణయం లెఫ్టినెంట్ గవర్నర్‌కు లోబడే ఉంటుందని ఆర్డినెన్ తెచ్చింది. అయితే అప్పటి నుంచి ఆ ఆర్డినెన్స్‌ను వ్యతిరేకిస్తున్న కేజ్రీవాల్ సర్కార్ భారీ ఉద్యమం చేపట్టింది.

# ప్రజల మనసులను ద్వేషపూరితం చేస్తున్న కాంగ్రెస్

## గోద్రా ర్యాలీలో బిజెపి జాతీయ అధ్యక్షుడు జెపి నడ్డా



**గోద్రా, జులై 10:** 'మొహబ్బత్ కి దుకాణ్' నినాదంతో కాంగ్రెస్ పార్టీ అగ్రనేత రాహుల్‌గాంధీ దానికి భిన్నంగా ప్రజల మనసులను ద్వేషపూరితం చేస్తున్నాడని బిజెపి జాతీయ అధ్యక్షుడు జెపి నడ్డా సోమవారం విరుచుకుపడ్డారు. ప్రధానమంత్రి నరేంద్రమోడీకి వ్యతిరేకంగా రాహుల్‌గాంధీ ఆ పార్టీ ఇతర నాయకులు ద్వేషం చిమ్ముతున్నారని ఆయన ఆరోపించారు. కేంద్రంలో మోడీ ప్రభుత్వం తొమ్మిదేళ్ల పూర్తి చేసుకున్న సందర్భంగా పంచహాల్ జిల్లాలోని గోద్రా పట్టణంలో నిర్వహించిన ర్యాలీలో బిజెపి జాతీయ అధ్యక్షుడు జెపి నడ్డా ప్రసంగించారు. ఈ సందర్భంగా ఆయన ప్రతిపక్ష పార్టీలపై దుమ్మెత్తిపోశారు. ఆయా పార్టీలన్నీ కుటుంబ పార్టీలయ్యాయని, అంతేతప్ప ప్రజల బాగోగులు, సంక్షేమం వాటికి పట్టవని జెపి నడ్డా అన్నారు. ప్రపంచ వేదికపై ప్రధాని మోడీ ప్రశంసలు అందుకుంటే కాంగ్రెస్ పరివారం దాన్ని జీర్ణించుకోలేకపోయింది. పైగా దేశ ప్రధానిని వ్యతిరేకిస్తుండడంలో భాగంగా కాంగ్రెస్ నాయకులు దేశాన్ని కూడా వ్యతిరేకించడం మొదలుపెట్టారని ఆయన అన్నారు. మన దేశంలో ప్రజాస్వామ్యం ప్రమాదంలో పడిందని కాంగ్రెస్ అగ్రనేత రాహుల్‌గాంధీ తన బ్రిటన్ పర్యటనలో చెప్పుకొచ్చారు. అయితే ఆయన ఒక విషయం మరిచిపోయినట్టున్నారు. 1975లో దేశంలో అత్యయిక పరిస్థితి అమలుచేసింది స్వయానా నాన్నమ్మ అని (అప్పటి ప్రధాని ఇందిరాగాంధీ), ఆ కాలంలో దాదాపు లక్షా 50మందిని జైలుకు పంపిన విషయం మరిచిపోయిన రాహుల్‌గాంధీ ప్రజాస్వామ్యం గురించి చిలుక పలుకులు పలుకుతున్నారని బిజెపి జాతీయ అధ్యక్షుడు జెపి నడ్డా తీవ్రంగా విమర్శించారు. అంతే కాకుండా కాంగ్రెస్ నాయకులు నీచరాజకీయాలకు పాల్పడుతున్నారని ఆయన ఆరోపించారు. ప్రధాని మోడీని రకరకాలుగా చులకనచేస్తూ అపకీర్తిపాలు చేస్తున్నారు. దేశంలోని 140 కోట్ల మంది పౌరులకు ప్రధాని సేవలందిస్తుంటూ కాంగ్రెస్ నాయకులు తట్టుకోలేకపోతున్నారు. ఈర్ష్య పడుతున్నారు. ఒకవైపు మోడీపై ద్వేషం వెల్లగక్కుతూనే మరోవైపు మొహబ్బత్ కీ దుకాణ్ అంటూ ప్రేమానురాగాలు ఎలా కురిపిస్తారో తనకు ఆశ్చర్యం కలుగుతుందని జెపి నడ్డా అన్నారు. ఓవైపు ప్రధాని దేశానికి సేవ చేయడంలో తలమునకలవుతుంటే.. విపక్ష పార్టీలన్నీ తమ తమ కుటుంబాలను కాపాడుకోవడంతో ఎంతో బిజీగా ఉన్నారని ఆయన ఎద్దేవా చేశారు. రకరకాల పార్టీలన్నీ కాంగ్రెస్, సమాజ్‌వాదీ పార్టీ, బిఆర్ఎస్, ఎన్‌సిపి, నేషనల్ కాన ఫ్రెన్స్, పిడిపి, చౌతాలా, బాదల్ పార్టీలన్నీ వారి స్వార్థం చూసుకుంటున్నాయే తప్ప ప్రజల గురించి పట్టించుకోవడం లేదని, ఆయా పార్టీలకు విరుద్ధంగా మోడీ దేశం కోసం అహరహరం శ్రమిస్తున్నారని జెపి నడ్డా అన్నారు.



## ఎఐ సరికొత్త ప్రయోగం

### వార్తలు చదువుతున్న కృత్రిమ యాంకర్!

**భువనేశ్వర్, జులై10:** కృత్రిమ మేధస్సు రోజు రోజుకూ చాలా అభివృద్ధి చెందుతోంది. ప్రస్తుతం అన్ని రంగాల్లో దాన్ని అభివృద్ధి చేస్తున్నారు. తాజాగా ఒడిశాలో ఈ టెక్నాలజీని ఉపయోగించి వార్తలు చదివించే కృత్రిమ యాంకర్‌ను తయారుచేశారు. ఒడిశాలోని ఓటివి అనే వార్తా ఛానెల్ లిసా అనే కృత్రిమ మహిళా యాంకర్‌ను సిద్ధం చేశారు. ఈ మేరకు లిసా ఆవిష్కరణ కార్యక్రమం భువనేశ్వర్‌లో జరిగింది. టివి జర్నలిజంలో 25 ఏళ్ల పూర్తి చేసుకున్న సందర్భంగా ఎఐ న్యూస్ యాంకర్‌ను పరిచయం చేశామని ఎండి జిగి మంగత్ పండా తెలిపారు. రాష్ట్రంలో ఇదే తొలి సారి కావడం గమనార్హం. ఈ యాంకర్ చాలా రకాల భాషలు మాట్లాడగలదని, ప్రస్తుతం ఇంగ్లీష్, ఒడియాలో వార్తలు చదువుతోందని వార్తా సంస్థ ఎండి లితిషా మంగత్ పండా తెలిపారు. ఒడియాలో లిసాకు శిక్షణ ఇవ్వడం చాలా కష్టమైన పని. అయినప్పటికీ మేం సాధించాం. మనుషులు మాట్లాడేంత స్పష్టంగా ఉచ్చారణ లేకపోయినా గూగుల్ అసిస్టెంట్ కంటే మెరుగ్గానే ఉంటుంది. త్వరలోనే ఇతరులు అడిగిన ప్రశ్నలకు సమాధానం చెప్పే విధంగా తయారుచేస్తాం అని ఆమె పేర్కొన్నారు. ఓటివి భువనేశ్వర్‌కు చెందిన వార్తా సంస్థ. ఇది 1997లో భువనేశ్వర్, కటక్ ప్రారంభమైంది. ఆ తర్వాత నెమ్మదిగా రాష్ట్రంలోని అన్ని ప్రధాన పట్టణాలకు విస్తరించింది. దీనిని జిగి మంగత్ పండా ప్రారంభించారు. ఓటివి రాష్ట్రంలోనే మొట్టమొదటి ప్రైవేట్ ఎలక్ట్రానిక్ మీడియా. ఇది 2006లో కేబుల్ నుంచి శాటిలైట్ ఛానెల్‌గా మారింది.

# మరోసారి భగ్గుమన్న అమెరికా-చైనా విభేదాలు



**న్యూఢిల్లీ, జులై 10:** అమెరికా-చైనా మధ్య విభేదాలు మరోసారి భగ్గుమన్నాయి. ఈ సారి వీరి గొడవకు ఢిల్లీ కేంద్రంగా నిలిచింది. అమెరికా అధ్యక్షుడు జో బైడెన్ కార్యవర్గంలో మానవహక్కుల విభాగం ఉన్నతాధికారి ఉజ్రా జియో, టిబెట్ ఆధ్యాత్మిక గురువు దలైలామాతో భేటీ అయ్యారు. వీరి భేటీకి ఢిల్లీ వేదికైంది. దీంతో అమెరికా తీరుపై చైనా తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేసింది. టిబెట్ సంబంధిత అంశాల పేరిట అమెరికా తమ అంతర్గత విషయాల్లో జోక్యం చేసుకోవడం ఆపాలని చైనా హెచ్చరించింది. ఈ మేరకు భారత్‌లోని చైనా దౌత్యకార్యాలయ ప్రతినిధి వాంగ్ షియావ్‌జియాన్ ట్విట్టర్ వేదికగా స్పందించారు.' షిజాంగ్ టిబెట్ చైనీస్ పేరు) మా దేశంలో అంతర్భాగమన్న దాని నిబద్ధతకు కట్టుబడి ఉండేందుకు అమెరికా గట్టి చర్యలు తీసుకోవాలి. షిజాంగ్ పేరిట చైనా అంతర్గత విషయాల్లో జోక్యం చేసుకోవడం ఆపాలి. దలలామా బృందం చేపట్టే చైనా వ్యతిరేక కార్యకలాపాలకు ఎటువంటి మద్దతు ఇవ్వకూడదు' అని పేర్కొన్నారు. షిజాంగ్ వ్యవహారాలు పూర్తిగా చైనా అంతర్గతమైనవి. వీటిల్లో బాహ్యశక్తుల జోక్యానికి ఎటువంటి అర్హత లేదు. టిబెట్ స్వాతంత్ర్యం కోరుకొనే శక్తులు, విదేశీ దౌత్యవేత్తల మధ్య ఎటువంటి సంబంధాలనైనా చైనా బలంగా వ్యతిరేకిస్తుంది' అని చైనా ప్రతినిధి తేల్చిచెప్పారు. అంతే కాకుండా అమెరికా ఉన్నతాధికారని ఉజ్రా జియాకు అక్కడి ప్రభుత్వం టిబెట్ వ్యవహారాల సమన్వయకర్త హోదా ఇవ్వడంకూడా పూర్తిగా నేరపూరితమని పేర్కొన్నారు.చైనా అంతర్గత వ్యవహారాల్లో జోక్యం చేసుకోవడానికి, టిబెట్‌లో అభివృద్ధి, స్థిరత్వాన్ని తక్కువచేసి చూపడానికి తీసుకొన్న చర్యగా అభివర్ణించారు. టిబెట్ ప్రవాస ప్రభుత్వాన్ని పూర్తిగా వేర్పాటువాద రాజకీయ సంఘంగా చైనా ప్రతినిధి పేర్కొన్నారు.అదిచైనా చట్టాలకు వ్యతిరేకమన్నారు. దానికి ప్రపంచంలో ఏ దేశం గుర్తింపు లభించలేదని తెలిపారు.అమెరికా మానవహక్కుల విభాగం ఉన్నతధికారి ఉజ్రా జియా తన భారత పర్యటనలో భాగంగా న్యూఢిల్లీలోని దలైలామాతో భేటీ అయ్యారు. ఈ విషయాన్ని ప్రవాస టిబెట్ ప్రభుత్వం కోసం పనిచేసే సెంట్రల్ టిబెటియన్ అడ్మినిస్ట్రేషన్ వెల్లడించింది. ఉజ్రా జియో జులై 8 నుంచి 14వతేదీవరకు భారత్, బంగ్లాదేశ్‌లో పర్యటించనున్నారు. ఈపర్యటనలో భాగంగా ఆమె భారత్‌లోని ఉన్నతాధికారులను కూడా కలవపనున్నారు.ఈ పర్యటనలో ఆమెవెంట అమెరికా విదేశాంగ సహాయమంత్రి డొనాల్డ్‌లూ ఉన్నారు.

# మోడీ ఫ్రాన్స్ పర్యటనలో కీలక ఆయుధ కొనుగోళ్లు

## పర్యటనకు ముందే మంత్రి వర్గ విస్తరణకు అవకాశం



**న్యూఢిల్లీ, జులై10:**ఫ్రాన్స్ జాతీయ దినోత్సవం జులై 14 సందర్భంగా ప్రత్యేక అతిథిగా భారత ప్రధాని నరేంద్ర మోడీ పారిస్ వెళుతున్నారు. ప్రధాన మోడీ పర్యటన నేపథ్యంలో భారత్, ఫ్రాన్స్ దేశాల ద్వైపాక్షిక వాణిజ్యం మరింత విస్తరించనుంది. ఇప్పటికే ఫ్రాన్స్ నుంచి శత్రుభీకర రాఫెల్ యుద్ధ విమానాలను అందుకున్న భారత్, మోడీ పర్యటనను మరిన్ని ఆయుధ కొనుగోళ్లకు అవకాశంగా మలుచుకోనుంది. మోడీ ఫ్రాన్స్ పర్యటన సందర్భంగా 26 రాఫెల్ యుద్ధ విమానాలు, 3 స్కార్పియన్ క్లాస్ జలాంతర్గాముల కొనుగోలుకు మేక్రాన్ ప్రభుత్వంతో ఒప్పందం కుదుర్చుకోనున్నట్లు తెలుస్తోంది. ఈ మేరకు కేంద్ర రక్షణ మంత్రిత్వ శాఖ ముందు భారత నేవీ పలు ప్రతిపాదనలు ఉంచింది. ఫ్రాన్స్‌తో ఒప్పందం కుదిరితే 22 సింగిల్ సీటర్ రాఫెల్ మెరైన్ యుద్ధ విమానాలతో పాటు 4 ట్రైనర్ ఎయిర్ క్రాఫ్టులు కూడా భారత్‌కు అందచేస్తారు. హిందూ మహాసముద్రంలో అరేబియా సముద్రంలో భద్రతా సవాళ్లు పెరిగిపోతున్న నేపథ్యంలో భారత నేవీ ఆయుధాల కొరతను ఎదుర్కొంటోంది. రాఫెల్ యుద్ధ విమానాలు, స్కార్పియన్ సబ్‌మెరైన్లు అత్యవసరంగా కావాలని నేవీ కోరుకుంటోంది. ఒకవేళ ఫ్రాన్స్ గనుక రాఫెల్ మెరైన్ ఎయిర్ క్రాఫ్టులను అందిస్తే, ఐఎన్ఎస్ విక్రమాదిత్య, ఐఎన్ఎస్ విక్రాంత్ విమాన వాహక నౌకల నుంచి కార్యకలాపాలు సాగించనున్నాయి. ఇదిలా ఉంటే ప్రధాని నరేంద్ర మోడీ ఫ్రాన్స్ పర్యటనకు ముందు కేంద్ర మంతివర్గ విసర్ణ ఉండవచ్చునని జోరుగా వార్తలు వస్తున్నాయి. జులై 14 నుంచి 16 మధ్య మోడీ ఫ్రాన్స్‌లో పర్యటించనున్నారు. అంతకంటే ముందే బుధవారం మంత్రవర్గంలో మార్పులు, చేర్పులు చేస్తారనే ప్రచారం సాగుతోంది. పార్లమెంట్ సమావేశాలు ప్రారంభమయ్యే లోపు మాత్రం విస్తరణ ఉండవచ్చునని భావిస్తున్నారు. ప్రధాని మొదటి టర్మ్ మూడుసార్లు తన మంత్రివర్గాన్ని విస్తరించారు. ప్రస్తుత రెండో టర్మ్ ఇప్పటికే రెండుసార్లు మార్పులు చేర్పులు చేయగా, ఇది మూడోసారి అవుతుంది. ఈసారి ఏకంగా 20 మంది కొత్తవారికి కేబినెట్లో చోటు దక్కవచ్చునని భావిస్తున్నారు. త్వరలో పలు రాష్ట్రాల్లో కీలక అసెంబ్లీ ఎన్నికలు, ఆ తర్వాత వచ్చే యేడాది లోక్‌సభ ఎన్నికల నేపథ్యంలో ఏ వర్గాల్లోను అసంతృప్తి లేకుండా ఈసారి కేబినెట్ విస్తరణ ఉంటుందని అంటున్నారు.


# 'శివసేన'పేరును మా తాతగారు సూచించారు

## శివసేన అధ్యక్షుడు ఉద్ధవ్ థాకరే



**ముంబయి, జులై10:** మహారాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి, శివసేన చీఫ్ ఉద్ధవ్ థాకరే విదర్భ పర్యటనలో రెండో రోజు అత్యంత భావోద్వేగంతో మాట్లాడారు. శివసేన పార్టీ పేరును తన తాతగారు కేశవ్ థాకరే సూచించారని, ఆ పేరును ఎన్నికల కమిషన్ ఇతరులకు ఇవ్వకూడదని అన్నారు. ఎన్నికల గుర్తుపై ఇసి నిర్ణయం తీసుకోవచ్చునన్నారు. తాను ముఖ్యమంత్రి పదవిని పొందాలని ఎన్న డూ కోరుకోలేదని, అయితే శివసేన పార్టీకి ఆ పదవి లభించాలని కోరుకు న్నానని చెప్పారు. తన తండ్రి బాలాసాహెబ్ థాకరేకు తాను ఇచ్చిన హామీకి అనుగుణంగానే శివసేనకు ముఖ్యమంత్రి పదవి కావాలని కోరుకున్నానని చెప్పారు. విదర్భలో పర్యటిస్తున్న థాకరే సోమవారం అమరావతి సభలో మాట్లాడారు. పార్టీలను చీల్చడం కొత్త విషయం కాదని, ఇప్పుడు మాత్రం ఏకంగా వాటిని దోచుకుంటున్నారని దుయ్యబట్టారు. శివసేన పార్టీ పేరును ఏక్‌నాథ్ షిండే వర్గానికి కట్టబెడుతూ ఇసి తీసుకున్న నిర్ణయాన్ని ప్రస్తావిస్తూ, శివసేన పార్టీ పేరును తన తాతగారు కేశవ్‌థాకరే సూచించారని, ఆ పేరును ఇతరులకు ఇచ్చే అధికారం ఇసి లేదని అన్నారు. ఎన్నికల గుర్తుపై ఇసి నిర్ణయం తీసుకోవచ్చన్నారు. శివసేన పేరు, ఎన్నికల గుర్తు ముఖ్యమంత్రి ఏక్‌నాథ్‌షిండే నేతృత్వంలోని వర్గానికి చెందుతాయని ఎన్నికల కమిషన్ ప్రకటించిన సంగతి తెలిసిందే. ఇసి తీసుకున్న ఈ నిర్ణయాన్ని ఉద్ధవ్ థాకరే వర్గం సుప్రీంకోర్టులో సవాల్ చేసింది. సుప్రీంకోర్టు దీనిని సోమవారం విచారణకు స్వీకరించింది. ఈ నెల 31న విచారణ జరుపుతామని తెలిపింది. శివసేన మాదిరిగానే ఎన్సీపి కూడా చీలిపోయిన సంగతి తెలిసిందే. శరద్ పవార్ నేతృత్వంలోని ఎన్సీపిని ఆయన సమీప బంధువు అజిత్ పవార్ చీల్చి, తన వర్గంలోని ఎమ్మెల్యేలతో కలిసి బిజెపి, శివసేన కూటమి ప్రభుత్వంలో చేరారు. శివసేన ఎమ్మెల్యేలపై అనర్హత వేటు పడుతుందనే భయంతోనే అజిత్ పవార్ వర్గాన్ని ప్రభుత్వంలో చేర్చుకున్నారని కొందరు విమర్శిస్తున్నారు. దీనిపై ఉద్ధవ్ స్పందిస్తూ 2019లో శాసనసభ ఎన్నికల్లో గెలిస్తే ముఖ్యమంత్రి పదవిని రెండున్నరేళ్ల చొప్పున బిజెపి, శివసేన పంచుకోవాలని నిర్ణయం జరిగిందని, ఈ మేరకు అమిత్ షా హామీ ఇచ్చారని చెప్పారు. ఎన్నికల అనంతరం బిజెపి ఈ హామీని నిలబెట్టుకుని ఉంటే, ఇప్పుడు ఇతర పార్టీల తివాచీలను మోయవలసిన అవసరం వచ్చేది కాదన్నారు.కొత్త తలనొప్పులను బిజెపి ఎలా నిభాయించగలదో చూస్తానన్నారు.

# ఇస్రో మాజీ చైర్మన్ కస్తూరిరంగన్‌కు గుండెపోటు



**న్యూఢిల్లీ, జులై10:** భారత అంతరిక్ష పరిశోధనా సంస్థ మాజీ చైర్మన్ డా.కృష్ణస్వామి కస్తూరి రంగన్‌కు గుండెపోటు వచ్చింది. ప్రస్తుతం శ్రీలంక పర్యటనలో ఉన్న 83యేళ్ల కస్తూర రంగన్‌కు గుండెపోటు రాగా మెరుగైన చికిత్స కోసం బెంగళూరుకు తరలిస్తున్నారు. ఆయన ఆరోగ్య పరిస్థితి నిలకడగానే ఉన్నట్లు సమాచారం. కస్తూరిరంగన్ గతంలో జెఎన్‌యు ఛాన్సలర్‌గా, కర్ణాటక నాలెడ్జ్ కమిషన్ చైర్మన్‌గా పనిచేశారు. 2003, 09 మధ్య రాజ్యసభ సభ్యుడిగాను ఉన్నారు. అంతేకాకుండా ప్రస్తుతం రద్దయిన ప్రణాళికా సంఘం సభ్యుడిగానూ సేవలందించారు. అలాగే 2004 నుంచి 2009 మధ్య కాలంలో బెంగళూరులోని నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ అడ్వాన్స్‌డ్ స్టడీస్‌కు డైరెక్టర్‌గా పనిచేశారు. మోడీ సర్కార్ తీసుకొచ్చిన నూతన జాతీయ విద్యా విధానం ము సాయిదా కమిటీకి కస్తూరి రంగన్ అధ్యక్షుడిగా ఉన్నారు. కస్తూర రంగన్‌కు గుండెపోటు రావడంపై కర్ణాటక సీఎం సిద్ధరామయ్య ఆందోళన వ్యక్తం చేశారు. త్వరగా కోలుకోవాలని ఆకాంక్షిస్తూ ట్వీట్ చేశారు.

## ఇలా తయారవుతావను కోలేదు పవన్: మాజీ మంత్రి పేర్నినాని

### వలంటరీ వ్యవస్థఅంటే పవన్ కల్యాణ్‌కు భయం పట్టుకుంది



**విజయవాడ,జూలై10,ప్రభాతవార్తప్రతినిధి:** పవన్ కల్యాణ్ ఎవ్వరి ఆనందం కోసమో తన స్థాయి దిగజార్చుకుంటున్నారని ఎపీ మాజీ మంత్రి, వైకాంగ్రెస్ పార్టీ కీలక స్పోక్స్‌మ్యాన్ పేర్ని వెంకట్రామయ్య(నాని) వ్యాఖ్యానించారు. పవన్ ఇలా తయారవుతావను కోలేదన్నారు. సోమవారం ఆయన మీడియాతో మాట్లాడుతూ పవన్ కల్యాణ్‌కు రోజు, రోజుకు రాజకీయ పరిస్థితులు చూస్తుంటే అసహనం పట్టుకుందన్నారు. పవన్, చంద్రబాబు ఎంత విష్ప్రచారం చేస్తున్నా ప్రజలు జగన్‌ను పట్లే నిలిచి ఉండటాన్ని తట్టుకోలేని స్థితిలో ఉన్నారన్నారు. జగన్ ప్రవేశపెట్టిన సచివాలయ వ్యవస్థ అంటే చంద్రబాబు పవన్ కల్యాణ్ గజ, గజ వణికిపోతున్నారన్నారు. అందుకే వాలంటీర్లుకు వ్యతిరేకంగా పవన్ కల్యాణ్ వ్యాఖ్యలు చేసార న్నారు. ఒంటరి మహిళను రెడ్‌లైట్ ఏరియాకు అమ్మేస్తున్నారన్నారని పవన్ కల్యాణ్ మాట్లాడొచ్చు అని పేర్ని నాని ప్రశ్నించారు. చంద్రబాబు జపం చేయడం తప్ప పవన్ కల్యాణ్‌కు మరో పనిలేద న్నారు. తమ ప్రభుత్వం వస్తే వాలంటీర్ల వ్యవస్థను రద్దు చేసి జన్మభూమి కమిటీలను ఏర్పాటు చేస్తామని దమ్ముంటే మీ మేనిఫెస్టోలో పెట్టాలని టీడీపీ, జనసేనలకు ఆయన సవాల్ విసిరారు. సీఎం జగన్ ప్రజల గుండెల్లో సుస్థిరమైన స్థానాన్ని సంపాదించుకున్నారన్నారు. మేం ఏం మాట్లాడినా జగన్‌గారిని ఏమీ చేయలేకపోతు న్నారని ఇలాంటి చవక బారు ఆరోపణలు చేస్తున్నారన్నారు. రాష్ట్ర ప్రజలు పవన్ కల్యాణ్ నీచ వ్యక్తిత్వాన్ని గమని స్తున్నారని ఆరోపించారు. రాష్ట్రంలో తమ పార్టీ అత్యధిక ప్రజాదరణతో తిరిగి అధికారంలోకి వస్తుం దన్నారు. రాజకీయంగా చంద్రబాబు, పవన్‌లకు రాబోయే ఎన్నికలే చివరివన్నారు.

## అక్టోబర్‌లో నంది నాటకోత్సవాలు

### 5 విభాగాల్లో 73 నంది అవార్డులు: కమిషనర్ తుమ్మా విజయకుమార్‌రెడ్డి



**విజయవాడ,జూలై10,ప్రభాతవార్తప్రతినిధి:** తెలుగు రంగస్థలానికి పూర్వవైభవం తీసుకుని వచ్చే దిశలో అక్టోబరులో రాష్ట్రంలో నంది నాటకోత్సవాలను నిర్వహిస్తున్నట్లు ఏపీ ఐఅండ్‌పీఆర్ కమీషనర్, చలనచిత్ర, నాటక, టీవీ అభివృద్ధి సంస్థ ఎండీ తుమ్మా విజయకుమార్‌రెడ్డి తెలిపారు. సోమవారం ఆర్టీసీ సభా ప్రాంగణంలో నందిగామ నాటకోత్సవాలు, నిర్వహణ అంశంపై పలువురు నాటక రంగ ప్రముఖులతో తుమ్మా విజయకుమార్‌రెడ్డి సమావేశం నిర్వహించారు. వారి అభిప్రాయాలను సూచనలను స్వీకరించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ తెలుగు నాటక రంగం దేదీప్యమానంగా వెలగాలని రంగస్థలానికి పునర్ వైభవం తీసుకురావాలన్న సత్ సంకల్పంతో సీఎం జగన్ ఆదేశాలను అనుగుణంగా ఉత్సవాల నిర్వహణ జరుగుతుందన్నారు. సామాజిక అంశాలను సృజిస్తూ, ప్రగతిశీల ఆలోచన కలిగించే నాటకాలు, నాటికలకు ప్రోత్సహంగా ఈ ఏడాది నంది నాటకోత్సవాలను సమర్ధవంతంగా నిర్వహించాలని రాష్ట్ర ప్రభుత్వం ఆదేశించిందన్నారు. పద్య, సాంఘిక నాటకాలు, సాంఘిక నాటికలు, పిల్లలు, కళాశాల, విశ్వవిద్యాలయాల రూపక ప్రదర్శనలు అనే అయిదు విభాగాల్లో అవార్డులు అందజేయాలని నిర్ణయించామన్నారు. ఆప్పటికే ఇందుకు సంబంధించి ఈ నెల న నోటిఫికేషన్ రాష్ట్ర ప్రభుత్వం విడుదల చేసిందన్నారు. నంది నాటకోత్సవాల్లో పాల్గొనే వారు దరఖాస్తు చేసుకోవడానికి ఆగస్టు5వ తేది తుది గడువు అని చెప్పారు. ఏ కారంణం చేతనైనా ఎంట్రీలను ఉప సంహారించుకోవాలంటే అందుకు 12వ తేది ఆగస్టు వరకు అవకాశం కల్పించామన్నారు. కళే శ్వాస, ధ్యాసగా బతికే ఎంతో మంది కళాకారులకు ఇదొక మంచి అవకాశమన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా 2018 నుంచి 2022 వరకు వివిధ నాటక సమాజాల నుండి ప్రదర్శించిన నాటకాలను ఈ ఏడాది నిర్వహించే నందిగామ నాటకోత్సవాలు ఎంట్రీలకు అవకాశం కల్పిస్తున్నట్లు ఆయన స్పష్టం చేసారు. ఎంట్రీలను స్వీకరించి ప్రాథమిక న్యాయ నిర్ణేతల ద్వారా స్క్రూటిని చేసి తుది పోటీలకు 10 పద్యనాటకాలు, 6 సాంఘిక నాటకాలు, 12 సాంఘిక నాటికలు, 5 బాలలు నాటికలు, 5 కళాశాలు, విశ్వవిద్యాలయాలకు చెందిన యువత నాటికలను ఎంపిక చేస్తామన్నారు. 2017లో నంది నాటకోత్సవాలు జరిగాయన్నారు. ఇప్పుడు ప్రభుత్వం పట్టుబట్టి ఈ ఉత్సవాలను నిర్వహిస్తుందన్నారు. చలనచిత్ర, నాటక, టీవీ అభివృద్ధి సంస్థ జనరల్ మేనేజర్ నాటకోత్సవాలు ఆరు రోజులు జరుగుతాయని, 7వ రోజున నంది అవార్డులు ఇస్తామన్నారు. ప్రసిద్ధ నాటక, చలనచిత్ర రచయిత బుర్రా సాయిమాధవ్, కళారాధన సమితి కార్యదర్శి డాక్టర్ రవికృష్ణ నంద్యాల తదితరులు పాల్గొన్నారు.

## బురద రాజకీయం చేయొద్దు

### పవన్‌కు ఎమ్మెల్సీ సిపాయి సుబ్రమణ్యం హితవు



**తిరుపతి టౌన్, జులై 10, ప్రభాతవార్త:** జనసేన అధినేత పవన్ కళ్యాణ్ అమ్మవారి పేరుతో ఉన్న పవిత్రమైన వారాహి పేరు పెట్టుకున్న వాహనం నుండి వరాహాలు బురదలో పొర్లడం కంటే నీచ బురద రాజకీయాలు చేస్తున్నారని తీవ్రంగా విమర్శించారు. డాక్టర్ ఎమ్మెల్సీ సిపాయి సుబ్రమణ్యం సోమవారం తన కార్యాలయంలో విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ రాష్ట్రంలో పలువురి మహిళల అదృశ్యం వెనక మహిళ వాలంటీర్లు వున్నారని ఆరోపించడం దుర్మార్గం అన్నారు. అలాగే ఈ విషయం కేంద్ర నిఘా వర్గాల ద్వారా తెలిసిందని చెప్పడం అంటే రహస్య సమాచారం తనకు చేరవేస్తున్నట్లు బహిరంగంగా చెబుతున్న పవన్ కళ్యాణ్ పై అతనికి చేరవేస్తున్న నిఘా అధికారులపై చర్యలు తీసుకోవాల్సిందిగా ప్రధాని మోడీ అమిత్ షాను పత్రికా ముఖంగా కోరుతున్నట్లు తెలియజేసారు. ఈ చర్య క్రిమినల్ చర్య అవుతుందన్నారు. అలాగే దీనిపై పోలీసులు సుమోటోగా పవన్ కళ్యాణ్ పై ఎఫ్ఐఆర్ నమోదు చేయాలని రాష్ట్ర డిజిపిని కోరారు. అట్లు చేయని ఎడల తామే కంప్లైంట్ ఇచ్చేకి కూడా వెనకాడమని దీని విషయమై న్యాయ నిపుణులతో చర్చిస్తున్నట్లు తెలిపారు. మహిళ వాలంటీర్లు ప్రజల మన్నల్ని పొందుతున్నారు. వాలంటీర్ వ్యవస్థ ఇంటింటికి వెళ్లి ప్రజలు అవసరాలు, సంక్షేమ పథకాలు ప్రతి పౌరుడి ముంగిటికి చేరుస్తున్న అద్భుతమైన వ్యవస్థ వాలంటీర్ వ్యవస్థ అని కొనియాడారు. ఇలాంటి వ్యవస్థ భారత దేశంలోని ఏ రాష్ట్రంలోనే కాకుండా ప్రపంచంలో ఏ దేశంలో కూడా ఇలాంటి వ్యవస్థ లేదని గుర్తు చేశారు. గుడ్ గవర్నన్స్ గుడ్ గవర్నన్స్ అని జబ్బలు చరుచుకుని బకాలు ఊదించుకున్న పవన్ కళ్యాణ్ అదృశ్య బాస్ అయిన చంద్రబాబు నాయుడుకి ఇలాంటి అద్భుతమైన వాలంటీర్ వ్యవస్థపై అపవాదులు ఆపాదించడం దిగజారుడు రాజకీయానికి పరాకాష్ట అని దుయ్యబట్టారు. పవన్ కళ్యాణ్ జగన్మోహన్ రెడ్డి పైన వారాహికి వరాహికి తేడా తెలియదని విమర్శించే అర్హత పవన్ కళ్యాణ్‌కి లేదని అన్నారు. పొరపాటున దీర్ఘం పలకనంత మాత్రాన్నే అంత పెద్ద ఎత్తున విమర్శించిన పవన్ కళ్యాణ్ వారాహి మీ నుంచి వరాహ బురద రాజకీయాలు చేయడం సిగ్గు చేటని అన్నారు. అలాగే రంగులేసుకున్న సినిమా నటుణ్ణి చూడడానికి ప్రజలు వచ్చినంత మాత్రాన ఇప్పుడే తమ అజ్ఞాత బాస్ చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రి అయినట్లు కలల్లో విహరిస్తున్నాడు. ఒక పార్టీ అధినేతగా ఉండి బూతులు ప్రవేశపెట్టిన ఘనత ఎవరికైనా ఉంది అంటే పవన్ కళ్యాణ్‌కి మాత్రమే అని ఎద్దేవా చేసారు. ప్రపంచ రాజకీయాల్లో బూతులు ప్రవేశపెట్టిన అధినేతలకు నోబెల్ ప్రైజ్ ఇవ్వాల్సి వస్తే పవన్ కళ్యాణ్‌కి ఇచ్చేకి నోబుల్ కమిటీకి సిఫార్సు చేస్తానని ఎద్దేవ చేసారు. వాలంటీర్‌లపై నిరాధార అపవాదులు నీచమైన ఆరోపణలు చేయడమంటే లక్షలాది వాలంటీర్లపై అపవాదులు వేసినట్లే అని స్పష్టం చేసారు. మరోసారి ఇలా చేస్తే వాలంటీర్లే పవన్ కళ్యాణ్‌కి బుద్ధి చెబుతారని హెచ్చరించారు. పవన్ కళ్యాణ్ ముక్కును నేలకురాసి లక్షలాది వాలంటీర్లకు క్షమాపణలు చెప్పాలని డిమాండ్ చేసారు. అలాగే చేసిన యజ్ఞంలో వాడిన పవిత్ర జలంతో తమ కంపు నోరును ప్రక్షాళన చేసుకోవాల్సిందిగా పవన్ కళ్యాణ్‌కి సూచించారు.

## జగ్గయ్యపేటలో జనసేన అధినేత పవన్‌కళ్యాణ్ చిత్రపటాలు దగ్ధం

**జగ్గయ్యపేట, జూలై 10, ప్రభాతవార్త :**ఎన్‌టిఆర్ జిల్లా జగ్గయ్యపేట పట్టణంలో జనసేన అధినేత పవన్‌కళ్యాణ్ చిత్రపటాలను వాలంటీర్లు, వైఎస్‌ఆర్‌సిపి నాయకులు, కార్యకర్తలు ఆదివారం దగ్ధం చేశారు. వాలంటీర్లపై అభ్యంతరకరమైన తీవ్రమై వ్యాఖ్యలు చేశారని ఆరోపిస్తూ పట్టణంలోని ఎన్‌టిఆర్ విగ్రహ కూడలిలో ఆందోళన చేపట్టి తీవ్ర ఆగ్రహావేశాలు ప్రదర్శించారు. పవన్ కళ్యాణ్ చిత్రపటాన్ని 14 సచివాలయాలకు సంబంధించిన వాలంటీర్లు తమ నిరసన వ్యక్తంచేశారు. ఎలాంటి ఆధారాలు లేకుండా వాలంటీర్ల గురించి పవన్‌కళ్యాణ్ ఆరోపణలు చేయటం తగదని వెంటనే వాలంటీర్లకు క్షమాపణ చెప్పాలని డిమాండ్‌చేశారు. కార్యక్రమంలో మున్సిపల్ వైస్‌చైర్మన్లు తుమ్మల ప్రభాకర్, హాఫీజున్నీసా ఫిరోజ్‌ఖాన్, వైఎస్‌ఆర్‌సిపి నాయకులు ఏ బాజి, ఆవాల భవానిప్రసాదు, మహిళా విభాగం అధ్యక్షురాలు మునిని రాజ్యలక్ష్మి, కన్నమాల శామ్యూల్, నాయకులు కాసర్ల బాలస్వామి, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.



జగ్గయ్యపేటలో జనసేన అధినేత పవన్‌కళ్యాణ్ చిత్రపటాలను దగ్ధం చేస్తున్న వాలంటీర్లు, వైఎస్‌ఆర్‌సిపి నాయకులు, కార్యకర్తలు

# పవన్ కల్యాణ్ దిష్టి బొమ్మ దగ్ధం

### వలంటీర్లలో పెల్లుబికిన నిరసనలు , ఆ మాటలు ఉపసంహారించుకోవాలి, క్షమాపణ చెప్పాలని డిమాండ్

**తాడేపల్లిగూడెం,జూలై10,ప్రభాతవార్తం** మహిళల అదృశ్యానికి వాలంటీర్లే కారణమని, ఒంటరి మహిళల సమాచారాన్ని సంఘ విద్రోహ శక్తులకు ఇస్తున్నారంటూ...జనసేన అధినేత పవన్ కళ్యాణ్ చేసిన వ్యాఖ్యలతో వాలంటీర్లలో నిరసనలు పెల్లుబికాయి. ఏలూరులో ఆదివారం జరిగిన వారాహి విజయయాత్ర సభలో పవన్ ప్రసంగిస్తూ వాలంటీర్లపై వివాదాస్పద వ్యాఖ్యలు చేసారు. దీంతో సోమవారం వాలంటీర్లు ఎక్కడికక్కడ స్వచ్ఛందంగా రోడ్లు పైకి వచ్చి నిరసనలకు దిగారు. మానవ హారాలు, ప్రదర్శనలు, ధర్నాలు, రాస్తారోకోలు నిర్వహించారు. పోలీస్ స్టేషన్లలో పవన్ వ్యాఖ్యలపై ఫిర్యాదులు చేసారు. పవన్ కళ్యాణ్ దిష్టి బొమ్మను చెప్పులతో కొట్టి నిప్పు పెట్టారు. వీరికి వైకాపా నాయకులు సంఘీభావం తెలిపారు. ప్రస్తుతం పవన్ కళ్యాణ్ ఉమ్మడి పశ్చిమగోదావరి జిల్లాలో రెండో విడత వారాహి విజయ యాత్ర నిర్వహిస్తుండడం, జిల్లాలోనే మకాం చేయడం, మరోవైపు వివాదాస్పద వ్యాఖ్యలతో వాలంటీర్లు ఆగ్రహోదగ్రులై నిరసనలకు దిగడంతో తీవ్ర ఉత్కంఠ పరిస్థితులకు దారి తీస్తోంది. పశ్చిమగోదావరి జిల్లా తాడేపల్లిగూడెం నియోజకవర్గంలోని తాడేపల్లిగూడెం మండలం జగన్నాథపురం, పట్టణంలోని పోలీస్ ఐలాండ్ సెంటర్, పెంటపాడు మండలం పెంటపాడు సెంటర్ లోను వందల మంది వాలంటీర్లు రోడ్లు పైకి వచ్చి నిరసన కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు వాలంటీర్లు మాట్లాడారు. తాము ఎంతో సేవాభావంతో పని చేస్తున్నామని పేర్కొన్నారు. ప్రతీ ఇంటికీ వెళ్లి ప్రభుత్వ సంక్షేమ పథకాలకు అర్హులను గుర్తించి వారు ఇంటిలో నుంచి బయటకు రాకుండానే అవసరమైన ప్రక్రియ అంతా తామే పూర్తి చేసి అర్హులకు నేరుగా సంక్షేమ పథకాలను అందిస్తున్నామన్నారు. కోవిడ్ క్లిష్ట సమయంలో కూడా ప్రాణాలకు తెగించి సైతం సేవలు అందించామని వాలంటీర్లు గుర్తు చేసారు. కోవిడ్ సోకిన వారి దగ్గరకు వారి కుటుంబీకులు, రక్త సంబంధీకులే వెళ్లలేని అత్యంత క్లిష్టమైన పరిస్థితుల్లోను తమ ప్రాణాలను పణంగా పెట్టి కోవిడ్ బాధితులకు సైతం సేవలు అందించామన్నారు. ఈ రాష్ట్రంలో కోవిడ్ సమయంలో వాలంటీర్లు అందించిన సేవలను కేంద్ర ప్రభుత్వం సైతం ప్రశంసించిందనే విషయాన్ని వాలంటీర్లు గుర్తు చేసారు. ఆ సమయంలో పవన్ కళ్యాణ్ ఎక్కడున్నారని, ఏమైపోయారని వాలంటీర్లు ప్రశ్నించారు. అలాంటి తమను పట్టుకుని మహిళలను అదృశ్యం చేస్తున్నామని, ఒంటరి మహిళల సమాచారాన్ని సంఘ విద్రోహ శక్తులకు చేరవేస్తున్నామంటూ తీవ్రమైన ఆరోపణలు చేయడం క్షమించరాని నేరమన్నారు. ఎక్కడ ఎవరిని అదృశ్యం చేసాం, ఎవరికి సమాచారం అందించామో పవన్ కళ్యాణ్ కు దమ్ము ఉంటే బయట పెట్టాలని వారు డిమాండ్ చేసారు. అంతే కాకుండా కేంద్ర నిఘా సంస్థలు తనను హెచ్చరించాయంటూ పవన్ కళ్యాణ్ అనడం ఇంకా హాస్యాస్పదంగా ఉందన్నారు. కేంద్ర నిఘా సంస్థలు పవన్ ను హెచ్చరించాయంటే ఒకవేళ పవన్ అలాంటి పనులు ఏమైనా చేస్తున్నారేమో అని వాలంటీర్లు అనుమానం వ్యక్తం చేసారు. నలుగురు పెళ్లాలను మార్చిన పవన్ కళ్యాణ్ ఇంత కంటే బాగా మాట్లాడతారని తాము ఊహించలేమని, పవన్ దిగజారుడుతనానికి నిదర్శనమన్నారు. వాలంటీర్లను ఉద్దేశించి పవన్ కళ్యాణ్ చేసిన అనుచిత వ్యాఖ్యలను తక్షణమే ఉపసంహారించుకోవాలని, వాలంటీర్లకు బహిరంగంగా క్షమాపణ చెప్పాలని వారు డిమాండ్ చేసారు. లేదంటే రాష్ట్రంలో ఉన్న 2 లక్షల 60 వేల మంది వాలంటీర్లంతా ఏకమై పవన్ వ్యాఖ్యలకు వ్యతిరేకంగా తీవ్ర స్థాయిలో ఉద్యమం చేపడతామని వాలంటీర్లు హెచ్చరించారు.



తాడేపల్లిగూడెం పోలీస్ ఐలాండ్ సెంటర్‌లో పవన్ కళ్యాణ్ దిష్టి బొమ్మను దగ్ధం చేస్తున్న వాలంటీర్లు

**వైకాపా నాయకులు సంఘీభావం:** పవన్ వ్యాఖ్యలను నిరసిస్తూ వాలంటీర్లు చేపట్టిన నిరసన కార్యక్రమాలకు వైకాపా నాయకులు సంఘీభావం తెలియజేసారు. స్థానిక పోలీస్ ఐలాండ్ సెంటర్‌లో జరిగిన కార్యక్రమంలో పట్టణ వైకాపా అధ్యక్షులు గుండుబోగుల నాగు, వన్ టౌన్, టు టౌన్ కన్వీనర్లు కొలుకులూరి ధర్మరాజు, కర్రి భాస్కర రావు, టౌన్ మహిళా ప్రెసిడెంట్ బోణం విజయనిర్మల, వార్డు ఇన్‌ఛార్జులు రాజా త్రినాధ్, వెల్నాటి సత్తిబాబు, చామన సూర్యచంద్రరావు, కోడే శ్రీను, అడ్డాల నరసింహారావు, హ్యాండీ క్రాఫ్ట్ కార్పొరేషన్ స్టేట్ డైరెక్టర్ మానుకొండ వెంకటేశ్వరరావు, ఇంకా పలువురు వార్డు ఇన్‌ఛార్జులు పాల్గొని సంఘీభావం తెలియజేసారు. అలాగే తాడేపల్లిగూడెం మండలం జగన్నాధపురంలో జరిగిన వాలంటీర్ల నిరసనలో మండల కన్వీనర్, మాజీ జడ్పీటీసీ ముప్పిడి సంపత్ కుమార్, మండల పార్టీ అధ్యక్షులు వెలిశెట్టి నరేంద్రకుమార్, మండల వ్యవసాయ సలహా మండలి ఛైర్మన్ ముప్పిడి వెంకట్రామిరెడ్డి పెద్దబ్బు, వైస్ ఎంపిపి కట్టా రంగబాబు, సర్పంచ్ ఉండ్రాజవరపు చంద్రిక, ఎమ్పీటీసీ నార్ని నాగులు, మెహర్ ప్రసాద్‌లు, పెంటపాడులో మండల వైకాపా గౌరవాధ్యక్షులు గుండుమోగుల సాంబయ్య, జిల్లా వ్యవసాయ సలహామండలి ఛైర్మన్ కైగాల శ్రీనివాసరావు, ఎంపిపి దాసరి హైమావతి, సర్పంచ్‌లు కట్టా దానయ్య, గొర్రెల కోటేశ్వరరావు, భావన ధాన్యలక్ష్మి, పెంటపాడు ఉప సర్పంచ్ కొవ్వూరి ప్రసాదరెడ్డి, ఎమ్పీటీసీ రెడ్డి సూరిబాబు, వైకాపా నాయకులునల్లమిల్లి అంజిరెడ్డి, కొవ్వూరి భాస్కరరెడ్డి, దేవాబత్తుల బాబి, మట్టా సత్యనారాయణ, కళింగ కార్పొరేషన్ స్టేట్ డైరెక్టర్ సంపతరావు లక్ష్మణరావు వాలంటీర్లకు సంఘీభావం తెలియజేసారు.

## వేధించిన అధికారులను ఎక్కడ ఉన్నా వదిలిపెట్టం

### టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్

**కావలి (నెల్లూరు), జులై 10 ప్రభాతవార్తం** సైకో జగన్ పాలనలో టిడిపి నాయకుల్ని, కార్యకర్తల్ని వేధించి తప్పుడు కేసులు బనాయించిన అధికారుల్ని ఎక్కడ వున్నా వదిలిపెట్టేది లేదని తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ తెలిపారు. రానున్న టిడిపి పాలనలో వేధించిన అధికారులందరిని ఉద్యోగాల్లో నుంచి డిస్మిస్ చేసి జైలులో తోయిస్తానని అధికారులను హెచ్చరించారు. శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లా కావలిలో జాతీయ రహదారిపై పొట్టి శ్రీరాములు సెంటర్‌లో సోమవారంరాత్రి జరిగిన బహిరంగ సభలో నారా లోకేష్ తనదైన శైలిలో ప్రభుత్వానికి, అధికారులకు హెచ్చరికలతో కూడిన సవాళ్లు విసిరారు. బహిరంగ సభకు తరలివచ్చిన జనప్రభంజనాన్ని చూసిన నారా లోకేష్ కావలి తనకు జోష్ ఇచ్చిందంటూ మాట్లాడారు. టిడిపి నాయకుల్ని, కార్యకర్తల్ని గుండెల్లో పెట్టుకొని కాపాడుకుంటానన్నారు. కేసులకు ఎవరు భయపడనక్కరలేదన్నారు. తనపైనే 20 కేసులు పెట్టారన్నారు. అందులో ఎస్సీ, ఎస్టీ, హత్యాయత్నం కేసులు కూడా పెట్టారన్నారు. భయం మన ఒంట్లో లేదన్నారు. అధికారులు ఇప్పటికైనా మీ పద్ధతి మార్చుకొని పాలన సాగించాలని హెచ్చరికలు చేశారు. యువగళం పాదయాత్రతో భయంపట్టుకున్న జగన్ ఢిల్లీకి వెళ్లి పెద్దల కాళ్లు మొక్కుతున్నాడన్నారు. ఈ అశేష జనవాహినికి క్విజ్ పోటీ పెడుతున్నా నన్నారు. బాబాయి హత్య కేసులో అవినాష్‌రెడ్డిని రక్షించాలని ఎ9గా జగన్‌ను ఈ కేసులో పెడు తున్నారని, భారతిరెడ్డిని కూడా చార్జ్‌షీట్‌లో పెడుతున్నారని తెలుసుకొని ఢిల్లీకి వెళ్లి పెద్దలకు ప్రదక్షణం చేస్తున్నాడన్నారు. సొంత పిన్ని తాళిబొట్టు తెంచిన వ్యక్తి ఈ సైకో జగన్ అన్నారు. ఆస్తులు పంచకుండా తల్లిని, చెల్లిని వేధిస్తున్నా దన్నారు. ఎవరిది ఈ రక్త చరిత్ర...ఇది జగనాసుర రక్తచరిత్ర అని దుయ్యబట్టారు. 152 రోజుల **పాదయాత్రలో మహిళల కన్నీరును చూశా:** 152 రోజుల యువగళం పాదయాత్రలో మహిళల కన్నీటిని చూసి తన హృదయం ద్రవించిపోయిందని నారా లోకేష్ తెలిపారు. మహిళల కన్నీళ్లు తుడుస్తానన్నారు. అందుకే మహానాడులో మహిళాభ్యుదయానికి పెద్దపీట వేశామన్నారు. మహాశక్తి పథకం కింద ఆడబిడ్డ నిధి 18 ఏళ్లు నిండిన మహిళలకు నెలకు 1500, ఏడాదికి 18 వేలు ఐదు సంవత్సరాలకు 90 వేలు ఇవ్వడం జరుగుతుం దన్నారు. తల్లికి వందనం కింద ప్రతి తల్లికి ఏడాదికి ఒకరికైతే 15 వేలు, ఇద్దరు వుంటే 30 వేలు అందిస్తామన్నారు. అన్ని సామాజిక వర్గాలకు న్యాయం చేసింది ఒక్క టిడిపి ప్రభుత్వమేనన్నారు. ఈ బహిరంగ సభలో మాజీ మంత్రులు సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి, పరసా రత్నం, ఎమ్మెల్యేలు ఆనం రామనారాయణరెడ్డి, మేకపాటి చంద్రశేఖర్‌రెడ్డి, మాజీ ఎమ్మెల్యే కంభం విజయరామిరెడ్డి, టిడిపి కావలి నియోజకవర్గ ఇన్‌చార్జ్ మాలేపాటి సుబ్బానాయుడు, యువ పారిశ్రామికవేత్త దగుమాటి వెంకట కృష్ణారెడ్డి, గుంటుపల్లి శ్రీదేవి చౌదరి, కోటంరెడ్డి గిరిధర్‌రెడ్డి, పోతుగంటి అలేఖ్య, మలిశెట్టి విజయలక్ష్మి, సోమిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి, బీద గిరధర్, నెలవల సుబ్రమణ్యం, మన్నవ రవిచంద్ర, తదితరులు పాల్గొన్నారు.



సోమవారం బహిరంగ సభలో మాట్లాడుతున్న నారా లోకేష్

## చేనేతలపై నీకున్న చిత్తశుద్ధి ఇదేనా కేతిరెడ్డి

### వారిపై ప్రేమ ఉంటే విజయవాడలో నువ్వు ధర్నా చేసేవాడివి

### టిడిపి ఎమ్మెల్సీ పంచుమర్తి అనురాధ, మాజీ మంత్రి పరిటాల సునీత

**అనంతపురం, జులై 10 ప్రభాతవార్త బ్యూరో:** ధర్మవరం చేనేత వ్యాపారులు ఒకరి చేతిలో దాడికి గురై ఘోర అవమానం పాలైతే ఇంటికి పిలిపించుకుని పరామర్శిస్తావా..అంటూ ధర్మవరం ఎమ్మెల్యే కేతిరెడ్డిపై టిడిపి ఎమ్మెల్సీ పంమర్తి అనురాధ తీవ్ర స్థాయిలో ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇటీవల విజయవాడలో ఆలయం వస్త్ర వ్యాపారి అవినాష్ చేతిలో దాడికి గురైన ధర్మవరం చేనేత వ్యాపారులను ఆమె పరామర్శించారు. మాజీ మంత్రి పరిటాల సునీత, మాజీ ఎంపి నిమ్మల కిష్టప్ప, మాజీ ఎమ్మెల్యే కందికుంట వెంకట ప్రసాద్‌తో కలిసి ఆమె ధర్మవరం వెళ్లారు. భాధిత కుటుంబాలను పరామర్శించారు. ఏ మాత్రం అధైర్య పడవద్దని మీకు తెలుగుదేశం పార్టీ అండగా ఉంటుందని సందర్భంగా వారికి భరోసా ఇచ్చారు. ధర్మవరం పట్టణంలో నేటి నుంచి చేపట్టిన బంద్‌కు మద్దతు కూడా తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ధర్మవరం ఎమ్మెల్యే కేతిరెడ్డి వెంకటరామిరెడ్డి ఒకప్పుడు జోలె పట్టుకుని ఓట్ల కోసం ధర్మవరం వచ్చారని ఇప్పుడు గుర్రాల కోట కట్టుకుని చేనేతలపై నిర్లక్ష్యం ప్రదర్శిస్తున్నాడని ఆగ్రహం వ్యక్తంచేశారు. వైసీపీ అధికారంలోకి వచ్చిన తర్వాత చేనేతవ్యాపారులను టార్గెట్‌చేసుకునిఇబ్బందులు పెట్టడంసరైన చర్యకాదని ఆగ్రహం వ్యక్తం చేశారు.

## సిఎం జగన్ పేరును ఉచ్చరించే స్థాయి పవన్‌కు వుందా?

### చంద్రబాబు స్క్రిప్టతో కాకుండా విషయ పరిజ్ఞానంతో మాట్లాడు, అసత్య ప్రచారాలు మానుకో: పవన్ వ్యాఖ్యలపై ఘాటు సమాధానాలిచ్చిన ఆళ్లనాని

**ప్రభాతవార్త-ఏలూరు:** టిడిపి అధినేత చంద్రబాబు నాయుడు మార్గదర్శకత్వంలో వైకాపా ప్రభుత్వంపై అసత్య ప్రచారాలు చేస్తున్న జనసేన అధినేత పవన్ కళ్యాణ్‌కు రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్. జగన్మోహనరెడ్డి పేరును ఉచ్చరించే స్థాయి వుందా అనేది పవన్ కళ్యాణ్ ఆలోచించుకోవాలని మాజీ ఉప ముఖ్యమంత్రి, ఏలూరు జిల్లా వైకాపా అధ్యక్షులు ఆళ్ళనాని విమర్శించారు. రాబోయే 2024 ఎన్నికల్లో పవన్ కళ్యాణ్‌కు ఆయన గెలుపుపైనే నమ్మకం లేదని, పవన్ చేస్తున్న పోరాటం అంతా చంద్రబాబునాయుడిని ముఖ్యమంత్రిని చేయడం కోసమేనని ఎద్దేవా చేశారు. సోమవారం ఏలూరులోని సారధి గార్డెన్స్‌లో ఏర్పాటు చేసిన ముఖ్య కార్యకర్తల సమావేశం అనంతరం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఎమ్మెల్యే ఆళ్ళనాని జనసేన అధినేత పవన్‌కు ఘాటు సమాధానాలిచ్చారు. ఈ నెల 9వ తేదీన ఏలూరులో జరిగిన పవన్ బహిరంగ సభలో అంబేద్కర్ సాక్షిగా అవాస్తవాలు మాట్లాడి జగన్ ప్రభుత్వంపై అబాండాలు వేశారన్నారు. జగన్మోహనరెడ్డిని నేరుగా ఎదుర్కొనే ధైర్యం లేక చంద్రబాబు మార్గదర్శకంతో లేనిపోని అవాస్తవాలు ప్రచారం చేస్తున్నారని దుయ్యబట్టారు. పవన్ కళ్యాణ్ విషయ పరిజ్ఞానం లేకుండా మాట్లాడుతున్నారని, చంద్రబాబు ఇచ్చిన స్క్రిప్టతో కాకుండా కాస్త ఇంగితజ్ఞానాన్ని ప్రదర్శించి మాట్లాడితే అర్ధం వుండేదన్నారు. చంద్రబాబు పరిపాలన సమయంలో జరుగుతున్న అవినీతి గురించి కాగ్ ప్రతీ ఏడాది ప్రశ్నించేదని చెప్పారు. ఎంతో ప్రతిష్టాత్మకమైన పోలవరం ప్రాజెక్టు విషయంలో చంద్రబాబు చేసిన అవినీతి గురించి కాగ్ నేరుగానే ప్రశ్నించిందని ప్రస్తావించారు. వివేకానంద రెడ్డి హత్య సమయంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రిగా చంద్రబాబునాయుడు వున్నారని, ఆ హత్య విషయంలో జగన్‌కు ప్రమేయం వుంటే ఆ సమయంలో జగన్మోహనరెడ్డిపై అప్పటి టిడిపి ప్రభుత్వం ఎందుకు చర్యలు తీసుకోలేదనేది రాష్ట్ర ప్రజలు ఒక్కసారి ఆలోచించాలని కోరారు. ఏలూరులో అంతుచిక్కని మూర్చ వ్యాధి వచ్చినపుడు సిఎం జగన్ నేరుగా సమీక్షించి కేంద్ర సంస్థలైన ఐసిఎంఆర్, డబ్ల్యుహెచ్ఓ సంస్థల నిపుణులతో పరిశోధనలు చేయించి ప్రభుత్వ యంత్రాంగం, ప్రజాప్రతినిధులను పూర్తి స్థాయిలో అందుబాటులో వుంచారని చెప్పారు. అంతేకాకుండా గోదావరి జలాలు ఏలూరుకు తరలించేందుకు రూ.300 కోట్లతో సిద్ధం చేసిన ప్రతిపాదనలను కూడా ప్రభుత్వానికి అందజేయడం జరిగిందన్నారు. పవన్ వారాహి యాత్ర పేరుతో పట్టుమని 10 నియోజకవర్గాలు తిరగక ముందే వైకాపా ప్రభుత్వంకు వస్తున్న ఆదరణ తెలుసుకుని నిరుత్సాహం, నిరాశకు గురై వైకాపాపై లేనిపోని బురద జల్లే ప్రయత్నం చేస్తున్నారని విమర్శించారు. ఇదే గనుక కొనసాగితే పవన్‌ను వారాహి యాత్ర కొనసాగించే పరిస్థితి కూడా వుండదని, ఇప్పటికే పవన్ కళ్యాణ్ వ్యాఖ్యలకు ప్రజలు అసహ్యించుకునే పరిస్థితి ఏర్పడిందన్నారు. పవన్ కళ్యాణ్ ఎంతో దిగజారుడు మాటలు మాట్లాడుతూ ప్రజాప్రతినిధులను, పాలకులను వ్యక్తిగత దూషణలకు దిగుతున్నారని చెప్పారు. పవన్ కళ్యాణ్ కుటుంబ వ్యక్తులను వైకాపా నేతలెవ్వరూ దూషించడంలేదని అన్నారు. ఏలూరు బహిరంగ సభ సాక్షిగా సిఎం జగన్‌ను ఏకవచ నంతో పిలుస్తానని పవన్ కళ్యాణ్ చెబుతున్నారని, అయితే పవన్ కళ్యాణ్ తన మ్యానిఫెస్టో ప్రకటించకుండా వైకాపా ప్రభుత్వంపై నిందలు వేయడాన్ని తప్పుబట్టారు. గతంలో పవన్ కళ్యాణ్ పాదయాత్ర చేస్తే శాంతిభద్రతలకు విఘాతం కలుగుతుందని కుంటి సాకులు చెప్పి ప్రజల మధ్యకు వెళ్ళే సువర్ణావకాశాన్ని చేజార్చుకున్నా రన్నారు. పవన్ నిజంగా పాదయాత్ర ద్వారా ప్రజల మధ్యకు వెళితే తన ఇమేజ్ డామేజ్ అయ్యి సినిమా ఛాన్సులు కూడా పోతాయనే భయంతో పాదయాత్రకు పూనుకోలేదని విమర్శించారు.

ప్రతీ కుటుంబానికి వాలంటీర్లను దగ్గర చేసి వారి సేవల ద్వారా ప్రభుత్వ సంక్షేమ పథకాలు అర్హులైన ప్రతి ఒక్కరికే అందించేలా సిఎం జగన్ చర్యలు తీసుకున్నారన్నారు. అయితే 9వ తేదీన జరిగిన బహిరంగ సభలో పవన్ కళ్యాణ్ లక్షలాది మంది వాలంటీర్లను ఎంతో నీచంగా మాట్లాడి వారిని అసాంఘిక శక్తులకు సమాచారం చేరవేసే వారుగా చిత్రీకరించడం దారుణమన్నారు. కరోనా సమయంలో వాలంటీర్లు ఎంతో మందికి సేవ చేసి ప్రాణాలు కాపాడారని, అటువంటి పవిత్రమైన వృత్తి కొనసాగిస్తున్న వారి గురించి తప్పుగా మాట్లాడి సమాజం తలదించుకునేలా పవన్ కళ్యాణ్ చేశారని విమర్శించారు. ఏలూరు వరద ముంపునకు గురైన విషయాన్ని అప్పటి దివంగత ముఖ్యమంత్రి వైఎస్. రాజశేఖరరెడ్డికి ఫోన్ ద్వారా తెలియజేస్తే ఏలూరులో స్వయంగా పర్యటించిన వైఎస్ఆర్ తమ్మిలేరుకు ఇరువైపులా రక్షణ గోడ నిర్మాణం కోసం రూ.19 కోట్లు విడుదల చేయడం జరిగిందన్నారు. తదనంతరం అధికారం చేపట్టిన టిడిపి ఈ రక్షణ గోడ నిర్మాణ పనులు పట్టించుకోకపోవడంతో వైకాపా అధికారంలోకి వచ్చిన తర్వాత సిఎం జగన్మోహనరెడ్డికి రక్షణ గోడ విషయాన్ని తెలియజేయడంతో రూ.80 కోట్లు నిధులు మంజూరు చేసి 7 కిలోమీటర్ల పొడవునా రక్షణ గోడ నిర్మాణ పనులు పూర్తి చేయించారన్నారు. ఏలూరు ప్రభుత్వాసుపత్రిలో సకల సౌకర్యాలు అందుబాటులో వున్నాయని, వైకాపా ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ఏలూరు జిల్లా కేంద్ర ప్రభుత్వాసుపత్రిలో రూ.500 కోట్లతో వైద్య కళాశాల నిర్మాణం కూడా చేపట్టడం జరిగిందన్నారు. ఈ ఏడాది సెప్టెంబర్ నెల నుండి 150 సీట్లతో వైద్య కళాశాల తరగతులు ప్రారంభించనున్నామని, అంతేకాకుండా మరో 2 ఏళ్ళలో పిజి సీట్లు కూడా కేటాయింపులు జరిగిన తర్వాత సూపర్ స్పెషాలిటీగా మార్చనున్నారన్నారు. ఒక ప్రాంతంలో మెడికల్ కళాశాల ఏర్పాటు చేయాలని కేంద్ర ప్రభుత్వ ఆధీనంలో వున్న ఎన్ఎంసి అనుమతి తప్పనిసరి అని, కేంద్ర బృందం పర్యటనలో ఏలూరు జిల్లా కేంద్ర ప్రభుత్వాసుపత్రిలో సౌకర్యాలను పరిశీలించి సంతృప్తి చెందిన తర్వాతే ఏలూరుకు మెడికల్ కళాశాల మంజూరు చేయడం జరిగిందనే విషయాన్ని పవన్ కళ్యాణ్ గమనించాలని సూచించారు.

ఏలూరు నగరంలోని ప్లాష్ స్వచ్ఛంద్ద సంస్థ సేవ పేరుతో స్మశాన వాటిక స్థలాన్ని ఆక్రమించి, దహన సంస్కారాలకు రూ.15వేలు వరకు వసూలు చేస్తూ ఏసిగదులు నిర్మాణం చేసుకుని కార్యకలాపాలు సాగిస్తుంటే తాము చేతులు కట్టుకుని కూర్చోవాలా అంటూ ఆళ్ళనాని ప్రశ్నించారు. ఏలూరులో పనిచేస్తున్న జెసి అరుణ్ బాబు సమర్ధతను గుర్తించిన సిఎం జగన్ పక్క జిల్లాలోనే కలెక్టర్‌గా పదోన్నతి కల్పించిన విషయం కూడా తెలియని పవన్ కళ్యాణ్ సిఎం ఎలా అవ్వాలనుకుంటున్నారో అర్ధం కావడం లేదని విమర్శించారు. ఈ విలేకరుల సమావేశంలో నగర మేయర్ షేక్ నూర్జహాన్ పెదబాబు, ఈడా ఛైర్‌పర్సన్ మధ్యాహ్నపు ఈశ్వరి బలరాం, తదితరులు పాల్గొన్నారు.



.ఏలూరులో సోమవారం జరిగిన మీడియా సమావేశంలో మాట్లాడుతున్న మాజీ ఉప ముఖ్యమంత్రి ఆళ్ళనాని

## రేపు విద్యాసంస్థల బంద్

### ఖాళీగా ఉన్న ఉపాధ్యాయ నియామకాలు చేపట్టాలి

### ప్రైవేటు స్కూళ్లలో ఫీజుల దోపిడీని నియంత్రించాలి

### బంద్‌కు పిలుపునిచ్చిన విద్యార్థి సంఘాలు

**హైదరాబాద్, జులై 10, ప్రభాతవార్త:** రాష్ట్రంలోని ప్రభుత్వ పాఠశాలల్లో ఖాళీగా ఉన్న ఉపాధ్యాయ పోస్టులను భర్తీ చేయాలని, విద్యారంగ సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ రేపు (బుధవారం) రాష్ట్రంలోని విద్యా సంస్థల బంద్‌కు విద్యార్థి సంఘాలు పిలుపునిచ్చాయి. రాష్ట్ర వ్యాప్తంగా ప్రభుత్వ పాఠశాలల్లో పెండింగ్ పాఠ్యపుస్తకాలను అందించాలని, అలాగే ప్రతి విద్యార్థికి రెండు జతల యూనిఫామ్స్‌ను అందించాలని 9 వామపక్ష విద్యార్థి సంఘాలు డిమాండ్ చేశాయి. రాష్ట్రంలో విద్యారంగ సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ రేపు రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న విద్యా సంస్థల బంద్‌ను నిర్వహిస్తున్నట్టు విద్యార్థి సంఘాలు ప్రకటించాయి. ఎస్ఎఫ్ఐ, ఏఐఎస్ఎఫ్, పీడీఎస్‌యూ, ఏఐఎస్‌బీ, పీడీఎస్‌యూ, పీడీఎస్‌యూ(విజృంభణ) విద్యార్థి సంఘాలు బంద్‌కు పిలుపునిచ్చాయి. రాష్ట్ర వ్యాప్తంగా మన ఊరు- మన బడి, మన బస్తీ- మన బడి పథకాన్ని అన్ని పాఠశాలలకు వర్తింప చేయాలన్నారు. ఇందుకు కేటాయించిన నిధులను సక్రమంగా ఖర్చు చేయాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వ పాఠశాలల్లో స్కావెంజర్ పోస్టులు భర్తీ చేసి మూత్రశాలలు, మరుగుదొడ్లను నిర్మించాలన్నారు. అలాగే కార్పొరేట్, ప్రైవేటు విద్యా సంస్థల్లో ఇష్టారాజ్యంగా వసూలు చేస్తున్న ఫీజులను నియంత్రించాలని, ఫీజు నియంత్రణ చట్టం చేయాలని డిమాండ్ చేస్తూ ఈ నెల 12న రాష్ట్రంలోని విద్యా సంస్థలను బంద్ చేస్తున్నట్టు వారు తెలిపారు.

### ఢిల్లీ లిక్కర్ స్కాం..

## బిఆర్ఎస్ ఎమ్మెల్సీ కవిత పిటిషన్ విచారణ వాయిదా

**హైదరాబాద్, జులై 10, ప్రభాతవార్త:** ఢిల్లీ లిక్కర్ స్కాం కేసుకు సంబంధించి బిఆర్ఎస్ ఎంఎల్‌సి కవిత పిటిషన్‌పై సోమవారం సుప్రీం కోర్టులో జరగల్సిన విచారణ వాయిదా పడింది, లిక్కర్ స్కాం కేసులో ఈడీ తనకు ఇచ్చిన సమన్లను రద్దు చేయాలని కవిత సుప్రీం కోర్టును ఆశ్రయించడం తెలిసిందే. దీంతో పాటు తనపై ఈడీ అధి కారులు ఎలాంటి బలవంతపు చర్యలు తీసుకోకుండా చూడాలని కూడా ఆమె కోరడం విదితమే. కవిత పిటిషన్‌పై సోమవారం విచారణ జరగాల్సి వుంది. అయితే ఈ పిటిషన్‌ను విచారణ చేయాల్సిన కోర్టు నంబర్ 2, 8లో కార్యకలాపాలు జస్టిస్ సంజయ్‌కిషన్‌కౌల్ అందుబాటులో లేని కారణంగా రద్దయ్యాయి. దీంతో కవిత పిటిషన్‌కూడా విచారణ జరగకుండానే వాయిదా పడింది. దీనిపై తదుపరి విచారణ తరువాత వెల్లడిస్తామని కోర్టు వర్గాలు తెలిపాయి.

## సోషల్ మీడియాలో పైశాచికత్వం

### బతికి ఉన్న వ్యక్తి చనిపోయినట్లు పోస్టింగ్

### కేసు నమోదు చేసిన పోలీసులు



బాధితుడు గణేష్ (ఫైల్)

**హైదరాబాద్ (అల్వాల్), జులై 10, ప్రభాత వార్త:** ఆర్థికపరమైన లావాదేవీల్లో ఉన్న కక్షల నేపథ్యంలో బతికిఉన్న వ్యక్తి చనిపోయినట్లు సోషల్ మీడియాలో ప్రత్యక్షమైన పోస్టింగ్ కలకలానికి దారితీసింది. బాధితుని భార్య పోస్టింగ్ చూసి అనారోగ్యానికి గురై ఆసుపత్రిపాలైన ఘటన అల్వాల్‌లో జరిగింది. మచ్చ బొల్లారంలో నివసించే గణేష్ పాతబస్తీకి చెందిన దూరపు బంధువు అనిల్ నుంచి అప్పు తీసుకున్నాడు. ఇరువురి మధ్య ఇదే విషయమై తరుచూ గొడవలు జరుగు తున్నాయి. గణేష్‌పై కోపం పెంచుకున్న అనిల్ అదునుకోసం వేచి ఉన్నాడు. ఆదివారం అనిల్ స్నేహితులతో కలిసి శ్రీశైలం వెళ్లాడు. ఆదేరోజు సోషల్ మీడి యాలో గణేష్ చనిపోయినట్లు అనిల్ పోస్టింగ్ పెట్టాడు. విషయం గణేష్ భార్యకు తెలియడం.. అదే సమయంలో భర్త సెల్‌ఫోన్ స్విచ్‌ఆఫ్ కావడంతో ఒక్కసారిగా కుప్పకూలింది. గతంలో ఆమెకు గుండెపోటు కూడా వచ్చింది. కుటుంబసభ్యులు వైద్యపరీక్షలు నిమిత్తం ఆసుపత్రిలో చేర్పించగా ఆరోగ్యం నిలకడగా ఉంది. శ్రీశైలం నుంచి తిరిగివచ్చిన గణేష్ పోస్టింగ్‌కు సంబంధించి పోలీసులకు ఫిర్యాదు చేయగా కేసు నమోదుచేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

## సిఎం కెసిఆర్‌పై కేంద్రం చర్యలు తీసుకోవాలి

### మాజీ ఎంపి రవీంద్రనాయక్

**హైదరాబాద్, జులై 10, ప్రభాతవార్త:** తెలంగాణ ముఖ్యమంత్రి కెసిఆర్‌పై చర్యలు తీసుకోవాలని కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సోమవారం ఆయన మీడియాతో మాట్లాడుతూ ఆగస్టు 15వ తేదిలోగా కెసిఆర్‌పై చర్యలు తీసుకోవాలన్నారు. ప్రధానమంత్రి నరేంద్రమోడీ సభకు ఆహ్వానం లేదన్నారు. నరేంద్రమోడి సభ సందర్భంగా తనకు అవామనం జరిగిందన్న వాస్తవమన్నారు. నరేంద్రమోడి అవినీతి జరిగిందని చెపుతున్నామని, వెంటనే సుమోటోగా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. బిజెపిలోకి వచ్చింది కేవలం కెసిఆర్‌ను ఓడించేందుకే అని స్పష్టం చేశారు. సామాజిక న్యాయం, సాభిమానం, స్వయం పాలన కోసం తెలంగాణ పోరాటం చేశామన్నారు. కానీ ఇవి ఏమీ కెసిఆర్ ప్రభుత్వంలో లేవన్నారు. దేశ సంపాదన దోచుకుంటుంటే కేంద్ర ప్రభుత్వం ఏం చేస్తుందన్నారు. ప్రధానిమంత్రి ఆధారాలు లేకుంటే విమర్శలు చేయరన్నారు. వెంటనే సుమోటోగా కేసు నమోదు చేయాలన్నారు. నరేంద్రమోడి గిరిజన మహిళలను రాష్ట్రపతి చేశారని, కెసిఆర్ దళితులను సిఎం చేస్తానని మోసం చేశారన్నారు. సీతక్కను సిఎం చేస్తానన్న రేవంత్‌రెడ్డి ప్రకటనను స్వాగతిస్తున్నానని అన్నారు. ఒకడైనమిక్ పిసిసి ప్రెసిడెంట్ రేవంత్‌రెడ్డి అంటూ కొనియాడారు. బిసిలు ఎదుగుతున్న సమయంలో బండి సంజయ్‌ను అధ్యక్షపదవి నుంచి తప్పించడం అన్యాయం అన్నారు. సంజయ్‌ను తొలగిస్తే మరో బిసికి అధ్యక్ష పదవి ఇవ్వాల్సిందేనన్నారు.

## 'కాళేశ్వరం' తెలంగాణ నెత్తిన గుదిబండ

### వైఎస్సార్‌టిపి అధ్యక్షురాలు వైఎస్ షర్మిల

**హైదరాబాద్, జులై 10, ప్రభాతవార్త:** కాళేశ్వరం ప్రాజెక్టు తెలంగాణాకు జలజాతర కాదు, రాష్ట్రం నెత్తిన గుదిబండ అని వైఎస్సార్‌టిపి అధ్యక్షురాలు వైఎస్ షర్మిల అన్నారు. ఈ మేరకు సోమవారం ట్వీట్ చేశారు. ఊరుగొప్ప, పేరు దిబ్బ లెక్కుందన్నారు. దొరగారి డ్రీమ్స్ ప్రాజెక్టు కాళేశ్వరం దుస్థితి. కష్టమొస్తే విలువ తెలుస్తదని చెప్పిన మాటలకు, కష్టకాలంలో ప్రాజెక్టు చూపే ప్రతిభకు పొంతన లేదన్నారు. ఎగువ నుంచి వరద నీరు పోటెత్తుతున్నా, ఎత్తిపోయాల్సిన బాహుబలి మోటాలర్లు దొర లెక్కన నిద్రపోతున్నాయన్నారు. వారంలో 21 టిఎంసిలు తోడాల్సిన కెసిఆర్ కీర్తి కిరీటం 4 టిఎంసిలకు చతికిల పడిందన్నారు. రోజుకు 3టిఎంసిలు అని చెప్పిన ప్రాజెక్టు అసలు స్వరూపం అర టిఎంసి దాటలేదన్నారు. 17 మోటార్లకు పట్టుమని పది మోటార్లు కూడా నడుస్తలేవన్నారు. కాళేశ్వరానికి అన్ని తానై కట్టిన దొర అండ్ ఇంజనీరింగ్ పనితనం మూడు నాళ్లముచ్చటే అన్నారు. వర్షాలు లేకున్నా కోటి ఎకరాల మాగానికి సాగునీరు అని చెప్పి, నార్లు పోసేందుకు చుక్కనీరు అందకపోయే అన్నారు. విద్యుత్ ఉత్పత్తిలో సంగం కరెంటు వాటి ఏ ప్రాజెక్టు నింపలేదన్నారు. నికరంగా ఎకరాకు రూ.6లక్షలు ఖర్చు పెట్టినా, కనీసం రైతుకు లక్ష ప్రయోజనం కూడా దక్కలేదన్నారు. ఒక్కతడికైనా సాగునీరు పారాలంటే ఎకరాకు అయ్యే ఖర్చు అక్షరాల రూ.46 వేలు అన్నారు. రైతు పండించే పంటకు వచ్చే లాభం కంటే దొర కాళేశ్వరంపై పెట్టే ఖర్చే తడిసిమోపెడు అన్నారు. రాష్ట్ర సంపదను కాళేశ్వరం చిల్లులు పెడుతుంటే దొర ఖజానాలో కాసులు గలగలమంటున్నాయన్నారు.

# గంజాయి, డ్రగ్స్ నియంత్రణకు పెరిగిన నిఘా



**హైదరాబాద్, జులై 10, ప్రభాతవార్త:** ఆంధ్రప్రదేశ్ నుంచి ఉత్తరభారతవానికి గంజాయి, డ్రగ్స్ తరలించడానికి నిజామాబాద్, కామారెడ్డి జిల్లాల నుంచి వెళ్లే జాతీయరహదారులను స్మగ్లర్లు ఉపయోగిస్తుండటంతో చెక్‌పోస్టు వద్ద ఎక్సైజ్‌అధికారులు నిఘాను పెంచుతున్నారు. సలాబాత్‌పూర్, సాలురా, కందకుర్తి

● రాష్ట్ర సరిహద్దు చెక్‌పోస్టుల వద్ద ముమ్మర తనిఖీలు

చెక్‌పోస్టులలో నిర్లక్ష్యం కారణంగానే అక్రమ మాదక ద్రవ్యాల రవాణా సాగుతోందని నిరంతరం తెలంగాణ ప్రజల నుంచి ఎక్సైజ్‌శాఖ విమర్శలు ఎదుర్కొంటున్నది. నిజామాబాద్ జిల్లా సాలూర చెక్‌పోస్టు, కామారెడ్డి జిల్లా సలాబత్‌పూర్ చెక్ పోస్టు వద్ద గట్టి నిఘా పెంచి ఎపి నుంచి సరఫరా అవుతున్న మత్తుపదార్థాలను కట్టడి చేయడానికి ఎక్సైజ్‌శాఖ అక్కెక్క తనిఖీలు చేపడుతున్నది. తెలంగాణ ఎక్సైజ్ కమీషనర్ ముషరాఫ్ అలీ ఫారూఖీ ఆదేశాలతో సోమవారం జుక్కల్ నియోజకవర్గం మద్నూర్ మండలంలోని సలబాత్‌పూర్ చెక్‌పోస్టువద్ద తనిఖీలు చేశారు. బిచుకుంద ఎక్సైజ్ సిఐ సత్యనారాయణ నాయకత్వంలో ఆ రహదారిపై ప్రయాణిస్తున్న ప్రతివాహనం నిలిపి క్షుణ్ణంగా తనిఖీ చేశారు. దక్షిణాది నుంచి గంజాయి డ్రగ్స్ ఉత్తరభారతదేశానికి అదే విధంగా మహారాష్ట్ర నుంచి దేశీదారు అదే విధంగా కర్ణాటక నుంచి గుడుంబా వంటివి తరలించడానికి నిజమాబాద్ జిల్లా సాలూరా, కామారెడ్డి జిల్లా సలబాత్‌పూర్ ప్రధానరహదారులను, వీటి సరిహద్దు గ్రామాలలోని దొంకదారులను ఉపయోగించుకుంటున్నారు. ఉమ్మడి నిజామాబాద్ జిల్లానుంచి మత్తుమందు రవాణా అవుతుండటంతో ఆయా జిల్లాల ప్రజలకు కూడా సులభంగా మత్తుమందు అందుబాటులోకి వస్తున్నది. దీనితో పలువురు యువత వీటికి బానిసలవుతున్నారు. బోధన్ పట్టణంలో 11 నెలల కాలంలో రూ. 15లక్షల గంజాయి స్వాధీనం చేసుకోగా అందులో రూ.ఐదులక్షల విలువగలవి సిగరేట్లఉన్నాయి. మోర్తాడు మండల కేంద్రంలో ఈ సంవత్సరం ఏప్రిల్ చివర వారంలో ఆర్మూర్ పోలీస్ అసిస్టెంట్ కమీషనర్ ఆర్ ప్రభాకర్ రావు నాయకత్వంలో నలుగురు గంజాయి సరఫరాదారులను అదుపులోకి తీసుకొని వారి నుంచి ఐదు వందల గ్రాముల గంజాయిని స్వాధీనం చేసుకున్నారు. ఆర్మూర్ బస్టాండ్ లో గత అక్టోబర్ నెల చివరివారంలో 2.5 కిలోల గంజాయిని ఎసిపి ప్రభాకర్ రావు నాయకత్వంలోని పోలీసులు పట్టుకోవడంతో అప్పట్లో సంచలనం కలిగింది. జిల్లాలో హాషీష్ ఆయిల్ కూడా పోలీసులు ఈ సవంత్సరం స్వాధీనం చేసుకున్నారు. బాల్కొండ సమీపంలో గతంతో ఆగివున్న కారును ఒక లారీఢీకొట్టడంతో ఆ లారీలో పెద్దఎత్తున సరఫరా అవుతున్న మత్తుమందును పోలీసులు కనుగొన్నారు. ఈ ప్రమాదంలో మంటలు చెలరేగి కారులో ప్రయాణించే ఇద్దరు సజీవదహనం కూడా అయ్యారు

## బిఆర్ఎస్‌కు కోకాపేటలో భూకేటాయింపుపై హైకోర్టులో ఫోరం ఫర్ గుడ్ గవర్నెన్స్ పిల్ దాఖలు

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, జులై 10:** బిఆర్ఎస్‌కు భూ కేటాయింపుపై హైకోర్టులో ఫోరం ఫర్ గుడ్ గవర్నెన్స్ పిల్ దాఖలు చేసింది. కోకాపేటలో ఖరీదైన భూమిని భారత్ రాష్ట్ర సమితి కార్యాలయం కోసం కేటాయిచారని తెలిపింది. రూ.50 కోట్ల విలువైన భూమిని రూ.3.41కోట్లకే కేటాయించారని పేర్కొంది. ఐదు రోజుల్లోనే కేటాయింపు ప్రక్రియను పూర్తి చేశారని ఎఫ్‌జీజీ పేర్కొంది. భూకేటాయింపు డాక్యుమెంట్లనీ రహస్యంగా పెట్టారని వివరించింది. శిక్షణ,ఎక్సలెన్స్ కేంద్రం పేరిట బిఆర్ఎస్ భూమి పొందిందని అన్నారు. బిఆర్ఎస్‌కు బంజారాహిల్స్‌లో పార్టీ కార్యాయలం ఉన్నప్పటికీ మళ్లీ భూమి కేటాయించారని.. వెంటనే ఈ భూ కేటాయింపు జీవోను రద్దు చేయాలనిఇ న్యాయ స్థానాన్ని కోరింది. కోకాపేటలో నిర్మాణ పనులు జరపకుండా స్టే ఇవ్వాలని ఫోరం ఫర్ గుడ్ గవర్నెన్స్ హైకోర్టును కోరింది. ఇటీవలే కోకాపేటలో బిఆర్ఎస్ మానవ వనరుల కేంద్రానికి ఆ పార్టీ అధినేత,ముఖ్యమంత్రి కెసిఆర్ భూమి పూజ చేసిన విషయం తెలిసిందే. పార్టీ నాయకులకు కార్యకర్తలకు శిక్షణ ఇచ్చేందుకు ఈ కేంద్రాన్ని ఏర్పాటు చేయనున్నారు. ఇనిస్టిట్యూట్ ఆఫ్ ఎక్సలెన్స్ అండ్ హ్యూమన్ డెవలప్‌మెంట్ పేరుతో భారత్ రాష్ట్ర సమితి ఈ కేంద్రాన్ని ఏర్పాటు చేస్తోంది. పార్టీ నాయకులకు శిక్షణ, సంబంధిత కార్యకలాపాల కోసం ప్రత్యేకంగా భవనాన్ని నిర్మించాలని బిఆర్ఎస్ నిర్ణయించింది. ఇందుకోసం కోకాపేటలోని 239,240 సర్వే నంబర్లకు చెందిన 11 ఎకరాల భూమిని బిఆర్ఎస్‌కు ఇటీవల మంత్రివర్గ సమావేశంలో కేటాయించారు. వీలైనంత త్వరగా నిర్మాణం చేపట్టాలన్న ఉద్దేశంతో వెంటనే భవన నిర్మాణం కోసం అనుమతులు తీసుకునే ప్రక్రియను చేపట్టారు. బిఆర్ఎస్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ ఎక్సలెన్స్ కోసం అన్ని రకాల అనుమతులు లభించినట్లు సమాచారం. పార్టీ నేతలు,శ్రేణులకు శిక్షణ ఇవ్వడం, వసతి సౌకర్యం,గ్రంథాలయాలు,సెమినార్ హాల్స్ ఉండేలా ఈ భవనాన్ని నిర్మించనున్నారు. కానీ ఇప్పుడు తాజాగా బిఆర్ఎస్ భూ కేటాయింపును రద్దు చేయాలని హైకోర్టులో ఫోరం ఫర్ గుడ్ గవర్నెన్స్ పిల్ దాఖలు చేసింది.

### ఒయు ఇంజనీరింగ్ కళాశాలకు మరో పదేళ్లపాటు

## యుజిసి స్వయంప్రతిపత్తి హోదా

**హైదరాబాద్ (తార్నాక), జులై 10, ప్రభాతవార్త:** ఉస్మానియా యూనివర్సిటీ ఇంజనీరింగ్ కళాశాల మరో మైలురాయిని అధిగమించింది. ఒకేసారి మరో పదేళ్ల పాటు యుజిసి స్వయంప్రతిపత్తి హోదాను సాధించింది. 1929లో స్థాపించిన ఈ కళాశాల గతంలో రెండు సార్లు ఆరేళ్ల చొప్పున ఆటనామస్ గుర్తింపు దక్కింది. తాజాగా 3వసారి పదేళ్లగుర్తింపు దక్కించుకుంది. ఈ మేరకు యూజీసీ ఉత్తర్వులను జారీ చేసింది. ఒ.యూకు న్యాక్ ఏప్లస్ గుర్తింపు ఉండటం, ఇంజనీరింగ్ కళాశాలలో ఉన్న అన్ని విభాగాలకు నేషనల్ బోర్డ్ ఆఫ్ అక్రిడేషన్ గుర్తింపు సాధించడం లాంటి అంశాలను యూజీసీ పరిగణలోకి తీసుకుంది. దీంతో ఓ.యూ ఇంజనీరింగ్ కళాశాలను సందర్శించకుండానే పదేళ్లపాటు స్వయం ప్రతిపత్తి అమల్లో ఉంటుంది. ఇంత సుదీర్ఘ కాలం పాటు అటనామస్ హోదా కల్గిన క ళాశాలలు దేశంలోనే అతి స్వల్పమని ఓ.యూ అధ్యాపకులు పేర్కొన్నారు. తమ కళాశాలకు దక్కిన ఈ హోదాతో కోర్సు లు, సలబస్ రూపకల్పన అంశాల్లో స్వేచ్ఛ ఉంటుందని, పరి శోధనా ప్రాజెక్టుల్లోను ప్రాధాన్యత ఉంటుందని ఓ.యూ ఇంజనీరింగ్ కళాశాల ప్రిన్సిపల్ ప్రొ.శ్రీరాం వెంకటేష్ పేర్కొన్నారు. ఇంజనీరింగ్ కళాశాలో మౌళిక వసతులు కల్పన కోసం ఇటీవలే పనులు ప్రారంభించడంలో పాటు ఆధునిక కోర్సు లు, అందుబాటులోకి తీసుకొచ్చామని వైస్‌చాన్సలర్ ప్రొ.రవీందర్‌యాదవ్ పేర్కొ న్నారు. రిజిస్టార్ ప్రొ.లక్ష్మినారాయణ మాట్లాడుతూ పదేళ్లపాటు స్వయంప్రతిపత్తి హోదా దక్కటం పట్ల ఆనందం వ్యక్తం చేశారు.

## నేడు బిజెపి పదాధికారుల సమావేశం

**హైదరాబాద్, జులై 10, ప్రభాతవార్త:** బిజెపి రాష్ట్ర పధాధికారుల సమావేశం రాష్ట్ర అధ్యక్షులు కిషన్‌రెడ్డి అధ్యక్షతన రాష్ట్ర కార్యాలయంలో జరుగుతుందని ఆ పార్టీ రాష్ట్రప్రధాన కార్యదర్శి గుజ్జుల ప్రేమేందర్‌రెడ్డి తెలిపారు. మంగళవారం మధ్యాహ్నం 1గంటలకు రాష్ట్ర కార్యాలయంలో జరుగుతుందన్నారు. ఈ సమావేశంలో జాతీయ పధాధికారులు, కార్యవర్గ సభ్యులు, పార్లమెంటు సభ్యులు, శాసనసభ్యులు, శాసనమండలి సభ్యులు, మాజీ పార్లమెంటు సభ్యులు, మాజీ శాసనసభ్యులు, మాజీ శాసనమండలి సభ్యులు, రాష్ట్రపధాధికారులు, జిల్లా అధ్యక్షులు, జిల్లా ఇంచార్జ్‌లు పాల్గొంటున్నారన్నారు. బిజెపి రాష్ట్రంలో చేపట్టబోయే కార్యక్రమాలు, బిఆర్ఎస్ ప్రభుత్వం అనుసరిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలపై నిరసన కార్యక్రమాలను రూపొందించడం జరుగుతుందన్నారు. ఈ సమావేశంలో రాష్ట్రంలో రాజకీయ పరిస్థితులు, పలు అంశాలపై చర్చించనున్నారన్నారు.

## 1,940 మంది డిగ్రీ గెస్ట్‌లెక్చరర్లను యథావిధిగా కొనసాగించాలి

### బిసి సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షుడు, ఎంపి ఆర్.కృష్ణయ్య




డిగ్రీ లెక్చరర్లతో కలిసి మాట్లాడుతున్న ఆర్.కృష్ణయ్య, గుజ్జ కృష్ణ, నీల వెంకటేష్ తదితరులు

**హైదరాబాద్, జులై 10, ప్రభాతవార్త:** రాష్ట్రంలోని వివిధ డిగ్రీ కాలేజీల్లో పని చేస్తున్న 1940 మంది గెస్ట్ లెక్చరర్లను యథావిధిగా కొనసాగించాలని వారికి 9నెలలకు కాకుండా 12నెలల కన్సలిడేట్ జీతం ఇవ్వాలని బిసిసంక్షేమసంఘం జాతీయ అధ్యక్షులు ఎంపి.ఆర్.కృష్ణయ్య డిమాండ్ చేశారు. ఈమేరకు సోమవారం కాచిగూడలో నిరుద్యోగ జేఏసీ చైర్మన్ నీల వెంకటేష్, బిసి సంక్షేమసంఘం జాతీయ కన్వీనర్ గుజ్జకృష్ణ ఆధ్వర్యంలో నిర్వహించిన సమావేశానికి హాజరై పలువురు గెస్ట్ లెక్చరర్లతో కలిసి మాట్లడారు. ఈసందర్భంగా కృష్ణయ్య మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలోని 132 ప్రభుత్వ డిగ్రీ కళాశాలల్లో దాదాపు 3లక్షల మంది నిరుపేద బడుగుల బలహీనవర్గాల పిల్లలు విద్యనభ్యసిస్తు న్నారన్నారు. వారిని సరైన మార్గంలో నిర్దేశింపజేసేది ఆకశాలలో పనిచేస్తున్న గెస్ట్ లెక్చరర్లేనన్నారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పాటుకంటే ముందు నుంచి డిగ్రీ కళాశా లల్లో పనిచేస్తున్న అతిధి అధ్యాపకులకు మొదట ఒకగంటలకు రూ.50చొప్పున ఒకనెలలో 72 గంటలకు 3600 చెల్లించేవారని, ఆతర్వాత దానికి గంటకు 100 చేశారన్నారు. అనంతరం విద్యాశాఖ మంత్రిగా కడియం శ్రీహరి ఉన్నప్పుడు గంటకు 300చొప్పు చెల్లించే విధంగా నిర్ణయం తీసుకున్నారన్నారు. దీంతో 72గంటలకు నెలకు 21600 జీతం వచ్చేదన్నారు. అలాగే ఆనెలలో పండగ సెలవులు లాంటివి ఉంటే అధ్యాపకులకు జీతాలు ఇవ్వట్లేదన్నారు. విద్యార్థులకు అధ్యాపకులు 72గంటలకు మించి క్లాసులు చెప్పినా వారికి మాత్రం 72గంటలకే చెల్లిస్తున్నారన్నారు. కొన్ని సందర్భాల్లో సంవత్సర కాలానికి కూడా వీరికి జీతాలను పొందని సందర్భాలు ఉన్నాయని తెలిపారు. ఇన్ని ఇబ్బందులు పడుతూ రాష్ట్రంలో విద్యాభివృద్ధికోసం పాటుపడుతున్న వీరికి ప్రభుత్వం ఎలాంటి ప్రధాన్యత ఇవ్వడం లేదని మండిపడ్డారు. దాదాపు పదేళ్లుగా విద్యాభివృద్ధికి కృషి చేస్తున్న వీరిని కాదని కొత్తవారికి పెట్టుకుంటే ఊరుకునేది లేదని వారిని యథావిధిగా కొనసాగించాలని కృష్ణయ్య డిమాండ్ చేశారు. ఈసమావేశంలో జిల్లపల్లి అంజి, రాజ్‌కుమార్, పగిళ్ల సతీష్, సందగోపాల్, తెలంగాణ డిగ్రీ లెక్చరర్ల ఫోరం వ్యవస్థాపక అధ్యక్షులు జి. శ్రీనివాస్, వైస్ ప్రెసిడెంట్ జె.నాగేశ్వర్‌రావు, అసోసియేషన్ ప్రెసిడెంట్ డా.జయరాములు, బి.వెంకటస్వామి, గెస్ట్ లెక్చరర్లు భార్గవిగౌడ్, మమత, శ్యామల, కరుణాకర్, లక్ష్మీనారాయణ తదితరులు పాల్గొన్నారు.

## పిఎం కిసాన్ కోసం రైతులకు ఇ-కెవైసి తిప్పలు

**హైదరాబాద్, జులై 10, ప్రభాతవార్త:** ప్రధానమంత్రి కిసాన్ సమ్మాన్ నిధి యోజన పథకం కింద వ్యవసాయ పెట్టుబడుల నిమిత్తం త్వరలో కేంద్రం నిధులను జమ చేయనున్న నేపథ్యంలో ఈ కేవైసీ రైతులకు పెద్ద సమస్యగా తయారైంది. ప్రతీ ఏటా రైతులకు పెట్టుబడి సాయం కింద మూడు విడతలుగా విడతకు 2 వేల రూపాయల చొప్పున పిఎం కిసాన్ సమ్మాన్ నిధులను కేంద్రం విడుదల చేస్తోంది. అయితే కొందరు స్థానికంగా లేకపోవడంతో ఈకేవైసీ చేయించుకోలేదు. పట్టాదారు పాస్ పుస్తకాలు ఉండి కేంద్ర మార్గదర్శకాలకు అనుగుణంగా అర్హులైన రైతులను స్థానిక వ్యవసాయ శాఖ అధికారులు గుర్తించి వారిని కేవైసీ చేయించుకునేలా సహకరించాల్సి ఉంది. మారుమూల ప్రాంతాల్లో సాంకేతిక ఇబ్బందులుంటే ఈకేవైసీ యాప్‌తో పాటు, ఆధార్ లింక్‌తో లేదా మీ సేవా కేంద్రాల్లో బయోమెట్రిక్ ద్వారా చేసుకునే అవకాశం ఉంది. కానీ కొంత మంది రైతులకు ఇవి తెలియక ఈకేవైసీ చేయించుకోకపోవడంత వారికి పిఎం కిసాన్ నిధులు వచ్చే పరిస్థితులు లేకుండా పోయాయి.

## ఉపాధ్యాయ దంపతుల బదలీలు తక్షణమే చేపట్టాలి

● స్పౌజ్ ఫోరమ్ ఆధ్వర్యంలో ఆవేదన సభకు ఉపాధ్యాయ సంఘాలు, ఎమ్మెల్సీ ఎవిఎన్‌రెడ్డి మద్దతు

● బోనాలతో నిరసన తెలిపిన మహిళా ఉపాధ్యాయులు




స్పౌజ్ ఫోరమ్ ఆవేదన సభకు ముఖ్యఅతిథిగా హాజరై ప్రసంగిస్తున్న ఎమ్మెల్సీ ఎవిఎన్ రెడ్డి

**హైదరాబాద్ (ధర్నాచౌక్), జులై 10, ప్రభాతవార్త:** ఉపాధ్యాయ దంపతుల బదలీలు వెంటనే చేపట్టాలని వేరువేరు జిల్లాల్లో విధులు నిర్వహిస్తున్న ఉపాధ్యాయ దంపతులు ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. సోమవారం ఇందిరాపార్కు ధర్నాచౌక్‌లో స్పౌజ్ ఫోరమ్ ఆధ్వర్యంలో 13 జిల్లాల ఉపాధ్యాయ దంపతులు ఆవేదన సభ పేరుతో పెద్దఎత్తున నిరసన కార్యక్రమం చేపట్టారు. ఫోరం అధ్యక్షుడు వివేక్, సభ్యులు నరేష్ తదితరులు మాట్లాడుతూ భార్య ఒక జిల్లాలో భర్త ఒక జిల్లాలో విధులు నిర్వహిస్తూ ఉండటం వల్ల కుటుంబాలు విడిపోయి, పిల్లలను చూసుకోలేక, వయోవృద్ధులైన తల్లితండ్రులను చూసుకోలేక నరకయాతన అనుభవిస్తున్నామని ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా ప్రభుత్వ మా ఆవేదన గుర్తించి, తక్షణమే భార్యాభర్తలు ఇరువురూ ఒకే ప్రాంతంలో విధులు నిర్వహించేలా చర్యలు చేపట్టాలని విజ్ఞప్తి చేశారు. ఒకటి రెండు క్యాడర్లు మినహా మిగతా అన్ని విభాగాల్లోపూ స్పౌజ్ బదలీలు నిర్వహించటానికి 13 జిల్లాలో అవకాశం ఉందని తెలిపారు. ప్రభుత్వం సానుకూలంగా స్పందించి, వెంటనే బదలీలు చేపట్టాలని కోరారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయినులు ప్రత్యేక బోనాలతో ర్యాలీగా అమ్మవారికి నైవేద్యం సమర్పించారు.

**మద్దతు తెలిపిన ఉపాధ్యాయ సంఘాలు**

ఉపాధ్యాయ దంపతుల బదిలీలను తక్షణమే జరపండి అంటూ ఉపాధ్యాయ సంఘాల నేతలు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. స్పౌజ్ ఆవేదన సభకు టీఎస్ యూటీఎఫ్ నుండి చావ రవి, టీపిటిఎఫ్ నుండి రవీందర్, తపస్ నుండి హనుమంతరావు, ఎస్టీయూ నుండి సదానంద్‌గౌడ్, ఆర్‌యుపిపిటిఎస్ నుండి జగదీష్, టిఎస్‌టియూ నుండి అబ్దుల్లా, పిఆర్‌టియు తెలంగాణ నుండి చెన్నయ్య పాల్గొని, ఆవేదన సభకు మద్దతు తెలిపారు. స్పౌజ్ ఫోరం ఆవేదన సభకు హాజరైన ఎమ్మెల్సీ ఎ.వి.ఎన్.రెడ్డి మాట్లాడుతూ 13 జిల్లాల్లో మిగిలిపోయిన 1600 మంది ఉపాధ్యాయ దంపతులకు బదలీలు చేయటం జటిలమైన సమస్య కాదని స్పష్టం చేశారు.సమస్య పరిష్కారం అయ్యేవరకు ఉపాధ్యాయులకు అండగా ఉంటానని, అవసరమైతే కౌన్సిల్‌లో నిలదీస్తానని హామీ ఇచ్చారు.

## ముగిసిన కామన్‌పిజి ఎంట్రన్స్ పరీక్షలు

### 87.12 శాతం విద్యార్థులు హాజరు

### 19 నుంచి 22 వరకు ప్రాథమిక కీపై అభ్యంతరాలకు అవకాశం

**హైదరాబాద్, జులై 10, ప్రభాతవార్త:** రాష్ట్రంలోని సాంప్రదాయక డిగ్రీ, పీజీ కోర్సులను అందిస్తున్న 7 యూనివర్సిటీల్లో వివిధ పీజీ కోర్సుల్లో ప్రవేశాల కోసం నిర్వహించే కామన్ పీజీఎంట్రన్స్ టెస్ట్-2023 పరీక్షలు ప్రశాంతంగా ముగిశాయి. రాష్ట్ర వ్యాప్తంగా జరిగిన పరీక్షలకు 87.12 శాతం మంది విద్యార్థులు హాజరైనట్టు సీపీజీఈటీ-2023 కన్వీనర్ ప్రొఫెసర్ ఐ పాండురంగారెడ్డి సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. రాష్ట్ర వ్యాప్తంగా మొత్తం 7 యూనివర్సిటీల్లో 45 సబ్జెక్టుల్లోని పీజీ కోర్సుల్లో ప్రవేశాలకు సీపీజీఈటీ-2023ని ఎంట్రన్స్ పరీక్షను ఉస్మానియా యూనివర్సిటీ నిర్వహించింది. ఉస్మానియా, కాకతీయ, మహాత్మాగాంధీ, తెలంగాణ, పాలమూరు, శాతవాహన, తెలంగాణ మహిళా విశ్వవిద్యాలయంలోని పీజీలోని 45 సబ్జెక్టులకు ప్రవేశ పరీక్షను నిర్వహిస్తున్నారు. ఎంట్రన్స్ పరీక్షలను జూన్ 30 నుంచి 10 వరకు కొనసాగాయి. రాష్ట్రంలో 69,377 మంది దరఖాస్తు చేసుకోగా వారిలో 60,443 మంది (87.12 శాతం) హాజరయ్యారు. పరీక్షలను రాష్ట్ర వ్యాప్తంగా 45 సెంటర్లలో పరీక్షలను నిర్వహించారు. పరీక్షలకు సంబంధించిన ప్రాథమిక కీలను వెబ్ సైట్‌లో పొందుపరుస్తామని.. అభ్యంతరాలను ఈ నెల 19 నుంచి 22 వరకు నమోదు చేసుకోవాలని సూచించారు.

## బోనాల జాతరవేళ కత్తులు, వేటకొడవలి, డమ్మీ తుపాకుల అమ్మకాలు

● టాస్క్‌ఫోర్స్‌కు చిక్కిన రాజస్థాన్‌కు చెందిన తండ్రీకొడుకులు

**హైదరాబాద్, జులై 10, ప్రభాతవార్త:** రాజస్థాన్‌కు చెందిన తండ్రి కొడుకులైన ఇద్దరు వ్యాపారులు చిన్నపాటి చేనేత వస్త్రాల వ్యాపారం చేస్తూ నగరంలో వుండసాగారు. అయితే తమ వ్యాపారంలో పెద్దగా లాభాలు లేకపోవడంతో ఉన్నట్లుండి కత్తులు, వేట కొడవళ్లతో పాటు డబుల్ బోర్ తుపాకులను తలపించే డమ్మీ తుపాకులను తమ ఊరి నుంచి కొనుగోలు చేసి ఏకంగా బోనాల జాతర సమయంలో బోయిన్‌పల్లి ప్రాంతంలో అమ్మకాలకు పెట్టారు. అయితే దీనిపై పక్కా సమాచారం అందుకున్న టాస్క్‌ఫోర్స్ పోలీసులు ఇద్దరిని అరెస్టు చేసి వారి వద్ద నుంచి మూడు పొడవాటి పదునైన కత్తులు, ఒక వేటకొడవలి, నాలుగు డమ్మీ తుపాకులను జప్తు చేశారు. దీనికి సంబ ంధించిన వివరాల ను టాస్క్‌ఫోర్స్ డిసిపి రాధాకిషన్ రావు సోమవారం మీడియాకు వెల్లడించారు. రాజస్తాన్‌లోని జైపూర్‌కు చెందిన వినయ్ శర్మ కొలారియా (53), అ తని కుమారుడు ఆకాష్ కొలారియా (23)లు కొంతకాలం క్రితం హైదరాబాద్‌కు వలసవచ్చి చిన్నపాటి చేనేత వస్త్రాలను అమ్ముతూ పొట్టపోసుకుంటున్నారు. అయితే ఇం దులో ఆశించిన మేరకు లాభాలు రాకపోవడంతో ఇద్దరు దారితప్పారు. ఉన్నట్లుండి ఏమనుకున్నారో? ఏమో? పదునైన పొడవాటి కత్తులతో పాటు ఓ వేట కొడవ లి, అసలైన డబుల్ బోర్ తుపాకులను తలపించే విధంగా వున్న రెండు డమ్మీ తుపాకులను తమ సొంత ఊరు జైపూర్ నుంచి చేనేత వస్త్రాలతో పాటు ట్రాన్స్‌పోర్టులో తీసుకువచ్చి వాటిని బోనాల జాతరలో అమ్మకాలకు పెట్టారు. జంట నగరాలలో పండగల సీజన్‌లో కొన్నిచోట్ల వీటిని ఊరేగింపు సమయాలలో వాడడం తెలిసిందే. అ యితే అసలైన ఆ యుధాలకు బదులు బొమ్మ ఆయుధాల వరకే ఊరేగింపులో అనుమతి వుంది. దీనికి భిన్నంగా వినయ్ శర్మ, ఆకాష్ కొలారియాలు అసలైన కత్తులు, వేట కొడవలితో పాటు డమ్మీ తు పాకులను అమ్మేందుకు యత్నించారు. ఒక్కో కత్తిని డిమాండ్‌ను బట్టి ఆరు వేల రూపాయల నుంచి 15 వేల రూపాయల వరకు, డమ్మీ తుపాకులను మంచి ధరకు అమ్మేందుకు యత్నించారు. కాగా దీనిపై పక్కా సమాచారం అందుకున్న సెంట్రల్ జోన్ టాస్క్‌ఫోర్స్ ఇన్‌స్పెక్టర్ రఘునాథ్ నేతృత్వంలో ని పోలీసు బృందం ఆదివారం రాత్రి బోయిన్‌పల్లిలోని సౌజన్య కాలనిలో వీరుండే ఇంటిపై దాడిచేసింది. ఈ సందర్భంగా మూడు పదునైన కత్తులు, ఒక వేట కొడవలి, నాలుగు డమ్మీ తుపాకులను జప్తు చేశారు. పట్టుబడ్డ తండ్రి కొడుకులును తదుపరి విచారణ నిమిత్తం బోయిన్‌పల్లి పోలీసులకు అప్పగించారు.




కత్తులు, వేట కొడవలి, డమ్మీ తుపాకులతో టాస్క్‌ఫోర్స్‌కు చిక్కిన రాజస్థాన్ వ్యాపారులు.



తూర్పుగోదావరి, కాకినాడ
డా.బి.ఆర్ అంబేడ్కర్ కోనసీమ

తెలుగు జాతీయ దినపత్రిక
వార్త

మంగళవారం జులై 11 2023


# దోమాడ గ్రామంలో జగనన్న సురక్ష కార్యక్రమం



**పెదపూడి, జులై 10, (ప్రభాతవార్త):** పెదపూడి మండలం దోమాడ గ్రామపంచాయతీ పరిధిలో సోమవారం జగనన్న సురక్ష కార్యక్రమం నిర్వహించారు. టీం -1 సభ్యులైన మండల తహసిల్దార్ టి సుభాష్, మండల డిప్యూటీ తహసిల్దార్ కె ఆర్ సి రెడ్డి, మండల తహసిల్దార్ కార్యాలయం జూనియర్ అసిస్టెంట్, మండల ప్రజా పరిషత్ ప్రత్యేక అధికారి బి ఎం వి రామారావు, పరిషత్ అభివృద్ధి అధికారి పి విజయ భాస్కర్, దోమాడ పంచాయతీ సిబ్బంది, అదనపు విధులతో గొల్లల మామిడాడ - 1, 2 సచివాలయ సిబ్బంది హాజరయ్యారు. దోమాడ సచివాలయంలో 435 సర్టిఫికెట్లు అందజేశారు.

# సాయుధ దళాల పతాక నిధికి డ్వాక్రా సంఘాలు రూ. 10 లక్షలు విరాళం

## - మెప్మా పిడిని అభినందించిన జిల్లా కలెక్టర్



**కాకినాడ సిటీ, జులై 10, (ప్రభాతవార్త):** జిల్లా కలెక్టర్, జిల్లా సైనిక బోర్డు, చైర్మన్ కృతికా శుక్లా విన్నూత్న ఆలోచన, ఆచరణల ద్వారా సోమవారం సైనిక సైనిక సంక్షేమ పతాక నిధికి పది లక్షల, రెండు వేల డెబ్బై రూపాయిల చెక్కును అందచేసారు. జిల్లా పట్టణ పేదరిక నిర్మూలన సంస్థ (మెప్మా) పరిధిలో గల గొల్లప్రోలు, కాకినాడ, పెద్దాపురం, పిఠాపురం, సామర్లకోట, తుని, ఏలేశ్వరం చెందిన డ్వాక్రా సంఘాలకు చెందిన 1,00,277 డ్వాక్రా సభ్యులు ఒక్కొక్కరు 10 రూపాయల చొప్పున వసూలు చేసిన పది లక్షల రెండు వేల ఏడు వందల డెబ్బై రూపాయిల చెక్కును కాకినాడ జిల్లా మెప్మా పదక సంచాలకులు, ఏం ప్రియంవధ, కార్యనిర్వహణ అధికారి శివ రామ ప్రసాద్‌లు చెక్కు రూపములో జిల్లా సైనిక సంక్షేమ అధికారి, జిల్లా కలెక్టర్ చేతుల మీదుగాజిల్లా సైనిక సంక్షేమ అధికారి, కెప్టెన్.డా.పి.సత్య ప్రసాద్‌కు అందచేసారు. ఈ సందర్భంగా కలెక్టర్, జిల్లా సైనిక సంక్షేమ శాఖ అధికారి వారు సైనిక సంక్షేమ శాఖ తరపున వారికీ మెప్మా శాఖకు దన్యవాదములు తెలియజేసారు. మరిన్ని సంస్థలు సైనిక సంక్షేమ పతాక నిధికి తమ వంతు విరాళాలు అందచేయాలని కోరారు.

# బడిబయట పిల్లలను గుర్తించి 100 శాతం ఎన్రోల్మెంట్ చేసిన 5 వాలంటీర్ సేవలు గుర్తింపు

## జిల్లా కలెక్టర్ డా.కే.మాధవీలత



**ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా బ్యూరో, జులై 10, (ప్రభాతవార్త):** 2005 సెప్టెంబర్ ఒకటవ తేదీ నుంచి 31 ఆగస్ట్ 2018 మధ్యలో జన్మించిన పిల్లలు ప్రతి ఒక్కరూ ఒకటవ తరగతి నుంచి ఇంటర్ వరకు ఏదో ఒక తరగతిలో ఉండి చదువుకోవాలని ఆ బాధ్యత తల్లితండ్రులు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ డా కె.మాధవీలత విజ్ఞప్తి చేశారు. సోమవారం దానవాయిపేటలోని వార్డ్ సచివాలయాన్ని ఆకస్మికంగా తనిఖీ చేసి, ఆ దిశలో నూరు శాతం ఎన్రోల్మెంట్ చేసిన నలుగురు వాలంటీర్ సేవలను గుర్తించి కలెక్టర్ సన్మానించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాధవీలత మాట్లాడుతూ, బడి బయట ఉండకుండా 2005 సెప్టెంబర్ నుంచి 2018 ఆగస్ట్ మధ్యలో జన్మించిన పిల్లలు ఏ ఏ తరగతులు చదువుతున్నారు అనే డేటా ను ఇంటింటి సర్వే ద్వారా వాలంటీర్లు గుర్తించి, నూరు శాతం బడిలో చేర్పించి తమ విద్యుత్ ధర్మాన్ని అనుసరించి విధుల్లో పనితీరు చూపాలన్నారు. ఆ క్రమంలో తల్లి తండ్రులకు అవగాహన కల్పించడంతో పాటు ప్రభుత్వం విద్యా విధానంలో అమలు చేస్తున్న పథకాలు వివరించాలన్నారు. ఆమేరకు రాజమహేంద్రవరంలోని అంబేడ్కర్ నగర వార్డు సచివాలయ పరిధిలోని ఐదుగురు వాలంటీర్లను కలెక్టర్ నూరు శాతం ఎన్రోల్మెంట్ చేసినందున సన్మానించారు. క్లస్టర్ 4లోని అశ్విని, క్లస్టర్ 6లోని బి. శిరీష్, క్లస్టర్ 8లోని ఎన్.అనిత, క్లస్టర్ 9 లోని టి.అపర్ణ, క్లస్టర్ 19 లోని ఎం.డి.వి.భానుచంద్రలను కలెక్టర్ ప్రశంసించారు. అనంతరం సమీపంలోని స్కూల్‌కి వెళ్లి పిల్లలతో కలెక్టర్ సంభాషించారు. యూనిఫాం, షుస్, పుస్తకాలపై ఎలా ఉన్నాయో అడిగి తెలుసుకున్నారు. కలెక్టర్ వెంట జిల్లా విద్యా అధికారి ఎస్.అబ్రహం, ఆర్ఎంసి సిబ్బంది ఉన్నారు.

# కేసనపల్లిలో జగనన్న సురక్ష



**మలికిపురం, జులై 10, (ప్రభాతవార్త):** జగనన్న సురక్ష కార్యక్రమం మలికిపురం మండలంలోని కేశనపల్లి, గుబ్బలపాలెం గ్రామ సచివాలయాల్లో సోమవారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పౌరులకు అవసరమయ్యే 11 రకాల ధ్రువపత్రాలు, ఆధార్ సేవలు అందించారు. కేశనపల్లిలో జరిగిన జగనన్న సురక్ష కార్యక్రమానికి సర్పంచ్ యెనుమల నాగేంద్ర ప్రసాద్ అధ్యక్షత వహించగా గుబ్బలపాలెంలో జరిగిన జగనన్న సురక్ష కార్యక్రమానికి సర్పంచ్ చెల్లుబోయిన శేషారత్నం అధ్యక్షత వహించారు. కేశనపల్లిలో 972 ధ్రువపత్రాలు, 150 ఆధార్ సేవలు అందించారు. గుబ్బలపాలెంలో 704 ధ్రువపత్రాలు, 35 ఆధార్ సేవలు అందించారు. ఈ కార్యక్రమంలో అధికారులు ఎం.పి.డి.ఓ. ముత్యం వీరాస్వామి నాయుడు, తహశీల్దార్ వి. వి. ఎల్ నరసింహ రావు, ఇ. ఓ.(పి. ఆర్.& ఆర్.డి) బి. మంగాదేవి, డెప్యూటీ తహశీల్దార్ సి. ఎస్. రాజు, ఉపాధి హామీ పథకం ఎ. పి. ఓ. ప్రసాద్, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు. మరియు మండల ప్రజా పరిషత్ వైస్ ఎం. పి. పి. కందికట్ల నిర్మల, ఎం. పి. టి. సి. సభ్యులు రాపాక సత్యనారాయణ, ఆర్. బి. కె సలహామండలి సభ్యులు సాధనాల రాము, పి. ఎ. సి. ఎస్. అధ్యక్షులు యెనుమల నారాయణ స్వామి, ఎం.ఎం.సి. వైస్ ఛైర్మన్ సుంకర బాబ్జీ, స్థానిక నాయకులు చింతా రాజబాబు, ముడకల శ్రీను పాల్గొన్నారు.


# గత ఎన్నికల కంటే ఉత్తమ ఫలితాలు తథ్యం

## - అన్ని సర్వేలు ఇదే స్పష్టం చేస్తున్నాయి - నాయకులంతా అప్పగించిన బాధ్యతలు నిర్వర్తించాలి - కష్టపడిన వారందరికీ భవిష్యత్తులో మంచి గుర్తింపు - వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ప్రాంతీయ సమన్వయకర్త మిథున్ రెడ్డి



**రాజమహేంద్రవరం సిటీ, జులై 10, (ప్రభాతవార్త):** గతంలో ఏ ప్రభుత్వం చేయని విధంగా వ్యక్తిగత సంక్షేమ పథకాలు అమలు చేసిన పార్టీగా ప్రజల్లో ఎంతో అభిమానం ఉన్నందున కచ్చితంగా రానున్న ఎన్నికల్లో గతంకంటే ఉత్తమ ఫలితాలు సాధిస్తామని వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఉభయ గోదావరి జిల్లాల ప్రాంతీయ సమన్వయకర్త, రాజంపేట ఎంపీ మిథున్ రెడ్డి ధీమా వ్యక్తం చేశారు. గత రెండు మూడు నెలలుగా నేషనల్ చానల్స్ చేసిన సర్వేలన్నీ వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ 24-25 పార్లమెంటు స్థానాలను గెలుస్తుందని చెబుతున్నాయని తెలిపారు. మనకు మనం బాధ్యతలు సక్రమంగా నిర్వర్తించి, ఆత్మస్థైర్యంతో ముందుకు వెళ్లాలని పార్టీ శ్రేణులకు ఆయన పిలుపునిచ్చారు. సోమవారం రాజమహేంద్రవరం షెల్టన్ హొటల్ నందు పార్టీ శాసనసభ్యులు, ప్రజా ప్రతినిధులు, అనుబంధ సంఘాల అధ్యక్షులు, కార్పొరేషన్ల చైర్మన్లు, డైరెక్టర్లతో జరిగిన సమావేశంలో ఆయన ప్రసంగించారు. ఈ సమావేశానికి వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ తూర్పుగోదావరి జిల్లా అధ్యక్షులు జక్కంపూడి రాజా అధ్యక్షత వహించారు. ఎంపీ మార్గాని భరత్ రామ్, పలువురు ఎమ్మెల్యేలు పాల్గొన్నారు. ఈ సమావేశంలో మిథున్ రెడ్డి మాట్లాడుతూ పార్టీ అప్పగించిన బాధ్యతను నిర్వర్తించడం మినహా నాయకులు, కార్యకర్తలు ఇటువంటి పైరవీలు చేయాల్సిన అవసరం లేదన్నారు. కార్యకర్తలు, నాయకులు ఏ సమస్యలు ఉన్న తమ దృష్టికి తీసుకు వస్తే ప్రభుత్వపరంగా, వ్యక్తిగతంగా సాయం చేస్తామని తెలిపారు. రాబోయే రోజుల్లో జరిగే ఎన్నికలు ఎంతో కీలకమని, అందరూ గుర్తించుకోవాలని సూచించారు. కార్యకర్తలకు న్యాయం జరగాలంటే మరోసారి విజయం సాధించాలన్నారు. పార్టీ కోసం కష్టపడే వారికి న్యాయం చేయాలని జగన్ చెప్పారని, కార్యకర్తలు అధైర్య పడాల్సిన అవసరం లేదన్నారు. విపక్ష తెలుగుదేశం, జనసేన నాయకులు చేస్తున్న వ్యాఖ్యలు ప్రజల్లో వారికి బలం లేదనే విషయాన్ని ఓటమి భయాన్ని సూచిస్తున్నాయన్నారు. ఏ సర్వే చేసిన రాజమహేంద్రవరం పార్లమెంట్ స్థానం టాప్‌లో ఉందని, లోక్ సభ స్థానంతో పాటు మెజారిటీ ఎమ్మెల్యేలు గెలుస్తామని ధీమా వ్యక్తం చేశారు. సమావేశంలో రాజ్యసభ సభ్యులు పిల్లి సుభాష్ చంద్రబోస్, తూర్పుగోదావరి జిల్లా ఇన్చార్జి మంత్రి చెల్లుబోయిన వేణుగోపాలకృష్ణ, రాజానగరం ఎమ్మెల్యే జక్కంపూడి రాజా, రాజమహేంద్రవరం ఎంపీ మార్గాన్ని భరత్ రామ్ తదితరులు ప్రసంగించారు. ఈ సమావేశంలో నిడదవోలు ఎమ్మెల్యే జి శ్రీనివాస నాయుడు, గోపాలపురం ఎమ్మెల్యే తలారి వెంకట్రావు, జడ్పీ చైర్మన్ విప్పర్తి వేణుగోపాలరావు, రుడా చైర్ పర్సన్ మేడపాటి షర్మిల రెడ్డి, డిసిసిబి చైర్మన్ ఆకుల వీర్రాజు, రాజమహేంద్రవరం సిటీ, రూరల్ నియోజకవర్గం కోఆర్డినేటర్లు డాక్టర్ గూడూరి శ్రీనివాస్, చందన నాగేశ్వర్, మాజీ ఎమ్మెల్సీ మేక శేషుబాబు, మాజీ ఎమ్మెల్యే రౌతు సూర్యప్రకాశరావు, తదితరులు పాల్గొన్నారు.

# కారుణ్య నియామకం కింద ముగ్గురికి నియామక పత్రాలు



**ఉమ్మడితూర్పుగోదావరి జిల్లా, జులై 10, (ప్రభాతవార్త):** ప్రభుత్వ శాఖల్లో పనిచేస్తూ వివిధ కారణాలతో మరణించిన ఉద్యోగుల కుటుంబ సభ్యులకు సోమవారం కాకినాడ కలెక్టరేట్‌లో జిల్లా కలెక్టర్ డా. కృతికా శుక్లా కారుణ్య నియామకం కింద ముగ్గురికి ఉద్యోగ నియామక పత్రాలు అందజేశారు. ఖాళీల సంఖ్య, రోస్టర్, సీనియారిటీ ప్రకారం అభ్యర్థులకు పోస్టింగ్స్ ఇవ్వడం జరిగిందని జిల్లా కలెక్టర్ కృతికా శుక్లా తెలిపారు. ముగ్గురిలో ఒకరికి ఆఫీస్ సబార్డినేట్‌గా, ఇద్దరికి జూనియర్ సహాయకులుగా నియమించినట్లు తెలిపారు. కొత్తగా ఉద్యోగం పొందిన అభ్యర్థులు చిత్తశుద్ధి, అంకితభావంతో పనిచేయాలని కలెక్టర్ ఈ సందర్భంగా అభ్యర్థులకు సూచించారు. కార్యక్రమంలో కలెక్టరేట్ ఏవో జీఎస్ఎస్ శ్రీనివాస్ పాల్గొన్నారు.

# జగనన్న సురక్షతో ప్రతి ఒక్కరికి ప్రయోజనం

## - ఎమ్మెల్యే జ్యోతుల చంటిబాబు



**గండేపల్లి, జులై 10, (ప్రభాతవార్త):** జగనన్న సురక్ష పథకం ద్వారా గత మూడేళ్లుగా వివిధ సమస్యలతో ఇబ్బందులు పడుతున్న అర్హులైన లబ్ధిదారులకు సమస్యలు పరిష్కారమై ప్రభుత్వ పథకాలు సక్రమంగా అంది ప్రయోజనం చేకూరుతుందని జగ్గంపేట ఎమ్మెల్యే జ్యోతుల చంటిబాబు అన్నారు. గండేపల్లి మండలం తాళ్లూరులో జగనన్న సురక్ష కార్యక్రమానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా చంటిబాబు మాట్లాడుతూ గత పది రోజులుగా గ్రామంలోని వాలంటీర్లు సచివాలయ సిబ్బంది కృషితో గ్రామంలో సుమారు 831 సమస్యలకు లబ్ధిదారులు దరఖాస్తులు చేసుకోవడం జరిగిందని వాటిని పరిష్కరించి ప్రభుత్వ పథకాలు అందే విధంగా చేయడం జరుగుతుందన్నారు. ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలతో పాటు వివిధ పథకాలతో లబ్ధి చేకూరుస్తున్న జగనన్నకు మరొక్కసారి అవకాశం ఇవ్వాలని, జగ్గంపేట నియోజకవర్గం నుండి తనను ఎమ్మెల్యేగా గెలిపించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జడ్పిటిసి సభ్యులు పరిమి వెంకటలక్ష్మి మంగతాయారు బాబు, కందుల చిట్టిబాబు, కుంచే రాజా, ఓబిణ్ణి వీరబాబు, జనపరెడ్డి బాబు, అత్తులూరి నాగబాబు, జాస్తి వసంత్, అడబాల ఆంజనేయులు, సర్పంచ్ శీలామంతుల వీరబాబు వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

# విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్ పునర్ధరించాలంటూ బిజెపి నాయకులు స్పందనలో ఫిర్యాదు



**పి.గన్నవరం, జులై 10, (ప్రభాతవార్త):** మండలంలోని కె.ముంజ వరం గ్రామపంచాయతీ పరిధిలోని ఎస్సీ మరియు బిసి ఏరి యాలో గల పవర్ డబ్బ ట్రాన్స్ఫార్మర్ కాలిపోయి సంవత్సరం అవుతుంది అప్పటినుండి ఎలక్ట్రిసిటీ డిపార్ట్మెంట్ వారిని అడగగా వారు కాలయాపన చేస్తున్నారని బిజెపి నాయకులు మండలంలో సోమవారం జరుగు స్పందనా కార్యక్రమంలో ఫిర్యాదు చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా బిజెపి సీనియర్ నాయకులు చెరుకూరి గోపాలకృష్ణమూర్తి, బిజెపి నాయకులు మోకా వరప్రసాద్, పాటి సత్తిబాబు, జల్లి వెంకటేశ్వరరావు, మట్టపర్తి వెంకటనారాయణ తదితరులు పాల్గొన్నారు.

# గిరిజన సమస్యలు పరిష్కారానికి కృషి చేస్తాం


## తహసిల్దార్ పిండి వీర వెంకట గోపాలకృష్ణ

**ప్రత్తిపాడు, జులై 10, (ప్రభాతవార్త):** గిరిజనులు ఎదుర్కొంటున్న సమస్యలు పరిష్కారానికి కృషి చేస్తామని తహసిల్దార్ పిండి వీర వెంకట గోపాలకృష్ణ స్పందన కార్యక్రమంలో హామీ ఇచ్చారు. ప్రత్తిపాడు మండలం పెద్దిపాలెం గ్రామ శివారు కిట్టమురుపేట గ్రామంలోని గృహ నిర్మాణ సంబంధించి పట్టాలు లేనందున గిరిజనులు సోమవారం స్పందనలో అర్జీలు దాఖలు చేశారు. ఈ మేరకు తాసిల్దార్ కార్యాలయంలో స్పందన కార్యక్రమాన్ని నిర్వహించారు. సమస్యల పరిష్కారం కోసం స్పందన కార్యక్రమాన్ని ప్రతి సోమవారం జిల్లా కలెక్టర్ ఆదేశాల ప్రకారం నిర్వహిస్తున్నట్లు తహసిల్దార్ గోపాలకృష్ణ చెప్పారు. స్పందన కార్యక్రమంలో వివిధ రకాల సమస్యల పట్ల అర్జీలు వాటిని పరిష్కారానికి వెనువెంటనే కృషి చేస్తామని చెప్పారు. మండలంలోని ఏ సమస్యలు వచ్చినా విని వెంటనే పరిష్కారానికి కృషి



చేస్తున్నట్లు తహసిల్దార్ పిండి వీర వెంకట గోపాలకృష్ణ వివరించారు.

# ఏ మేకప్‌బ్రష్ వాడుతున్నారు?



మేకప్ వేసుకోవాలనుకునే వారు మొదట ఆలోచించేది ఎలాంటి బ్రష్‌లు ఎంచుకోవాలనే! అసలు ఎన్ని రకాలున్నాయో తెలుసుకుంటే.. ఎంతందంగా వేసుకోవచ్చో అర్థమైపోతుంది.

**ఫౌండేషన్ బ్రష్ :** ఫౌండేషన్ ముఖమంతా సమానంగా పరుచుకునేందుకు ఈ బ్రష్‌ని వాడతారు. దీని కుచ్చులు కాస్త మందంగా ఉంటాయి. వాడే ముందు గోరువెచ్చని నీటిలో ముంచి తువాలు లేదా టిష్యూతో తుడిచి తర్వాత మేకప్ ప్రారంభిస్తే ముద్దలు ముద్దులుగా అతుక్కోదు .

**కన్సీలర్ బ్రష్..** ఇది కాస్త భిన్నగా ఉండి ఒత్తైన కుచ్చులతో ఫ్లాట్‌గా ఉంటుంది. చివర కొనదేలినట్లుగా ఉండటంతో కళ్ల అడుగునా, మచ్చలు కనపడకుండా సులువుగా కన్సీలర్ వేసుకోవచ్చు.

**కాంపాక్ట్ బ్రష్ :** ఒత్తైన మెత్తని కుచ్చులతో గుండ్రంగా ఉంటుందీ బ్రష్, దీన్ని బ్రాంజర్ కోసమే కాదు,కాంపాక్ట్ వేసుకునేందుకూ వాడుకోవచ్చు. వేసుకున్నాక ఒకసారి దులిపేస్తే.. దానిపై పేరుకున్న దుమ్ము వదిలిపోతుంది. ఆపై సులువుగా రాసుకోవచ్చు.

**టాల్కం పౌడర్ బ్రష్:** ఇది లూజ్ పౌడర్ రాసుకునేందుకు ఉపయోగపడుతుంది. దీని బ్రిసిల్స్ వెడల్పుగా, విచ్చుకున్నట్లుగా ఉంటాయి. ఈ బ్రష్ వల్ల పౌడర్ సన్నని గీతలూ, చిన్నచిన్న లోపాలపై అదనంగా పేరుకోదు.

**ఐషాడో బ్రష్..** పొట్టిగా ఉండి మెత్తని కుచ్చులతో ఉన్న ఈ బ్రష్ కళ్లను మెరిసేలా చేస్తుంది. ఐ మేకప్ సమానంగా పరుచుకుంటుంది. ❑

# ఈ తరానికి సంప్రదాయం అందివ్వాలని..



'అమ్మ పెళ్లినాటిది', ఇది తమ్ముడు మొదటి జీతంతో కొన్నది'అలమరా తెరవాలే కానీ.. ప్రతిచీరతో మనకు ఏదొక జ్ఞాపకం ముడిపడి ఉంటుంది. భారతీయ సంప్రదాయానికీ ప్రతీక. అలాంటిదాన్ని 'అసౌకర్యం'పేరుతో ఈ తరం పక్కన పెట్టాడాన్ని తట్టుకోలేక పోయారామె. తన 'చీరస్మరణీయం' ద్వారా వాళ్ల మార్గంలోనే వెళ్లి దాని గొప్పదనాన్ని చాటుతున్నారు గొట్టాపు దుర్గప్రియ. ఆవిడ గుర్చి తెలుసుకుందాం..

ఒకప్పుడు ఇంటి పని, బరువులు మోయడం, పొలం పని.. దేన్నైనా చీరలోనే చేసేవారు. ఇప్పుడు పండగలప్పుడు కాసేపు కట్టుకోమన్నా 'అమ్మో.. మావల్ల కాదు' అనేవారే ఎక్కువ. చుడీదార్, లెహెంగాలు సంప్రదాయ దుస్తులేగా అంటారు. మన తెలుగు సంప్రదాయమే చీర కదా! 'కంఫర్ట్ లేదని చెప్పి పక్కన పడేస్తే దాన్ని ముందుకెవరు తీసుకెళతారు అనిపించింది. అందుకే 2020 అక్టోబరులో ఫేస్‌బుక్‌లో చీరస్మరణీయం ప్రారంభించా. మాది విజయవాడైనా పెరిగిందంతా చెన్నై. అక్కడ స్థిరపడి తెలుగు దూరమయ్యానన్న భావనతో నాన్న మమ్మల్ని పట్టుపట్టి తెలుగు చదివించారు. భాష, సంప్రదాయాలను మర్చిపోకూడదనే వారాయన, చెప్పులు వదిలేసినట్లు ఇతర భాషలనూ గుమ్మం బయటే వదిలి రావాలనే వారు. ఆయన ప్రభావంతోనే తెలుగు సాహిత్యంలో బిఏ చేశా. మావారు కెమికల్ ఇంజనీర్, ఆయన ఉద్యోగరీత్యా విదేశాలకు వెళ్లాం. మలేసియా తెలుగు సంఘంలో టీచర్‌గా చేశా. విదేశాల్లో ఉన్న తెలుగు వారికీ, ఇతరులకీ 16 ఏళ్లుగా తెలుగు బోధిస్తున్నా. నా విద్యార్థులు 3 వేలకు పైనే!


**ఆలోచన అలా...** విదేశాల్లో ఉన్నా.. ఏ కార్యక్రమమైనా నా ఎంపిక చీరే! ఒసారి ఫేస్‌బుక్‌లో ఉత్తర భారతదేశానికి చెందిన చీర గ్రూపు చూశా. అందులో సంప్రదాయం కంటే గ్లామర్‌కే ప్రాధాన్యం. చీరను ప్రేమించే నాకు ఊపిరాడలేదక్కడ. వెంటనే బయటకు వచ్చేశా. కానీ నా మనసూరుకోలేదు. మనకో గ్రూపుంటే బాగుండునని కారులో వస్తూ 'చీరస్మరణీయం' ప్రారంభించా. నా ఆలోచన చెప్పినప్పుడు చీరకి గ్రూపేంటి అనడిగిందో అమ్మాయి. ఆడవాళ్లకి చీరంటే ఓ జ్ఞాపకం. అలమర తెరిస్తే చాలు.. 'తొలిసారి కట్టిన చీర, అమ్మ జ్ఞాపకం, ఫలానా వారు పెట్టారంటూ చెప్పుకొస్తారు. కొన్నాళ్లకు అది చిరిగి పోయినా ఫొటో దాన్ని గుర్తుకు తెస్తుందిగా అన్నా. అప్పుడామ్మాయే ఆలోచన భలేగుంది అంది. ఆనందంగా స్నేహితులందరినీ ఆహ్వానించా. తెలుగు పోస్టు, ఫొటోతోపాటు చీర ప్రత్యేకతను చెప్పమనేదాన్ని. ఒక్కక్కరుగా ఎందరో చేరారు. వీరిలో పెద్ద పెద్ద ఉద్యోగులు, వ్యాపారవేత్తలు, రచయిత్రులు, గాయనులూ ఇలా ఎందరో, వెయ్యి మంది అయ్యాక సాయం కోసం గ్రూపులో యాక్టివ్‌గా ఉండే వారు, వనితలను అడ్మిన్లుగా చేర్చుకున్నా.

**అదో కుటుంబం...** వారానికి రెండు థీమ్‌లు ఇస్తాం. వేసవిలో పచ్చడి పెడుతూ ఫొటోకి తయారీని జోడించమన్నాం. నువ్వు ఆవకాయ, నీరావకాయ, మెంతి ఆవకాయ, మాగాయ అంటూ ఎన్నిరకాల పోస్ట్ చేశారో! ఓల్డెన్ శారీ -గోల్డెన్ శారీ పేరుతో ఒకే చీరని కొన్నేళ్ల క్రితం, ఇప్పుడు కట్టుకొని దిగిన ఫొట్లోను పంచుకోమన్నాం. నేను మా బాబు బారసాల రోజుది 28 ఏళ్ల తర్వాత కట్టుకుని పెట్టా. ఒకావిడ 39 ఏళ్లనాటి చీర ఆవిడని పెళ్లికూతురిని చేసినప్పటిది. ఇలా ఒక్కొక్కరూ జ్ఞాపకాలను పంచుకున్నారు. కొందరు ఫొటోతో పాటు కవితలు రాస్తుంటారు. ఇంకొకరు తిరుపతి విశేషాలు చెబుతుంటారు. పుస్తకాలు మంచి కథనాలు.. 70-80 ఏళ్లనాటి చీరలు.. పలస, పుట్టపాక, బొబ్బిలి కాటన్, పొందూరు, బండారు లంక.. అంటూ నేత ప్రత్యేకతలెన్నో పంచుకుంటూ ఉంటారు. మా గ్రూపులో దాదాపు 3 వేల మందున్నారు. మూడేళ్లలో ఒక్కసారీ ఇబ్బంది ఎదురవలేదు. ఒసారి నా ఆరోగ్యం బాగోకపోతే గ్రూపువాళ్లు ఎక్కడెక్కడి నుంచో చూడటానికి వచ్చారు. అది చూసి మా ఇంట్లో ఆశ్చర్యపోయారు. అందుకే చీరస్మరణీయాన్నీ కుటుంబమని చెబుతుంటా. చీరకట్టుకునే సందర్భాన్ని ఆసక్తిని కలగజేయడమే మా గ్రూపు ఉద్దేశం. అలాగైనా తర్వాతి తరాలు దీన్ని కొనసాగించేలా చేయొచ్చన్న కోరిక. కొన్ని రాష్ట్రాల్లో 10 వేల మంది చీరలో మారథాన్ చేశారు. బైకు ప్రయాణాలు, డ్యాన్స్ వ్యాయామం వంటి ప్రయోగాలూ జరుగుతున్నాయి. అలా మన దగ్గర చేయాలనుంది. ❑



# నెట్టింట వెతుకుతున్నారా?

ఇంట్లో వాళ్లకు చిన్న నలత చేసినా వైద్యులను సంప్రదించే ఆడాళ్లు.. వాళ్ల అనారోగ్యాల్ని మాత్రం నిర్లక్ష్యం చేస్తుంటారు. ఇప్పుడు లక్షణాలను గూగుల్‌లో వెతికి నిర్ణయాలు తీసుకుంటున్న వారు పెరిగారు. ఓ అధ్యయనం ప్రకారం ఇలా చేస్తున్న వారిలో మహిళలే ఎక్కువ. ఇది సరికాదంటున్నారు నిపుణులు.



◆ మానవ శరీరమే ప్రత్యేకం. ఏ ఒక్కరి అనారోగ్యమూ ఒకేలా ఉండదు. ఉదాహరణకు వాంతులు అవుతున్నాయనుకుందాం. అందరూ గర్భవతులే అవ్వాలనేమీ లేదు కదా! అన్నం అరగకపోవడం, కడుపులో ఇన్ఫెక్షన్. ఇలా చాలా కారణాలుంటాయి. కడుపులోది అంతా బయటకు పోతుంది కాబట్టి, నీరసమూ సాధారణమే. వాంతులు, కళ్లు తిరగడం, నీరసం అని వెదికి, ఆ ఫలితాల ఆధారంగా మందులు తీసుకుంటే పప్పులో కాలేసినట్లేగా !

◆ ఈ నెట్టింట ఆధారపడే తీరు కొన్నిసార్లు ఒత్తిడినీ పెంచుతోందట. కొలెస్ట్రాల్ ఎక్కువ ఉందని వెతికితే.. గుండె జబ్బు ప్రమాదం అని రావొచ్చు. కానీ అందరికీ అది వర్తిస్తుందనేం లేదు. ఇతర అంశాలనూ పరిగణించాలి. ఆ ఫలితం చూసి అనవసర కంగారు, ఇతర అనారోగ్యాల పాలయ్యే అవకాశం ఉంది. కాబట్టి, శరీరం సహకరించట్లేదు అన్నప్పుడు వైద్యులను సంప్రదించడమే దారి.

◆ తీసుకెళ్లే వాళ్లు లేకపోవడం, ఒంటరిగా వెళ్లడం అయిష్టమా? అప్పుడు ఇంటర్నెట్ సాయం తీసుకోండి. అదెలాగంటే.. ఇప్పుడు ఎన్నో వేదికలు ఆన్‌లైన్ వైద్య సదుపాయం కల్పిస్తున్నాయి. నామమాత్రపు ఫీజు తీసుకుంటారు. ఇంటికొచ్చి చికిత్స చేస్తున్నవారూ ఉన్నారు. అలా ఉపయోగించుకుంటే పర్లేదు. అంతేకానీ నెట్ ఫలితాలపై ఆధారపడి సొంత వైద్యం చేసుకుంటే శరీరానికీ, మనసుకీ రెంటికే దెబ్బే ! ❑

# కండరాల నొప్పులా ?

రోజులో గంటసేపైనా వ్యాయామాలు చేయాలని కొంతమందికి ఉంటుంది. అయతే రెండు మూడు రోజులకే కండరాలు, పాదాల నొప్పులు మొదలవుతాయి. దాంతో మూడు నాలుగు వారాల పాటు వర్కవుట్లకు దూరమవు తారు. గాయాల పాలవకుండా ఫిట్‌నెస్‌ను కాపాడు కోవడమెలా..




**స్మార్ట్‌గా..** వర్కవుట్లు చేసేటప్పుడు ధరించే దుస్తుల నుంచి పాదరక్షల ఎంపిక వరకు జాగ్రత్త వహించాలి. వ్యాయామం మొదలుపెడుతున్నామనే ఉత్సాహంతో రంగు నచ్చిందనో, డిజైన్ బాగుందనో నచ్చిన వాటిని కొనేయారాదు. ఎంత దూరం నడిచినా పాదాలకు అలసట తెలియని, కండరాలపై ఒత్తిడి కలిగించని మేలిరకం వాటిని ఎంచుకోవాలి. పాదాలకు చెమట పట్టినా దుర్వాసన ఇన్‌ఫెక్షన్లు రాకుండా చేసేవాటికి పెద్దపీట వేయాలి. ప్రస్తుతం మార్కెట్లో ప్రత్యేకంగా స్పోర్ట్స్ వేర్ లభ్యమవుతున్నాయి. చెమటను పీలుస్తూ, శరీరానికి సౌకర్యవంతంగా అనిపించాలి. బిగుతుగా ఉంటే కండరాలపై ఒత్తిడి పెరుగుతుంది. దాంతో అనారోగ్యాలు దరి చేరే ప్రమాదం ఉంది.

**సరైనరీతిలో..** వ్యాయామాలను ఎంచుకొనేటప్పుడు శిక్షకుల సలహాలను పాటించాలి. శరీర బరువుతోపాటు, వయసునూ దృష్టిలో ఉంచుకొని ఎంచుకోవాలి. ఏయే వ్యాయామం ఎంతసేపు, ఎన్నిసార్లు ఎలా చేయాలో అవగాహన పొందాలి. కొత్తగా మొదలుపెట్టేవారు మరిన్ని జాగ్రత్తలు తీసుకోవడం మంచిది. లేదంటే కండరాలు, ఎముకలు గాయపడే అవకాశా లెక్కువ. దీంతోపాటు వ్యాయామాలు చేసేటప్పుడు, ఆ తర్వాత తీసుకోవాల్సిన జాగ్రత్తలు తెలుసుండాలి. డీహైడ్రేట్ కాకుండా ద్రవ పదార్థాలు, పోషక విలువలున్న ఆహారం తీసుకోవాలి.

**రన్నింగ్‌లో..** వాంకింగ్ లేదా రన్నింగ్ చేయానలు కున్నప్పుడు మొదటిరోజే ఎక్కువ దూరం ప్రయత్నించడం మంచిది కాదు. ఇది కండరాలు , ఎముకలను ఆయాలపాలు చేస్తుంది. వ్యాయామం మాట అటుంచి, వారాల తరబడ విశ్రాంతి తీసుకోవాల్సి ఉంటుంది. తక్కువ దూరంతో మొదలుపెట్టి క్రమేపీ దూరం పెంచాలి. అలాగే రోజూ కిలోమీటర్ల కొద్దీ పరుగుపెట్టాల్సిన అవసరం లేదంటున్నారు నిపుణులు. వారంలోనాలుగైదు రోజులపాటు రన్నింగ్, మిగతా రెండు రోజులు వేరే రకమైన వ్యాయామాలు చేస్తే చాలని సూచిస్తు న్నారు. ఇందుకు నిపుణులు లేదా శిక్షకుల సలహాలను పాటిస్తే మంచిది. ❑

# మెంతికూర చికెన్



**కావాల్సినవి :**
బేబీ మెంతికూర కట్ట - ఒకటి, చికెన్-500 గ్రా, ఉల్లి పాయలు - రెండు, టమాటా-ఒకటి (గుజ్జుచేసుకోవాలి), అల్లంవెల్లుల్లిముద్ద - చెంచా, పెరుగు- పావుకప్పు, పసుపు- తగినంత, కారం- చెంచా, జీలకర్రపొడి - అరచెంచా, ధనియాలపొడి - అచెంచా, గరం మసాలా- అర చెంచా, లవంగాలు- మూడు, దాల్చిన చెక్క - చిన్నముక్క, జీడి పల్లీలు - ఐదు (నానబెట్టి రుబ్బి పెట్టుకోవాలి), ఉప్పు, నూనె- తగినంత

**తయారీ చేయు విధానం :**
అడుగు మందంగా ఉన్న కడాయిలో నూనె పోసి వేడెక్కాక.. ఉల్లిపాయ ముక్కలని దోరగా వేయించి, స్టౌ కట్టేయాలి. చల్లారిన తర్వాత పెరుగుతో కలిపి మిక్సీలో మెత్తగా రుబ్బుకోవాలి. ఇప్పుడు మరో పాత్ర తీసుకుని చెంచా నూనె వేసుకుని మెంతికూరని పైపైన వేయించుకని పక్కన పెట్టుకోవాలి. ఇప్పుడు కడాయలో నూనె వేసుకుని అందులో లవంగాలు, దాల్చిన చెక్కవేసి వేయించి.. అందులో ముందుగా రుబ్బి పెట్టుకున్న పెరుగు, ఉల్లి పాయ ముద్ద.. టమాటా గుజ్జు వేసుకోవాలి. అవి ఉడికిన తర్వాత కారం, పసుపు, జీలకర్ర పొడి, ఉప్పు, ధనియాలపొడి, అల్లంవెల్లుల్లి ముద్ద కూడా వేసుకోవాలి. రెండు నిమిషాల తర్వాత చికెన్ వేసి కూరని దాదాపుగా ఉడికిపోనివ్వాలి. చివరిగా జీడిపప్పు పేస్ట్, వేయించిన బేబీ మెంతికూర, గరంమసాలా వేసి కూరని మరో పది నిమిషాలపాటు ఉడికించుకుని దింపుకోవాలి. ❑

# ఈజీగా ట్విస్ట్ బన్ ..

**ట్రెడిషనల్, మోడ్రన్..** అవుట్‌ఫిట్ ఏదైనా బన్ హెయిర్‌స్టైల్‌తో లుక్ పూర్తి చేయడం ఈ కాలపు అమ్మాలకు కామనైపోయింది. ఈ క్రమంలోనే హై, లో, ట్విస్ట్, టాప్ నాట్, మెస్సీ.. తరహా బన్ హెయిర్‌స్టైల్స్ ప్రయత్నిస్తున్నారు. నిజానికి ఇవి వేసుకోవడం కష్టమనుకుంటారు కొందరు. కానీ కొన్ని గ్యాడ్జెట్స్ వల్ల వీటిని క్షణాల్లోనే వేసేసుకొని అందంగా ముస్తాబైపోవచ్చంటున్నారు నిపుణులు. అలాంటిదే ఈ 'ట్విస్ట్ బన్ రబ్బర్ క్లిప్'

**ట్విస్ట్ బన్ రబ్బర్ క్లిప్...** పొడవాటి క్లిప్‌లా ఉండే దీనికి మధ్యలో చీలిక ఉంటుంది. ఇరువైపులా రెండు హుక్స్ ఉంటాయి. ఇప్పుడు బన్ హెయిర్‌స్టైల్ కోసం.. ముందు జట్టును నీట్‌గా దువ్వి పోనీ వేసుకోవాలి. ఆపై ఆఖర్లో కాస్త హెయిర్ వదిలేసి రబ్బర్ బ్యాండ్ పెట్టేసుకోవాలి. ఇప్పుడు ట్విస్ట్ బన్ రబ్బర్ క్లిప్ చీలికలో జుట్టు చివర్లను ఉంచి.. గుండ్రంగా పైపైపుగా చుట్టుకుంటూ రావాలి. ఆపై రౌండ్‌గా మలిచి రెండు హుక్స్‌ని ఒక దాంట్లో ఒకటి తొడిగేయాలి. ఇక చివరగా బన్ మొత్తాన్నీ సమానంగా పరచుకునేలా వెంట్రుకల్ని సర్దుకోవాలి. అంతే.. చూడ్డానికి ఎంతో అందంగా కనిపించే ఈ ట్విస్ట్ బన్ వేసుకోవడమూ సులభమే కదూ! ఇలాంటి ట్విస్ట్ బన్ హెయిర్ క్లిప్స్ ప్రస్తుతం మార్కెట్లో విభిన్న ఆకృతుల్లో, డిజైన్లలో లభ్యమవుతున్నాయి. ❑



# చెలి చిట్కా

గారెల పిండి పల్చనయితే వడలు నూనెలో వేయగానే చిటపటలాడతాయి కదా. అలాంటప్పుడు ఆ పిండిలో కాస్త నెయ్యి కలిపితే ఈ సమస్య ఉండదు.



# ఆహారశుద్ధి

భగవద్గీతలో శ్రీ కృష్ణపరమాత్ముడు 'యుక్తాహారం'ను గూర్చి చెబుతాడు యుక్తాహారం అంటే శాఖాహారమేనని కొందరు, కాదు మితాహారం అని కొందరు వ్యాఖ్యానిస్తారు. ఇతర కులస్థులు వండిన ఆహారాన్ని చద్ది అన్నాన్ని తినరాదన ఇమరి కొందరంటారు. మనకు తెలిసిన శ్రీరామకృష్ణ పరమహంస, వివేకానందుడు, రమణ మహర్షి ఇతర కులస్థులు వండిన ఆహారేన్ని, చద్ది ఆహార పదార్థాలను తిననట్లు వారి జీవిత చరిత్రలు తెలుపుతాయి. ధర్మ బద్ధంగా సంపాదించిన సొమ్ముతో చేయబడిన ఆహారం, శుభ్రంగా చేయబడిన ఆహారం స్వీకరింపదగినవంటూ గురునానక్ తన జీవితంలో ఆచరించి చూపారు. అయితే వారంతా అవతార పురుషులు, కారణ జన్ములు, దైవాంశ సంభూతులు, వారు ఏమి తిన్నా చెల్లు తుంది. మనం అలా చేయరాదు. మన కులస్థులు లేదా మనకంటే ఉన్నత కులానికి చెందిన వారు వండిన దాన్నే తినాలి, ఇప్పుడు చేసిన దాన్నే తినాలి, చద్దన్నాన్ని తినరాదు, అంటారు కొందరు. మన శారీరక, మానసిక, ఆధ్యాత్మికాభివృద్ధి అంతా ఈ ఆహారంపైనే ఆధారపడిందనుకొంటారు. 'ఆహారం' అంటే నోటితో గ్రహించేదొక్కటేకాదు, కళ్ళతో గ్రహించేదీ, చెవులతో గ్రహించేదీ కూడా. ఆ ఆహారం మంచిదికాకపోతే మన మనస్సే కుళ్ళిపోయి భయంకర మానసిక రుత్మతలకు కారణమవుతుంది. ఆధ్యాత్మిక పతనానికి హేతువవుతుంది. నిమ్న కులాలవారి వంట, వారు శుభ్రంగా దాన్ని చేసి ఉంటే అది ఎలాంటి కీడు చేయదు. నీచ మనస్సు కలవారు చేసిన వంట చెప్పలేని హానిని కల్గిస్తుంది. రాత్రి చేసిన చద్దన్నం, సరైన జాగ్రత్తలు తీసుకొని నిల్వచేసింటే, చెప్పుకోదగ్గ శారీరక రోగాల్ని కల్గించదు. కానీ ఎప్పుడో ఏండ్ల క్రింద జరిగిన విషయాలను వనస్సులో భద్రంగా నిల్వచేసికొంటే అవి కుళ్ళి కంపుకొట్టి మనసును శరీరాన్ని, యావజ్జీవితాన్ని నాశనం చేస్తాయి. అందుకే ప్రస్తుతంలో జీవించు అని మహాత్మలంతా బోధిస్తారు. ఎక్కువ కాలం నిల్వచేసిన భౌతిక ఆహారం శారీరక ఆరోగ్యాన్ని చెడగొడుతుంది. ఎక్కువ కాలం నిల్వచేసిన మానసిక ఆహారం శరీరాన్ని మనస్సుని బుద్ధిని భ్రష్టుపట్టిస్తుంది.

రాచమడుగు శ్రీనివాసులు

ఆధ్యాత్మికం

# పిల్లలకు వీటిని అలవాటు చేద్దాం !

చిన్న పిల్లలన్నాక ముద్దు చేస్తాం.. మారాం చేస్తుంటే మరి మురిపెంగా చూస్తుంటాం.. ఏడిస్తే అక్కున చేర్చుకుంటాం. కానీ అన్ని సమయాల్లోనూ ఇది మంచిది కాదంటున్నారు నిపుణులు.

ప్రస్తుత కాలంలో తల్లిదండ్రులు ఇద్దరూ ఉద్యోగులైతే పిల్లలతో గడిపే సమయం తగ్గుతోంది. దీంతో వాళ్ల అడిగిందల్లా కొనివ్వడం జరుగుతోంది. ఈ క్రమంలోనే వారికి కొన్ని అలవాట్లు నేర్పిస్తే భవిష్యత్‌లో తల్లిదండ్రులు. స్నేహితులు, బంధువులతో ఎలా మెలగాలనేది వారికి అలవడుతుంది.



**అభ్యర్థన...** మీ పిల్లలకు బంధువులు స్నేహితుల నుంచి తమకు కావల్సిన వస్తువులేవైనా కావాల్సివస్తే వాటిని అభ్యర్థన పూర్వకంగా ప్లేజ్ అనే పదాన్ని వినియోగించి అడగాలని చెప్పాలి. ఈ పదాన్ని ఎప్పుడు. ఎక్కడ ఉపయోగించాలో దాని ప్రాముఖ్యతను వివరించాలి. అలా చెప్పడం వల్ల వారికి ఏ విధంగా మాట్లాడాలో తెలుస్తుంది.

**క్షమాపణ...** పిల్లలన్నాక తప్పులు చేయడం సహజం. అయితే అన్ని వేళలా ఇది శ్రేయస్కరం కాకపోవచ్చు. దీనిని వారికి వివరిస్తూ తప్పు చేసినప్పుడు 'సారీ' చెప్పమనండి. ఇలా చేయడం వల్ల అవతలి వ్యక్తికి తమ పట్ల కలిగే భావనల్ని వివరించాలి. దానివల్ల జరిగే ప్రయోజనాన్ని చెప్పాలి. తప్పు చేశామనే అపరాధ భావన కలిగినప్పుడు క్షమాపణలు చెప్పడం నేర్చుకుంటారు.

**అనుమతి కోరడం..** ఒకరి వస్తువుని తీసుకునే ముందు వారి అనుమతి కోరమని చెప్పండి. ఇలా చెప్పడానికి మీరే వాళ్ల వస్తువులను అనుమతి అడిగి తీసుకుని ఉదాహరణగా చూపించండి. వారికి సులభంగా అర్థమవుతుంది.

**ధన్యవాదాలు..** స్నేహితులు, బంధువుల దగ్గర సాయం తీసుకుంటే వారికి 'థాంక్స్' చెప్పడం అలవాటు చేయండి. మీరు కూడా సాయం పొందినప్పుడు ధన్యవాదాలు తెలపడం మర్చిపోవద్దు.

**మధ్యలో మాట్లాడనివ్వద్దు..** కొంతమంది పిల్లలు పెద్దలు మాట్లాడుతున్నప్పుడు మధ్యలో మాట్లాడుతుంటారు. అలా చేయకూడదని చెప్పాలి. వారైదైనా చెప్పాలంటే పెద్దవాళ్ల సంభాషణ పూర్తయ్యేదాకా ఆగమని చెప్పండి. మరీ ముఖ్యమైన విషయమైతే ఇద్దరికీ సారీ చెప్పి, అప్పుడు తను చెప్పదలచుకున్నది వివరించాలని తెలపండి. ❑

## జగనన్న సురక్ష సేవలు ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలి: ఏఎంసీ చైర్మన్ గీసాల శ్రీను



**కాకినాడ రూరల్, జులై 10, (ప్రభాతవార్త):** రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన జగనన్న సురక్ష సేవలను ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని కాకినాడ రూరల్ మార్కెట్ కమిటీ చైర్మన్ గీసాల శ్రీను కోరారు. ఇంద్ర పాలెం గ్రామ పరిధిలో సచివాలయం మూడు వద్ద సోమవారం ఏర్పాటు చేసిన జగనన్న సురక్ష క్యాంపు కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఏఎంసీ చైర్మన్ గీసాల శ్రీను పాల్గొన్నారు. ఈ సందర్భంగా మీడియాతో ఆయన మాట్లాడుతూ జగనన్న సురక్ష కార్యక్రమం ద్వారా 11 రకాల సేవలను ప్రజలకు ఉచితంగా అందజేస్తున్నారని, సంక్షేమ పథకాలకు అర్హులై ఉన్న వారిని గుర్తించి వారికి ప్రభుత్వ పథకాలు అందజేయడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో దరఖాస్తు చేసుకున్న వారికి ధృవపత్రాలను గీసాల శ్రీను, ఎమ్మార్వో మురార్జీ చేతుల మీదుగా అందజేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ పంచాయతీ కార్యదర్శి బి.సత్యనారాయణ, మండల స్థాయి అధికారులు, సచివాల సిబ్బంది, వాలంటీర్లు పాల్గొన్నారు.

## బీజేపీ అభివృద్ధి కార్యక్రమాలపై కరపత్రాలు పంపిణీ



**మామిడికుదురు, జులై 10, (ప్రభాతవార్త):** భారతీయ జనతా పార్టీ నరేంద్ర మోడీ 9, సంవత్సరాల పాలనలో సబ్ కా సాత్ సబ్ కా వికాస్ అనే నినాదంతో చేపట్టిన పేదల సంక్షేమం,అభివృద్ధి పథకాల కరపత్రాలను బీజేపీ నాయకులు సోమవారం పంపిణీ చేశారు. అభివృద్ధి పథకాలతో పాటు దేశాన్ని ఆర్థిక రంగంలో పురోభివృద్ధి సాధించి ప్రపంచంలో భారత్‌ను 5వ స్థానంలో నిలబెట్టిన యోధుడు నరేంద్ర మోదీ అని వారు కొనియాడారు. ఆయన చేపట్టిన వివిధ అభివృద్ధి కార్యక్రమాలతో కూడిన కరపత్రాలు మామిడికుదురు మండలం మాకనపాలెం, కొమరాడ గ్రామాల్లో ప్రజలకు పంచి వివరించారు. మండల అధ్యక్షులు మెండా ఆదినారాయణ అధ్యక్షతన రాష్ట్ర స్వచ్ఛ భారత్ కన్వీనర్ పాలూరి సత్యానందం ముఖ్య అతిధిగా పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో కంకిపాటి సుబ్బారావు, పసుపులేటి మహాలక్ష్మి రావు, నక్కా త్రిలోచనరావు, కటికిరెడ్డి తమ్మయ్య నాయుడు, గాడి సత్తిబాబు, సంఘ సాధిక్, అడపా వెంకటరత్నం ఏడిద బాబులు, కోటిపల్లి సాయిబాబు, యర్రంశెట్టి నాయుడు పాల్గొన్నారు.

## గోకవరం గర్భిణీలకు భోజనాలు ఏర్పాటు



**గోకవరం, జులై 10, (ప్రభాతవార్త):** గోకవరం ప్రభుత్వ ఆసుపత్రి వద్ద గర్భిణీలకు సోమవారం భోజనాలు ఏర్పాట్లు చేశారు. ఫాస్టర్ డేవిడ్ పాల్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసినట్లు ఆసుపత్రి అధికా రులు వెల్లడించారు. ఇక్కడ పరీక్షలకు వచ్చిన గర్భిణీలు అందరికి వసతులు కల్పించడం జరిగిందని తెలిపారు. చుట్టు పక్కల గ్రామాల నుంచి సుమారు 50 మంది గర్భిణీలు ప్రభుత్వ ఆసుపత్రికి వచ్చి వైద్య పరీక్షలు చేయించుకోవడం జరుగుతుందని వైద్యాధికారులు తెలిపారు. అనంతరం వచ్చిన గర్భిణీలు అందరికీ గుడ్డుతో భోజనం ఏర్పాటు చేశారు. పాస్టర్ జి డేవిడ్ పాల్ మాట్లాడుతూ ప్రతి నెల 9, 10వ తేదీన వచ్చిన గర్భిణీలకు వాళ్లతో పాటు వచ్చిన అందరికీ భోజనం ఏర్పాటు చేస్తామని అని అన్నారు. ఈ కార్యక్రమంలో ఏసుక్రీస్తు ప్రార్థన మందిరం సంఘ సభ్యులు చర్చ్ ఆఫ్ జీసస్ క్రైస్ట్ మోడరన్ కాలనీ ఎలకల దెబ్బ ఆస్పత్రి ప్రధాన వైద్యురాలు డాక్టర్ వనజ హెల్త్ అసిస్టెంట్లు పవన్ రమణ పాల్గొన్నారు.

**YELESWARAM NAGAR PANCHAYAT**
**e-Procurement Notice**

Online tenders are invited for ROC. No. 17/2023/E1 Dt. 10-07-2023 GGMP-17, CMDF-4, 15th FC-5 works, Estimate amount of Rs. 94.95 Lakhs Last date of receipt of tenders on or before Dt: 18-07-2023 up to 5.30 P.M. further details can be seen at www.tender.apeprocurement.gov.in

Contact Number: 9652065430, 9652065431

Commissioner
Yeleswaram Nagar Panchayat.

# ఉత్సాహంగా సాగిన టిడిపి భరోసా బస్సు యాత్ర



**ముమ్మిడివరం, జులై 10, (ప్రభాతవార్త):** ఐదు కోట్ల ఆంధ్రులకు టిడిపి భవిష్యత్తు గ్యారంటీ ఇస్తుంది. రాష్ట్రంలో ఐదు కోట్ల ఆంధ్రులకు, వారి భవిష్యత్తు తరాలకు తెలుగుదేశం పార్టీ ఖచ్చితమైన గ్యారెంటీ ఇస్తుందని తెలుగుదేశం పార్టీ పోలిట్ బ్యూరో సభ్యులు, టిడిపి రాష్ట్ర నాయకులు స్పష్టమైన భరోసా ఇచ్చారు. టిడిపి జాతీయ అధినేత చంద్రబాబు ఆదేశాల మేరకు టిడిపి రాష్ట్ర ఉపాధ్యక్షులు ముమ్మిడివరం నియోజకవర్గ ఇన్చార్జ్ దాట్ల సుబ్బరాజు (బుచ్చిబాబు) నేతృత్వంలో టిడిపి భవిష్యత్తుకు గ్యారంటీ చైతన్య రథయాత్ర ముమ్మిడివరం నియోజకవర్గంలో ఘనంగా జరిగింది. ఈ రథ యాత్రకు అపూర్వ రీతిలో విశేష స్పందన కనిపించింది. తెలుగు దేశం పార్టీ శ్రేణులు నాయకులు, కార్యకర్తలు ఈ రథయాత్రలో పాల్గొని కదం తొక్కారు. సీఎం జగన్ రాక్షస పాలనకు చరమగీతం పాడాలని పలువురు టిడిపి నాయకులు శపథం చేశారు. ఈ చైతన్య రథయాత్రలో వందలాది ట్రాక్టర్లు, మోటార్ సైకిళ్ళు ర్యాలీగా బయలుదేరారు. ట్రాక్టర్లకు, మోటార్ సైకిల్‌కు తెలుగుదేశం పార్టీ పసుపు జెండాల రెపరెపలాడించాయి. నియోజవర్గంలో తాళ్లరేవు మండలం ఇంజరం గ్రామం నుండి ఈ ర్యాలీ యానం, ఎదురు లంక మీదుగా వందలాది పసుపు జెండాలతో కూడిన ట్రాక్టర్లు, మోటార్ సైకిళ్ళు ర్యాలీగా ఎదురులంక పాత ఇంజరం, కొమరగిరి మురమళ్ళ, పశువులంక వైయస్సార్ వారధి వరకు గోదావరి పాయ వరకు చేరింది. ఎదుర్లంక వారధి వద్ద గల అంబేద్కర్ విగ్రహానికి తెలుగుదేశం పార్టీ నాయకులు మాజీ మంత్రి చిక్కాల రామచంద్రరావు, దాట్ల సుబ్బరాజు, గంటి హరీష్ మాధుర్, చెల్లి వివేకానందు మెట్ల రమణబాబు, అల్లాడి స్వామి నాయుడు గుత్తుల సాయిలు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి జిఎంసి బాలయోగి విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. రాష్ట్రంలో జగన్ దోపిడీకి ప్రాధాన్యత ఇస్తే తమ అధినేత చంద్రబాబు అభివృద్ధి సంక్షేమానికి అధిక ప్రాధాన్యత ఇచ్చారన్నారని పలువురు టిడిపి నాయకులు పేర్కొన్నారు. వచ్చే ఎన్నికల్లో జగన్ గెలవనవ్వకుండా ప్రతి ఒక్కరు శపథం చేయాలని కోరారు. టిడిపి హయాంలో జరిగిన అభివృద్ధి సంక్షేపనులను వైయస్సార్ పార్టీ నాయకులు ప్రజాప్రతినిధులు తమ పార్టీ హయంలో జరిగినట్లు చెప్పుకోవడం విడ్డూరంగా ఉందన్నారు. దీనికి తొలిత యానం.... ఎదురులంక (బాలయోగి వారధి) బ్రిడ్జి వద్ద భవిష్యత్తు గ్యారంటీ చైతన్య రథయాత్రకు ఐ పోలవరం మండలం ముమ్మిడివరం కాట్రేనికోన మండలాలకు చెందిన తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు భారీ ఎత్తున తరలివచ్చి అపూర్వ రీతిలో స్వాగతం పలికారు. పాసింజర్ బాలయోగ ఘాటు వద్ద భారీ ఎత్తున బాణాసంచా కాల్చి తెలుగుదేశం పార్టీ జిందాబాద్ చంద్రబాబు, లోకేష్, బుచ్చిబాబు నాయకత్వం వర్ధిల్లాలంటూ పెద్ద ఎత్తున నినాదాలు చేశారు. ఈ ర్యాలీతో పసుపు మయంగా మారిన ఐలాండ్, పశువులంక వైయస్సార్ వారధి వద్ద కూడా తెలుగుదేశం పార్టీ జెండాలతో వంతెన రెపరెపలాడింది. పసుపు మయంగా అయిపోయింది. 216 జాతీయ రహదారి యానం ఎదురులంక నుండి ముమ్మిడివరం వరకు తెలుగుదేశం పార్టీ ర్యాలీ వాహనాలతో నిండిపోయింది. కొంతసేపు ట్రాఫిక్ నిలిచిపోయింది. ముమ్మిడివరం సీ.ఐ కొండయ్యఐ పోలవరం, ముమ్మిడివరం, కాట్రేనికోన ఎస్.ఐలు ట్రాఫిక్‌ని క్రమబద్ధీకరించారు.

# జిల్లా కలెక్టర్ వారికి ఫిర్యాదు చేసినా న్యాయం జరగలేదంటున్న వర్తక సంఘం

**పి.గన్నవరం, జులై 10, (ప్రభాతవార్త):** మండలంలో శ్రీ సీతారామ వర్తక సంఘంకి 1999వ సంవత్సరంలో పి.గన్నవరం గ్రామ పంచాయతీవారు 5 సెంట్ల ప్రభుత్వ భూమిని తీర్మానం చేసి ఇచ్చారు. ఆ 5 సెంట్ల భూమిని రైసుమిల్ యజమాని ఆక్రమించుకున్నారంటూ ఆవేదన వ్యక్తం చేస్తున్న వర్తక సంఘం.సుమారు 23సంవత్సరాలుగా వర్తక సంఘం స్వాధీనంలో ఉన్న భూమిని రైసుమిల్ యజమాని ఖబ్జా చేసారని స్థానిక తహసీల్దార్‌కి, మండల అభివృద్ధి అధికారి వారికి, పంచాయతీ సర్పంచ్, సెక్రెటరి వారికి పిర్యాదు చేసినా అధికారులు ఎవరూ పట్టించుకోలేదని వర్తక సంఘంవారు ఆవేదన వ్యక్తం చేసారు. జిల్లా కలెక్టర్ వారికి గత సోమవారం గ్రీవెన్స్ సెల్‌కి ఫిర్యాదు చేసిన ఏ విధమైన స్పందన రాలేదటున్న శ్రీ సీతారామ వర్తక సంఘం. కనుక ఈరోజు వర్తకులు అందరూ షాపులు మూసి ర్యాలీగా వర్తక సంఘం స్థలం వద్దకు వెళ్లి, అక్కడ నుండి పాదయాత్రగా తహసీల్దారు గ్రీవెన్స్ సెల్‌కి



మరొక్కసారి ఫిర్యాదు చేసిన వర్తక సంఘం సభ్యులు. మా 5 సెంట్ల భూమిని జిల్లా సర్వేయర్ ద్వారా సర్వే చేసి మాకు ఇప్పించవలసిందిగా ప్రభుత్వాన్ని కోరుచున్నామన్నారు.


# క్రైస్తవులపై దాడులను ఆపాలంటూ జిల్లా పాస్టర్స్ ఫెల్లోషిప్ శాంతి ర్యాలీ...కలెక్టర్‌కు వినతిపత్రం




**అమలాపురం కలెక్టరేట్, జులై 10, (ప్రభాతవార్త):** మణిపూర్‌లో మే 3న క్రైస్తవులయిన కుకీ తెగ ప్రజలపై జరిగిన హింసా కాండనకు నిరసనగా డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా, మండల పాస్టర్స్ ఫెల్లోషిప్ శాంతి ర్యాలీ చేశారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షులు కార్ల డేవిడ్ కోమనపల్లి మాట్లాడుతూ మణిపూర్ సంఘటనలో దాదాపు 249 చర్చలు ధ్వంసమవడమే కాకుండా వందలాది మంది మరణించారని ఆవేదన వ్యక్తం చేశారు. అతి పెద్ద రాజ్యాంగం ఉన్న భారతదేశంలో పాస్టర్స్‌కు రక్షణ కరువైందన్నారు. ఇకపై దేశంలో ఇలాంటి అరాచకాలు జరగకుండా క్రైస్తవులకు రక్షణ కల్పించాలని విన్నవించారు. అనంతరం కలెక్టర్‌కు పాస్టర్స్ వినతిపత్రం సమర్పించారు. ఈ కార్యక్రమంలో స్పర్జన్ రాజు, యోషావు, అబ్రహం పిన్ని, ఇమోనియెల్, పరంజ్యోతి, శ్యాంసన్ తదితరులు పాల్గొన్నారు.

# కామరాజుపేటలో స్మశాన వాటిక దుస్థితి

**గోకవరం, జులై 10, (ప్రభాతవార్త):** కామరాజుపేట గ్రామంలో స్మశాన వాటిక అభివృద్ధి లేకపోవడంతో అధ్వానంగా మారింది. చిన్నపాటి వర్షం పడితే చాలు కాలువలను తలపిస్తుంది. కామరాజుపేట గ్రామంలో ఉన్న స్మశాన వాటిక సుమారుగా 12 కులస్తులకు సంబంధించి కానీ ఇప్పటివరకు ఏ నాయకులు గానీ, అధికారులు గానీ పట్టించుకోకపోవడం దురదృష్టకరమైన విషయం. ప్రతి సంవత్సరం వర్షం పడితే తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని కామరాజుపేట గ్రామస్తులు చెబుతున్నారు. ఎవరైనా మరణిస్తే దహన సంస్కారాలు చేయడానికి నరకం చూస్తున్నామని అంటున్నారు. దీనిపై అధికారులు ప్రజాప్రతినిధులు వెంటనే స్పందించి కామరాజుపేట గ్రామంలో ఉన్న స్మశాన వాటికలో అభివృద్ధి పనులు



చేపట్టాలని మాజీ జడ్పిటిసి పాలూరి బోసు బాబు కోరారు.

## కెమెరా సృష్టికర్తకు ఘన నివాళులర్పించిన పి.గన్నవరం ఫోటోగ్రాఫర్స్



**పి గన్నవరం, జులై 10, (ప్రభాతవార్త):** కెమెరా సృష్టికర్త లూఎస్ డాగురె 124వ వర్ధంతి సందర్భంగా స్థానిక అక్విడేట్ వద్ద గల ఆయన విగ్రహానికి పి గన్నవరం మండల ఫోటోగ్రాఫర్లు పూలమాల అలంకరణ చేసి నివాళులర్పించారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మా దేవుడు లూయిస్ డాగురె గారి కనుగొన్న కెమెరా వల్ల ఈరోజు ఫోటోగ్రాఫర్లు జీవనోపాధి సాగిస్తున్నారన్నారు ఆయన వర్ధంతి, జయంతి పండగలా జరుపుకుంటామని తెలియజేశారు ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు పసుపులేటి శివశంకర ప్రసాద్ తోట రామకృష్ణారావు గూటం శ్రీనివాసరావు కడలి శ్రీనివాసరావు పెనుమాల బాలాజీ చిట్టూరి రాంబాబు తామరపల్లి రాజా శవ్వాకుల ఉమామహేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

## వారియర్స్ మార్క్ ఇండియన్ కుంగ్ ఫు విద్యార్థుల ప్రతిభ

### - ఫస్ట్ నేషనల్ కుంగ్ ఫు పోటీల్లో పతకాల పంట



**రావులపాలెం, జులై 10, (ప్రభాతవార్త):** నేషనల్ కుంగ్ ఫు పోటీల్లో రావులపాలెం వారియర్స్ మార్ట్స్ ఇండియన్ కుంగ్ ఫు అకాడమీ విద్యార్థులు పథకాలు సాధించినట్లు మాస్టర్ కె సత్తిబాబు తెలిపారు. ఈ సందర్భంగా సోమవారం ఏర్పాటుచేసిన పాత్రికేయుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఈ నెల తొమ్మిదిన ఎస్ ఎం కుంగ్ ఫూ ఆధ్వర్యంలో రాజమహేంద్రవరంలో నిర్వహించిన ఫస్ట్ నేషనల్ కుంగ్ ఫు పోటీల్లో సీనియర్ బ్లాక్ బెల్ట్ విభాగంలో పి నాని బాబు ఛాంపియన్‌గా నిలిచారని, జూనియర్ కటాస్ విభాగంలో కర్రి సాయి చరణ్, భావన ఆదిత్య ప్రథమ స్థానంలో నిలువగా, బాలికల విభాగంలో భావన, లాస్య ప్రథమ స్థానంలో నిలిచారని, బాలుర జూనియర్ స్పేరింగ్ విభాగంలో సాయి, లక్కీలు, వైట్ బెల్ట్ విభాగంలో వి కిరణ్, జీవన్ కుమార్‌లు ప్రథమ స్థానంలో నిలిచారన్నారు, యెల్లో, ఆరెంజ్ బెల్ట్ విభాగాల్లోనూ తమ విద్యార్థులు ప్రథమ ద్వితీయ స్థానాలు కైవసం చేసుకున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా ప్రతిభ కనబరచిన విద్యార్థులను డా.గొలుగూరి వెంకటరెడ్డి (విక్టరి), సిఆర్సి అధ్యక్ష, కార్యదర్శులు తాడి నాగ మోహనరెడ్డి, కర్రి అశోక్ రెడ్డి, స్పోర్ట్స్ డైరెక్టర్ నల్లమిల్లి రాఘవరెడ్డి కోచ్ శివ తదితరులు అభినందించారు.


## వర్మా.. అబద్ధమే నీ నైజమా..ఆత్మ ఉంటే పరిశీలన చేసుకో..

### మాజీపై తాజా మండిపాటు



**యు.కొత్తపల్లి, జులై 10, (ప్రభాతవార్త):** దివంగత మాజీ ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్ రెడ్డి హయాంలో మంజూరు చేసిన నిధులతో ఉప్పాడ తీర ప్రాంత కోతను అరికట్టడానికి జియో ట్యూబ్ నిర్మిస్తే టిడిపి ప్రభుత్వం హయాంలో నిర్మించినట్టు ఫ్లెక్సీ పెట్టించుకోవడం మీకు సిగ్గు అనిపించడం లేదా వర్మా.. అబద్దాలే నీ నైజమా.. అంటూ పిఠాపురం ఎమ్మెల్యే పెండెం దొరబాబు మాజీ ఎమ్మెల్యే వర్మపై మండిపడ్డారు. మండలంలోని ఉప్పాడ తీర ప్రాంతంలో ఒక ఫ్లెక్సీకి సంబంధించి సోమవారం నిర్వహించిన విలేకరుల సమావేశంలో వర్మను ఉద్దేశించి మాట్లాడారు. రాజకీయాల కోసం దిగజారి ప్రవర్తించడం నీకే చెల్లిందంటూ ఎద్దేవా చేశారు. జియో ట్యూబు ఎవరు కాలంలో నిర్మించారో కనీస అవగాహన లేకుండా నీవు నీ నాయకులు ప్రవర్తించిన తీరు సిగ్గుచేటు అన్నారు. స్వర్గీయ రాజశేఖర్ రెడ్డి నిర్మించిన జియో ట్యూబు చంద్రబాబు నాయుడు సీఎంగా ఉన్నప్పుడు నిర్మించారనడం సిగ్గు అనిపించలేదా అంటూ ప్రశ్నించారు. అబద్ధపు, అసత్య ప్రచారాలతో నియోజకవర్గ ప్రజలను, మత్స్యకారులను ఇంకెన్నాళ్ళో మోసగించలేవన్నారు. ప్రజలు ఓటుతో నీకు బుద్ధి చెప్పే రోజు తొందరలోనే ఉందన్నారు. హార్బర్ నేనే తీసుకొచ్చానంటూ, జియో ట్యూబు టిడిపి హయాంలోనే నిర్మించాము అంటూ చెప్పుకోవడానికి మీకు సిగ్గు లేదా? ఇకనైనా రాదా అంటూ ప్రశ్నించారు. నీకు ఆత్మ అనేది ఉంటే పరిశీలన చేసుకోవాల్సిందిగా సూచించారు. కార్యక్రమంలో మండల సచివాలయాల కన్వీనర్ ఉమ్మడి జాన్, వైఎస్ఆర్ సీపీ మండల అధ్యక్షుడు ఆనాల సుదర్శన్, మండల వ్యవసాయ అభివృద్ధి కమిటీ అధ్యక్షుడు జ్యోతుల బాబులు తదితరులు ఉన్నారు.

## అనుమానాస్పద స్థితిలో వ్యక్తి మృతి



**గోపాలపురం, జులై 10, (ప్రభాతవార్త):** అనుమానాస్పద స్థితిలో వ్యక్తి మృతి చెందిన సంఘటన గోపాలపురంమండలం కరిచర్ల గూడెంలో సోమవారం చోటు చేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం సోమవారం కరిచేర్లగూడెం గ్రామానికి చెందిన వీరంకి వెంకన్న బాబు (36) ఆదివారం అదే గ్రామానికి చెందిన చెన్నంశెట్టి సూర్యారావు పొలంలో కొత్తగా బోర్ వేసుకున్న సందర్భంగా విందు భోజనం ఏర్పాటు చేశారు. ఆ విందు భోజనానికి వెళ్లి అధికంగా మద్యం సేవించి తన ఇంటి వద్దకు వచ్చి వరండాలో మద్యం మత్తులో పడిపోయాడు. విషయం గ్రహించిన స్థానికులు వెంటనే స్థానిక ఆర్ఎంపి వైద్యులను పిలిపించి చూపించగా అప్పటికే మృతి చెందినట్లు గుర్తించారు. తన భార్య పోచమ్మ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై కే.రామకృష్ణ తెలిపారు.మృతునికి ఇద్దరు పిల్లలు ఉన్నట్లు తెలిపారు. శవ పంచనామా నిమిత్తం కొవ్వూరు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.

## 172/3 లో గృహ నిర్మాణాలు చేపట్టవద్దు

**రౌతులపూడి, జూలై 10, (ప్రభాతవార్త):** హైకోర్టు ఉత్తర్వుల మేరకు మండలంలోని ములగపూడిలో సర్వేనెంబర్ 172/3 లో ఎటువంటి గృహ నిర్మాణాలు చేపట్టవద్దని తహసీల్దార్ జి బీమారావు తెలిపారు. అతిక్రమించి నిర్మాణాలు చేపడితే చర్యలు ఉంటాయన్నారు. కార్యాలయ ముద్ర లేకుండా ఉన్న ఎల్పీసీలు నకిలీగా పరిగణిస్తామన్నారు. గత ఎల్పిసిలపై రికార్డు పరిశీలిస్తామన్నారు.

## అంగన్వాడి సహాయకురాలు పోస్టులకు దరఖాస్తు చేసుకోవాలి

**జగ్గంపేట, జూలై 10, (ప్రభాతవార్త):** సమగ్ర శిశు అభివృద్ధి సేవా పథకం ఐసిడిఎస్ జగ్గంపేట ప్రాజెక్టులో ఖాళీగా ఉన్న అంగన్వాడి సహాయకురాలు పోస్టులకు దరఖాస్తు చేసుకోవాలని సిడిపిఓ పూర్ణిమ తెలిపారు. శనివారం ఆమె విలేకరులతో మాట్లాడుతూ జగ్గంపేట ప్రాజెక్టు పరిధిలో ఉన్న వీరవరం సెంటర్ 7 లో ఓసి మహిళ, ఎస్ఆర్ పేట సెంటర్ 2లో ఓసి మహిళ, రామవరం సెంటర్ 3లో ఎస్సీ మహిళా రిజర్వేషన్లు కలిగిన అభ్యర్థులు దరఖాస్తు చేసుకోవాలన్నారు. దరఖాస్తులను ఈనెల 8 నుంచి 17 తేదీలోపు ప్రాజెక్ట్ కార్యాలయంలో అందజేయాలన్నారు. దరఖాస్తు చేసుకున్న మహిళలు జూలై 1 తేదీ 2023 నాటికి 21 సంవత్సరం నిండి 35 సంవత్సరాలలోపు ఉన్నవారు అర్హులు అన్నారు. అభ్యర్థులు పదవ తరగతి ఉత్తీర్ణులై ఉండాలని, స్థానికంగా ఆయా ఏరియాలో నివాసం ఉండాలన్నారు. ఈ అవకాశాన్ని అర్హులైన అభ్యర్థులు వినియోగించుకోవాలని సిడిపిఓ కోరారు.

## సోషల్ మీడియాలో తప్పుడు పోస్టింగ్‌లు పెట్టిన వాలంటరీపై చర్యలు తీసుకోవాలి



**అంబాజీపేట, జూలై 10, (ప్రభాతవార్త):** జనసేన పార్టీ అధినేత పవన్ కళ్యాణ్‌పై సోషల్ మీడియాలో తప్పుడు పోస్టింగులు పెట్టిన వలంటీర్‌పై చర్యలు తీసుకోవాలని జన సైనికులు కోరారు. జనసేన పార్టీ మండల శాఖ అధ్యక్షుడు దొమ్మేటి సాయికృష్ణ ఆధ్వర్యంలో ఎస్సై ఎ.చైతన్య కుమార్‌కు సోమవారం సాయంత్రం ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా ఉమ్మడి తూర్పు జిల్లా జనసేన పార్టీ ఉపాధ్యక్షులు శిరిగినీడి వెంకటేశ్వరరావు మాట్లాడుతూ మండలంలోని కె.పెదపూడికి చెందిన గ్రామ వలంటీర్ పవన్ కళ్యాణ్ పై సోషల్ మీడియాలో పెట్టిన పోస్టులను ఆధారాలతో ఎస్ఐ చైతన్యకుమార్‌కు అందజేశారు. పవన్ కళ్యాణ్‌పై తప్పుడు పోస్టులు పెట్టిన వ్యక్తిపై కేసు నమోదు చేసి, నిందుతుడిని కఠినంగా శిక్షించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మైపాల తాతాజీ, అరిగెల సూరిబాబు, కొర్లపాటి వెంకటేశ్వరరావు, వీరా రవి, చింతపల్లి సీతారామ ప్రసాద్, ములపర్తి రమేష్, గోలకోటి నరేష్, వీరా సత్తిబాబు, బోరుసు రాజా, కొసూరి నాయుడు, మంచాల నోకేష్, కొప్పినీడి సాయిసూర్య, చెల్లే రాజు, సుదాబత్తుల రమేష్, మద్దింశెట్టి విజయ్, బోనగిరి భూషణ నాయుడు, బందన రంగా, సురవరపు సురేష్ తదితరులు పాల్గొన్నారు.

## సాగు చేసుకోలేక పోతున్నామంటూ గోపవరం రైతుల ఆవేదన

### పంటకాలువ పూడికతీత పనులను సర్పంచ్ కుటుంబ సభ్యులు అడ్డుకుంటున్నారంటూ ఆవేదన



**అమలాపురం కలెక్టరేట్, జూలై 10, (ప్రభాతవార్త):** పంట కాలువలోకి మురికినీరు వదలడమే కాకుండా, పూడికతీత పనులను సైతం సర్పంచ్ కుటుంబ సభ్యులు అడ్డు తగులుతున్నారని పలుమార్లు అధికారులకు విన్నవించిన పట్టించుకోకపోవడంతో ఇక చేసేదేమి లేక ఆ గ్రామ రైతులు సాగు చేయలేము, పంట విరామం ప్రకటిస్తామని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. వివరాలలోకి వెళ్తితే ఉప్పలగుప్తం మండలం గోపవరం గ్రామంలో సుమారు 100 ఎకరాలకు సాగునీరు అందించే పంట బోదే ఉంది. ఈ పంట బోదేకు చేరువులో రావులమ్మ చెరువు కొత్తకాలనీ వాసులు మురుగు నీరుని పంట కాలవలోకి కలపడమే కాకుండా, పూడికతీత పనులను సైతం అడ్డుకుంటున్నారని రైతులు ఆవేదన వ్యక్తం చేశారు. సోమవారం డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా కలెక్టర్‌కు స్పందనలో వినతిపత్రం ఇచ్చారు. ఈ సందర్భంగా రైతులు మాట్లాడుతూ పంటబోదేలో ఉన్న వ్యర్థంతో సాగునీరు అందక ఖరీఫ్ సాగు ఆలస్యం అవుతుందని గ్రహించి ఆయకట్టు రైతులందరూ జే సి బితో పూడికతీత పనులు చేయించుకోవడం జరుగుతుందన్నారు. ఈ పంట బోదే చేరువులో ఉన్న సర్పంచ్ కుటుంబ సభ్యులు పనులు జరగకుండా అడ్డుతగులుతున్నారని రైతులు ఆరోపించారు. అధికారులు స్పందించి పూడికతీత పనులు జరిగేలా చూడాలని, లేని పక్షంలో రైతులందరూ పంట విరామం ప్రకటిస్తామని డిమాండ్ చేశారు.

# వైసీపీని వీడి టీడీపీలోకి...



**రావులపాలెం, జూలై 10 (ప్రభాతవార్త) :** రావులపాలెం మండలం వెదిరేశ్వరం గ్రామంలోని జగ్గిరెడ్డి కాలనీకి చెందిన పలువురు వైసీపీ నుంచి తెలుగుదేశం పార్టీలో చేరారు. కొత్తపేట మండలం వాడపాలెంలో సోమవారం టీడీపీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు, కొత్తపేట నియోజకవర్గ ఇన్చార్జి బండారు సత్యానందరావు స్వగృహం వద్ద జరిగిన కార్యక్రమంలో కర్రి వెంకటేశ్వరరావు, మల్లాడి సత్యనారాయణ, అరదాని మద్రాజు, కామాడి సత్యనారాయణ, శీలం రెడ్డియ్య, అయితాబత్తుల నాగేశ్వరరావు, ఇసుకపల్లి రమేష్, కర్రి ధర్మరాజు, దొమ్మేటి శ్రీను, గుబ్బల సూరిబాబు, గుబ్బల కిరణ్, గుత్తుల రామకృష్ణ, కర్రి శ్రీను, నామాల తేజ, నామాల బన్ని, బుర్రా దిలీప్, కర్రి మణికంఠస్వామి, పిల్లి వెంకటరమణ తదితరులు పార్టీలో చేరారు. వారికి బండారు పార్టీ కండువాలు కప్పి సాదరంగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా సత్యానందరావు మాట్లాడుతూ ప్రస్తుత రాష్ట్రంలో చంద్రబాబునాయుడి నాయకత్వం అవసరమని, అందుకు తెలుగుదేశం పార్టీని అధికారంలోకి తీసుకురావాలన్నారు. గతంలో వైసీపీకి పని చేసినా ఈ నాలుగేళ్ల పాలన తరువాత విషయాన్ని గ్రహించి తెలుగుదేశం ప్రభుత్వం అయితేనే అభివృద్ధిని, సంక్షేమాన్ని సమపాళ్లలో చేయగలరని ప్రజలంతా ఆలోచిస్తున్నారన్నారు. చంద్రబాబు నాయకత్వంపై, తనపై నమ్మకంతో పార్టీలో చేరడంతో వెదిరేశ్వరం గ్రామంలో తెలుగుదేశం పార్టీ మరింత బలోపేతం అయ్యిందన్నారు. వీరి చేరికతో గ్రామంలో పూర్తిస్థాయి మెజారిటీ సాధిస్తామన్నారు. తెలుగుదేశం ప్రభుత్వ హయాంలో వెదిరేశ్వరం గ్రామాన్ని అభివృద్ధి చేసామని, టీడీపీ అధికారంలోకి రాగానే పూర్తి స్థాయిలో గ్రామాన్ని అభివృద్ధి చేస్తామని చెప్పారు. పార్టీలో చేరిన వారంతా ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు గుత్తుల పట్టాభిరామారావు, చిలువూరి సతీష్ రాజు, సయ్యపురాజు రామకృష్ణంరాజు, సయ్యపురాజు నరసింహారాజు, గంటా సుబ్బారావు, కొప్పిశెట్టి ప్రసాద్, సరిపెల్ల శ్రీనివాసరాజు, సాధనాల శ్రీనివాస్, చిట్టూరి శ్రీను, మాగాపు హరీష్, కుడుపూడి గోవిందు, కుడుపూడి రమణ, నామాల సత్యనారాయణ, నామాల ఆనందరావు, నామాల సుబ్రహ్మణ్యం, నామాల సూరిబాబు తదితరులు పాల్గొన్నారు.

# యానాంలో జాబ్ మేళ పలువురు అభ్యర్థుల ఎంపిక

**యానం, జూలై 10, (ప్రభాతవార్త):** యానం నియోజకవర్గం యానం సాంకేతిక విద్యకు ప్రాధాన్యతను ఇవ్వడం ద్వారా త్వరగా ఉపాధి అవకాశాలు రావడానికి అవకాశం ఉందని అధిధంగా జీవితంలో స్థిరపడటానికి ఒక అవకాశమని పరిపాలన అధికారి మునిస్వామి పేర్కొన్నారు.సోమవారం స్థానిక నేతాజీ సుభాష్ చంద్రబోస్ ప్రభుత్వ ఐటిఐలో జరిగిన జాబ్ మేళా సందర్భంగా ఏర్పాటుచేసిన కార్యక్రమంలో ఆయన ముఖ్యఅతిధిగా మాట్లాడారు. విద్యార్థిస్థాయిలోనే ఉపాధి మార్గాలను చూపించే కోర్సులకు ప్రాధాన్యతనివ్వాలన్నారు. అనంతరం నిర్వహించిన జాబ్ మేళాలో అవిష్కార్ ఇంజనీర్ సంస్థ, ప్రీమియర్ సోలార్ ప్రైవేట్ లిమిటెడ్ తదితర సంస్థలు హాజరయ్యాయి. ఈ సందర్భంగా ఐటిఐలో 42 మంది విద్యార్థులు, డిప్లమోనుంచి ముగ్గురు విద్యార్థులు, బిటెక్లో 80 మంది విద్యార్థులు ఉద్యోగాలు పొందారు. ఈ కార్యక్రమంలో ఎస్పీ రఘునాయగం, కంపెనీల హెచ్ ఆర్ లు జానీబాషా, జి కమల్, ఇన్చార్జి ప్రిన్సిపాల్ సిహెచ్ కృష్ణసుధాకర్, వాసంశెట్టి ఆనంద్, లంక ప్రసాదరావు, యాళ్ల నారాయణరావు పాల్గొన్నారు.

యానాం రాయల్ రిక్రియేషన్ క్లబ్ లో ఆకస్మిక తనిఖీలు

యానం జూలై 10, ప్రభాతవార్త: యానం నియోజకవర్గం



అడవిపాలెంలో ఉన్న రాయల్ రిక్రియేషన్ క్లబ్ లో శనివారం రాత్రి పరిపాలన అధికారి మునిస్వామి, ఎస్పీ రఘునాయగం ఇంచార్జ్ మునిసిపల్ కమిషనర్ ల బృందం అకస్మికంగా తనిఖీలు నిర్వహించారు. రాయల్ క్లబ్‌లో మద్రాస్ హైకోర్టు ఆర్డర్స్‌కి వ్యతిరేకంగా కార్యక్రమాలు జరుగుతున్నట్లు ఫిర్యాదు రావడంతో రెవెన్యూ మరియు పోలీసులతో అధికారులు బృందం తనిఖీలు చేశారు. ఈ తనిఖీల్లో ఎటువంటి చట్టవ్యతిరేక ఉల్లంఘనలు క్లబ్ వారు చేయడం లేదు అని, మద్రాస్ హైకోర్టు ఆర్డర్స్ ప్రకారం క్లబ్‌లో వ్యవహారాలు జరుగుతున్నాయి అని పరిపాలనాధికారి తెలిపారు.

# మలిదశ పోరాటానికి సన్నద్ధం : పెన్షనర్స్ అసోసియేషన్



**అమలాపురం, జూలై 10, (ప్రభాతవార్త):** స్టేట్ గవర్నమెంట్ పెన్షనర్స్ అసోసియేషన్, కోనసీమ జిల్లా అమలాపురం బ్రాంచ్ మంత్లీ సమావేశం ఏ వి ఆర్ నగర్ పెన్షనర్స్ భవన్ వద్ద జిల్లా అధ్యక్షులు పి కృష్ణశాస్త్రి అధ్యక్షతన జరిగింది.కార్యదర్శి నివేదికను జిల్లా ప్రధాన కార్యదర్శి కెకెవి నాయుడు, ఆర్థిక నివేదికను జిల్లా ట్రెజరర్ జె యస్ శర్మ ప్రవేశ పెట్టారు. పెన్షనర్స్ సమస్యల సాధనకై స్టేట్ గవర్నమెంట్ పెన్షనర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో మూడు దశలలో నిరసన కార్యక్రమాలు చేపట్టినప్పటికీ ప్రభుత్వం నుండి స్పందన లేకపోవడంతో 4వ దశ నిరసనకు పెద్ద ఎత్తున పెన్షనర్స్ తరలి వెళ్ళాలని పిలుపు ఇచ్చారు. పలు సమస్యలపై ప్రభుత్వాన్ని కోరుతూ తీర్మానాలు చేయడం జరిగింది. సాలీనా రెండున్నర లక్షల ఆదాయం ఉన్న వారు ఇన్కమ్ టేక్స్ చెల్లింపు లేకపోయినప్పటికీ ఈ నెలాఖరు లోపున ఇ రిటరన్స్ ఆన్లైన్‌లో సమర్పించాలని, టేక్స్ పరిధిలో ఉన్న పెన్షనర్స్ టేక్స్ ముందుగా మదింపు చేసుకొని తాము కట్టవలసిన టేక్స్ తమ పెన్షన్ నుండి ప్రతీ నెల వాయిదాల రూపంలో చెల్లించాలని, సేవింగ్స్ ఉన్నవారు ఓల్డ్ రీజియమ్ మిగిలిన వారు న్యూరీజియమ్‌కు ఆప్షన్ ఇచ్చుకోవడం మంచిదని సమావేశం తెలిపింది.11వ పి ఆర్ సి లో 10 నుండి 7 శాతంకు తగ్గించిన అడిషనల్ క్వాంటమ్ ఆఫ్ పెన్షన్ ఆనామలి సవరించాలని, తెలంగాణాలో ఇస్తున్నట్లుగా 15 శాతం చెల్లించాలని తీర్మానించారు. 12వ పే కమిషన్ వెంటనే ఏర్పాటు చేయాలని, జులైనుండి ఐ ఆర్ ప్రకటించాలని, 2018 నుండి పెన్షనర్స్‌కు ప్రభుత్వం బకాయి ఉన్న పిఆర్‌సి అరియర్స్, డిఆర్ అరియర్స్ తక్షణం చెల్లించాలన్నారు. రాబోవు 4 సంవత్సరాలలో 16క్వార్టర్ల వాయిదాలలో పెన్షనర్స్ ఇస్తామనడం సమంజసం కాదని సమావేశం తెలిపింది. హెల్త్ కార్డులపై పూర్తి స్థాయిలో వైద్యం కేష్ లెస్ పద్ధతిలో ఆరోగ్యశ్రీలో వలే అమలు చేయాలని కోరారు. సమావేశంలో అసోసియేట్ అధ్యక్షులు యం సాయివరప్రసాద్, చిక్కం సూర్యనారాయణ, టి వి శర్మ, ప్రకాశం, రంకిరెడ్డి కాశీ విశ్వనాద్, యస్ పద్మావతి, కళ్యాణం వివి సత్యనారాయణ తదితరులు ప్రసంగించారు.

# గడప గడపకు సంక్షేమ పథకాలు : డాక్టర్ శ్రీకాంత్

**అమలాపురం రూరల్, జూలై 10, (ప్రభాతవార్త):** గడిచిన నాలుగు సంవత్సరాల వైయస్సార్ కాంగ్రెస్ ప్రభుత్వ పాలనలో గడపగడపకు అనేక సంక్షేమ పథకాలు అందిస్తూ వస్తున్న ఘనత రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డికే దక్కుతుందని రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పినిపే విశ్వరూప్ తనయుడు డాక్టర్ పినిపే శ్రీకాంత్ కొనియాడారు. అటువంటి జగనన్నను మర్చిపోకుండా గుర్తుపెట్టుకోవాలంటూ సంక్షేమ పథకాల లబ్దిదారులకు సూచించారు. అమలాపురం రూరల్ మండలం వన్నెచింతలపూడి గ్రామంలో కొనసాగుతున్న గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో సోమవారం కూడా డాక్టర్ శ్రీకాంత్ పాల్గొన్నారు. ప్రజా ప్రతినిధులు, ఉద్యోగులతో కలిసి ఆయన ఇంటింటికి వెళ్లి ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాల గురించి వివరించారు. అంతేకాకుండా అడిగిమరీ వారి సమస్యలను తెలుసుకున్నారు. గృహాలు నిర్మించుకునేందుకు రుణాలు మంజూరు చేయించాలంటూ పలువురు కోరడంతో డాక్టర్ శ్రీకాంత్ సానుకూలంగా స్పందించారు. గ్రామ శివారు ఉండడం వల్ల తమకు త్రాగునీరు సౌకర్యం కల్పించలేదని, మీరైనా చొరవ తీసుకొని మంచినీరు ఇప్పించాలంటూ ఒక వృద్ధురాలు డాక్టర్ శ్రీకాంత్‌కు మొరపెట్టుకుంది. వచ్చి వెళుతున్నారే తప్ప తమ సమస్యను ఇంతవరకు ఏ ఒక్కరు పట్టించుకోలేదని, మీరైనా సమస్యకు పరిష్కారం చూపాలని వేడుకుంది. దాంతో స్పందించిన శ్రీకాంత్ వన్నెచింతలపూడి గ్రామానికి అనుకుని ఉన్న చిందాడ



గరువు నుండి త్రాగునీటి సౌకర్యం కల్పించేలా చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. ఆ గ్రామంలో గల రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ విగ్రహాలకు శ్రీకాంత్ పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ కుడుపూడి భాగ్యలక్ష్మి, జడ్పీటీసీ పందిరి శ్రీహరి రామ్ గోపాల్, గెద్దం సంపదరావు, గోదావరి సెంట్రల్ డెల్టా బోర్డ్ చైర్మన్ కుడుపూడి వెంకటేశ్వర, రాష్ట్ర బీసీ కార్పొరేషన్ డైరెక్టర్ కరెళ్ళ రమేష్ బాబు, ఎంపీటీసీ పరమటి నాగమణి విష్ణు ప్రసాద్, మండల కో ఆప్షన్ సభ్యులు మొసలి స్వర్ణ రాజు, వైకాపా గ్రామ కమిటీ అధ్యక్షులు పరమట గోపాలరావు, కుంచే వెంకటేశ్వరరావు, ఏపీఎం రమణ తదితరులు పాల్గొన్నారు.

## పేదల సంక్షేమమే టిడిపి పార్టీ లక్ష్యం : జ్యోతుల నెహ్రూ



**జగ్గంపేట, జూలై 10, (ప్రభాతవార్త):** పేదల సంక్షేమమే టిడిపి పార్టీ లక్ష్యమని టిడిపి రాష్ట్ర ఉపాధ్యక్షులు జ్యోతుల నెహ్రూ అన్నారు. సోమవారం స్థానిక ఎన్టీఆర్ విగ్రహం వద్ద అన్నా క్యాంటీన్ లో అన్నదానం నిర్వహించారు. ఈ అన్నదానానికి టిడిపి నాయకులు రేసు రవణ, గొర్రెల వీరబాబు, వాన శెట్టి శ్రీను ఆర్థిక సహాయంతో ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా జ్యోతుల నెహ్రూ మాట్లాడుతూ గత ప్రభుత్వంలో పేదవారికి ఆకలి తీర్చాలని ఉద్దేశంతో చంద్రబాబు అన్న క్యాంటీన్‌లు నిర్వహిస్తే ఈ వైసీపీ ప్రభుత్వం వచ్చిన తర్వాత వాటిని రద్దు చేయడం కూల్చివేయడం దురదృష్టకరమన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్వీఎస్ అప్పలరాజు, పోతుల మోహనరావు, కన్నబాబు, కొత్త కొండబాబు, పాలకుర్తి ఆదినారాయణ, దాపర్తి సీతారామయ్య, రాయి సాయి, కంచుమర్తి రాఘవ, దేగల సత్తిబాబు, కుంచే రామకృష్ణ, ఎండి కాజా, నేదూరి గణేష్, బోండా రాజేష్, కోడూరి రమేష్, పంపన బోయిన అప్పాజీ, సాంబత్తుల చంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

## పేరూరులో జగనన్న సురక్ష



**అమలాపురం రూరల్, జూలై 10, (ప్రభాతవార్త):** అమలాపురం రూరల్ మండలం పేరూరు పంచాయితీ పరిధిలోని మూడు సచివాలయాల్లో సోమవారం జగనన్న సురక్ష కార్యక్రమాలు నిర్వహించారు. అనారోగ్యం కారణంగా గ్రామ సర్పంచ్ దాసరి అరుణాదేవిడ్ హాజరు కాకపోవడంతో ఆస్థానంలో ఉప సర్పంచ్ కుడిపూడి సత్యనారాయణ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమాలకు ఎంపీపీ కుడుపూడి భాగ్యలక్ష్మి, జెడ్పీటీసీ పందిరి శ్రీహరి రామ్ గోపాల్‌లు ముఖ్య అతిధులుగా హాజరై ప్రసంగించారు. ఎంపీడీవో కె వెంకటేశ్వరరావు, తహశీల్దార్ పరమట శ్రీపల్లవి, ఈవోపిఆర్డీ మల్లికార్జునరావుల పర్యవేక్షణలో జగనన్న సురక్ష కార్యక్రమాలు జరిగాయి. అనంతరం అర్హులైన వారందరికీ వివిధ ధ్రువీకరణ పత్రాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో పంచాయితీ కార్యదర్శి ఆర్‌ఎస్ఎస్ సూరపరాజు, దాసరి డేవిడ్, ఎంపీటీసీ చొల్లంగి సుబ్రామ్ తదితరులు పాల్గొన్నారు.

## వాలంటీర్లపై చేసిన అనుచిత వ్యాఖ్యలను నిరూపించాలి



**అంబాజీపేట, జూలై 10, (ప్రభాతవార్త):** జనసేన పార్టీ అధినేత పవన్ కళ్యాణ్ వలంటీర్లపై చేసిన అనుచిత వ్యాఖ్యలను నిరూపించాలని, లేని పక్షంలో బహిరంగ క్షమాపణ చెప్పాలని అంబాజీపేట మండల వలంటీర్ల జేఏసీ నాయకులు డిమాండ్ చేశారు. స్థానిక నాలుగు రోడ్ల సెంటర్లో మండల వలంటీర్ల ఆధ్వర్యంలో పవన్ కళ్యాణ్ వలంటరీ వ్యవస్థపై చేసిన వ్యాఖ్యలు పట్ల సోమవారం నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వలంటీర్లను కించపరుస్తూ మాట్లాడిన పవన్‌పై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. అనంతరం ర్యాలీగా స్థానిక పోలీస్ స్టేషన్కు వెళ్లి ఎస్సై ఎ.చైతన్య కుమార్కు డిమాండ్లతో కూడిన వినతి పత్రాన్ని అందజేశారు.

## ఛలో కాకినాడ... స్కూల్స్ మూసివేత



**రౌతులపూడి, జూలై 10 (ప్రభాత వార్త):** అంగన్వాడి కేంద్రాల టీచర్లు, సహాయకులు తమ సమస్యలపై చలో కాకినాడ తరలి వెళ్లారు. దీంతో ఆయా అంగన్వాడి కేంద్రాలు మూసివేశారు. రెండు రోజులపాటు సమస్యల పోరాటానికి వెళ్ళామని, సెలవుగా రికార్డులో నమోదు కావడంతో జీతం కట్ అవుతుందని ఆ సంఘ నాయకురాలు రత్నకుమారి తెలిపారు. అంగన్వాడి కేంద్రాలకు వచ్చే పిల్లలకు ఈ రెండు రోజులు పోషకాహారం ఎవరందిస్తారని, ఆటపాటలు, అక్షరాలు ఎవరు నేర్పుతారని పలువురు బహిరంగంగా ప్రశ్నిస్తున్నారు. ఇలాగైతే పిల్లల భవిష్యత్తు ఎలా అని నిట్టూరుస్తున్నారు.



## యాషెస్ 2023: ధోనీ రికార్డు బద్దలు కొట్టిన బెన్ స్టోక్స్!

**న్యూఢిల్లీ:** యాషెస్ సిరీస్‌లో ఇంగ్లండ్ తొలి విజయం సాధించింది. హెడింగ్లే వేదికగా జరిగిన మ్యాచ్‌లో మూడు వికెట్ల తేడాతో గెలిచింది. దీంతో ఆస్ట్రేలియా ఆధిక్యం 2 ,1 తగ్గింది. ఇదే జోరు కొనసాగించి నాలుగో టెస్టులో కూడా గెలవాలని ఇంగ్లండ్ అనుకుంటోంది. మూడో టెస్టు విజయంతో ఇంగ్లండ్ కెప్టెన్ బెన్ స్టోక్స్ అరుదైన రికార్డు సాధించాడు. ఈ క్రమంలో టీమిండియా లెజెండ్ ఎంఎస్ ధోనీ రికార్డును బద్దలుకొట్టాడు. హెడింగ్లేటెస్టులో ఇంగ్లండ్ 251 పరుగుల టార్గెట్‌ను కేవలం 50 ఓవర్లలోనే ఛేజ్ చేసింది.దీంతో అత్యధిక సార్లు 250 స్కోర్లను ఛేజ్ చేసిన జట్టు కెప్టెన్‌గా బెన్‌స్టోక్స్ రికార్డు సృష్టించాడు. స్టోక్స్ కెప్టెన్సీలో ఇలా 250 స్కోరును ఛేజ్ చేయడం ఇంగ్లండ్‌కు ఇది అయిదో సారి కావడం గమనార్హం. ఇంతకు ముందు ఈ రికార్డు ఎంఎస్‌ధోనీ పేరిట ఉండేది. ధోనీ హయాంలో భారత జట్టు నాలుగు సార్లు 250 పరుగుల టార్గెట్‌ను ఛేజ్ చేసింది. ఇక మ్యాచ్ విషయానికొస్తే ఆసీస్ పేసర్ మిచెల్ స్టార్క్ అయిదు వికెట్లతో చెలరేగాడు. ఒకానొక సమయంలో ఇంగ్లండ్ ఈ మ్యాచ్ గెలవడం అసాధ్యంగా కనిపించింది. అయితే యువ ప్లేయర్ హ్యారీ బ్రూక్ అరుదైన ఇన్నింగ్స్ ఆడాడు. వన్డే తరహాలో బ్యాటింగ్ చేసిన అతను ఈ క్రమంలో అత్యంత తక్కువ బంతుల్లో 1000 టెస్టు పరుగులు పూర్తి చేసిన బ్యాటర్‌గా కూడా రికార్డు సృష్టించాడు. అతనితో పాటు క్రిస్‌వోక్స్ కూడా రాణించాడు. ఇక మార్క్‌వుడ్ కేవలం 8 బంతుల్లోనే 16 పరుగులతో అజేయంగా నిలిచాడు. బంతితో కూడా అతను చెలరేగాడు. తొలి ఇన్నింగ్స్‌లో అయిదు వికెట్లు తీసుకున్న అతను రెండో ఇన్నింగ్స్‌లో రెండు వికెట్లతో ఆకట్టుకున్నాడు. దీంతో అతనికే ప్లేయర్ ఆఫ్ ది మ్యాచ్ అవార్డు దక్కింది.

# కెకెఆర్ సంచలన నిర్ణయం



## ముగ్గురు భారత ఆటగాళ్లకు గుడ్‌బై!

**హైదరాబాద్:** ఐపిఎల్ 2024 సీజన్ నేపథ్యంలో కోల్‌కతా నైట్‌రైడర్స్ కీలక నిర్ణయం తీసుకుంది. ఐపిఎల్ 2023 సీజన్ వైఫల్యం నేపథ్యంలో జట్టు ప్రక్షాళనకు శ్రీకారం చుట్టింది. కనీసం ప్లే ఆఫ్స్ కూడా చేరకుండా ఇంటిదారిపట్టడంపై టీమ్ మేనేజ్‌మెంట్ ఆగ్రహంగా ఉంది. మొత్తం 14 మ్యాచ్‌ల్లో 6 విజయాలు మాత్రమే నమోదు చేసిన కెకెఆర్ 12 పాయింట్లతో ఏడో స్థానంతో సరిపెట్టుకుంది. రింకూసింగ్ సెన్సేషనల్ బ్యాటింగ్ మినహా కెకెఆర్ అభిమానులకు సంతోషాన్నిచ్చే అంశం ఒక్కటి కూడా లేదు. కెప్టెన్‌గా నితీశ్ పర్వాలేదనిపించినా స్టార్ ఆటగాళ్ల వైఫల్యం జట్టు ఓటములకు కారణమైంది. ముఖ్యంగా ఆండ్రీరస్సెల్, సునీల్ నరైన్,ఉమేశ్‌యాదవ్, లాకీ ఫెర్గూసన్, లిటన్‌దాస్ పెద్దగా ఆకట్టుకోలేక పోయారు. దాంతో కోల్‌కతా తరచూ టీమ్ కాంబినేషన్‌ను మార్చింది. యువ ఆటగాళ్లు నారయణ్‌జగదీషన్, మన్‌దీప్ సింగ్‌లు కూడా దారుణంగా విఫలమయ్యారు. ఈ క్రమంలోనే కెప్టెన్ శ్రేయస్ అయ్యర్‌తో పాటు ముగ్గురు భారత ఆటగాళ్లపై వేటు వేసేందుకు కెకెఆర్ సిద్ధమయింది. వెన్నుగాయంతో ఆటకు దూరమైన శ్రేయస్ అయ్యర్ ఇంకా కోలుకోకపోవడంతో అతన్ని వేలంలోకి వదిలేయాలని కెకెఆర్ మేనేజ్‌మెంట్ భావిస్తోంది. అతని స్థానంలో మరో భారత ప్లేయర్‌ను తీసుకోవాలనుకుంటోంది. ఐపిఎల్ 2024 సీజన్‌కు అయ్యర్ అందుబాటులో ఉంటే మాత్రమే అతన్ని కొనసాగించనుంది. ఐపిఎల్ 2023 సీజన్‌లో మన్‌దీప్ సింగ్ దారుణంగా విఫలమయ్యాడు. 3 మ్యాచ్‌ల్లో 14 పరుగులు మాత్రమే చేశాడు. దాంతో తుది జట్టు నుంచి మన్‌దీప్ సింగ్‌ను కెకెఆర్ తప్పించింది. ఈ యేడాది డిసెంబర్‌లో జరిగే ఐపిఎల్ 2024 మినీ వేలానికి ముందు అతన్ని కెకెఆర్ వదిలేసే అవకాశం ఉంది. నారయణ్‌జగదీషన్ దేశవాళీ క్రికెట్‌లో మెరుగైన ప్రదర్శన కనబరిచిన జగదీషన్ ఐపిఎల్ 2023 సీజన్‌లో దారుణంగా విఫలమయ్యాడు. 6 మ్యాచ్‌ల్లో 89 పరుగులే మాత్రమే చేశాడు. అత్యధిక స్కోర్ 36 మాత్రమే. ఓపెనర్‌గా ఒక్క ఇన్నింగ్స్ కూడా సరిగ్గా ఆడని జగదీషన్‌ను వదులుకునేందుకు కెకెఆర్ సిద్ధమైంది. ఇప్పటికే వదిలేసుకునే ఆటగాళ్లతో కెకెఆర్ ఓ జాబితాను సిద్ధం చేసుకుంది.



## లక్నో సూపర్‌జెయింట్స్ హెడ్‌కోచ్‌గా ఆసీస్ మాజీ ఓపెనర్..

**న్యూఢిల్లీ:** వచ్చే ఐపిఎల్ సీజన్ కోసం లక్నో సూపర్ జెయింట్స్ ఫ్రాంచైజీ ఇప్పటి నుంచే సన్నాహకాలు మొదలుపెట్టింది. ఇందులో భాగంగా ఆ జట్టు తమ హెడ్‌కోచ్‌ను మార్చాలని యోచిస్తున్నట్లు తెలుస్తోంది. ప్రస్తుతం హెచ్‌కోచ్‌గా ఉన్న ఆండీ ఫ్లవర్ కాంట్రాక్ట్ 2023 సీజన్‌తోనే ముగియడంతో ఆ జట్టు కొత్త కోచ్ అన్వేషణలో పడింది. ఈ పదవి కోసం ఎల్ఎస్‌జి మేనేజ్‌మెంట్ ఆసీస్ మాజీ హెడ్ కోచ్, ఆ జట్టు మాజీ ఓపెనర్ జస్టిన్ లాంగర్ పేరును పరిశీలిస్తున్నట్లు సమాచారం. ఈ విషయంపై లాంగర్ కాని, ఎల్ఎస్‌జి యాజమాన్యం కాని ఎలాంటి ప్రకటన చేయనప్పటికీ, ఇరు వర్గాల మధ్య మంతనాలు జరుగుతున్నట్లు క్రికెట్ సర్కిల్స్‌లో టాక్ వినిపిస్తుంది. ఒకవేళ ఇదే నిజమైతే వచ్చే సీజన్ నుంచి ఎల్ఎస్‌జి హెడ్‌కోచ్‌గా లాంగర్ వ్యవహరించే అవకాశం ఉంది. 52 ఏళ్ల జస్టిన్ లాంగర్ ఆసీస్‌ను 2021 టి20 వరల్డ్‌కప్ విజేతగా, బిగ్‌బాష్ లీగ్‌లో పెర్త్ స్కార్చర్స్‌ను మూడుసార్లు ఛాంపియన్‌గా నిలబెట్టాడు. ఇదిలా ఉంటే కెఎల్ రాహుల్, కృనాల్‌పాండ్యాల నేతృత్వంలో, ఆండీ ఫ్లవర్ ఆధ్వర్యంలో ఎల్ఎస్‌జి గత రెండు సీజన్లలో ఓ మోస్తరు ప్రదర్శనలతో పర్వాలేదనిపించింది. ఈ రెండు సీజన్లలో ఆ జట్టు మూడో స్థానంలో నిలిచింది. వ్యాపార దిగ్గజం సంజీవ్ గోయెంకా కొనుగోలు చేసిన ఎల్ఎస్‌జి ఫ్రాంచైజీకి టీమిండియా మాజీ ఓపెనర్‌గౌతమ్ గంభీర్ మెంటార్‌గా, మోర్నీ మోర్కెల్ బౌలింగ్ కోచ్‌గా, జాంటీరోడ్స్ ఫీల్డింగ్ కోచ్‌గా, విజయ్ దాహియా అసిస్టెంట్ కోచ్‌గా వ్యవహరిస్తున్నారు.



## రోహిత్ ఒక్కడినే విమర్శించడం అన్యాయం: హర్భజన్

**న్యూఢిల్లీ:** వరల్డ్ టెస్ట్ ఛాంపియన్‌షిప్ ఫైనల్లో టీమిండియా ఓటమికి రోహిత్ శర్మ ఒక్కడినే బాధ్యుడిని చేస్తూ విమర్శలు గుప్పించడం సరికాదని మాజీ స్పిన్నర్ హర్భజన్‌సింగ్ అభిప్రాయపడ్డాడు. క్రికెట్ అనేది టీమ్ గేమ్ అని, ఒక్కడి ప్రదర్శనతో ఫలితం రాదని తెలిపాడు. ఆస్ట్రేలియాతో జరిగిన డబ్ల్యుటిసి ఫైనల్లో టీమిండియా ఓటమిపాలైన విషయం తెలిసిందే. రోహిత్ శర్మ కెప్టెన్సీ వైఫల్యంతోనే టీమిండియా ఓటమిపాలైందని భారత దిగ్గజ ఆటగాడు సునీల్ గవాస్కర్‌తోపాటు ఇతర మాజీ క్రికెటర్లు విమర్శలు గుప్పించారు. ఈ వ్యాఖ్యలపై తాజాగా స్పందించిన హర్భజన్‌సింగ్ వాటిని తప్పుబట్టాడు. మరో మూడు నెలల్లో వన్డే ప్రపంచకప్ ఉన్నందున బిసిసిఐ రోహిత్‌కు అన్నిరకాలుగా మద్దతుగా నిలవాల్సిన అవసరముందని హర్భజన్‌సింగ్ అభిప్రాయపడ్డాడు. అప్పుడే కెప్టెన్‌గా అతను సరైన సమయంలో సరైన నిర్ణయాలు తీసుకోగలడని హర్భజన్‌సింగ్ పేర్కొన్నాడు. భారత జట్టుతో పాటు ఐపిఎల్‌లో ముంబై ఇండియన్స్ టీమ్‌లోని ప్రతి ఒక్కరూ రోహిత్ శర్మను ఎంతో గౌరవిస్తారని హర్భజన్‌సింగ్ గుర్తు చేశారు. రోహిత్ శర్మ కెప్టెన్సీపై వస్తున్న విమర్శలు చూస్తున్నా. క్రికెట్ అనేది ఒక జట్టు ఆట. ఒక్క ఆటగాడి ప్రదర్శనతో ఫలితాలు రావు. ఏ ఒక్క ఆటగాడో జట్టును ఉన్నతస్థాయిలో నిలబెట్టలేడు. డబ్ల్యుటిసి ఫైనల్లో టీమిండియా బాగా రాణించలేదు. ఆ ప్రదర్శన గురించి మాట్లాడి ముందుకు సాగాలి. అంతేకానీ ఒక్క రోహిత్‌నే విమర్శించడం అన్యాయం. రోహిత్ మళ్లీ రాణిస్తాడు. బిసిసిఐ తన కెప్టెన్లందరికి ఏ విధంగానైనా మద్దతుగా నిలిచిందో రోహిత్‌కు కూడా అదే విధంగా అండగా నిలవాలి అని హర్భజన్‌సింగ్ బిసిసిఐకి రిక్వెస్ట్ చేశాడు.

## ప్రపంచంలోనే బెస్ట్ ఫీల్డర్ రవీంద్ర జడేజా

**న్యూఢిల్లీ:** టీమ్‌ఇండియాలోనే కాదు ప్రపంచంలోనే బెస్ట్ ఫీల్డర్‌గా గుర్తింపు సాధించిన భారత క్రికెటర్ రవీంద్ర జడేజా. మైదానంలో చురుగ్గా ఫీల్డింగ్ చేయడమే కాకుండా ఆల్‌రౌండర్‌గాను జడేజాకు



పేరుంది. కష్టకాలంలో భారత జట్టును ఓటమి అంచుల నుంచి అతడు గట్టెక్కించిన సందర్భాలు క్రికెట్ అభిమానులకు సుపరిచితమే. జడేజా ఫీల్డింగ్‌కు సంబంధించిన కొన్ని అద్భుతమైన విజువల్స్‌తో ఐసిసి ఓ వీడియోను షేర్ చేసింది.

## చైనా ఆటగాడికి చుక్కలు చూపించిన లక్ష్యసేన్


### కెనడా ఓపెన్ టైటిల్ సొంతం



**న్యూఢిల్లీ:** భారత బ్యాడ్మింటన్ సంచలనం, కామన్వెల్త్ క్రీడల ఛాంపియన్ లక్ష్యసేన్ మరోసారి అదరగొట్టాడు. కెనడా ఓపెన్ పురు =షుల సింగిల్స్ ఫైనల్‌లో ఆల్ ఇంగ్లాండ్ ఛాంపియన్ , చైనాకు చెందిన షై ఫెంగ్‌పై విజయం సాధించాడు. 21,18, 22,20 తేడాతో వరుస గేముల్లో ప్రత్యర్థిని చిత్తుచేసి టైటిల్ సాధించాడు. లక్ష్యసేన్‌కు ఇది రెండో బిడబ్ల్యుఎఫ్ సూపర్ 500 టైటిల్. ప్రపంచ 19వ ర్యాంకర్‌గా ఉన్న లక్ష్యసేన్ ప్రపంచ 10 వ ర్యాంకులో ఉన్న షై ఫెంగ్‌పై అసాధారణ ఆటతీరుతో కెనడా ఓపెన్ టైటిల్‌ను సొంతం చేసుకున్నాడు. అతడిపై 4,2గా ఉన్న రికార్డును ఈ మ్యాచ్‌లో గెలిచి 5,2గా మార్చాడు. ఈ మ్యాచ్‌కు ముందు షై ఫెంగ్‌తో ఆరుసార్లు తలపడ్డ లక్ష్యసేన్ 4 సార్లు పై చేయి సాధించాడు. ఈ మ్యాచ్ విజయంతో ఆధిక్యాన్ని మరింత పెంచుకున్నాడు. 21 యేళ్ల లక్ష్యసేన్‌కు 2023లో ఇదే తొలి టైటిల్ కావడం గమనార్హం. జనవరి 2022లో ఇండియా ఓపెన్ గెలిచిన తర్వాత లక్ష్యసేన్ గెలిచిన రెండో బిడబ్ల్యుఎఫ్ వరల్డ్ టూర్ టైటిల్ ఇదే కావడం విశేషం. తీవ్ర ఒత్తిడిలోనూ లక్ష్యసేన్ అద్భుతంగా రాణించాడు. ఫైనల్‌లో అసాధారణ ఆటతీరుతో సత్తా చాటాడు. ఈ టోర్నీ అసాంతం లక్ష్యసేన్ అద్భుత ఆట తీరును కనబర్చాడు. టోర్నీ ప్రారంభంలోనే నాలుగవ ర్యాంకర్ ఆటగాడు కున్లావుడ్ విటిడ్‌సర్న్‌ను ఓడించి తానేంటో నిరూపించుకున్నాడు. సెమీఫైనల్‌లో నాలుగో సీడ్ జపాన్‌కు చెందిన నిషిమొటోను చిత్తు చేశాడు. వరుస సెట్లలో 21,17, 21, 14తో ఓడించాడు. కేవలం 44 నిమిషాల్లోనే మట్టికరిపించాడు.

## మెటా థ్రెడ్స్ సరికొత్త రికార్డు!

**వాషింగ్టన్, జూలై 10:** థ్రెడ్స్ యాప్ సరికొత్త సంచలనం సృష్టించింది. ఫేస్‌బుక్ పేరెంట్ కంపెనీ మెటా లాంచ్ చేసిన వారంరోజుల్లోపే ఈ యాప్ 100 మిలియన్ల యూజర్లు దాటినట్ల పలు నివేదికలు వెలుగులోకి వచ్చాయి. సోమవారం మధ్యాహ్నానికి 100 మిలియన్ యూజర్లను దాటింది. ట్విట్టర్‌కు ప్రత్యామ్నాయంగా మెటా అధినేత మార్క్ జుకర్ బర్గ్ అనుబంధ సంస్థ ఇన్‌స్టాగ్రామ్ యాప్‌కు లింక్ చేస్తూ థ్రెడ్స్ అనే యాప్‌ను యూజర్లకు అందించారు. యూరోపియన్ యూనియన్ మినహాయించి 100కిపైగా దేశాల యూజర్లు ఈ యాప్‌ను వినియోగించుకునే అవకాశం కల్పించారు. అలా ఈ యాప్ లాంచ్ అయ్యిందో లేదో తొలి రెండు గంటల్లోనే 20 లక్షల మంది ఖాతాలు తెరవగా, 4 గంటల్లో ఆ సంఖ్య 50 లక్షలకు చేరింది. రోజులు గడిచే కొద్దీ యూజర్ల సంఖ్య రాకెట్ వేగంతో దూసుకెళ్తుంది. యూజర్లు అంతకంతకూ పెరగడానికి ముఖ్య కారణం ఇన్‌స్టాగ్రామ్‌కు థ్రెడ్స్‌ను జత చేయడమే. ఇన్‌స్టా నెలవారీ 2.35 బిలియన్లకు పైగా యాక్టీవ్ యూజర్లు ఉన్నారు. వారే థ్రెడ్స్ యాప్‌నూ ఉపయోగించేందుకు మక్కువ చూపుతున్నారు. థ్రెడ్స్ యాప్‌ను ఇన్‌స్టాగ్రామ్ అకౌంట్‌కు ఇంటిగ్రేషన్ చేసి ఉంది. ఇక్కడే యూజర్లకు సమస్యలు తలెత్తుతున్నాయి. థ్రెడ్స్‌కు లాగిన్ అవ్వాలంటే ఇన్‌స్టా అకౌంట్‌ను డీయాక్టివేట్ చేయాల్సి వస్తుంది. దానికి పరిష్కారం చూపేందుకు ఇన్‌స్టాగ్రామ్ హెడ్ ఆడమ్ మోస్సెరి పనిచేస్తున్నట్లు తెలిపారు. ఈ సమయంలో వినియోగదారులు ప్లాట్‌ఫారమ్‌లో వారి ప్రొఫైల్, పోస్ట్‌లను హైడ్ చేసి థ్రెడ్ అకౌంట్‌లను డీయాక్టివేట్ చేసుకోవచ్చు.



# ఈ వారం మార్కెట్లోకి నాలుగు ఐపిఒలు

**ముంబై, జూలై 10:** ఈ వారం భారతీయ స్టాక్ మార్కెట్ చాలా బిజీగా ఉండనుంది. ఈ వారంలో నాలుగు ప్రారంభ పబ్లిక్ ఆఫర్‌లు రానుండగా, మరో ఐదు రోజుల్లో ఆరు కంపెనీల షేర్లు స్టాక్ ఎక్ఛేంజీలలో లిస్ట్ కానున్నాయి. ఈ వారం ఉత్కర్ష్ స్మాల్ ఫైనాన్స్ బ్యాంకు ఐపిఒ మాత్రమే మెయిన్‌బోర్డ్ ఆఫర్‌గా రానుంది. ఈ ఐపిఒ జూలై 12 ప్రారంభమై 14న ముగుస్తుంది. ఉత్కర్ష్ స్మాల్ ఫైనాన్స్ బ్యాంకు షేర్ ప్రైస్ బాండ్ రూ.23 నుంచి రూ.25గా ఉంది. సంస్థాగత కొనుగోలు దారుల కోసం దాని యాంకర్ బుకింగ్ జూలై 11న ఒక రోజు పాటు తెరవనుంది. ఐపిఒలో 75శాతం క్యూఐబిలకు, 15 శాతం, 10 శాతం రిటైల్ పెట్టుబడిదారులకు రిజర్వ్ చేశారు. భవిష్యత్తు కోసం మూలధనాన్ని సమీకరించ డానికి ఐపిఒ ప్రారంభించాలని నిర్ణయించి ట్లు కంపెనీ తెలిపింది. మిగిలిన మూడు ఐపిఒలు చిన్న, మధ్య తరహా పరిశ్రమల (ఎస్ఎంఇలు) కంపెనీలకు చెందినవి. జూలై 7న యాంకర్ బుక్ ద్వారా రూ.6 కోట్లకుపైగా సేకరించిన తర్వాత, పాలిమర్ ఆధారిత ప్రొఫైల్ తయారీదారు కాకా ఇండస్ట్రీస్ ఆఫర్ జూలై 10న బిడ్డింగ్‌కు తెరవనుంది. ఒక్కో షేరుకు రూ.55-58 ధరతో రూ.21.23 కోట్లు సమీకరించాలని కంపెనీ యోచిస్తోంది. ఈ ఆఫర్ జూలై 12న ముగుస్తుంది. సోలార్ ఎనర్జీ సొల్యూషన్ ప్రొవైడర్ అహాసోలార్ టెక్నాలజీస్ కంపెనీ రూ.12.85 కోట్ల ఐపిఒ కూడా జూలై 10న ప్రారంభం కానుంది. దీని ఇష్యూ ధర ఒక్కో షేరుకు రూ.157గా నిర్ణయించారు. స్టాఫింగ్, అవుట్‌సోర్సింగ్ సర్వీస్ ప్రొవైడర్ సర్వీస్ కేర్ ఐపిఒ జూలై 14న ఓపెన్ కానుంది. 30.86 లక్షల షేర్లతో ఐపిఒ ఇష్యూ ధరను ఇంకా నిర్ణయించలేదు. కోల్‌కతాకు చెందిన ఆభరణాల విక్రయ సంస్థ సెన్‌కో గోల్డ్ జూలై 14న లిస్ట్ కానుంది. ఇది గ్రే మార్కెట్‌లో షేరుకు చివరి ఇష్యూ ధర రూ.317కి 35శాతం ప్రీమియంతో ట్రేడవుతోంది.




## ఎఫ్‌పిఐ పెట్టుబడులు రూ.22వేల కోట్లు



**ముంబై, జూలై 10:** అంతర్జాతీయ మార్కెట్లో అనిశ్చితి ఉన్నప్పటికీ భారత్ మార్కెట్లో కొనసాగుతున్న ర్యాలీ నేపథ్యంలో విదేశీ ఇన్వెస్టర్లు దేశీయ ఈక్విటీల్లో భారీగా పెట్టుబడులను కొనసాగించారు. ఈ నెల మొదటి వారంలో దాదాపు రూ.22వేల కోట్ల విలువైన నిధులను విదేశీ పోర్ట్‌ఫోలియో ఇన్వెస్టర్లు (ఎఫ్‌పిఐ) పెట్టుబడి పెట్టారు. గత కొన్ని వారాలుగా దేశీయ ఆర్థిక వృద్ధి సానుకూలంగా ఉండడం, ఇతర మార్కెట్ల కంటే భారత ఈక్విటీలపై విశ్వాసం పెరగడంతో ఎఫ్‌పిఐలు పెట్టుబడులను కొనసాగిస్తున్నారు. ఇటీవల భారత షేర్ మార్కెట్ల రికార్డు ర్యాలీకి ఎఫ్‌పిఐలు కీలక మద్దతు ఇచ్చారు. ఇదే ధోరణి కొనసాగితే జులై నెలలో అత్యధికంగా విదేశీ నిధులు రావొచ్చని మార్కెట్ వర్గాలు అంచనా వేస్తున్నాయి. అంతకుముందు మేలో రూ.43,838 కోట్లు, జూన్‌లో రూ.47,148 కోట్ల కంటే ఎక్కువ నిధులు ఎఫ్‌పిఐలు పెట్టవచ్చని జియోజిత్ ఫైనాన్షియల్ సర్వీసెస్ తెలిపింది. ఇటీవల అమెరికా ఫెడ్ మరోసారి కీలక రేట్లనుపెంచనుందనే సంకేతాలమధ్య రానున్న రోజుల్లో నిధుల ఉపసంహారణకు మొగ్గు చూపవచ్చని కూడా కోటక్ సెక్యూరిటీస్ తెలిపింది. డిపాజిటరీ గణాంకాల ప్రకారం, ప్రస్తుత నెలలో 7వ తేదీ వరకు ఎఫ్‌పిఐలు మొత్తం రూ.21,944 కోట్ల విలువైన భారతీయ షేర్లను కొన్నారు.

## సైయంట్ లిస్టింగ్ ఖేష్

**ముంబై, జూలై 10:** సైయంట్ డిఎల్ఎం షేర్లు సోమవారం దలాల్ స్ట్రీట్‌లో ప్రీమియంలో లిస్టయ్యాయి. సైయంట్ డిఎంఎం కంపెనీ ఒక్కో షేరు రూ.403 వద్ద లిస్టయింది. నేషనల్ స్టాక్ ఎక్ఛేంజ్‌లో దాని ఇష్యూ ధర ఒక్కొక్కటి రూ.265తో పోలిస్తే 52శాతం ప్రీమియంతో లిస్టయింది. బిఎస్ఇలో షేరు 51శాతం ప్రీమియంతో రూ.401 లిస్టయింది. లిస్టింగ్‌కు ముందు సైయంట్ డిఎల్ఎం షేర్లు గ్రే మార్కెట్‌లో ఒక్కో షేరుకు రూ.160-165 ప్రీమియంలో ట్రేడయ్యాయి. ఇది ఇష్యూ ధర రూ.265 కంటే దాదాపు 60 శాతం ఎక్కువ. ఎలక్ట్రానిక్ మాన్యుఫ్యాక్చరింగ్ సర్వీసెస్ కంపెనీ ఈ ఐపిఒ పెట్టుబడి దారుల మొదటి రోజు భారీగా రాబడి ఇచ్చింది. ఈ ఐపిఒ 71.35 రెట్లు సబ్‌స్క్రైబ్ అయింది. జూన్ 27-30 మధ్య ఒక్కో షేరు ధర రూ.250-265 మధ్య సబ్‌స్క్రిప్షన్ కోసం ఓపెన్ చేశారు. క్వాలిఫైడ్ ఇన్‌స్టిట్యూషనల్ బిడ్డర్ల కోసం రిజర్వుఅయిన కోటా 95.87 రెట్లు సబ్‌స్క్రైబ్ అయింది. అయితే నాన్ ఇన్‌స్టిట్యూషనల్ బిడ్డర్‌ల పోర్షన్ 47.75 రెట్లు సబ్‌స్క్రైబ్ అయింది. రిటైల్ ఇన్వెస్టర్ల కేటాయింపు 52.17 రెట్లు సబ్‌స్క్రైబ్ కాగా, ఉద్యోగుల కోసం 2.60 రెట్లు మాత్రమే బుక్ అయింది. ఈ కంపెనీని 1993లో స్థాపించారు. సైయంట్ డిఎల్ఎం ఎలక్ట్రానిక్ తయారీ సేవలను బిల్డ్ టు ప్రింట్, బిల్డ్ టు స్పెసిఫికేషన్ సేవలతో సహా ఉత్పత్తి రూపకల్పన, వారి నిర్దిష్ట అవసరాలకు అనుగుణంగా రూపొందించబడిన సౌకర్యవంతమైన తయారీ సేవలను అందిస్తుంది.




## 'ఫెడిలిటీ'కి సెబి రూ.కోటి జరిమానా

**ముంబై, జూలై 10:** కేపిటల్ మార్కెట్స్ నియంత్రణ సంస్థ సెబి మార్కెట్లో జరిగే దాదాపు అన్ని అవకతవకలను డేగకన్నుతో పరిశీలిస్తూ ఉంటుంది. ఏవైనా నిబంధనల ఉల్లంఘన జరిగినట్లు తెలిస్తే, భారీగా జరిమానాలు విధిస్తుంది. మరికొన్ని సార్లు మార్కెట్ నుంచి బహిష్కరణ కు కూడా వెనకాడదు. ఫారెన్ పోర్ట్ ఫోలియో ఇన్వెస్టర్(ఎఫ్‌పిఐ) నిబంధనలు ఉల్లంగించినందుకు గాను ఫిడిలిటీ మేనేజ్‌మెంట్ అండ్ రీసెర్చ్ కంపెనీలపై సెబి చర్యలకు దిగింది. ఫిడిలిటీ ఇన్వెస్ట్‌మెంట్స్ మనీ మేనేజ్‌మెంట్ (ఎఫ్ఐఎంఎం) విషయంలో జరిగిన ఈ పొరపాట్లపై కోటి రూపాయల జరిమానా విధించింది. మెటీరియల్ ఇన్ఫర్మేషన్‌లో మార్పును తెలియచేయడంలో జరిగిన జాప్యం కారణంగా ఈ చర్యలు తీసుకున్నట్లు తెలుస్తోంది. ఎఫ్‌పిఐగా ఎఫ్ఐఎంఎం నమోదైంది. కాగా దాని అనుబంధసంస్థ ఫిడిలిటీమేనేజ్‌మెంట్ అండ్ రీసెర్చ్ కంపెనీతో ఎఫ్ఐఎంఎం విలీనం చేయబడింది. తద్వారా సొంత ఎఫ్‌పిఐ రిజిస్ట్రేషన్ లేకుండానే, ఎఫ్ఐఎంఎంకు సంబంధించిన అకౌంట్ వినియోగించి ఎఫ్ఎంఆర్‌సి ట్రేడింగ్ కొనసాగించినట్లు సెబి గుర్తించింది. యేడాది 6నెలల 20రోజుల పాటు ఎఫ్‌పిఐ లైసెన్స్ లేకుండా 183 బై, 344 సెల్ లావాదేవీలు జరిగినట్లు సెబి న్యాయాధికారి తన ఉత్తర్వుల్లో పేర్కొన్నారు. అందువల్ల మెటీరియల్ సమాచారంలో మార్పును అందించడంలో ఎఫ్ఎంఆర్‌సి విఫలమైంది.




# వాణిజ్యం

## లాభాల్లో ముగిసిన స్టాక్ మార్కెట్లు

**ముంబై, జూలై 10:** దేశీయ స్టాక్‌మార్కెట్ సూచీలు స్వల్ప లాభాల్లో ముగిసాయి. అంతర్జాతీయ మార్కెట్ల ప్రతికూల సంకేతాలు, కంపెనీల త్రైమాసిక ఫలితాల నేపథ్యంలో ఇన్వెస్టర్లు ఆచీతూచీ వ్యవహరించారు. అయితే రిలయన్స్ ఇండస్ట్రీస్‌లో కొనుగోళ్లు వెల్లువెత్తడంతో సూచీలకు కలిసొచ్చింది. దీంతో సోమవారం నాటి ట్రేడింగ్‌లో సూచీలు స్వల్ప లాభాలతో ముగించాయి. ఉదయం 65,482 పాయింట్ల వద్ద లాభాల్లో ప్రారంభమైన సెన్సెక్స్ రోజంతా ఒడుదుడుకులకు లోనైంది. ఇంట్రాడేలో 65,246-65,633 పాయింట్ల మధ్య ట్రేడయింది. చివరికి సెన్సెక్స్ 63.72 పాయింట్లు పుంజుకొని 65,344.17 పాయింట్ల వద్ద నిలిచింది. నిఫ్టీ కూడా 24.10 పాయింట్లు పెరిది 19,355.90 పాయింట్ల వద్ద స్థిరపడింది. రిలయన్స్ ఇండస్ట్రీస్, టాటాస్టీల్, భారతీ ఎయిర్ టెల్, ఇండస్ ఇండ్ బ్యాంకు, సన్‌ఫార్మా వంటి షేర్లులాభాల్లో ముగిసాయి. టైటాన్, హెచ్‌సిఎల్ టెక్నాలజీ, పవర్ గ్రిడ్ కార్పొరేషన్, టిసిఎస్, విప్రో వంటి షేర్లు నష్టాల్లో ముగిసాయి.

## 'సీనియర్ సిటిజన్ కేర్' గడువు పొడిగింపు

**ముంబై, జూలై 10:** ప్రైవేట్ రంగ దిగ్గజం హెచ్‌డిఎఫ్‌సి బ్యాంకు సీనియర్ సిటిజన్ల కోసం అందిస్తున్న స్పెషల్ ఫిక్స్‌డ్ డిపాజిట్ పథకం గడువు పొడిగిస్తూ నిర్ణయం తీసుకుంది. బ్యాంకు అధికారిక వెబ్‌సైట్ వివరాల ప్రకారం, 2020లో 'సీనియర్ సిటిజన్ కేర్' పేరుతో తీసుకొచ్చిన ఈ ప్రత్యేక ఎఫ్‌డి పథకం గడువును ఈ యేడాది నవంబర్ 7వరకు పొడిగించింది. ఈ పథకం కింద రూ.5 కోట్ల కంటే తక్కువ డిపాజిట్లపై సీనియర్ సిటిజన్లకు ఇచ్చే అదనపు వడ్డీ 0.50 శాతంతో పాటు,అదనంగా మరో 0.25శాతం వడ్డీని బ్యాంకు అందిస్తోంది. 5-10 సంవత్సరాల కాలానికి 7.75 శాతం వడ్డీరేటును ఆఫర్ చేస్తోంది. దీంతో ఈ పథకం ఎంచుకున్న సీనియర్ సిటిజన్లు సాధారణ ఖాతాదారుల కంటే 0.75శాతం ఎక్కువ వడ్డీ ఆదాయం పొందుతారు. ఇక సాధారణ ఎఫ్‌డిలో సీనియర్ సిటిజన్లకు బ్యాంకు అందిస్తున్న వడ్డీరేట్లు 7రోజుల నుంచి 10 యేళ్ల మధ్య కాలపరిమితులపై కనిష్టంగా 3.50 శాతం నుంచి గరిష్టంగా రూ.7.75 శాతం మధ్య వడ్డీ ఇస్తోంది. ఇందులో 4యేళ్ల 7 నెలల కాలపరిమితి కలిగిన ఎఫ్‌డిపై అత్యధికంగా 7.75శాతం వడ్డీ అందిస్తోంది.

Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at D.No. 396, Lower Tankbund, Hyderabad - 500 080 Phone : 2764 4999. Fax: 040-27642512, RNI No. 62142/95, Editor : *Damerla Sai Baba, *Responsible for selection of News under the PRB Act. Regd.: No.HSD/337/21-22 Air Surcharge: Delhi : 40 Ps.